నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కరీంనగర్-రాజన్న సిరిసిల్ల

బుధవారం | మే 01, 2024 | www.navatelangana.com

మే 'డే' ప్రత్యేక సంచిక

1st MAY LABOR DAY

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే 01)



కరీంనగర్-రాజన్న సిరిసిల్ల

అరకొర వేతనాలు, అత్తెసరు కూలి

- అసంఘటిత కార్మికుల తీరని వెతలు
- అమలు కాని 8గంటల పని విధానం
- పేరుకే లేబర్ శ్రామిక్‌కార్డులు.. 'కోడ్'ల పేరుతో కార్మికుల హక్కులు కాలరాసే యత్నం
- ఉమ్మడి జిల్లాలో అసంఘటితరంగ కార్మికులు పది లక్షలపైనే..
- కనీస వేతనాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్
- నేడు ప్రపంచ కార్మికుల దినోత్సవం.. మేడే..
- వేడుకలకు సిద్ధమైన కార్మిక సంఘాలు

కార్మికులు, అసంఘటిత కార్మికుల వెతలు అన్నీఇన్నీ కావు. అడుగడుగునా శ్రమ దోపడి.. అమలుకాని 8గంటల పని విధానం... అరకొర వేతనాలు, అత్తెసరు కూలి అన్నట్టుగా ఉద్యోగ, ఉపాధి భద్రత కరువై దినదిన గండంలా శ్రామికులు అనుభవిస్తున్న వెతలు వర్ణనాతీతమనే చెప్పాలి. కేంద్రంలోని మోడీ సర్కారు తీసుకొచ్చిన లేబర్‌కోడ్‌లతో ఉన్న హక్కులూ కోల్పోయిన కార్మికులకు 8గంటల పనిదినాలు పోయి 12గంటలకు చేరింది. వారంతంలో సెలవు అనే అంశాన్నే ఎత్తేడయంతో యజమాన్యాలు సెలవులివ్వకుండా సాగిస్తున్న శ్రమదోపిడి కండ్ల ఎదుటే కనిపిస్తోంది. ఇందుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కార్మిక క్షేత్రాలైన సిరిసిల్ల, రామగుండం సహా కరీంనగర్ వంటి నగరంలోనూ ఎక్కడ చూసినా అరకొర వేతనాలు, 12గంటల డ్యూటీ వంటి అంశాలే కనిస్తున్నాయి. మేడే సందర్భంగా కార్మికులు కోల్పోయిన హక్కులు, అందులోనూ మహిళా కార్మికుల వెతలపై ప్రత్యేక కథనం....

- నవతెలంగాణ, కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

▸ 2లో...

అరకొర వేతనాలు, అత్తెసరు కూలి

మొదటి పేజీ తరువాయి

కరీంనగర్ జిల్లాలో భవన నిర్మాణ, గ్రానైట్, తదితర రంగాల్లో 85వేల మందికిపైగా వలస కార్మికులు ఉన్నారు. స్థానికులు 2లక్షలకుపైగానే ఉన్నారు. కార్మికశాఖ లెక్కల ప్రకారం ఇతర రాష్ట్రాలకు చెందినకూలీలు ఆధార్, రేషన్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్ ఉంటేనే జిల్లాలో కార్మికుడిగా గుర్తింపు పొందే అవకాశం ఉంది. వలస వచ్చే కార్మికులకు, అలాంటి అవకాశాలు లేకపోవడంతో అనధికారికంగా ఏజెంట్ల వద్ద పని చేస్తూ సంవత్సరానికి కాంట్రాక్టు మాట్లాడుకుని పొట్ట పోసుకుంటున్నారు. జిల్లాలో ఇటుక బట్టీల్లో ఒడిశా కార్మికులు 3వేల మందికిపైగా ఉన్నారు. ప్లంబర్, పీఓపీ పనుల కోసం రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ కార్మికులు, లేబర్ పనుల కోసం చత్తీస్‌ఘడ్, మహారాష్ట్రకు చెందిన వారు 30వేల మందికిపైగా ఇక్కడ జీవనోపాధి పొందుతున్నారు. ఇంటి నిర్మాణ మేస్త్రీలుగా ఆంధ్రప్రదేశ్‌కు చెనందినారు పది వేల కుటుంబాలకు చెందిన వారు ఉన్నట్టు సమాచారం. ఇజల్లాలో 550కిపైగా గ్రానైట్ క్వారీల్లో తమిళనాడు, మధ్యప్రదేశ్, మహారాష్ట్రకు చెందిన ఆరితోపాటు స్థానికులు కూడా పదిఏల మంది వరకు పని చేస్తున్నారు. అరకొర వేతనాలతో ఒక పూట పస్తులుండి కాలం వెళ్లదీస్తున్న కుటుంబాలెన్నో ఉన్నాయి. కార్మికులకు సౌకర్యాలు కల్పించాలని గ్రానైట్ వర్కర్స్ యూనియన్ చేస్తున్న పోరాటం నిరంతరం కొనసాగుతూనే ఉంది. వలస కార్మికులు పని చేసే చోట ప్రమాదవశాత్తు మరణిస్తే అధికారికంగా ఎలాంటి సాయమూ అందడం లేదు.

కార్మికక్షేత్రాలుగా పెద్దపల్లి, సిరిసిల్ల జిల్లాలు...

పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్, ఇతర పారిశ్రామిక వాడలతోపాటు పెద్దఎత్తున రైస్‌మిల్లుల్లోనూ రోజువారీ కూలీలు పని చేస్తున్నారు. ఇటు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు పెట్టింది పేరుగా ఉండగా ఇక్కడ పవర్‌లూమ్ కార్మికులు సుమారు 45వేల మంది పని చేస్తున్నారు. తొలుత పెద్దపల్లి జిల్లాను పరిశీలిస్తే ఇక్కడి ఎన్టీపీసీ రామగుండం పరిధిలో వందలాది వలస కార్మికులు పని చేస్తున్నారు. ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్, ఇతర పారిశ్రామిక ప్రాంతాల్లో రోజువారీ కూలీలుగా కొనసాగుతున్నారు. అత్యధికంగా రైస్‌మిల్లులున్న సుల్తానాబాద్, మంథని, కమాన్‌పూర్‌ప్రాంతాల్లో బీహార్ కార్మికులు ఎక్కుగా పని చేస్తున్నారు. జిల్లాలోని సుమారు 150 రైస్‌మిల్లుల్లో 7500 మంది వరకు బిహారీలు ఉపాధి పొందుతున్నారు. రోజంతా కష్టపడితే వచ్చేది రూ.500 నుంచి వెయ్యి మాత్రమే. జిల్లాలోని ఇటుకబట్టీల్లో కార్మికుల పరిస్థితి అధ్వానమనే చెప్పాలి. 50కిపైగా ఇటుకబట్టీలు ఉండగా.. వందలాది మంది కార్మికులు పని చేస్తున్నారు. ఒక్కోసారి వీరికి కనీసం తిండి పెట్టడం లేదని ఆందోళనకు దిగిన సందర్భాలూ ఉన్నా అధికారులు చర్యలు తీసుకోకపోడంతో యాజమానులు వారిని బానిసల్లాగానే చూస్తుండటం గమనార్హం.

కట్టుబానిసత్వం...

ఏ 8గంటల పని కోసం జరిగిన పోరాటాల ఫలితంగా 'మేడే' ఆవిర్భవించిందో ఆ మౌలిక హక్కు నేడు కాలయరాయబడుతుంది. ఆర్టీసీ, బ్యాంకులు వంటి ప్రభుత్వం రంగ సంస్థల్లో పని చేసే మహిళలతోపాటు వైద్య, ఆరోగ్య రంగాల్లో పని చేస్తున్న నర్సులు, పారామెడికల్ సిబ్బంది, హౌస్‌కీపింగ్‌కార్మికులు, విద్యారంగంలో పని చేస్తున్న టీచర్లు, లెక్చరర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ వీరందరూ ఈ సమస్యలను ఎదుర్కొంటున్నారు. మన రాష్ట్రంలో విద్యాశాఖ పరిధిలోని కస్తూరిబా, గిరిజన, మోడల్ సంక్షేమస్కూళ్ళ, హాస్టళ్లల్లో లక్షలాది మంది మహిళలు పని చేస్తున్నారు. వారు 24 గంటలు విధులు నిర్వర్తించాలి. కనీస వేతనం లేదు. ఉద్యోగభద్రత, సెలవులు ఏమీ లేవు. కట్టుబానిస బతుకులకు గురవుతున్నారు. వీరి పని పరిస్థితుల వల్ల లైంగిక వేధింపులతోపాటు కుటుంబం నుంచి కూడా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. వీరికి కనీసం ప్రసూతి సెలవులు కూడా వర్తించవు.

పెనం మీద నుంచి పొయ్యిలోకి అన్నట్టుగా సాఫ్ట్ వేర్ రంగం

కరోనా అనంతరం ప్రపంచ వ్యాప్తంగా కార్మికవర్గ పరిస్థితి మారిపోయింది. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ 'వర్క్ ఫ్రం హోం' దీన్ని ప్రవేశపెట్టిన తరువాత అనేక రంగాల్లో 8గంటల పని విధానం అటకెక్కింది. ముఖ్యంగా అమెజాన్, డెలాయిట్, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి చిన్నా, పెద్దా సాఫ్ట్ వేర్ కంపెనీల్లో పని చేసే వారిలో మహిళలు గణనీయంగా ఉఆన్నరు. వర్క్ ఫ్రం హోం మొదట్లో కొంత వెసులుబాటుగా అనిపించినప్పటికీ క్రమంగా పని భారం పెరగటాన్ని ప్రత్యక్షంగా చూశాం. అనేక సర్వేలు కూడా ఇదే విషయాన్ని వెల్లడించాయి. దీని వల్ల శారీరక, మానసిక అనారోగ్యాలకు కూడా గురయ్యారు. పెనం మీద నుంచి పొయ్యి మీద పడ్డ చందంగా గత ఏడాది సాఫ్ట్ వేర్ రంగంలో ఉద్యోగుల తొలగింపు ఊపందుకుంది. దీనిలో కూడాద మహిళలు టార్గెట్ చేయబడ్డారు. అలాగే కరోనా కాలంలో వలస మహిళల శాతం గణనీయంగా ఉంది. అన్ని రంగాల్లో ఉద్యోగాలు కోల్పోయిన వారి సంఖ్య చూస్తే ఇందులో కూడా మహిళలే ఎక్కువగా ఉన్నారు.

సేల్స్ గర్ల్స్ సమస్యలు వర్ణనాతీతం...

మన రాష్ట్రంలో సేల్స్‌గర్ల్స్ లక్షల సంఖ్యలో ఉంటారు. అందులోనూ కరీంనగర్, రామగుండం వంటి కార్పొరేషన్ నగరాల్లో కనీసంగా 20వేల మందికిపైగానే ఉంటారు. వీరి జీవితాలు, జీతాలు అత్యంత దుర్భరంగా ఉంటాయి. ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు 12 గంటల పని చేయాలి. దీనికి తోడు పని ప్రదేశానికి వచ్చేప్పుడు, వెళ్లేప్పుడు బస్సుల్లో గంటల కొద్దీ ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఫలితంగా వారి ఆరోగ్యం బాగా దెబ్బతింటోంది. అరికాళ్ళు, మోకాళ్ళు, నడుంనొప్పివంటి సమస్యలతో బాధపడుతున్నారు. రుతుస్రావ సమయంలో అయితే మరింత కష్టంగా ఉంటోంది. మధ్యాహ్న భోజనం చేసే సమయంలో మాత్రమే కూర్చునే అవకాశం దొరుకుంది. మిగిలిన సమయమంతా నిల్చొనే ఉండాలి. అయితే ఈ పద్ధతికి కేరళ, తమిళనాడు రాష్ట్రాలు స్వస్తి పలికాకియి. కేరళలో 2018లో రైట్ టు సిట్ అనే నినాదంతో కూర్చొనే హక్కు కోసం కొంత మంది సేల్స్ గర్ల్స్ నిరసన వ్యక్తం చేశారు. వీరి న్యాయమైన డిమాండ్‌ను అర్థం చేసుకున్న కేరళ ప్రభుత్వం 2019 జనవరిలో కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌లోని ఉద్యోగులందరూ కూర్చునే ఏర్పాటు తప్పనిసరి చేస్తూ ' కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్‌ను సవరించింది. 2022 సెప్టెంబర్ 13న తమిళ నాడు కూడా ఇదే నిర్ణయం చేసింది. తెలంగాణ ప్రభుత్వం కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవాలి.

కార్మిక ఐక్యతకు సంకేతం... మేడే దినోత్సవం

అమెరికా సామ్రాజ్యవాదుల శ్రమదోపిడికి వ్యతిరేకంగా 20 గంటలు పనిచేయాల్సిన దుర్భర పరిస్థితి నుండి 8 గంటల పనిదినం కోసం అమెరికన్ కార్మికవర్గం ఇచ్చిన పిలుపు యావత్ ప్రపంచ కార్మికవర్గాన్ని కదిలించింది. భూస్వామ్య పెట్టుబడీదారి వర్గాలకు వ్యతిరేకంగా శ్రామికవర్గం సాగించిన పోరాటాన్ని అణిచివేయటానికి పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ యంత్రాంగం దుర్మార్గమైన చర్యలకు పూనుకొన్నాయి. 8 గంటల పనిదినం కోసం 1886 మే 1వ తేదీ నుండి సమ్మెకు అమెరికాలోని కార్మికవర్గం పిలుపునిచ్చింది. మే 3వ తేదీన "మెకార్మిక్ హార్వెస్టర్ వర్క్స్" వద్ద సమ్మె చేస్తున్న కార్మికులపై పోలీసులు కాల్పులు జరుపగా 6గురు కార్మికులు అక్కడికక్కడే మరణించారు.

ఈ సంఘటనకు నిరసనగా మే 4వ తేదీన "హేమార్కెట్ స్క్వేర్"లో సభ ఏర్పాటు చేశారు. కార్మిక నాయకులు పార్సన్స్, స్పైస్, కార్మికులనుద్దేశించి ప్రసంగించారు. కొద్దిసేపట్లో సభ ప్రశాంతంగా ముగుస్తుండగా పోలీసులు రంగప్రవేశం చేసి పథకం ప్రకారం బాంబు ప్రయోగించి విచ్చలవిడిగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 8 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా పెద్ద ఎత్తున కార్మికులకు గాయాలయ్యాయి. శ్రామిక వర్గం హక్కుల కోసం చేస్తున్న పోరాటానికి పెట్టుబడీదారి వర్గం ఇచ్చిన ప్రతిఫలం అది.

అనంతరం జరిగిన బూటకపు విచారణలో "హేమార్కెట్ స్క్వేర్"లో ప్రసంగించిన కార్మిక నాయకులు పార్సన్స్, స్పైస్‌లకు ఉరిశిక్ష, ఫియల్డన్, స్క్వాబ్, లూయిలింగ్, ఆస్కార్ నీబ్‌లకు యావజ్జీవ జైలుశిక్ష విధించారు. ఉరిశిక్ష విధించిన నేపథ్యంలో సైతం, కార్మిక నాయకులు స్పైస్ కార్మిక వర్గ చైతన్యాన్ని గుర్తు చేస్తూ "మమ్మల్ని ఉరితీసి కార్మికోద్యమాన్ని తీరని కోరికలతో దీన స్థితిలో ఉన్న లక్షలాది కార్మికులు తమ విముక్తి సాధించుకునేందుకు సాగించే ఉద్యమాన్ని ఆపగలరనుకుంటే అలాగే ఉరితీయండి. ఇక్కడ మీరు ఒక నిప్పురవ్వను ఆర్పివేయవచ్చు కాని అక్కడ, ఇక్కడ మీ ముందు, వెనుక ఎక్కడపడితే అక్కడ అగ్నిజ్వాలలు ఎగిసిపడుతాయి. అది ఒక అంతర జ్వాల. దీనిని మీరు ఆపలేరు" అని స్పైస్ పేర్కొన్నారు.

1888 డిసెంబర్‌లో అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్, ఆ తర్వాత 1889 జూలైలో 2వ అంతర్జాతీయ కార్మికసంస్థ, 1890 మే '1' తేదీన దేశవ్యాపిత సమ్మె ద్వారా "మేడే" పాటించాలని పిలుపునిచ్చాయి. మనదేశంలో మొదటిసారిగా 1862లో హౌరాలోని రైల్వే కార్మికులు 8 గంటలు పనిదినం కోసం సమ్మె చేశారు. 1923 మే 1న మన దేశంలో మొట్టమొదటిసారిగా మద్రాసు బీచ్‌లో కా॥సింగారవేలు చెట్టియార్ నాయకత్వంలో మేడే జరిగింది. 1967లో పశ్చిమబెంగాల్‌లోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం 'మేడే' ను జీతంతో కూడిన సెలవుగా ప్రకటించింది.

ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్ ప్రైవేటీకరణ విధానాల ఫలితంగా ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ, పెట్టుబడుల ఉపసంహరణ, కార్మికచట్టాలలో మార్పులు విఆర్ఎస్, పెన్షన్ సంస్కరణలు, ఉద్యోగుల సంఖ్య కుదింపు, డిఎ నిలుపుదల, ఎల్‌టిసి రద్దు, కంపాసినేట్ నియామకాల రద్దు, వివిధ రకాల అడ్వాన్సులు, అలవెన్సులు, సౌకర్యాలు, సదుపాయాల ఉపసంహరణ వంటి అంశాలు కార్మిక వర్గాన్ని తీవ్ర పోరాటాల వైపు నెట్టుతున్నాయి.

లాభాలు ఆర్జిస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను సైతం ప్రైవేటీకరణ చేయటం ప్రభుత్వాలకు రివాజుగా మారింది. కార్మిక చట్టాలను లేబర్‌కోడ్‌లుగా మార్పుచేసే ప్రక్రియ యజమానులకు అనుకూలంగాను, కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసేవిగాను ఉండి కార్మిక వర్గ భవిష్యత్తును సవాలు చేస్తున్నవి. దేశ కార్మిక వర్గంలో 60%గా ఉన్న వ్యవసాయ కార్మికులకు సమగ్రచట్టం లేకపోగా వ్యవసాయ చట్టాలలో మార్పుల పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున రైతుల ప్రయోజనాలను దెబ్బతీసేందుకు ఉపక్రమించింది. ఇటీవల జరిగిన రైతాంగ పోరాటం, రైతుల, వ్యవసాయ రంగ దయనీయ పరిస్థితులను దేశ ప్రజల ముందుంచింది. సమరశీల రైతాంగ పోరాటానికి తలొగ్గి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో తిరిగి మరల దేశ రైతాంగం ఉద్యమానికి సంసిద్ధమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి.

దేశ కార్మిక వర్గంలో అధికశాతంగా వున్న అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించవలసివుంది. డబ్ల్యూటిఓ నిబంధనలకు తలొగ్గి దిగుమతులపై పరిమాణాత్మక ఆంక్షలు తొలగించటం వలన దేశీయ పరిశ్రమ దివాళా తీస్తోంది. చిన్న మరియు సూక్ష్మ తరహా పరిశ్రమలు అనేకం లక్షలాదిగా మూతపడుతున్నాయి.

అన్ని రకాల సీలింగులు తొలగిస్తూ, బోనస్ చెల్లింపుల చట్టానికి సవరణ తీసుకురావాలని కార్మికవర్గం పోరాటం చేస్తుండగా మరొక ప్రక్క ప్రభుత్వం పిఎఫ్ పై వడ్డీ తగ్గింపు, ఎపిఎఫ్‌పై ఇన్‌కంటాక్స్ విధించటం, నూతన పెన్షన్ స్కీమ్ అమలు, పెన్షన్ నిధుల ప్రైవేటీకరణ వంటి చర్యల ద్వారా కార్మికులు సాధించుకున్న సదుపాయాలను హరిస్తున్నది. ఆర్థిక వ్యవస్థను దారిలో పెట్టాలనే సాకుతో, కఠిన నిర్ణయాలు పేరుతో ప్రభుత్వాలు ప్రకటించే కార్మిక వ్యతిరేక నిర్ణయాలను, సవాళ్ళను ఎదుర్కునే సంసిద్ధతతో కార్మికులు, ఉద్యోగులు భవిష్యత్తులో కార్యోన్ముఖులవటం నేటి మన "మేడే" ప్రధాన కర్తవ్యం.

ఇన్సూరెన్స్, డిఫెన్స్, రైల్వేస్ వంటి కీలక రంగాలలో విదేశీ పెట్టుబడులను అనుమతించటంతో పాటుగా క్రమేపీ ఎఫ్‌డిఐ శాతాన్ని పెంచుతున్నారు. లాభాలలో ఉన్న పబ్లిక్ రంగ సంస్థలను, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ఎల్ఐసి వంటి కీలక ఆర్థిక సంస్థలలో కూడా డిజిన్వెస్ట్‌మెంట్ విధానాన్ని అమలుచేస్తున్నారు. కార్మిక చట్టాలను లేబర్‌కోడ్‌లుగా మార్పుచేయడంతో పాటు వాటిని దేశ వ్యాప్తంగా అమలుచేయడానికి ప్రభుత్వం పూనుకుంటోంది.

సంస్కరణలను వేగవంతం చేయడంలో భాగంగా శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగాలను కల్పించే స్థానంలో "హైర్ అండ్ ఫైర్", కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాలను అమలుపరుస్తున్న ఫలితంగా దేశంలో నిరుద్యోగం తారాస్థాయికి చేరింది. విదేశీ పర్యటనలకు ప్రాముఖ్యతనిస్తూ, పలు బహుళజాతి కంపెనీలను ఆహ్వానించటం చూస్తూనే ఉన్నాం. వ్యవసాయరంగం కుదేలై బహిరంగంగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడే దయనీయ పరిస్థితికి దేశం దిగజారింది.

ప్రణాళికా సంఘాన్ని రద్దుచేయడం, "మేకిన్ ఇండియా" నినాదం, నోట్ల రద్దు, జిఎస్‌టి, న్యాయవ్యవస్థలో జోక్యం, బ్యాంకుల విలీనం, ఎల్ఐసి, బ్యాంకులు వంటి ఆర్థిక సంస్థల డిజిన్వెస్ట్‌మెంట్, రాజ్యాంగం ప్రసాదించిన ప్రజా-కార్మిక హక్కులను అణచివేయడం, పోరాటాలు, ఉద్యమాలపై నిర్బంధాలు వంటివి వివాదాస్పదంగా మారాయి.

దేశంలో కార్పొరేట్లే సంపదను సృష్టిస్తున్నారని, సంపద పంపిణీ ప్రభుత్వ బాధ్యత కాదని ప్రకటించి కార్పొరేట్ అధినేతలకి తన విధానమేమిటో తెలియపరచటంతో పాటు తీవ్రమైన ఆదాయ అంతరాలకు దారితీసే విధానాలకు ప్రభుత్వం పాల్పడుతున్నది. వివిధ ప్రభుత్వాలు ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, డిఏలు, పెన్షన్లలో కోత విధించాలని నిర్ణయించాయి. కార్పొరేట్ వర్గాలకు రాయితీలు, పారిశ్రామిక వర్గాలకు ప్యాకేజీలు ప్రకటిస్తూ, కార్మిక, ఉద్యోగ వర్గ సదుపాయాలలో కోతలు విధించాలనే నిర్ణయాలు ఆమోదయోగ్యం కాదు.

పాలకుల విధానాల వల్ల నష్టపోతున్న కష్టాలకు గురిఅవుతున్న వివిధ తరగతుల ప్రజానీకాన్ని ఐక్యం చేయడం ప్రభుత్వరంగ సంస్థలను, జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని కాపాడుకోవడం, దేశ సమైఖ్యత, సమగ్రత, కార్మికవర్గ ఐక్యతకు ముప్పుతెచ్చే విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా కార్మికవర్గ ఐక్యతను నిలబెట్టుకోవడం నేటి మన "మేడే" కర్తవ్యం.



- జి. కిషోర్ కుమార్, 9440905501

ఉద్యోగుల భవిష్యత్ కోసమే ప్రావిడెంట్ ఫండ్

ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ అనేది వారి భవిష్యత్ కోసం చేసుకునే పొదుపు. అలాంటి పొదుపును కొవిడ్ తరువాత అత్యవసరం పేరుతో అనవసరంగా విత్‌డ్రా చేసుకునే వారి సంఖ్య పెరిగింది. అత్యవసరమైతే తప్ప పీఎఫ్ ఖాతాలో డబ్బులు తీసుకోకూడదు. ప్రస్తుత పరిస్థితుల్లో బ్యాంకుల కంటే అధిక వడ్డీ ఈపీఎఫ్ ఖాతాలోనే లభిస్తోంది. భవిష్యత్‌రోజుకు, తరాలకు ఆర్థిక తోడ్పాటును అందించేదే భవిష్యనిధి. ఇవేగాకుండా రీజినల్ ఆఫీస్ పరిధిలో కొందరు డెత్‌క్లయిమ్స్ చేసుకోవడం లేదు. మరికొందరు పెన్షన్ సెటిట్‌మెంట్ చేసుకోవడం లేవు. వారంతా కార్యాలయంలో సంప్రదించి బెనిఫిట్స్ పొందాలి. ఎప్పటికప్పుడు పీఎఫ్ ప్రయోజనాలు పొందాలి. జీవిత కాలం పెన్షన్, ఖాతాదారుడిపై ఆధారపడ్డ కుటుంబానికి ఆర్థికభరోసా ఇచ్చే ప్రావిడెంట్ ఫంట్ ప్రయోజనాలపై మేడే సందర్భంగా ఈపీఎఫ్ రీజినల్ కమిషనర్ ఎస్.తానయ్య 'నవతెలంగాణ'కు వివరించారు.

- అత్యవసరమైతేనే పీఎఫ్ అడ్వాన్సులు తీసుకోవాలి...
- బ్యాంకు వడ్డీతో పోల్చితే ఈపీఎఫ్‌లోనే అధికం
- ఉద్యోగంలో ఉన్నప్పుడు బీమా, విమరణ తరువాత ఎన్నోప్రయోజనాలు
- డెత్, పెన్షన్ క్లయిమ్స్ కార్యాలయంలో సంప్రదించాలి
- ఈపీఎఫ్ఓ రీజినల్ పీఎఫ్ కమిషనర్-2 ఎస్. తానయ్య

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

1952 ఈపీఎఫ్ చట్టం ప్రకారం పెన్షన్ ఇచ్చే స్కీమ్ ఏదీ లేదు. 1995లో చట్ట సవరణల ద్వారా ఈపీఎఫ్ నేతృత్వంలో ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ అమల్లోకి వచ్చింది. దీని కింద ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) కోసం యాజమాన్యాలు జమ చేసే వేతనంలోని 12శాతం డిపాజిట్‌లో 8.33 శాతం పెన్షన్ నిధికి, 3.67శాతం ఈపీఎఫ్‌కు మళ్లించి ఉద్యోగి పీఎఫ్‌ఖాతాలో జమ అవుతోంది. దీనికి కేంద్ర ప్రభుత్వమూ 1.16శాతమూ జమ చేస్తోంది. మొదట్లో ఈ స్కీమ్ కింద గరిష్ట పెన్సనబుల్ వేతనాన్ని నెలకు రూ.5వేలుగా నిర్ధారించగా.. కాల క్రమంలో దాన్ని రూ.6500కు పెంచారు. 2014 సెప్టెంబర్ 1 నుంచి రూ.15వేలకు పెరిగింది. ఈ లెక్కన వేతనంపై రూ.1250 (8.33)శాతం పెన్షన్ నిధికి వెళుంది. అయితే ఈ పెన్షనబుల్ వేతనాన్ని మించి వాస్తవ బేసిక్ వేతనంపై ఈపీఎఫ్‌కు చెల్లించే అవకాశాన్ని ఉద్యోగి, యజమాని కలిపి తీసుకునే వెలుసుబాటు వచ్చింది.



అత్యవసరమైతేనే విత్‌డ్రా చేసుకోవాలే!

పీఎఫ్ ఖాతా ఉన్న వారు తమ అత్యసరాలైన పెండ్లి, పిల్లల ఉన్నత చదువు, భూమి లేదా ఇంటి కొనుగోలు, గృహ నిర్మాణం, ఇంటి పునరుద్ధరణ వంటి అవసరాల కోసం ఐదేండ్లు సర్వీసు కలిగిన ఆవరికి పీఎఫ్ నుంచి కొంత సొమ్మును విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంది. మెడికల్ ఎమర్జెన్సీకి అయితే ఎప్పుడైనా డబ్బులు తీసుకునే అవకాశం ఉంది. కార్మికులు గత కొవిడ్ -19 తరువాత తమ ఖాతా నుంచి ఎక్కువగా అడ్వాన్సులు తీసుకుంటున్నారు. దీని వల్ల తమ ఖాతాల్లో పీఎఫ్ తగ్గిపోవడం వల్ల ఇన్సూరెన్స్ రూ.7లక్షలు కోల్పోయే ప్రమాదం ఉంది. అత్యవసరాల కోసం పీఎఫ్ డబ్బులు విత్‌డ్రా చేసుకోకపోడమే ఉత్తమం. బ్యాంకుల కంటే అత్యధిక వడ్డీ ఇస్తున్నదీ ఈపీఎఫ్ మాత్రమే. భవిష్యత్ ఆర్థిక అవసరాలకు ఈపీఎఫ్ అందించే మొత్తం ఎంతో మేలు చేస్తుంది.

అవగాహన లేక డెత్, పెన్షన్‌క్లయిమ్స్ కొందరు దూరం

ప్రధానంగా పీఎఫ్ ప్రయోజనాలు, పెన్షన్, డెత్‌క్లయిమ్స్ వంటి విషయాలపై రీజినల్ కార్యాలయం నుంచి అవగాహన కల్పిస్తూనే ఉన్నాం. ఆయా ప్రాంతాల్లో పారిశ్రామిక వాడల్లో సెమినార్లు నిర్వహిస్తున్నాం. ఆన్‌లైన్ ద్వారా వెబినార్లు కూడా నిర్వహిస్తున్నాం. అయినప్పటికీ కొందరు డెత్, పెన్షన్ క్లయిమ్ చేసుకోవడం లేదు. అందులోనూ తమ రీజినల్ పరిధిలో సుమారు వంద మంది వరకు డెత్ క్లయిమ్స్ చేసుకోలేదు. పెన్షన్ సెటిట్‌మెంట్ క్లయిమ్స్ కోసం సుమారు వెయ్యి మంది వరకు ఉన్నారు. అయినప్పటికీ వారి చిరునామాకు సమాచారం ఇస్తున్నా.. అందుబాటులో లేనివారు ఈ ప్రయోజనాలకు దూరం అవుతున్నారు. అయిన్పటపికీ ఉద్యోగులు, కార్మికుల అవగాహన కోసం భవిష్యనిధి సంస్థ తరుపున ప్రతి నెలా 10వ తేదీని పింఛన్ అదాలత్, ప్రతినెలా 27వ తేదీన 'నిధి ఆప్కే నికత్' పేరిట కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. ఇందులో యజమానులకు, ఉద్యోగ, కార్మికులు పీఎఫ్ ఆధారిత అంశాలపై అవగాహన కల్పిస్తున్నాం.

ఇప్పడంతా ఆన్‌లైన్ ప్రక్రియనే...

ఈపీఎఫ్ ఖాతాదారులందరికీ కేటాయించే 12 అంకెల యూనివర్సల్ అకౌంట్ నెంబర్ (యూఎన్‌ఏ) ఉద్యోగి ఎన్ని సంస్థలకు మారినా ఈ నెంబర్ పర్మినెంట్‌గా ఉంటుంది. ఈ నెంబర్ తెలుసుకునేందుకు ఈపీఎఫ్‌వోకు సంబంధించి యూనిఫైడ్ మెంబర్ పోర్టల్ కు వెళ్లి... నౌ యువర్ యూఏఎన్ స్టేటస్ అనే ఆప్షన్ పై క్లిక్ చేయాలి. ఉద్యోగి వివరాలను నమోదు చేసిన తర్వాత, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు పిన్ నెంబర్ ఎంట్రీ చేయగానే అతని ఈ-మెయిల్ ఖాతా, మొబైల్ నంబర్‌కు యూఏఎన్ వస్తుంది. ఈ నెంబర్ ఆధారంగా ఆన్‌లైన్ ద్వారానే ఎంప్లాయిస్ ప్రావిడెండ్ ఫండ్ ఖాతాదారులు పొందవచ్చు. పెన్షన్, ఇతర బెనిఫిట్స్ కోసం ఆన్‌లైన్ ద్వారానే సెటిల్‌మెంట్ చేసుకోవచ్చు. ఒక సంస్థ లేదా ఫ్యాక్టరీ నుంచి సంస్థకు బదిలీ అయినప్పుడు ఇక నుంచి పీఎఫ్ ట్రాన్స్ ఫర్ కోసం పత్రాలు సమర్పించాల్సిన అవసరమూ లేదు. కొత్త నిబంధనల ప్రకారం ఆటోమేటిక్ గా పాత ఖాతా బ్యాలెన్స్ బదిలీ అవుతుంది. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ ఓ) తన ఖాతాదారుల సౌలభ్యం కోసం ఈ మార్పును తీసుకువచ్చింది.

పెండ్లికానుక.. ప్రసూతిసాయం

కార్మికశాఖలో నమోదైన ప్రతి కార్మికునికీ సంక్షేమం

- ప్రమాదవశాత్తు మరణానికి రూ.6.30లక్షలు..
- సాధారణ మరణానికి రూ.1.30లక్షల బీమా
- కరీంనగర్ జిల్లాలో ఈ శ్రమ్ కింద 1,66,041 కార్మికుల నమోదు
- భవన నిర్మాణ కార్మికులు 1,13,220 మంది గుర్తింపు
- సంక్షేమ పథకాలపై కార్మికులకు అవగాహన అవసరం

కరీంనగర్ -1 అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ నజీర్ అహ్మాద్

కార్మికుల కోసం రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డు నుంచి అనేక పథకాలు అమలవుతున్నాయి. ప్రధానంగా గుర్తింపు పొందిన కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.6.30లక్షలు, సాధారణ మరణానికి రూ.1.30లక్షల బీమా అందుతోంది. ఇక కార్మికుని ఇంట్లో ఆడ పిల్లల పెండ్లి అయినా, ఆమె ప్రసవానికి అయినా సాయం అందిస్తోంది. ఏదైనా ప్రమాదంలో అంగవైకల్యం కలిగితే గరిష్టంగా రూ.5లక్షల రకు ఆర్థిక సాయమూ లభిస్తోంది. ఇలా పలు రకాల సంక్షేమాలు అందిస్తున్న కార్మికశాఖలో ఇప్పటికే కరీంనగర్ జిల్లాలో లక్షా 66వేలా 41మంది నమోదు చేసుకోగా.. అందులో భవన నిర్మాణ రంగ కార్మికులే లక్షా 13వేల మంది వరకు ఉన్నారు. ప్రతి కార్మికుడు సంక్షేమబోర్డు అందించే సంక్షేమాలను పొందాలంటే కచ్చితంగా కార్మిక గుర్తింపు కార్డు పొందాలని చెబుతున్న కరీంనగర్ -1 అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ నజీర్ అహ్మాద్ 'మేడే' సందర్భంగా 'నవతెలంగాణ' ప్రత్యేక సంచికకు ఇచ్చిన ఇంటర్వ్యూ ఇదీ....



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

నవతెలంగాణ : ఈ శ్రమ్ ఉద్దేశం.. సదుపాయాలు?

నజీర్ అహ్మాద్ : ఈ శ్రమ్ కార్డు ఉంటేనే ప్రభుత్వం అందించే సంక్షేమానికి అర్హులుగా పరిగణిస్తారు. ఈ శ్రమ్ డేటా బేస్ ఆధారంగానే ప్రభుత్వం అమలు చేసే పథకాలు కార్మికులకు వర్తిస్తాయి. ఇందుకు ఈ శ్రమ్‌లో దరఖాస్తు చేసుకునే ప్రతి కార్మికునికి 12అంకెలు గల యూనివర్సిల్ ఐడెంటిఫికేషన్ నెంబర్ (యూఎన్‌ఎస్)తో ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇస్తాము. వీరికి ఏడాది పాటు ప్రధాన మంత్రి సురక్షబీమా యోజన (పీఎమ్ఎస్‌బీవై) కింద రూ.2లక్షలు బీమా మొత్తాన్ని ఏదైనా ప్రమాదంలో మరణం లేదా పూర్తిగా అంగవైకల్యం సంభవించినా అందిస్తాం.

నవతెలంగాణ : భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమబోర్డు అందించే సంక్షేమాలు?

నజీర్ అహ్మాద్ : భవన నిర్మాణ రంగంలో పని చేస్తూ గుర్తింపుకార్డు ఉన్న ప్రతి కార్మికునికీ ప్రభుత్వ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమబోర్డు నుంచి సంక్షేమాలు అందుతాయి. అందులోకార్మికునికి ఆడబిడ్డ పెండ్లి సమయంలో రూ.30వేల పెండ్లికానుక అందుతుంది. ఇద్దరు కూతుళ్ల ఉన్నా.. ఇది వర్తిస్తుంది. ఇక ఏదైనా ప్రమాదంలో కార్మికునికి అంగవైకల్యం సంభవిస్తే తీవ్రతను బట్టి గరిష్టంగా రూ.5లక్షల వరకు వైద్య ఖర్చులు పొందే వెసులుబాటు ఉంది. ప్రమాదంలో గాయపడి తాత్కాలిక వైద్య ఖర్చుల కింద కార్మికులకు నెలకు రూ.4500 చొప్పున గరిష్టంగా రూ.13500 వరకు మూన్నెళ్లపాటు అందుతాయి. రోగాల బారిన పడి ఆస్పత్రిలో చేరి ఐదు రోజులపైబడి ఉంటే రోజుకు రూ.300 చొప్పున ఆర్థిక సాయం పొందవచ్చు. ఇక ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే రూ.6లక్షలు, సాధారణ మరణానికి రూ.లక్ష బీమా నామినీకి అందుతుంది. వీటితోపాటు దహన సంస్కారాలకు కూడా రూ.30వేలు బోర్డు ఇస్తుంది.

నవతెలంగాణ : అసంఘటిత రంగ పరిధిలోకి వచ్చేవారెవరు?


నజీర్ అహ్మాద్ : ఈ శ్రమ్‌లో చేరాలంటే ప్రధానంగా కార్మికుడు 18 ఏండ్ల నుంచి 59 ఏండ్లలోపు వయసులో ఉండాలి. ఆదాయపన్ను పరిధిలోకి రాని వారు అయి ఉండాలి. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్), ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ (ఈహెచ్ఎస్) సదుపాయం ఉండకూడదు. ముఖ్యంగా కార్మికులు అధికంగా ఉండే భవన నిర్మాణ రంగం కిందకు తాపీ, రాళ్లుకొట్టేపని, సెంట్రింగ్, రాడ్‌బెండింగ్, సానిటరీ, పెయింటర్, టైల్స్, ఎలక్ట్రీషియన్, వెల్డింగ్, ఇటుక, సున్నంబట్టీలు, రిగ్గర్లు, కాంక్రీట్ మిక్సర్, బావులు తవ్వకం, పూడికతీయడం, కర్రపని చేసే వారు వస్తారు. ఇక అసంఘటిత రంగాల్లోకి టెయిలరింగ్, ఎంబ్రాయిడరీ, డ్రెస్ మేకర్స్, ఆటోమొబైల్ రంగంలోని డ్రైవర్లు, హెల్పర్లు, చేతివృత్తులవారిలో చేనేత, కుమ్మరి, స్వర్ణకారులు, కమ్మరి, క్షౌరవృత్తి, బ్యూటీపార్లర్లలో పని చేసేఆరు, చర్మకారులు, రజకులు కూడా పరిగణించబడుతారు. సేవారంగంలోని ఇండ్లలో పని చేసేవారు, కొరియర్ బాయ్స్, ఇంటి ద్ద రోగులకు సేవలందించేవారూ ఉన్నారు. ఎస్ఆర్ఈజీ వర్కర్లు, ఆశావర్కర్లు, ఎస్‌హెచ్‌జీ స్వయం సహాయక సంఘాలు, అంగన్‌వాడీలు, మిడ్ డే మీల్స్ వర్కర్లు, విద్యావాలంటీర్లు, గ్రామ, వార్డు వాలంటీర్లు, లోడింగ్, అన్‌లోడింగ్, హమాలీలు, బేకరీ, పాల ఉత్పత్తులు, ఫాస్ట్‌ఫుడ్ తయారీ దారులు, వలస కార్మికులు ఈ అసంఘటిత రంగ కార్మికుల కిందనే ప్రభుత్వం జమ కడుతోంది.

నవతెలంగాణ : కొత్త గుర్తింపు కార్డులు ఎలా పొందాలి.? సంక్షేమానికి అర్హత ఎలా గుర్తిస్తారు.?


నజీర్ అహ్మాద్ : కార్మికులు తమ ధ్రువీకరణ పత్రాలతో మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలి. ఆధార్, రేషన్‌కార్డులు, బ్యాంకు ఖాతా ప్రతులతో పాటు పాసుఫొటో ఇవ్వాలి. ఆ దరఖాస్తులు మా శాఖకురాగానే క్షేత్రస్థాయిలో పరిశీలించి గుర్తింపుకార్డులు జారీ చేస్తాం. తిరిగి ఆ కార్డులను మీ సేవల కేంద్రాల్లోనే పొందాల్సి ఉంటుంది. ఇప్పటివరకు కరీంనగర్ జిల్లాలో 1,66,041 మంది కార్మికులు గుర్తింపు పొందగా.. ఇందులో భనన నిర్మాణ రంగం కింద 1, 13, 057మంది ఉన్నారు. కార్మికశాఖ నుంచి గుర్తింపుకార్డు పొందిన వారికి ఏడాది తరువాతనే పెండ్లికానుక, ప్రసూతి సాయం అందుతాయి. ప్రమాదబీమాకు మాత్రం కార్డు పొందిన రోజు నుంచే అర్హులుగా పరిగణిస్తాము.



జిల్లా కార్మికులకు, అధికారులకు, మిత్రులకు & శ్రేయోభిలాషులకు
మేడే శుభాకాంక్షలు
బుర్ర శ్రీనివాస్ గౌడ్
గ్రామ పంచాయతి పారిశుద్ధ కార్మికుల
మండల అధ్యక్షులు, తంగళ్ళపల్లి
లింగంపల్లి కృష్ణవేణి
గ్రామ పంచాయతి పారిశుద్ధ కార్మికుల
మండల ప్రధాన కార్యదర్శి, తంగళ్ళపల్లి
బచ్చుపల్లి శంకర్
మండల హమాలీ సంఘం
ప్రధాన కార్యదర్శి (CPI) తంగళ్ళపల్లి



రాజన్న సిరిసిల్ల జిల్లా కార్మిక సోదర సోదరిమణులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
మేడే
శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి-సిరిసిల్ల
రాజన్న సిరిసిల్ల జిల్లా



రాజన్న సిరిసిల్ల జిల్లా కార్మిక సోదర సోదరిమణులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
మేడే
శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి-సిరిసిల్ల
రాజన్న సిరిసిల్ల జిల్లా




వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు, రైతులకు, అధికారులకు,
మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు... మేడే శుభాకాంక్షలు
భవన నిర్మాణ కార్మిక సంఘం-వీర్నపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లా




కార్మిక సోదరులకు, మా కస్టమర్ దేవుళ్ళకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా
మేడే
శుభాకాంక్షలు
Mohammed Wasi Ahmad Khan
9441103289
Wasi Fruit Company (WFC)
Near Railway Bridge, Peddapally Road
Gopalpur, Karimnagar



సంపదలకు మూలం కార్మికుల స్వేదం
కార్మిక లోకానికి, శ్రమ జీవులకు
రైతులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు...
అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
1st MAY
సహకార విద్యుత్ సరఫరా సంఘం లి. సిరిసిల్ల
కార్మికులు




1st MAY
సంపదలకు మూలం కార్మికుల స్వేదం
కార్మిక లోకానికి, శ్రమ జీవులకు
రైతులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు...
అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
BRTU
బొమ్మిడి శ్రీనివాస్‌రెడ్డి
అధ్యక్షులు
భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్, కరీంనగర్.



సంపదలకు మూలం కార్మికుల స్వేదం
కార్మిక లోకానికి, శ్రమ జీవులకు
రైతులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు...
అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
ఆకుల మల్లేశం
జిల్లా అధ్యక్షులు
తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘము



1st MAY
సంపదలకు మూలం కార్మికుల స్వేదం
కార్మిక లోకానికి, శ్రమ జీవులకు
రైతులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు...
అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
SKANDA
Builders & Developers
SKANDA
Builders & Developers
Karimnagar.
Cell: 7036092345, 9963865351



1st MAY
సంపదలకు మూలం కార్మికుల స్వేదం
కార్మిక లోకానికి, శ్రమ జీవులకు
రైతులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు...
అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
కొమిరె రాఘువులు
రాష్ట్ర అధ్యక్షులు
తెలంగాణ రాష్ట్ర ఆల్ హమాలి & వర్కర్స్ యూనియన్



ఆటో కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి...
జై ఆటో డ్రైవర్...
జై జై ఆటో డ్రైవర్...
సంపదలకు మూలం కార్మికుల స్వేదం
కార్మిక లోకానికి, శ్రమ జీవులకు
రైతులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు...
అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
1st MAY
మద్దెల రాజేందర్
అధ్యక్షులు
కరీంనగర్ ఆటో కార్మిక సంక్షేమ సంఘము - కరీంనగర్.



ఆటో కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి...
జై ఆటో డ్రైవర్...
జై జై ఆటో డ్రైవర్...
సంపదలకు మూలం కార్మికుల స్వేదం
కార్మిక లోకానికి, శ్రమ జీవులకు
రైతులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు...
అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
1st MAY
అంతగిరి సంపత్
అధ్యక్షులు
KDCC బ్యాంక్ ఆటో స్టాండ్ అడ్డా-2, కరీంనగర్.



కార్మిక సోదరులకు, మా కస్టమర్లకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకుప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా మేడే
శుభాకాంక్షలు
సుతారి, సెంట్రింగ్ సామాను
కిరాయికి ఇవ్వబడును
బొలేరో వాహనము కిరాయికి ఇవ్వబడును
వినాయక ట్రేడర్స్
క్యాన్సర్ హాస్పిటల్, కేబుల్ బ్రిడ్జ్ రోడ్, కరీంనగర్. సెల్: 9849528640, 8121206640

ప్రవాసీ సంక్షేమం... ఏదీ సహకారం?

- ప్రత్యేక నిధి కేటాయించాలని డిమాండ్
- పాలకులు మారుతున్న ప్రవాసీలను పట్టించుకునే వారేరి...
- గల్ఫ్ దేశాల్లో 10 లక్షల మంది తెలంగాణ కార్మికులు



నవతెలంగాణ- సిరిసిల్ల

40 ఏళ్ల కిందట ఉపాధి తోవ పట్టిన కార్మికులు... ఉద్యోగులు దేశం కానీ దేశాల్లో ఇబ్బందులు పడుతూ తమను ఆదుకునే ప్రభుత్వం కోసం వేచి చూస్తున్నారు. పొట్ట చేత పట్టుకొని వేల మైళ్ళ దూరం వెళ్లిన అభాగ్యులు అక్కడ చేయూత కరువై... చేద్దామంటే పని కరవై కొన్నిసార్లు ఉట్టి చేతులతో స్వదేశానికి తిరిగి వస్తున్నారు. ఇంటిల్లిపాదికి ఆసరాగా ఉంటారనుకున్న వాళ్ళు ఎందరో ఉట్టి చేతులతో ఇంటికి తిరిగి వస్తుంటే వారికి చేసిన అప్పులు చెల్లించాలంటూ వేధింపులు.... ఇంటి భారము మోయలేని పరిస్థితులు... ఇలా వెక్కిరింపులే ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వాలు తప్ప ఎవరూ ఆదుకోలేరు. కానీ వాస్తవం ఇందుకు భిన్నంగా ఉంది. ప్రవాసుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు కూడా పట్టించుకోవడం మానేశాయి. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రం నుంచి ఇతర దేశాలకు వెళ్లిన వారి సంక్షేమం కోసం కేటాయింపులు ఏమి చేయకపోవడమే ఇందుకు నిదర్శనం.

తెలంగాణ రాష్ట్రంలోని ప్రధానంగా ఆదిలాబాద్ నిర్మల్ ఆర్మూర్ కరీంనగర్ జగిత్యాల సిరిసిల్ల పెద్దపల్లి జిల్లాల నుంచి నుంచి యూఏఈ, సౌదీ అరేబియా, ఓమన్, కతర్, కువైట్, బెహరాన్ ఇరాక్ ఇజ్రాయిల్ సింగపూర్ మలేషియా తదితర గల్ఫ్ దేశాలకు సుమారు 10 లక్షల మంది తెలంగాణ ప్రజలు వెళ్లారు. ఆయా దేశాలతో పాటు అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ తదితర దేశాలకు కూడా వేల సంఖ్యలో ఉపాధి ఉద్యోగాల కోసం వెళ్లారు. ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లో రాష్ట్రంలోని ఈ జిల్లాలకు చెందినవారు గతంలో కార్మికులుగా వెళ్లిన ఇటీవల ఉద్యోగాల కోసం కూడా వెళ్తున్నారు. గల్ఫ్ దేశాలకు వెళ్తున్న వారు పలు సందర్భాల్లో అష్ట కష్టాలు పడుతున్న అటు కేంద్ర ప్రభుత్వం కానీ ఇటు గత రాష్ట్ర ప్రభుత్వం కానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. అక్కడికి వెళ్లిన వారితోపాటు ఇక్కడ వారి కుటుంబ సభ్యులకు కూడా గల్ఫ్ పాలసీ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లినవారు గల్ఫ్ పాలసీ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. 2014 మేనిఫెస్టోలో గత ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి 500 కోట్ల నిధులు వెచ్చిస్తామని చెప్పింది అంతేకాకుండా చనిపోయిన కుటుంబానికి 5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చింది ఇట్లా మోసానికి కఠిన చట్టాలు తీసుకువస్తామని గత ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేరకపోవడంతో నాలుగు మాసాల క్రితం జరిగిన శాసనసభ ఎన్నికల్లో పలు చోట్ల ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేయడంతో పాటు గల్ఫ్ కార్మికులే ఎన్నికల్లో పోటీ చేశారు రాష్ట్రం నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లినవారు గత ఏడాది 1200 మంది మత్యువాత పడినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇలా మతి చెందినప్పుడు కానీ అక్కడ ఇబ్బందులు ఎదురైనప్పుడు కానీ సంక్షేమ నిధి నుంచి వారి కుటుంబాలకు ఆసరాగా నిలిచే అవకాశం ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.



డిమాండ్లు ఇవి!

గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ఏమేం చేయవచ్చు అక్కడ స్థిరపడిన వారితో పాటు ఇక్కడి వారు కూడా పలు డిమాండ్లు చెబుతున్నారు...

– గల్ఫ్ తో పాటు ఇతర దేశాల్లో స్థిరపడిన వారి సంక్షేమం కోసం ప్రభుత్వం వెంటనే పాలసీ ప్రకటించాలి గల్ఫ్ బిడ్డల భద్రత సంక్షేమం కోసం చట్టసభల్లో విధానపరమైన నిర్ణయాన్ని ప్రకటించాలి ఉద్యోగాల పేరుతో మోసం చేస్తూ అభాగ్యులను గల్ఫ్ దేశాలకు పంపే ఏజెంట్ల పై చర్యలు తీసుకోవాలి

– గల్ఫ్ దేశాల్లో మతి చెందిన వారి కుటుంబాలకు పరిహారం అందజేయాలి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ ఆధ్వర్యంలో హెల్ప్ లైన్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది

– బడ్జెట్లో గల్ఫ్ సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి కేరళ లో విధానం చాలా బాగుంది కేరళ ప్రవాశీల కోసం ప్రత్యేక నిధి కేటాయించారు దీంతో కేరళ వారికి అవసరమైన సమయాల్లో చేయూత లభిస్తుంది అంతేకాకుండా కేరళ రాష్ట్రం నుంచి ఎంబసీలో ఐదు నుంచి పదిమంది కేరళ అధికారులు ఉంటారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ రాష్ట్రం కు చెందిన వారు గల్ఫ్ దేశాల్లో ఉండగా స్వచ్ఛంద సేవలు చేసే వారిని ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించడానికి అక్కడ కోఆర్డినేటర్లుగా నియమించింది ఎన్నారై పాలసీ ద్వారా చనిపోయిన గల్ఫ్ కార్మిక కుటుంబానికి పది లక్షల బీమా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇస్తుంది ఎన్నారై కార్పొరేషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని అమరావతిలో ప్రత్యేక ఎన్నారై సెల్ ను ఏర్పాటు చేసింది దీంతో సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించుకోవచ్చు ఇదే విధానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేస్తే బాగుంటుంది గల్ఫ్ దేశాల్లో ఆదరణ ఉన్న ఉద్యోగాలకు ఉచిత సాంకేతిక శిక్షణ అవగాహన కల్పించాలి మతదేహాలను స్వదేశానికి తెప్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేయాలి

– తెలంగాణ రాష్ట్రం నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లి ఆచూకీ లేకుండా పోయిన వారితో పాటు వివిధ దేశాల్లో జైల్లో మగ్గుతున్న వారి వివరాలను కేంద్ర ప్రభుత్వానికి అందించి భారత రాయబార కార్యాలయం ద్వారా సమస్యలు పరిష్కరించాలి అనుకొని సంఘటనల్లో గాయపడిన అచేతన స్థితిలోకి వెళ్లిన వారికి ప్రభుత్వమే వైద్య చికిత్స అందించాలి.





కార్మికులకు ఉపాధి కరువు... సంక్షోభంలో వస్త్ర పరిశ్రమ

- ప్రభుత్వం ఆర్డర్ ఇస్తేనే నేతన్నల బతుకుల్లో వెలుగు

నవ తెలంగాణ సిరిసిల్ల

రాష్ట్రంలో వస్త్ర ఉత్పత్తి లో పేరు గాంచిన కార్మిక క్షేత్రం అయిన సిరిసిల్ల లో మర మగ్గాలు మూగ బోయాయి. గతంలో లక్షల కొద్దీ పాలిస్టర్ బట్టను ఉత్పత్తి చేసిన సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఇప్పుడు సంక్షోభం నెలకొంది. గత ప్రభుత్వం బకాయిలు చెల్లించక పోవడంతో పాటు ప్రస్తుతం బతుకమ్మ చీరల ఆర్డర్ను ప్రభుత్వం ఇంకా ఇవ్వకపోవడంతో వస్త్ర వ్యాపారులు మర మగ్గలను నిలిపి వేశారు. దీని ఫలితంగా మరమగ్గాలపై ఆధారపడి జీవిస్తున్న ఆసాములు, నేత కార్మికులు పనులులేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు

గత ప్రభుత్వం సంవత్సరం పొడవునా ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చింది. కానీ పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయింది. రోజుకు 15 లక్షల పైగా మీటర్ల వస్త్రాన్ని ఉత్పత్తి చేసే అవకాశం సిరిసిల్లలో ఉంది సంవత్సరానికి సుమారు 40 కోట్ల మీటర్ల వస్త్రాన్ని ఉత్పత్తి చేసే సామర్థ్యం సిరిసిల్లలో ఉంది. కానీ గత ప్రభుత్వం సంవత్సరం పొడవునా 6 కోట్ల మీటర్ల వస్త్రన్ని ఆర్డర్ ఇచ్చింది. ప్రస్తుత ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్డర్లు రాకపోవడం, చేసిన వస్త్రం అమ్ముడు పోక వస్త్ర యాజమాన్యలు తీవ్ర నష్టాల్లో పేరుకుపోయారు. ప్రభుత్వం ఆర్డర్లు ఇవ్వాలని సిరిసిల్ల వస్త్ర వ్యాపారులు ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లారు ప్రతి ఏటా జనవరి ఫిబ్రవరి మాసాల్లోనే బతుకమ్మ చీరల ఆర్డర్ సిరిసిల్ల కార్మికులకు వస్తుంది కానీ ఈ నిలిపి వేశారు. దీని ఫలితంగా మరమగ్గాలపై ఆధారపడి జీవిస్తున్న ఆసాములు, నేత కార్మికులు పనులులేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు.

సిరిసిల్లలో నిలిచిన ఉత్పత్తి ....



రాష్ట్రంలో సిరిసిల్ల, నల్గొండ, భువనగిరి, గంగాధర, గర్శకుర్తి, తంగళ్లపల్లి, ఆలేరు, చేర్యాల, గద్వాల, నారాయణపేట్ ప్రాంతాల్లో మర మగ్గాల పై వస్త్రం ఉత్పత్తి అవుతుంది. అత్యధికగా సిరిసిల్ల లో 35 వేల మర మగ్గాలు ఉండగా, మిగితా అన్ని చోట్ల కలిపి 15 వేల మరమ్మగ్గాలు ఉన్నాయి. అత్యధిక శాతం ఉన్న సిరిసిల్లలో గత కొన్ని రోజుల నుండి వస్త్రోత్పత్తి జరగక సాంచాలు బంద్ పడ్డాయి. దాదాపు 15 వేల మంది కార్మికులు పనులు లేక రోడ్డునపేటా బతుకమ్మ చీరల ఆర్డర్ ను ప్రభుత్వం ఇంకా ఇవ్వలేదు ఒకవేళ ఇచ్చిన ఇప్పటికే గత ప్రభుత్వ హయాంలోని బకాయిలు రావాల్సి ఉండగా పెట్టుబడికి డబ్బు లేకపోవడంతో బతుకమ్మ చీరల తయారీకి ముందుకు వస్తారో లేదో అని సందిగ్ధం కనిపిస్తుంది

పేరుకుపోయిన బకాయిలు...

అధికారిక లెక్కల ప్రకారం 2020 నుంచి 2023 వరకు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు టెస్కో ద్వారా ప్రభుత్వం నేతన్న లకు రూ.265 కోట్ల బకాయి పడింది. 2022 నుండి 2023 రెండు సంవత్సరాలకు 18 కోట్ల యారన్ సబ్సిడి కార్మికులకు చెల్లించాల్సి ఉంది. 265 కోట్లలో 50 కోట్లు బకాయి ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసింది బతుకమ్మ చీరల బకాయిలు గత ప్రభుత్వం చెల్లించక పోవడంతో వస్త్ర ఉత్పత్తిపై పెట్టుబడి పెట్టిన యజమానులు నష్ట పోతున్నారు. దీంతో ఏమి చేయలేక సాంచాలను బంద్ పెట్టే పరిస్థితి నెలకొంది.

రోడ్డున పడ్డ కార్మికులు ...

సిరిసిల్లలో 35 వేల మరమగ్గాలున్నాయి. వస్త్ర పరిశ్రమ సంక్షోభంతో ప్రత్యక్షంగా 15వేల మంది పైగా కార్మికులు రోడ్డున ఫడే పరిస్థితి కనిపిస్తుంది పరోక్షంగా సిరిసిల్ల ప్రాంతంలోని వ్యాపారాల్లో సంక్షోభం నెలకొంది పనులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఇట్టి సమస్యపై దష్టి సారించక పోతే సిరిసిల్లలో గతంలో మాదిరిగా నేతన్న లు ఆకలి కేకలతో అలమటించే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల సంక్షేమంపై దష్టి సారించాల్సిన అవసరం కనిపిస్తుంది ప్రభుత్వానికి అవసరమయ్యే వస్త్ర ఆర్డర్లను ఇచ్చి ఉపాధి కల్పిస్తే సిరిసిల్లకు పూర్వం వైభవం రానుంది

యూపీవీసీతో ఇంటి అందం రెట్టింపు

- యూపీవీసీతో ఇంటి అందం రెట్టింపు
- యూపీవీసీ కిటికీలు, తలుపులకు భారీ డిమాండ్
- వినియోగానికి ఆసక్తి చూపుతున్న ప్రజలు
- కరీంనగర్‌లో యూపీవీసీ వేకాకు భలే డిమాండ్
- 50 మందికి ఉపాధి కల్పిస్తున్న స్మార్ట్ విండో సొల్యూషన్స్



పరిశీలిస్తున్న అప్పటి సీఎం కేసీఆర్ (ఫైల్)





నవతెలంగాణ - కరీంనగర్

ఇంటికెవరొచ్చినా వారికి స్వాగతం పలికేవి తలుపులే. అందుకే అవి ఎంత అందంగా ఉంటే ఆ ఇంటి అందం రెట్టింపు అవుతుంది. అయితే గతంలో తలుపులు, కిటికీలను కలపతో చేయించేవారు. వీటి మన్నిక కొన్నేళ్లే ఉంటుంది. వీటి స్థానంలో ఇప్పుడు విపణిలోకి యూపీవీసీ తలుపులు, కిటికీలు వచ్చేశాయి. కలపతో చేసిన తలుపులు కిటికేలకు చెదలు పట్టే అవకాశం ఉంది. తక్కువ కాలం మన్నిక ఉంటుంది. అదే సమయంలో యూపీవీసీ ఉత్పత్తులు మన్నికతో పాటు భద్రతనూ కలిగిఉంటాయి. అవసరానికి అనుగుణంగా వీటిని డిజైన్ చేసుకోవచ్చు. ఇంటికి అదనపు అందాన్ని తీసుకొస్తుండటంతో చెక్కకు చెక్ చెప్పి యూపీవీసీ విండోలకు మొగ్గు చూపుతున్నారు. ధరలు కూడా అందుబాటులో ఉండటం, లెక్కలేనన్ని రంగులూ అందుబాటులో ఉండటం, మన్నిక విషయంలోనూ నాణ్యంగా ఉండటంతో వీటికి డిమాండ్ పెరుగుతోంది.



ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా విస్తృత శ్రేణి గ్లేజింగ్ ఎంపికలో లభిస్తుంది. కస్టమర్ అవసరాలకు అనుగుణంగా వీటిని తీర్చిదిద్దుతున్నారు. తయారీ దారులు , లోపల ,వెలుపల వివిధ రంగులలో లభిసస్తున్నాయి. కొత్త భవనాలతో పాటు పాత ఇండ్ల పురర్దురణలోనూ యూపీవీసీ ఉత్పత్తులను వినియోగిస్తున్నారు. కావాల్సిన సైజ్‌లో లభ్యమవ్వడం వీటి ప్రత్యేకత విండోలు , సైడ్ డోర్లు , గది అంత వెడల్పు ఉన్న దర్వాజలూ అందుబాటులో ఉంటున్నాయి. ఇన్ని ప్రత్యేకతలు ఉండటంతో భవన నిర్మాణ రంగానికి చెందిన నిపుణలు యూపీవీసీ ఉత్పత్తులను వాడాలిన సూచిస్తున్నారు.

యూపీవీసీ తలుపులు కిటీకిలు మన్నికైనవి..

- యూపీవీసీ తలుపులు, కిటికీలు అన్ని రకాల వాతావరణ పరిస్థితులను సులువుగా తట్టుకోగలవు. బలమైన గాలి, భారీ వర్షం వంటి ఉపద్రవాలను తట్టుకునే గుణం వీటి సొంతం.

- సాధారణ తలుపులు నీటిలో తడిస్తే బిగుతుగా తయారవుతాయి. అదే యూపీవీసీ తలుపులు, కిటికిలు 300 పీఏ వరకు నీటిలో తడిచినా కూడా బిగుతుగా మారవు. వీటి జీవితకాలం సుమారుగా 30 ఏళ్లు.యూపీవీసీ తలుపులు, కిటికీలకు క్రమం తప్పకుండా నిర్వహణ చేయాల్సిన అవసరం లేదు. వీటికి చెదలు, తప్పు పట్టడం వంటివి పట్టవు. ఎందుకంటే వీటి తయారీలోనే చెదలు, తుప్పును నియంత్రించే గుణం ఉంటుంది. మాటిమాటికీ రంగులు వేయాల్సిన అవసరం కూడా లేదు. అగ్ని ప్రమాదాల సమయాల్లో సాధారణ తలుపులు, కిటికీలు చాలా ప్రమాదంగా మారతాయి. అదే యూపీవీసీ తలుపులు, కిటికీల తయారీలో అగ్ని నిరోధక ద్రవ్యాలను వాడతారు. దీంతో అగ్ని ప్రమాదాలు జరిగినా మంటలను ఒక గది నుంచి వేరే గదుల్లోకి వెళ్లనీయదు. దీంతో నష్టం చాలా వరకు తగ్గుతుంది.యూపీవీసీ తలుపులు, కిటికీలకు శబ్దాన్ని, ఉష్ణాన్ని నిరోధించే గుణం ఉంటుంది. బయటి నుంచి 80 శాతం శబ్దాన్ని, 60 శాతం ఉష్ణాన్ని ఇంట్లోకి రానివ్వకుండా అడ్డుపడుతుంది. దీంతో ఇంట్లో విద్యుత్ వినియోగం చాలా వరకు తగ్గుతుంది. కనీసం 30 శాతం విద్యుత్‌ను ఆదా అవుతుంది. సాధారణ తలుపులు, కిటికీలకు వేసే రంగులు గాల్లోకి రసాయనాలు వెదజల్లుతాయి. అందే యూపీవీసీ తలుపులు, కిటికీలు పర్యావరణహితమైనవి. అంతేకాకుండా యూపీవీసీ తలుపులు, కిటికీలకు ఉండే స్క్రూలు, గ్రిల్స్ బయటికి కన్పించవు. దీంతో దొంగలు వీటిని చేధించడం అంత సులువు కాదు.



ఐదేండ్లలో 50 మందికి ఉపాధి ..

నాణ్యమైన యూపివీసీకి కేరాఫ్ స్మార్ట్ విండో సోల్యూషన్స్

కష్టపడితే ఫలితం వస్తుందనే నానుడిని నిజం చేశారు. కరీంనగర్‌కు చెందిన పి.మహేందర్, ఏ.శ్రీధర్ , యూపీవీసీ కంపెనీలో కోనాళ్లు పనిచేసి సోంతంగా పెట్టుకోని నలుగురికి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో బయటకు వచ్చి సోంతంగా స్మార్ట్ విండోస్ సోల్యూషన్స్ పేర కరీంనగర్ జిల్లాకేంద్రంలోని పద్మనగర్ పరిశ్రామిక వాడలో సంస్థను నెలకొల్పారు. సంస్థను ప్రారంభించినప్పుడు ఐదుగురితో మొదలై నేడు 50 మందకి ఉపాధి కల్పిస్తుంది. వేకా కంపెనీ అథరైజ్డ్ డీలర్ షిప్ తీసుకోని ఉత్తర తెలంగాణలో వీరు అందించే వేకా ప్రొడెక్ట్స్‌కు భలే డిమాండ్ పెరిగింది. నాణ్యమైన తలపులు, కిటీకిలు అందించడంలో మేము పాటిస్తున్న నమ్మకమే మా విజయానికి కారణంమంటున్నారు. ఈ సందర్భంగా వారి మాటాల్లోనే యూపీవీసీ గూర్చి .. యూపీవీసీ అంటే అన్‌ప్లాస్టిసైజ్డ్ పాలీవినైల్ క్లోరైడ్ . ఇంటి నిర్మాణంలో గతంతో పోల్చితే కలపకు ప్రాధాన్యం బాగా తగ్గింది. దాని స్థానంలో యూపీవీసీ ఉత్పత్తుల వినియోగం క్రమంగా పెరుగుతున్నది. ఉడెన్ కిటీకిలతో పోలిస్తే వీటి ధర కూడా తక్కువే ,మన్నికి విషయానికి వ్తే ఒక్కసారి బిగిస్తే సంవత్సరాల తరబడి ఉండిపోతాయి.. ఒకప్పుడు మెట్రో నగరాలకే పరిమితమైన యూపీవీసీ తలుపులు, కిటికీల వాడకం ప్రస్తుతం ద్వితీయ, తతీయ శ్రేణి పట్టణాల్లోనూ పల్లెలకు కూడా విస్తరించింది. అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకోవటం దీని ప్రత్యేకత. ఎక్కువ జీవితకాలం, పర్యావరణ అనుకూలం కలిసొచ్చే అంశాలు. స్థానికంగా ఉత్పత్తి పెరగడంతో ఎక్కువ మోడళ్లు తక్కువ ధరకే అందుబాటులో ఉంటున్నాయి. నగరంలోనే యూనిట్ ను నెలకొల్పి యూపీవీసీ ఉత్పత్తులను తయారు చేస్తున్నాం. దీని ద్వారా 50 మంది ఉపాధి పోందుతున్నారు. మే డే సందర్భంగా కార్మికులకు మే డే శుభాకాంక్షలు.

స్మార్ట్ విండో సొల్యూషన్స్ నిర్వాహకులు
పి.మహేందర్, ఏ.శ్రీధర్

వెల్ఫేర్ బోర్డు లేక హమాలీల అవస్థలు

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట పట్టణం వాణిజ్య, వ్యాపారాలతో దినదినాభివృద్ధి చెందుతోంది. వ్యవసాయ మార్కెట్, సహకార సంఘం, బజారు హమాలీలు, రైస్, కాటన్ మిల్లుల, మార్క్‌ఫెడ్, ఎస్‌డబ్ల్యూసి, సిడబ్ల్యూసి, సివిల్ సప్లై గోదాములు, ప్రైవేటు గోదాములు, ఐకెపి సెంటర్లు, ట్రాన్స్పోర్ట్ కార్మికులు, సిమెంటు ఐరన్ షాపు హమాలీ కార్మికులు, ఇటుక బట్టీల కార్మికులు మొత్తము కలిపి జమ్మికుంటలో సుమారు 2500 మంది కార్మికులు, హుజురాబాద్ నియోజకవర్గంలో సుమారు పదివేల మంది పనిచేస్తున్నారు.

ప్రజాస్వామిక వ్యవస్థలో రాజ్యాంగం ప్రజలకు దేశ సంపదపై పూర్తి హక్కులిచ్చింది. కానీ మన పాలకులు రాజ్యాంగ హక్కులను అణిచివేస్తూ ప్రజలకు పాశవికంగా దాడులు చేస్తూ, ప్రజల సహజ సంపదలను ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్లకు కారు చౌకగా అప్పగించేందుకు, రైతు, కార్మిక, పౌరులను ఇబ్బందులపాలు చేస్తున్నారు. కేవలం పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను మారుస్తున్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక చర్యలు ప్రభుత్వ రంగ పరిశ్రమలకు అమ్మడాన్ని 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడాన్ని కాంట్రాక్టికిరణకు వ్యతిరేకంగా కేంద్రంపై కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు ఐక్య పోరాటాలకు పూనుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. పోరాటం ద్వారా మాత్రమే తమ హక్కుల్ని కాపాడుకోగలుగుతారు.

హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తమ మ్యానిఫెస్టోలో హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఏర్పాటు చేయాలని కార్మిక సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం రూపకల్పన చేయాలని కోరుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అసంఘటిత రంగ కార్మికులు ఉపాధి కోసము ఉద్యమించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

కార్మికులు సంఘటితంగా పోరాడాలి

కార్మికులు తమ హక్కులను పోరాడి సాధించుకోవాలని కార్మిక సంఘ నాయకులు పిలుపునిస్తున్నారు. అమరవీరుల స్ఫూర్తితో సంఘటితం కార్మికులు కావాలి. ప్రపంచ కార్మిక వర్గము 138వ మే డే ను కార్మిక వర్గ పోరాటాల దీక్ష దినంగా జరుపుకోవాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. హమాలీ కార్మికులకు సంవత్సరంలో 6 నెలలు మాత్రమే పని దొరుకుతుందని, మిగతా ఆరు నెలలు ఖాళీగా ఉండటం వలన కుటుంబ పోషణ భారంగా మారింది. భవన నిర్మాణ కార్మికులకు మాదిరిగానే హమాలీ కార్మికులకు కూడా ఐడి కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

పిఎఫ్ కట్టకపోతే చర్యలు తీసుకోవాలి

ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, పెట్రోల్ బంకులు, జిన్నింగ్, రైస్, కాటన్ మిల్లులో, అన్ని రంగాల షాపులో పనిచేసే గుమస్తాలకు పిఎఫ్ కట్టాలని చట్టాలు ఉన్నప్పటికీ, చాలామంది వారి యజమానులు కార్మికులకు పిఎఫ్ కట్టడం లేదని విమర్శలు ఉన్నాయి. సంబంధిత అధికారులు, లేబర్ అధికారులు చూసి చూడనట్లు ఉండడం వలన కార్మికులకు అన్యాయం జరుగుతుందని కార్మిక సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గుంటి సామ్రాజ్యం



తెలంగాణ రాష్ట్రంలో 10లక్షల మంది హమాలీలు పనిచేస్తుండగా, అందులో రెండు లక్షల మంది బీహార్ రాష్ట్రానికి చెందిన వారే ఉన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఒక చట్టం తీసుకురావాలి. వలస కూలీ చట్టం వలన ఇతర రాష్ట్రాల వారు రావడం వలన, స్థానికులు, హమాలీ కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ యాజమాన్యాలు కట్టడం లేదు. కార్మిక చట్టాన్ని అమలు చేయడం లేదు. ఈ విషయంపై లేబర్ అధికారుల పర్యవేక్షణ కొరవడింది. ప్రభుత్వమే కార్మికులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కార్మికుల సంక్షేమం కోసం పాటుపడాలి.

కార్మిక చట్టాలను అమలు చేయాలి

కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు చిలుముల స్వప్న

నవతెలంగాణ - చొప్పదండి



కార్మిక చట్టాలను అమలు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు చిలుముల స్వప్న అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ 138వ మే డే శుభాకాంక్షలు చొప్పదండి మండల కార్మికులకు తెలిపారు. చికాగో అమరవీరుల స్ఫూర్తిగా ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలన్నారు. అమెరికాలోని చికాగో నగరంలో చిందించిన కార్మికుల రక్తం నుండి ఉద్భవించిన అనేక కార్మిక పోరాటాలతో తన అస్తిత్వాన్ని చాటుకున్నది. పనికి తగ్గ వేతనం ఇవ్వాలన్నారు.

'పది' ఫలితాల్లో శ్రీచైతన్య మల్కాపూర్ బ్రాంచ్ ఘన విజయం

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ నగరంలోని మల్కాపూర్ శ్రీ చైతన్య బ్రాంచ్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఘన విజయం సాధించారు, 100శాతం ఉత్తీర్ణతతో ముందు స్థాయిలో నిలిచారు. ఉవిద్యార్థులు కష్టానికి, ఉపాధ్యాయుల తోడ్పాటుకు తగిన ఫలితం లభించిందని యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఉత్తమ గ్రేడ్లు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపింది. విద్యార్థులను పాఠశాల చైర్మెన్ మల్లెపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య ,ఏజీఎం ఎం. రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, ప్రిన్సిపాల్ కష్ణవేణి , అకడమిక్ డీన్ జయవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్ శ్రీవిద్య, డీన్ జయవర్ధన్

గుండు, అరగుండులను చిత్తు చేయాలి

సెమీఫైనల్స్‌లో కేసీఆర్‌ను ఓడించినట్టే.. ఈ ఫైనల్స్‌లో బీజేపీని ఓడించాలి

- కాంగ్రెస్ జనజాతర బహిరంగసభలో సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు
- బీఆర్ఎస్, బీజేపీలపై మాటలతూటాలతో' హస్తం' శ్రేణుల్లో జోష్
- విజయవంతమైన కాంగ్రెస్ జన గర్జన సభ
- లోక్‌సభ పరిధిలోని నలుమూలల నుంచి భారీగా హాజరైన కాంగ్రెస్ శ్రేణులు
- రాజేందర్‌రావుకు లక్షకు పైగా మెజార్టీ ఇస్తామని ఘంటాపథంగా ప్రకటన



తెలంగాణకు కేంద్రంలోని బీజేపీ సర్కారు గాడిదగుడ్డు ఇచ్చిందంటూ గుడ్డు బొమ్మతో సీఎం ప్రదర్శన, సభకు హాజరైన జనం

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / జమ్మికుంట

కరీంనగర్‌లో అరగుండు సంజయ్, నిజామాబాద్‌లో గుండు అరిండ్‌ను ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలి. మొన్నటి సెమీ ఫైనల్స్‌లో కేసీఆర్‌ను ఓడించినట్టుగానే.. ఇప్పుడు జరగుతున్న ఫైనల్స్‌లో మోడీని గుజరాత్‌కు, బీజేపోళ్లను సూరత్‌కే పరిమితం చేస్తూ బీజేపీని ఓడించాలి.' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీ, బీఆర్ఎస్‌లపై మాటలతూటాలతో 'హస్తం' శ్రేణుల్లో జోష్ నింపారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర వేదికగా కరీంనగర్ అభ్యర్థి వెలిచాలను పార్లమెంట్‌కు పంపించాలని పిలుపునిచ్చారు. మంగళవారం కాంగ్రెస్ జనగర్జన సభతో జమ్మికుంట పట్టణంతో జనజాతరను తలపించింది.కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు విజయాన్ని కాంక్షిస్తూ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణంలో జనగర్జన సభను నిర్వహించింది. ఈ సభకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుండి వేలాది మంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వెలిచాల అభిమానులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలుమార్లు విద్యావంతుడైన రాజేంద్ర రావుకు లక్ష మెజార్టీ ఇస్తారా అంటూ రేవంత్ రెడ్డి అడిగినప్పుడల్లా జైకొడుతూ పార్టీ శ్రేణులు సభా ప్రాంగణం దద్దరిల్లేలా నినదించారు. అరగుండు బండి సంజయ్.. గుండు అరవింద్ లు తెలంగాణలో నియంత ఎంపీలు అని, రాష్ట్రంలో కారు పార్టీ గ్యారేజీకి పోపయిందని, పార్టులుగా వీడదీసి పాత ఇనుముకు వేయాల్సి వచ్చిందంటూ వ్యాఖ్యలు చేస్తూ సీఎం తన పార్టీ శ్రేణుల్లో పుల్ జోష్ నింపారు. ఐదేళ్లుగా ఎంపీగా ఉన్న బండి సంజయ్ చేసిన అభివద్ధి కార్యక్రమాలు శూన్యమై తేటతెల్లం కావడంతోపాటు, ఆయన చేసిన మోసంపైన ప్రజలు గుర్రుగా ఉన్నారని అన్నారు. 24 గంటలు రామ జపం చేస్తూ రాక్షస పాలన కొనసాగిస్తున్నారని బీజేపీ టార్గెట్‌గా మాట్లాడారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ, కొండగట్టు ఆలయాలకి ప్రసాద్ స్కీం ద్వారా నిధులు తేలేని బండి సంజయ్ దేవుడ్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లి, బండి వైఫల్యాలను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. దివంగత జగపతిరావు రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఒక దఫా ఎమ్మెల్సీగా కరీంనగర్ కు చేసిన సేవలు మరువ లేనివన్నారు. ఆయన తనయుడు రాజేందర్ రావును ఎంపీగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

జనజాతర సభలో ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, హుజురాబాద్ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ , సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి, ఇతర ముఖ్యనేతలు, సహా పెద్దఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

పదేళ్ల పాలనలో బీజేపీ ప్రజల నడ్డి విరిచింది

కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు


సీఎంకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే సత్యం, కరీంనగర్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు

పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పాలనలో ప్రజలు గోసపడ్డారని, అన్ని వస్తువుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచిందని కాంగ్రెస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు విమర్శించారు. 2014లో 60 రూపాయలు ఉన్న పెట్రోల్ ధరలు నేడు 105 రూపాయలకు చేరాయని, 12 శాతం ఉన్న జీఎస్టీని 18 శాతానికి పెంచడంతో నిత్యవసర వస్తువుల ధరల పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ కనీసం 2లక్షల ఉద్యోగాలూ ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. రాముడు పేరు చెప్పుకుంటూ రాక్షసుడి పాలన కొనసాగిస్తున్న బీజేపీని మే 15 జరగబోయే ఎన్నికల్లో పాతాళానికి తొక్కేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జగపతిరావు తనయుడుగా తమ ముందుకు వస్తున్న తనను ఒక్కసారి ఆశీర్వదించి ఎంపీగా గెలిపించాలని కోరారు.

నోటీసులిస్తే గజగజ వణికే ప్రభుత్వంకాదిదీ...

- ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఘోరపరాభవం తప్పదు
- భార్య మంగళసూత్రాలు అమ్ముకున్న సంజయ్‌కి
- కోట్ల రూపాయలెక్కడివి?
- రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్‌ను గెలిపించాలే!
- వెలిచాల రాజేందర్‌రావును పార్లమెంట్‌కు పంపించాలి
- రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్


మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

నోటీసులిస్తే గజగజ వణుకుతూ ఢిల్లీ వెళ్తామని బీజేపీ అనుకున్నది. కానీ ఇక్కడ వణికే ప్రభుత్వం కాదు.. వణికించే సర్కారు అని తెలియదని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తొలి, రెండో దశ ఎన్నికల్లోనే బీజేపీ ఓటమి తేలిపోయిందని, అందుకే ప్రధాని స్థాయిలో ఉన్న మోడీ దిగజారి మాట్లాడుతున్నాడని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు, ఎస్టీ,ఎస్సీ, బీసీ, మైనార్టీలు సహా బలహీనర్గాల రిజర్వేషన్ల భద్రతకు కాంగ్రెస్‌ను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని, కరీంనగర్ నుంచి రాజేందర్‌రావును పార్లమెంట్‌కు పంపించాలని కోరారు. కాంగ్రెస్ జనజాతర సభలో పొన్నం ప్రసంగిస్తూ దేశంలో ప్రజాస్వామ్యం కాపాడాలంటే ,రాజ్యాంగం నాలుగు కాలాల పాటు ఉండాలంటే స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ వారసులంగా రాహుల్ గాంధీ నాయకత్వంలో మరింత కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. తాను ఐదేండ్లు కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు తెలంగాణ కోసం పోరాడుతూనే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానన్నారు. తన తరువాత వచ్చిన వినోద్ కుమార్‌గానీ, ఇప్పుడు సంజయ్‌గానీ చేసిన ఏ ఒక్క పనీ లేదన్నారు. ఒడి సంజయ్ మతపరమైన అంశాలు , వివాదాస్పదమైన అంశాలు తప్ప నియోజవర్గ ప్రజల కష్టాలు గానీ, అభివద్ధి కోసం ఎప్పుడు పట్టించుకోలేదని విమర్శించారు. ప్రచారంలో బీజేపీ వాళ్ల 'రాముడి ఫోటో వచ్చిందా? అక్షింతలు వచ్చాయా.'? అని అడుగుతున్నారు తప్ప తాము చేసిన అభివృద్ధి ఏంటో చెప్పుకోలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నారన్నారు. రిజర్వేషన్ల కు వ్యతిరేకంగా మాట్లాడే బండి సంజయ్ ని ఇంటికి పంపించాలని కోరారు. నామినేషన్ కోసం భార్య మంగళ సూత్రాలు అమ్ముకున్నాననిచెప్పుకున్న వ్యక్తి ఇప్పుడు కోట్ల రూపాయలు ఎక్కడి నుండి ఖర్చు పెడుతున్నవాని ప్రశ్నించారు. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాలా రాజేందర్ రావు గారు చదువుకున్న వ్యక్తని, ఆయనను పార్లమెంట్‌కు పంపించి అభివృద్ధి సాధించుకోవాలన్నారు.

రైతుల పట్ల కేవలం బీఆర్ఎస్‌కే ప్రేమ

- పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు అభివద్ధికి పట్టం కట్టాలి
- ఎంపీగా కరీంనగర్‌కు స్మార్ట్‌సిటీ హోదా, రూ.వెయ్యి కోట్ల నిధులు తెచ్చా
- ఐదేండ్ల పదవీకాలలో సంజయ్ ఐదు కొత్తలు తేలేదు..
- రాష్ట్రాన్ని బాగుపర్చాలన్నా.. రక్షించాలన్నా.. బీఆర్ఎస్ గెలుపు అవశ్యం
- బీఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వినోద్‌కుమార్


మాట్లాడుతున్న బీఆర్ఎస్ కరీంనగర్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్

నవతెలంగాణ - కరీంనగర్ రూరల్

రైతుల పట్ల కేవలం బీఆర్ఎస్ మాత్రమే ప్రేమ ఉందని, రాష్ట్రంలో అధికారంలో వచ్చి నాలుగునెలల్లోనే అన్నదాతల పట్ల కాంగ్రెస్ వ్యవహరిస్తున్న కక్షపూరిత వ్యవహారం బయటపడిందనిబీఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌అన్నారు. తాను ఎంపీగా ఉన్న 2014-2019 మధ్యకాలంలోనే కరీంనగర్ స్మార్ట్‌సిటీ హోదా.. రూ.వెయ్యి కోట్ల నిధులు తెచ్చానని, రహదారులు, రైల్వేలైన్లు, ఇతర ఎన్నో అభివృద్ధి పనులు చేశానని తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అభివృద్ధికే పట్టం గట్టి, తెలంగాణ రక్షణ కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కరీంనగర్ రూరల్ మండలంలోని చామన్‌పల్లిలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో వినోద్‌కుమార్ ప్రసంగించారు. రూతులు అవస్థలు పడొద్దని రైతుబంధు పథకానికి రూపకల్పన చేసింది బీఆర్ఎస్ అని, ఇలా పెట్టుబడినిచ్చిన ప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేదని అన్నారు. రైతులకు నార్లు పోసేప్పుడు ఇవ్వాల్సిన రైతుబంధు వరి కోతల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరకొరగా ఇస్తోందని, రైతుబీమా అమలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో ఎండిపోయిన ప్రాజెక్టులు, చెరువులు కండ్ల ఎదుటే కనిపిస్తున్నాయని అన్నారు. ఆ ప్రభుత్వ అసమర్థతతోనే రాష్ట్రంలో కరువు వచ్చిందన్నారు. నదుల అనుసంధానం పేరుతో కేంద్రంలోని బీజేపీ కుట్ర చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. బండి సంజయ్ ఎప్పుడైనా తెలంగాణ కోసం ఒక్క మాట మాట్లాడలేదని, కనీసం ఒక్క గుడి, బడి కూడా తేలేదని విమర్శించారు. పార్లమెంట్ లో ఏనాడు బండి మాట్లాడలేదన్నారు. నలుగురు బీజేపీ ఎంపీలు, ముగ్గురు కాంగ్రెస్ ఎంపీలు గెలిచి ఒక్క సారి కూడా నవోదయ పాఠశాల కోసం ఒక్క మాట మాట్లాడలేదని చెప్పారు. కానీ బీఆర్ఎస్ సర్కారు కరీంనగర్‌లో రూ.50కోట్లతో తిరుమల తిరుపతి దేవస్థానానికి పునాదులు వేసిందని, కొండగట్టు ఆలయానికి 334 ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరించిందన్నారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు, పదేండ్లు అధికారంలో ఉండి కేంద్రం నుంచి తెలంగాణకు రూపాయి ఇవ్వని బీజేపీ తగిన గుణపాఠం చెప్పి ఈ ఎన్నికల్లో తనను భారీమెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయనవెంట కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సహా బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

వాణినికేతన్ విజయకేతనం



నవతెలంగాణ - కరీంనగర్

పదవ తరగతి ఫలితాల్లో స్థానిక మంకమ్మతోటలోని వాణినికేతన్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జీపీఏ గ్రేడ్‌ను సాధించిడంతో పాటు వంద శాతం ఉత్తీర్ణతతో గగనతలంలో విజయపతకాన్ని ఎగరవేశారని పాఠశాల డైరెక్టర్ పి.రేణుక తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 52శాతం విద్యార్థులు 9 జీపీఏ అఖండ విజయం సాధించి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నిలిచారన్నారు. డి.శశాంక్, ఎం.భువనవిజయ్, కే.కశ్యపవద్ర, ఎస్.సాయిలాస్య 10జీపీలు సాధించారని తెలిపారు. విలువలతో కూడిని విద్యకే ధ్యేంగా ఉంటూ సమాజాభివృద్ధికి తోడ్పడే విధంగా అప్రతమితంగా ముందుకు దూసుకెళ్తూ విద్యార్థులను తీర్చిదిద్దడం వాణినికేతన్ ప్రత్యేకత అన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

పదో తరగతి ఫలితాలలో సిద్ధార్థ ప్రభంజనం

32 మంది విద్యార్థులకు 10జీపీఏ

విద్యాసంస్థల చైర్మన్ శ్రీపాల్‌రెడ్డి



నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ మంకమ్మతోట, భగత్‌నగర్ సిద్ధార్థ విద్యా సంస్థల విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో విజయభేరి మోగించారు. 32 మంది విద్యార్థులు 10 జీపీఏ, 21 మంది విద్యార్థులు 9.8 జీపీఏ సాధించగా, 176 మంది విద్యార్థులు 9 జీపీఏ అంతకన్నా ఎక్కువ పాయింట్లు సాధించి పాఠశాల కీర్తిని నలుదిశల చాటారు. ఇందులో భగత్‌నగర్ నుండి 101 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 19 మంది విద్యార్థులు 10 జీపీఏ, ఆరుగురు విద్యార్థులు 9.8 జీపీఏలు సాధించగా 67 మంది విద్యార్థులు 9 జీపీఏ అంతకన్నా ఎక్కువ పాయింట్లు సాధించారు. అదే విధంగా మంకమ్మతోట క్యాంపస్ నుండి 206 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 13 మంది విద్యార్థులు 10 జీపీఏ, 15 మంది విద్యార్థులు 9.8 జీపీఏలు సాధించగా, 109 మంది విద్యార్థులు 9 జీపీఏ అంతకన్నా ఎక్కువ పాయింట్లు సాధించి విజయకేతనం ఎగురవేసారు. ఈ విద్యాసంవత్సరం మొత్తం 307 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, 99శాతం ఉత్తీర్ణతతో విజయ ప్రభంజనం సృష్టించారు. ఈ ఫలితాల పట్ల పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్‌రెడ్డి హర్షం వ్యక్తపరుస్తూ, ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికి పేరు, పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విజయదుందుబి



నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ జ్యోతినగర్‌లోని సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు మంగళవారం ప్రకటించిన 10వ తరగతి ఫలితాలలో 100శాతం ఉత్తీర్ణులైనట్లు పాఠశాల చైర్మెన్ సీహెచ్.శ్రీనివాసరావు తెలిపారు. గర్రెపల్లి సాత్విక రాణి 10 జీపీఏ, చింతపల్లి శ్రాగ్వి 9.8 జీపీఏ, పల్లెర్ల రోహిత్ 9.7 జీపీఏ, సజ్జన శ్రేయాస్ 9.7జీపీఏ, సీహెచ్.దీయ 9.5జీపీఏ, జి.అఖిల 9.5జీపీఏ, 9.0. జీపీఏపైన 21మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఉత్తర్ణత సాధించిన విదార్థులను పాఠశాల చైర్మన్ సిహెచ్.శ్రీనివాస్‌రావు, డైరెక్టర్ సిహెచ్.నీలిమ, ఉపాధ్యాయులు పుష్పగుచ్చాలతో అభినందించారు.

పదోతరగతి ఫలితాల్లో రత్నం ప్రభంజనం




నవతెలంగాణ - కరీంనగర్

పదవ తరగతి ఫలితాల్లో స్థానిక విద్యానగర్‌లోని రత్నం పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జీపీఏ గ్రేడ్‌లను సాధించి ప్రభంజనం సృష్టించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కే.రమేష్, ప్రిన్సిపాల్ కే.ప్రవీణ్ తెలిపారు. మంగళవారం పాఠవాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ 11 మంది విద్యార్థులు 10జీపీఏ, 17 మంది విద్యార్థులు 9.8జీపీఏ, 13 మంది విద్యార్థులు 9.7జీపీఏ ఆపైన ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. పాఠశాల వ్యవస్థాపకులు కే.రత్నయ్య, పాఠశాల కరస్పాండెంట్ కే.రమేష్, ప్రిన్సిపాల్ కే.ప్రవీణ్ ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ఈ అద్భుత ఫలితాల సాధనలో తోడ్పడిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం 10జీపీఏ సాధించడం తమ పాఠశాలలో ఒక ఆనవాయితీగా మారిందని పేర్కొన్నారు.

లారెల్ విద్యార్థుల విజయదుందుబి

నవతెలంగాణ - కరీంనగర్



పదోతరగతి ఫలితాల్లో సప్తగిరికాలనీలోని లారెల్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జీపీఏ సాధించి విజయకేతనం ఎగరవేశారని పాఠశాల కరస్పాండెంట్ బి.వెంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ బి.మంజులరావు తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 10 విద్యార్థులు 10జీపీఏ, 10 మంది విద్యార్థులు 9.8జీపీఏ సాధించినట్లు తెలిపారు. 41 మంది విద్యార్థులు 9 జీపీఏకు పైగా సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ఈ అద్భుత ఫలితాల సాధనలో తోడ్పడిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

కాకతీయ విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ - కరీంనగర్



నగరంలో కట్టరాంపూర్‌లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాల విద్యార్థులు ఎస్ఎస్సీ ఫలితాలలో వరుసగా 10జీపీఏ సాధించి విజయకేతనం ఎగురవేశారు. మంగళవారం విడుదలైన ఎస్ఎస్సీ - 2024 ఫలితాలలో ఇద్దరు విద్యార్థులు ఔషా శ్రీనివాసన్, కె.శశాంక్ 10జీపీఏతో, ముగ్గురు విద్యార్థులు హేమంత్, ఎ.శివాని, నందిని 9.8 జీపీఏతో మొత్తంగా 13 మంది విద్యార్థులు 9.0 జీపీఏ సాధించారని పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ తెలిపారు. పాఠశాల నుండి పబ్లిక్ పరీక్షలకు హాజరైన విద్యార్థులు అందరూ ఉత్తీర్ణతతో 100శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఉత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులను అభినందించారు. సహకరించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ దశరథం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌ని ఓడించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి


బహిరంగ సభలో ప్రసంగిస్తున్న మిల్కూరి వాసుదేవరెడ్డి


నవతెలంగాణ - జమ్మికుంట

కరీంనగర్ ఎంపీ స్థానం బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌ని ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో కాంగ్రెస్ నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఐదు సంవత్సరాల నుండి ఇక్కడ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. మతాల పేరుతో రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి సీపీఐ(ఎం) మద్దతు ఇస్తున్నదని. కరీంనగర్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్‌రావుకు ఓటు వేసి మంచి మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

రాష్ట్రస్థాయిలో 135 అత్యధిక 10జీపీఏలతో అల్ఫోర్స్ ప్రభంజనం

- అత్యుత్తమ బోధనతోనే అగ్రశేణి ఫలితాలు

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి


విద్యార్థులను అభినందిస్తున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్

అత్యుత్తమ బోధన ద్వారా అగ్రశేణిలో ఫలితాలను సాధించవచ్చని, ఉజ్వల భవిష్యత్తుకు పునాది అని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనిటాట్స్ ప్రాంగణంలో 10వ తరగతి ఫలితాలలో అల్ఫోర్స్ గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్‌కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ 10 జిపిఏలు సాధించడం పట్ల ఏర్పాటు చేసిన విజయోత్సవ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అల్ఫోర్స్ గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్‌కు చెందిన అత్యధిక 135 మంది విద్యార్థులు 10జిపిఏ సాధించడం చాలా గొప్ప విషయమని తెలుపుతూ జిల్లాలో అగ్రగామిగా కొనసాగటం చాలా స్ఫూర్తిదాయకమన్నారు. అత్యుత్తమ ఫలితాలకు అల్ఫోర్స్ నిర్వచనమని చెప్పారు. 139 మంది విద్యార్థులు 9.8 జిపిఏ సాధించారని, 113 మంది విద్యార్థులు 9.7 జిపిఏ సాధించారని తెలిపారు. 1140 మంది విద్యార్థులకు 747 మంది విద్యార్థులు 9జిపిఏ ఆపై మార్కులు సాధించడం విశేషం అన్నారు. ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఐఐటి-జెఈఈ (మెయిన్) ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రస్థాయి ఉత్తమ మార్కులను వివిధ విభాగాల్లో ప్రశంసనీయ ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారని చెప్పారు. అత్యధిక స్థాయిలో 10 జిపిఏలు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తు విజేతలందరికి పుష్పగుచ్ఛాలను అందజేసి, అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని అకాక్షించారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ ప్రోత్సాహాన్ని అందిస్తున్న తల్లిదండ్రులకు, విజయపరంపరను కొనసాగించడానికి అహోర్నిశలు కృషిచేస్తున్న ఉపాధ్యాయులకు సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారమిత విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ



నవతెలంగాణ - కరీంనగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదోతరగతి వార్షిక ఫలితాల్లో పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. పారమిత స్టేట్ సిలబస్ కేవలం పారమిత ఉన్నత పాఠశాలలోనే ఉన్నది. ఈ ఫలితాలు కేవలం పారమితకు సంబంధించిన ఒకే పాఠశాలది. మొత్తం 210 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 24 మంది విద్యార్థులు 10 జీపీఏ, 20 మంది విద్యార్థులు 9.8 జీపీఏలు సాధించారు. 210 మంది విద్యార్థులల్లో 37 శాతం విద్యార్థులు 9.5 జీపీఏ, 61 శాతం విద్యార్థులు 9 ఆపై జీపీఏ, 85 శాతం విద్యార్థులు 8 జీ.పి.ఏలు సాధించారు. ఆంగ్ల భాషలో 9 ఆపైన జీపీఏలు 88 శాతం మంది విద్యార్థులు సాధించి ఆశ్చర్యకరమైన అత్యుత్తమ ఫలితాలను సాధించారు. పారమిత విద్యాసంస్థలలో నైపుణ్యాలకు పెద్దపీట వేసి ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని తట్టుకునే విధంగా విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతామని చైర్మన్ తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనుకర్‌రావు, రశ్మిత ప్రసాద్, రాకేష్, ప్రాచీ, వినోదరావ్, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, ఉపాధ్యాయలు అభినందించారు. పాఠశాలకు ఉత్తమ సహకారాన్నందించిన తల్లిదండ్రులకు చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.

పది ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్


విద్యార్థులను అభినందిస్తున్న కరెస్పాండెంట్, డైరెక్టర్, ప్రన్సిపాల్

పదో తరగతి ఫలితాల్లో జిల్లాలోని ప్రముఖ విద్యా సంస్థ అయిన శ్రీ చైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పది ఫలితాల్లో ఐదుగురు విద్యార్థులు 10/10 జీపీఎ, 9.8 జీపీఏ పైన 11 మంది విద్యార్థులు, 9.0 జీపీఏపైన 44 మంది విద్యార్థులు సాధించారు ఈ సందర్భంగా కరెస్పాండెంట్ గంగారెడ్డి, డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపల్ గంగాధర్, వైస్ ప్రిన్సిపల్ శ్రీదేవి, గైడ్ నరసయ్యలు అభినందించారు.


పీసీఆర్ ఎస్ఐ రమేష్‌ను సన్మానిస్తున్న అదనపు ఎస్పీ

విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం

- అదనపు ఎస్పీ వినోద్ కుమార్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

విధి నిర్వహణలో అందరి మన్ననలు పొంది ఉద్యోగ విరమణ పొందిన పీసీఆర్ ఎస్ఐ రమేష్‌నుశాలువా, పులమాలలతో అదనపు ఎస్పీ వినోద్‌కుమార్ ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. మంగళవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాల యంలో జరిగిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొని అదనపు ఎస్పీ మాట్లాడారు. ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణ మన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. సుమారు 41 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఎస్.ఐ రమేష్ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ జానీమియ, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ రఫీక్ ఖన్, ఆర్ఎస్ఐలు కృష్ణ, వినోద్‌రెడ్డి, పీసీఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో చల్మెడ ప్రచారం


మాట్లాడుతున్న చల్మెడ లక్ష్మినరసింహస్వామి

నవతెలంగాణ-మేడిపల్లి

మేడిపల్లి మండలంలోని కట్లకుంట, తొంబరావుపేట, గుండ్లపల్లి, పొరుమల్ల గ్రామాలలో మంగళవారం బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రచారం నిర్వహించారు. కట్లకుంట, తొంబరావుపేట గ్రామాల్లోని ఉపాధి హామీ కూలీలతో కాసేపు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరిట ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలంటే మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం పోరుమల్ల గ్రామంలోని రేణుకా మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు ప్రవీణ్, రత్నాకర్‌రావు, గంగారెడ్డి, తిరుపతి, ఎంపీటీసీ రాజేశ్వర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు భూమయ్య, నాయకులు అంగడి ఆనంద్, రావు శ్రీనివాసరావు, ఎంపీటీసీ పన్నాల లావణ్య రాజేశ్వర్ రెడ్డి, హైమద్, అంకం సాగర్, వైస్ ఎంపీపీ దొంతి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎల్లమ్మ పట్నాలకు హాజరైన నాయకులు


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి, ఎమ్మెల్సీ రమణ

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాలరూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో ఎల్లమ్మ పట్నాలు కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్దన్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్, మాజీ మంత్రి రాజేశం గౌడ్, మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి హాజరై ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సభా ప్రాంగణాన్ని పరిశీలించిన జీవన్ రెడ్డి


ఏర్పాట్లు పరిశీలిస్తున్న జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ- కోరుట్ల

నేడు కోరుట్ల పట్టణంలో సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ సందర్భంగా ఏర్పాట్లును కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. సమావేశాన్ని ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ఉన్నారు.

అందరికీ 'ఆదర్శ'ంగా విద్యార్థులు

నవతెలంగాణ మేడిపల్లి



మేడిపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ (ఆదర్శ పాఠశాల) విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో 10 జీపీఏను కే. వైష్ణవి మండల మొదటి ర్యాంకుగా నిలిచారు. ద్వితీయంగా 9.8 జీపీఏ సిహెచ్ సంజన నిలిచారు. విద్యార్థుల 100శాతం ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపల్ రాజేందర్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను పలువురు అభినందించారు.

భూ కబ్జా చేసిన వారే పార్టీని వీడారు

- ఐదు సార్లు ఓడిపోయిన నేనే ఎమ్మెల్యే అన్నట్లు జువ్వాడి తిరుగుతున్నాడు.
- ఎన్నికల ప్రచార మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం


మాట్లాడుతున్న విద్యాసాగర్ రావు

భూములు కబ్జాలు చేసి వాటిని కాపాడుకోవడానికి ఇల్లీగల్ పనులు చేసిన వారే ఇప్పుడు పార్టీలు మారుతున్నారని అవి ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మకపేట, డబ్బా, ఎర్రపూర్, గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకరు కబ్జా చేసిన భూములు కాపాడుకోవడానికి మరొకరు, అవిశ్వాస తీర్మానం పెట్టి డబ్బులు తీసుకోవడానికి ప్రయత్నాలు చేసి పార్టీ మారారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఎన్నోసార్లు పోటీ చేసి ఓడిపోయి ఇప్పుడు నేనే ఎమ్మెల్యేను అనే రీతిలో జువ్వాడి వర్గీలు ఉన్నారని విమర్శించారు. ప్రభుత్వం మారినంత మాత్రాన ఏదో జరిగిపోతుంది అనే ఉద్దేశంతో పార్టీలు మారుతున్నారని అన్నారు. పార్టీలు మారిన వారంతా ఆకాశవాదులని ఇప్పుడున్న వారే పార్టీ జెండా మోసే నాయకులని అన్నారు. రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడు శిష్యుడని ఇప్పుడేమో సోనియా అమ్మ అంటూ పబ్బం గడుపుతున్నాడని విమర్శించారు. తాము అధికారంలో ఉన్నప్పుడే డబ్బా గ్రామానికి రెండు బేస్ హెచ్‌పి మోటర్లు ఇచ్చినట్టు తెలిపారు. పదేండ్లల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని పిలుపు నిచ్చారు. తనకు రాజకీయ భవిష్యత్తును ఇచ్చింది ఇబ్రహీంపట్నం మండలమేనని గుర్తు చేశారు. తన కొడుకుని కూడా ఆశీర్వదించి ఎమ్మెల్యేగా చేశారని, మీ వెంటే నేను ఉంటానని మీ అవసరాలను తీర్చడానికి ఎల్లవేళలా పని చేస్తానని విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చిన్నారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎలాల దశరథ్ రెడ్డి, నాయకులు నేమూరి సత్యనారాయణ, తోకల డేవిడ్, సుంకరి రాజేష్, కోటి అరుణ్, ఎలుక అశోక్ గౌడ్, కోటి రాజారెడ్డి, పాల్గొన్నారు.

నర్సరీలలో మొక్కలను అందుబాటులో ఉంచాలి

జగిత్యాల అదనపు కలెక్టర్ దివాకర

నవతెలంగాణ-జగిత్యాలటౌన్


పరిశీలించిన పరిశీలిస్తున్న అదనపుల కలెక్టర్

నర్సరీలలోని మొక్కలను వచ్చే హరితహారం కార్యక్రమం లోగా నాటేందుకు సిద్ధం ఉంచాలని, నిరంతర పారిశుధ్య కార్యక్రమం కొనసాగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం మెట్‌పల్లి మండలంలోని పలు గ్రామాలలో నర్సరీలు, అమ్మఆదర్శ పాఠశాలల పనులు, తదితర కార్యక్రమాలను ఆయన పరిశీ లించారు. పెద్దాపూర్ తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించారు. నిర్మాణంలో ఉన్న స్కూల్ భవనాల పనులను త్వరగా పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నాటికి విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా చింతల్‌పేట, చెవుల మద్ది, వెల్లుల గ్రామపంచాయతీలో నర్సరీలను, రోడ్లను, డ్రైనేజీలను పరిశీలించారు. ప్రతి నర్సరీలో 100 శాతం మొక్కలు బతికించే విధంగా ప్రతిరోజు మొక్కలకు నిరంతరం వాటరింగ్ చేయాలన్నారు. అదే విధంగా గత రెండు వారాలుగా జరుగుతున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలోని అన్ని రోడ్లను డ్రైనేజీలను నిరంతరం శుభ్రపరచాలన్నారు. చలివేంద్రాలలో పరిశుభ్రమైన నీటిని పోయించాలని, పశువుల తొట్లలో పరిశుభ్రమైన నీటిని ఉంచాలని తెలిపారు. హిట్ వేవ్స్ దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వారి వెంట డీపీవో దేవరాజ్, ఎంపీవో మహేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నారాయణ, రవి, ఫీల్డ్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

- నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సాధారణ పరిశీలకురాలు అలిస్ వాజ్ ఆర్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్


పరిశీలిస్తున్న సాధారణ పరిశీలకురాలు అలిస్ వాజ్ ఆర్

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పకడ్బందీగా చేప ట్టాలని నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సాధారణ పరిశీలకురాలు అలిస్ వాజ్ అర్ అన్నారు. మంగళవారం కోరుట్ల, జగిత్యాల శాసనసభ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలు, రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యుషన్ కేంద్రాలను ఆమె పరిశీలించి మాట్లాడారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. కోరుట్ల నియోజకవర్గం పరిధిలోని ఎస్ఎఫ్ఎస్. హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఈ.వి.ఎం. స్ట్రాంగ్ రూమ్‌లను రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యుషన్ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 5 పోలింగ్ కేంద్రాలను, పైడి మడుగు గ్రామీణ ప్రాంతంలోని పోలింగ్ కేంద్రాలను, కోరుట్ల పట్టణంలోని గౌతమ్ హై స్కూల్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోని పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో ఆనంద్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం జగిత్యాల గ్రామీణ మండలం చలిగల్ ప్రభుత్వ ప్రైమరీ స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్‌లలోని పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో పి. మధుసూధన్‌తో కలిసి పరిశీలించారు. జగిత్యాల పట్టణంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యుషన్ కేంద్రాన్ని, కమిషనింగ్ హాల్‌ను పరిశీలకురాలు పరిశీలించారు. ఈ కార్య క్రమాలలో ఆమె వెంట సంబంధిత ఆర్డీవోలు ఆనంద్ కుమార్, మధుసూదన్, తహసీల్దార్లు కిషన్, రాం మోహన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గ్రూప్ 1 పకడ్బందీగా నిర్వహించాలి


వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అధికారులు

నవతెలంగాణ జగిత్యాలటౌన్

గ్రూప్1 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్ష కేంద్రాలలో సదుపాయాల కల్పన వివరాలు సమర్పించాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి నికోలస్ అన్నారు. మంగళవారం జిల్లాల నోడల్ అధికారులు, పోలీస్ నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ 9న జరగనున్న గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు పరీక్ష కేంద్రాలను ఇప్పటికే గుర్తించామని, ఆయా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, సీటింగ్, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, సీసీ కెమెరాలు తదితర ఏర్పాట్లపై చెక్ లిస్ట్ ప్రకారం ఆర్డీఓలు పరిశీలించి నివేదికలు పంపించాలని తెలిపారు. పరీక్ష సమయంలో అభ్యర్థులను విస్తృత తనిఖీ చేయడం, ఎలాంటి వస్తువులు అనుమతించడం జరగదని వివరంగా తెలియజేశారు. కమీషన్ ఆదేశాల మేరకు పరీక్షను సజావుగా నిర్వహించాలని తెలిపారు. బందోబస్తు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని తెలిపారు. వీడియో సమావేశం అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లాలో 31 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందులో జగిత్యాలలో 26, కోరుట్లలో 4, జేఎన్టీయూలో ఒకటి ఏర్పాటుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. ఆయా కేంద్రాలను ఆర్డీఓలు పరిశీలించి నివేదికలను రేపటిలోగా చెక్ లిస్ట్ ప్రకారం సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు పి.మధుసూదన్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వంబర్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో సేవలు మరువలేనివి

నవతెలంగాణ-సారంగాపూర్


ఎంపీడీవోను సన్మానిస్తున్న కార్యాలయ సిబ్బంది

మండల పరిషత్ అభివృద్ధి ధికారి వాసాల వెంకటేశం సేవలు మరువలేనివని పలువురు పేర్కొన్నారు. మంగళవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పదవి విరమణ పొందిన ఎంపీడీవో వెంకటేశం దంపతులను కార్యాలయ సిబ్బంది పూల మాలలు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. పదవి విరమణ పొందిన వెంకటేశం తన శేష జీవితం ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో హాయిగా సాగాలని ఆకాంక్షించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పది ఫలితాల్లో ఇబ్రహీంపట్నం విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

మంగళవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో ఇబ్రహీంపట్నం మండలం టాపర్‌గా గోధుర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని శృతి నిలిచింది. మోడల్ స్కూల్ విద్యార్థులు జీ. ప్రణయ్ 9.5, కే. శ్యాం కుమార్ 9.5, జీ. హరిణి 9.5, నివేద, 9.5, నచ్చికెత్9.3 ,ఆర్ భాను శ్రీ 9.3, బి హంసిని 9.2, డి ధరణి 9.2, అభిషేక్ 9.2, ఇంకా చాలామంది విద్యార్థులు ప్రత్యేక మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ దాసరి నవీన్ పేర్కొన్నారు.

ఎమ్మెల్యే సంజయ్ ప్రత్యేక పూజలు


అనంతరం కార్యకర్తలతో సంజయ్

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ శ్రీ వెంకటేశ్వరస్వామి లక్ష్మి కళ్యాణ మహోత్సవంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, దొంతుల తుకారం, దోమకొండ రాజన్న, మామిడి సురేష్ రెడ్డి, తోకల శేఖర్, గౌండ్ల అంజన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కంట్రోల్ రూం, 1950 ఫిర్యాదుల పరిశీలన


పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలన అధికారిణి

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, ఎన్నికల కంట్రోల్ రూం, 1950 ఫిర్యాదుల విభాగాలను జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాతో కలిసి నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సాధారణ పరిశీలకురాలు అలిస్ వాజ్ ఆర్‌లు పరిశీలించారు. వారి వెంట అదనపు కలెక్టర్ పి.రాంబాబు, ఆర్డీఓ జగిత్యాల పి.మధుసూదన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంతరావు, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్. భీమ్‌కుమార్, ఎన్ని కల విభాగం పర్యవేక్షకులు హకీమ్ పాల్గొన్నారు.

పది ఫలితాల్లో 'నలంద' ప్రభంజనం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

పదో తరగతి ఫలితాలలో నలంద హైస్కూల్ వాణి నగర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ముగ్గురికి 10 జీపీఎ, 9 జీపీఏకి పైగా 14 గురికి, 8జీపీఏకి పైగా 32 గురికి, 7 జీపీఏకి పైగా 52 గురికి రాగా, 52 మంది విద్యార్థులు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

వ్యవసాయ అధికారి దీపిక


వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులు అధికారులు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి దీపిక కోరారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని భవనంలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు శాస్త్రవేత్తలు పలు సూచనలు చేశారు. పచ్చి రొట్ట ఎరువులసాగు వేసవిలో కూరగాయల సాగు. నేల సాగు పరీక్ష పద్ధతులపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. మట్టి పరీక్ష నమూనాల సేకరణ పద్ధతి, సమస్యాత్మక నేలల పునరుద్ధరణ, నివారణ చర్యల పైన వేసవిలో కూరగాయల సాగు విధానంపై అవలంబించవలసిన పద్ధతులపై శాస్త్రవేత్తల ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ అనిత. డాక్టర్ సుకృత్‌కుమార్, వ్యవసాయ అధికారి దీపిక, వ్యవ సాయ విస్తీర్ణ అధికారులు శ్యామ్ కుమార్, నరేష్, రవళిక రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం


ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-కథలాపూర్

మండలంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారంటీలపై ప్రజలకు వివరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-కథలాపూర్



కథలాపూర్ మండలంలోని భూషణరావుపేట గ్రామంలో డీసీఎ వ్యాన్, బైక్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. హిమాయత్‌నగర్‌పల్లెకు చెందిన అరవింద్ బైక్‌పై జగిత్యాలకు వెళుండగా, జగ్గయ్య సాగర్ నుంచి చింతకుంట వెళ్తున్న డీసీఎం ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. ఈఘటనలో అరవి ంద్‌కు తీవ్ర గాయలయ్యాయి.

'పది'లో 100శాతం ఉత్తీర్ణతతో విజ్ఞాన్ ప్రభంజనం

నాలుగు 10 జీపీఏ సాధించిన విద్యార్థులు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 4గురు విద్యార్థులు 10 జీపీఏ సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ లతీఫ్ మాట్లాడుతూ 45 మంది విద్యార్థులు పాఠశాల నుండి పరీక్షలు రాయడం జరిగిందన్నారు. మండలంలోని 4గురు విద్యార్థులు చింత రిశ్వంత్, కామీడి సాహితి, కానమేని రేష్మిత, షేక్ ఆలీయా షహరీన్‌లు 10 జీపీఏ సాధించారన్నారు. 9.8 ఐదుగురు, 9.7 ఆరుగురు, 9.5 తొమ్మిది మంది, 9.2 ఇద్దరికి, 9.0 నలుగురికి రావడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం మా పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణతలు సాధిస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో, మంచి నాణ్యమైన విద్యను అభ్యసించడం జరుగుతుందన్నారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు కరస్పాండెంట్ లతీఫ్, ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్, డైరెక్టర్లు నాయిమా, ఆషఉలు అభినందించారు.


CHINTHA RISHWANTH. HT.No.2414102515. 10GPA


KAMIDI SAHITHI. H.No. 2414102433. 10GPA


SHAIK ALIYA SHIREEN. H.N 2414102507.10GPA


KANAMENI RESHMITHA. H.No. 2414102573. 10GPA

కామ్రేడ్ సామల మల్లేశం మృతి తీరనిలోటు

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : సీపీఐ సీనియర్ నాయకుడు సామల మల్లేశం మృతి కార్మికలోకానికి, పార్టీకి తీరని లోటని జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో సీపీఐ సీనియర్ నాయకుడు సామల మల్లేశం మృతిచెందాడు. ఆయన కుటుంబ సభ్యులను మంగళవారం చాడ వెంకట్‌రెడ్డి పరామర్శించారు. సామల మల్లేశం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయిని చెరువులో వేలాది మంది ప్రజలను సమీకరించి ఇండ్ల స్థలాల కోసం నిరంతరం పోరాటం కొనసాగించి స్థలాలు ఇప్పించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. మూడు దశాబ్దాలుగా కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసి జైలు జీవితం కూడా అనుభవించారన్నారు. అలాంటి గొప్ప నాయకుడు కోల్పోవడం కార్మిక వర్గానికి తీరని లోటని అన్నారు. ఆయనతో పాటు సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, జిల్లా కార్యవర్గ సభ్యులు పంతం రవి, కడారి రాములు, అజ్జ వేణు, మీసం లక్ష్మణ్, సోమ నాగరాజు, నల్ల చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

'పది'లో జిల్లాకు మూడో స్థానం

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్

పదో తరగతి పరీక్షల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాకు మూడోస్థానంలో నిలిచింది. జిల్లాలో బాలురు 3079, బాలికలు 3391 ఉండగా మొత్తం 6470 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ తెలిపారు. బాలురు 97.43శాతం, బాలికలు 99.03శాతం మొత్తం 98.27శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం రాష్ట్ర సగటున ఉత్తీర్ణత 91.31 శాతం ఉందని, రాజన్న సిరిసిల్ల జిల్లా 98.27శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో మూడవ స్థానం సాధించింది అన్నారు. గత సంవత్సరం 94.37శాతం ఉత్తీర్ణతతో ఆరవ స్థానం సాధించిన జిల్లా ఈ సంవత్సరం మూడవ స్థానం పొందడం సంతోషకరంగా ఉందని ఆయన తెలిపారు.

3న రాష్ట్ర ముఖ్యమంత్రి సిరిసిల్లకు రాక

నవతెలంగాణ - సిరిసిల్ల : ఈ నెల 3న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల బహిరంగ సభలో పాల్గొంటారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం పేర్కొన్నారు. అలాగే బుధవారం మే డే సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్లలో వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 3న పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి పర్యటనపై కాంగ్రెస్ నేతలతో సమీక్ష సమావేశం ఉంటుందని తెలిపారు. సమీక్ష సమావేశంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు పాల్గొంటారని పేర్కొన్నారు.

రెయిన్‌బో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన పదోతరగతి ఫలితాలలో రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. హాజరైన 16 మంది విద్యార్థులలో నలుగురు విద్యార్థులు 10 జీపీఏ, ఇద్దరు 9.8, ఇద్దరు విద్యార్థులు 9.7, మరో ఆరుగురు విద్యార్థులు 9.0 జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ నాగుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉన్నారు.

పదోతరగతిలో చొప్పదండి 94.34 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ - చొప్పదండి : మంగళవారం వెలువడిన పదోతరగతి పరీక్ష ఫలితాలలో చొప్పదండి మండలం 94.34శాతం ఉత్తీర్ణత సాధించినట్టు మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ తెలిపారు. 495 మందికి పరీక్ష రాయగా 467 మంది పాస్ అయ్యారు. 28మంది ఫెయిల్ అయ్యారు. మండలంలో 10జీపీఏ ఐదుగురు, 9.8 ఐదుగురు సాధించారు. ప్రభుత్వం పాఠశాలల్లో జెడ్‌పీహెచ్‌ఎస్ కాట్నపల్లి, జెడ్‌పీహెచ్‌ఎస్ గుమ్లాపూర్, టీఎస్ మోడల్ స్కూల్ 100శాతం ఉత్తీర్ణత సాధించగా, ప్రయివేటు పాఠశాలలు శ్రీ కృష్ణవేణి, వీణాదారి హై స్కూల్, లిటిల్ హైలాండ్ పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లుగా తెలిపారు.

'పది' ఫలితాల్లో సత్తాచాటిన సరస్వతి

నవతెలంగాణ - రామడుగు : పదో తరగతి ఫలితాల్లో వెలిచాల సరస్వతి హైస్కూల్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణతతో మండలంలో సత్తాచాటినట్లు హెచ్‌ఎం ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. తమ స్కూల్కు చెందిన దుబ్బాక రాంచరణ్ 10, వీర అక్షిత, దైవాల మణిదీప్ 9.8 జీపీఏ సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. 29 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 9 జీపీఏ పైన 15 మంది, 8 జీపీఏ పైన 11 మంది, మరో ముగ్గురు 7 జీపీఏ పైన సాధించినట్లు ఆయన వివరించారు.

వందశాతం ఉత్తీర్ణతతో ఎలగందల్ మోడల్ స్కూల్

నవతెలంగాణ - కొత్తపల్లి : పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఎలగందల్ మోడల్ స్కూల్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. 99 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందరు ఉత్తీర్ణులయ్యారు. ఆరుగురు విద్యార్థులు బాకారపు అఖిల, కొండపల్లి సారథి, నర్సింగోజు దేవిశ్రీసత్య, పెండోట సృజనశ్రీ, పురుషోత్తం ఐశ్వర్య, తాటికొండ అశ్విత 10 జీపీఏ, ఐదుగురు విద్యార్థులు 9.8 జీపీఏ, ఎనిమిది మంది విద్యార్థులు 9.7 జీపీఏ, 13మంది విద్యార్థులు 9.5 జీపీఏ, ఏడుగురు విద్యార్థులు 9.3 జీపీఏ, 56 మంది విద్యార్థులు 9కి పైగా జీపీఏ సాధించారని ప్రిన్సిపాల్ వి.సరిత తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ వి.సరిత, డీఈఓ జనార్దన్‌రావు, ఎంఈఓ మధుసుధనాచారి, ఉపాధ్యాయులు అభినందించారు.

పదోతరగతి ఫలితాలలో సిఓఈ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - తిమ్మాపూర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదో తరగతి ఫలితాలలో కరీంనగర్ కార్పొరేషన్ పరిధి అలుగునూరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రం విద్యార్థులు 100శాతం ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జి. దేవేందర్ తెలిపారు. 142 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. అలాగే అత్యధికంగా 20 మంది విద్యార్థులు 10 జీపీఏ పొందినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ దేవేందర్ అభినందించారు.

రుద్రవరంలో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ - వేములవాడ : వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు హరికృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం పార్లమెంటు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు కష్టాలు పడుతున్నారని, 24 గంటలు కరెంటు రావట్లేదని, నీటి కరువు ఏర్పడిందని అన్నారు. ఢిల్లీలో తెలంగాణ గళం వినిపించాలంటే వినోద్ కుమార్‌తోనే సాధ్యమని గుర్తు చేశారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ - రుద్రంగి

రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ 3న రుద్రంగి లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు బహిరంగ సభకు వస్తున్నట్టు తెలిపారు. మహిళలు గ్రామ ప్రజలు రైతులు బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. జెడ్పీటీసీ గట్ల మీనయ్య, మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోనే మోడల్ స్కూల్ విద్యార్థులు ఫస్ట్



నవతెలంగాణ - ముస్తాబాద్

మండలంలోని నామాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థులు పదో తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించి జిల్లాలోని మొదటి ర్యాంకుగా నిలిచారు. మొత్తం 99 విద్యార్థులు పరీక్ష రాయగా, 99 మంది విద్యార్థులు ఉతీర్ణు య్యారు. ఉత్తీర్ణత శాతం 100 . ఉత్తీర్ణులైన వారిలో మోతే శివమణి (ముస్తాబాద్) కారెడ్ల వేరోనిక (చికోడ్)ఆదే లహరిక (గూడెం) విద్యార్థులు పదికి పది జీపీఏ సాధించగా ,9.8 జిపిఏ ఇద్దరు విద్యార్థులు ,9.7 నలుగురు విద్యార్థులు ,9.5 జిపిఏ ను 9 మంది విద్యార్థులు మొత్తంగా 9 మరియు అంతకంటే ఎక్కువ జీపీఏ సాధించినటువంటి విద్యార్థులు 38 మంది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు. అదేవిధంగా ఆవునూరు ప్రభుత్వ పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించి జిల్లాలోని అత్యుత్తమ ఫలితాలను సాధించింది.

మృతికి కారణమైన వ్యక్తికి ఐదేండ్ల జైలు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బొమ్మెర అంజయ్య మృతికి కారణమైన రంగు నాగరాజురకు సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత 5ఏండ్ల జైలు శిక్షతో పాటు రూ.2వేల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెల్లడించినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గొల్లపల్లి గ్రామానికి చెందిన బొమ్మెర అంజయ్య ఇంటి వద్ద అదే గ్రామానికి చెందిన రంగు నాగరాజు జులై 27, 2020 రోజున పెంపుడు కుక్క, అంజయ్య ఇంటి ముందట మూత్ర విసర్జన చేయడంతో బొమ్మెర అంజయ్య అభ్యంతరం వ్యక్తం చేయగా ఇరువురి మధ్య గొడవ జరిగింది. ఆగ్రహించిన నాగరాజు అంజయ్యపై దాడి చేయగా స్పహ కోల్పోయాడు. అప్పటికే గుండె జబ్బుతో బాధపడుతున్న అంజయ్యని ఆసుపత్రికి తరలిస్తుండగా దారిలో మృతిచెందాడు. దీంతో అంజయ్య కుమారుడు భీంచంద్ ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ వెంకటకృష్ణ కేసు నమోదు చేసి, అప్పటి సిఐ బన్సిలాల్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సింగరావు వాదించగా అప్పటి, ప్రస్తుతం సిఎంఎస్‌లు శ్రీకాంత్, రవీంద్రనాయుడు ఆద్వర్యంలో కోర్టు కానిస్టేబుల్స్ శ్రీనివాస్, సిఎంఎస్ కానిస్టేబుల్ నరేందర్‌లు కోర్టులో 13 మంది సాక్షులను ప్రవేశపెట్టారు. పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో రంగు నాగరాజుకు ఐదేండ్ల జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధించినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

పదోతరగతి ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్

తెలంగాణ పదవతరగతి పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదల కాగా సిరిసిల్ల పట్టణంలోని బర్డ్స్ అండ్ ఫ్లవర్స్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల చైర్మన్ రామయ్యశర్మ తెలిపారు. కరస్పాండెంట్ కళ్యాణి శర్మ మాట్లాడుతూ పి.అక్షయ, ఎ.విశ్వమ్ 10జీపీఏ, జి.కె.కృష్ణహాసిజ 9.8, , వి.మేఘన 9.7, ఎన్.శ్రీలేఖ 9.7, ఫారియానాజ్ 9.5, యు.వెంకటేష్ 9.5, పి.అమూల్య 9.3, కె.దీక్షిత 9.3, బి.శ్రీవర్ధన్ 9.2, డి.వశిష్ట 9.2, డి.రాహుల్ 9.0, బి.సిద్ధుగణేష్ 8.8, పి.రేవంత్ఆర్య 8.7, కె.అభినవ్ పటేల్ 8.0జీపీఏ సాధించి, 100శాతంఉత్తీర్ణత సాధించారని తెలిపారు. పదోతరగతి పరీక్షల్లో అద్భుతంగా ఫలితాలు రావడంతో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు స్వీట్స్ పంచుకొని, పాఠశాల ముందు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేసి, విద్యార్థులను అభినందించారు.

శ్రీ చైతన్య హై స్కూల్..

పట్టణంలోని శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. జె.వరుణ్ తేజ్, సిహెచ్.హన్విత్ పటేల్, కె.సుజిత్ సాయి, ఎస్.దీప్తి, టి.లాస్య, ఎం.స్పందన, జి.వర్షిని, కే.కళ్యాణి, ఎస్.హిమానిందు 10 జీపీఏ సాధించారు. 9.8 జీపీఏ 16 మంది విద్యార్థులు, 9.7 జిపిఏ 8 మంది, 9.5 జిపిఏ 12 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

- జిల్లాలోని 13 కేజీబీవీలలో పదవ తరగతి పరీక్షలకు 464 మంది విద్యార్థులు హాజరుకాగా 462 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 99.56శాతం ఉత్తీర్ణత శాతంతో రాష్ట్రస్థాయి కేజీబీవీలలో మూడో స్థానంలో నిలిచారు. జిల్లాలోని 13 కేజీబీవీలలో 12 కేజీబీవీలు 100శాతం ఉత్తీర్ణత సాధించాయి.

కేజీబీవీ సిరిసిల్ల పాఠశాల విద్యార్థి వి.ఆవిష్క, వేములవాడ విద్యార్థిని బి.అక్షయ 10 జిపిఏ సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ అభినందించారు.

గ్రూప్ 1 పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు

వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి నికోలస్



నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్

టిఎస్పిఎస్సి గ్రూప్ 1 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్ష కేంద్రాలలో సదుపాయాల కల్పన వివరాలు సమర్పించాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి నికోలస్ అన్నారు. మంగళవారం అన్ని జిల్లాల నోడల్ అధికారులు, పోలీస్ నోడల్ అధికారులతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 9న జరగనున్న గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు పరీక్ష కేంద్రాలను ఇప్పటికే గుర్తించామన్నారు. ఆయా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, సీటింగ్, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, సిసి కెమెరాలు తదితర ఏర్పాట్లపై చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలించి నివేదికలు పంపించాలని తెలిపారు. పరీక్ష సమయంలో అభ్యర్థులను తనిఖీ చేయాలన్నారు. ఎలాంటి వస్తువులు అనుమతి ఉండదన్నారు. కమిషన్ ఆదేశాల మేరకు పరీక్షను సజావుగా నిర్వహించాలని తెలిపారు. కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటుచేయాలని తెలిపారు. వీడియో సమావేశం అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి మాట్లాడుతూ.. జిల్లాలో 20పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తామని వివరించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య ఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సెలవులు ముగిసేలోగా మరమ్మతులు పూర్తవ్వాలి

- సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
- వట్టెంల, ఫాజుల్ నగర్లో పాఠశాలల పరిశీలన



నవతెలంగాణ - వేములవాడ రూరల్

వేసవి సెలవులు ముగిసేలోగా ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు, మరమ్మతు పనులు పూర్తి చేయాలని సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద వేములవాడ రూరల్ మండలంలోని వట్టెంల, ఫాజుల్ నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చేయనున్న మరమ్మతు పనుల ప్రణాళికను కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయా స్కూల్‌లలో తరగతి గదులు, మరుగుదొడ్లు, నీటి వసతి, విద్యుత్ సౌకర్యాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమ్మ ఆదర్శ పాఠశాల కింద తరగతి గదులు, మరుగుదొడ్లలో మరమ్మతు పనులు చేయించాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తాగునీటి వసతి కల్పించాలని ఆదేశించారు. తరగతి గదులలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు అవసరం మేరకు ఏర్పాటు చేయాలని వివరించారు. ఆయా పనులు త్వరగా మొదలు పెట్టి నాణ్యతా ప్రమాణాల ప్రకారం పూర్తి చేయించాలని ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. ఆయన వెంట జడ్పీ సీఈవో ఉమారాణి, డీఈఓ రమేష్ కుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇద్దరు కూలీల మధ్య గొడవ

ఒకరు మృతి..



నవతెలంగాణ - వేములవాడ : వేములవాడ - చెక్కపల్లి రహదారిలోని వేములవాడ రూరల్ ఎంపీపీ బండ మల్లేశం వ్యవసాయ మామిడి తోటలో కొన్ని రోజులుగా పనిచేస్తున్న ఇద్దరు వ్యక్తుల మధ్య గొడవ జరగగా అందులో ఒక వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన మంగళవారం చోటుచేసుకుంది. డీఎస్పీ నాగేంద్రచారి, పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి ఆనందం, రాజయ్య తాగిన మైకంలో ఇద్దరి మధ్య మాటలు పెరిగి గొడవకు దారితీసింది. కోపంతో ఆనందం జూలపల్లి మండలం తేలుకుంట గ్రామానికి చెందిన మర్రిపల్లి రాజయ్య (64)ను పదునైన ఇనుప పారతో బలంగా తలపై బాదడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి కుమారుడు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుగా పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపారు. వారి వెంట ఎస్సై అంజయ్య, ఎల్లా గౌడ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

విద్యోదయ విద్యార్థుల అఖండ విజయం

నలుగురికి 10 జీపీఏ

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ విద్యార్థులు ఎస్ఎస్‌సి 2024 ఫలితాలలో అఖండ విజయం సాధించినట్లు ఆ పాఠశాల చైర్మన్ ఏబూసి రామస్వామి తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పాఠశాల నుండి మొలుగురి వర్షిత, మండల పవన్, కర్రె వరుణ్ సాయి, రామంచ సూర్య ప్రశాంత్ 10/10 జీపీఏ గ్రేడ్ సాధించినట్లు చెప్పారు. చేలికా శివబాలాజీ, మామిడి శివ కుమార్, పాండురాజుల రాహుల్ 9.8 గ్రేడ్ జీపీఏ సాధించారన్నారు. పరీక్షకు హాజరైన 83 మంది విద్యార్థులలో 36 మంది విద్యార్థులు జీపీఏ 9.0 ఆపైన సాధించారన్నారు. తక్కువ మంది విద్యార్థులతో ఎక్కువ జీపీఏలు సాధించిన ఏకైక విద్యాసంస్థ విద్యోదయ హైస్కూల్ అని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ ఏబూసి రామస్వామి పుష్పగుచ్చాలతో అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీ-షర్ట్స్ పంపిణీ



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఎస్‌పి మ్యాస్ట్రో స్థాపించిన ఇంటర్నేషనల్ ఓమౌజయ యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ లక్ష్యాలలో భాగంగా యువత శారీరక, మానసిక దృఢత్వంతో జీవించాలనే ఉద్దేశంతో ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల ఓమోజయ ఆధ్వర్యంలో మంగళవారం టీ షర్ట్లు, బ్యాట్‌లను జ్ఞాపికలు అందించారు. నిరంతరం యువతను క్రీడలలో ప్రోత్సహించడంలో ఐఏయూవైఎస్ఏ ఎల్లప్పుడు ముందు ఉంటుందని ఐఏయూవైఎస్ఏ అధ్యక్షులు తిరుమల రిషి అన్నారు. వెంకటాపూర్ గ్రామ యువత నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా మంగళవారం ఫైనల్ మ్యాచ్‌లో విజేతలకు, రెండవ స్థానంలో నిలిచిన రెండు జట్టు సభ్యులకు టీ షర్ట్స్ జ్ఞాపికలు, బ్యాట్‌లను ప్రోత్సహకంగా ఇచ్చినట్లు తెలిపారు. ది సెలబ్రేటింగ్ పాత్ ఆఫ్ ఎన్లైటన్మెంట్ సంస్థ ప్రతినిధులు శ్రీపరమా బ్రహ్మప్రజ్ఞ, శ్రీపరమే త్రిగునాత్మక సిద్ధి కలిసి ఐఏయూవైఎస్ఏ అధ్యక్షులు తిరుమల రిషి, వర్కింగ్ ప్రెసిడెంట్ పురషోత్తం చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఐఏయూవైఎస్ఏ కోర్ టీం సభ్యులు హుస్సేన్ బాషా, వంశీ, టోర్నమెంట్ నిర్వాహకులు రాజేందర్, క్రికెట్ క్రీడాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

పదిలో విద్యా కుసుమాలు

- గురుకుల విద్యార్థుల ప్రభంజనం..
- 11మంది విద్యార్థులకు 10 జీపీఏ

నవతెలంగాణ - తంగళ్ళపల్లి

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తంగళ్లపల్లి మండల విద్యార్థులు విద్య కుసుమాలుగా అవతరించారు. మంగళవారం ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో గురుకుల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మండలంలోని నేరెళ్ల తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ లోని పదో తరగతి విద్యార్థులు ఆరుగురు 10 జీపిఏ సాధించగా.. తెలంగాణ మైనారిటీస్ స్కూల్ విద్యార్థులు ముగ్గురు 10 జీపిఏ సాధించారు. అలాగే టి ఎస్ మోడల్ స్కూల్ మండేపల్లి విద్యార్థులు ఇద్దరు 10 జీపిఏ సాధించడంతో మండల వ్యాప్తంగా మొత్తం 11మంది విద్యార్థులు 10 జీపిఏ సాధించి ప్రభంజనం సష్టించారు. మండల వ్యాప్తంగా 8 పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత సాధించారు.ఇ. హర్షిణి,ఎం. హవిలా, పి.జాగృతి, కె.జీవన, ఎన్.నేహా,డి. ప్రవని, ఎం.సంతోష్, ఇ.హర్షిత్, కె.నమిత, జి.అక్షయ, జి.రాజేశ్వరిని విద్యార్థులు 10జీపీఏ సాధించారు. 10 జీపిఏ సాధించిన విద్యార్థిని విద్యార్థులను విద్యాశాఖ అధికారులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. అలాగే వీరితోపాటు సిరిసిల్ల పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ గ్రామానికి చెందిన విద్యార్థినీ మోర స్పందన 10 జీపిఏ సాధించారు. విద్యార్థినినీ పలువురు అభినందించారు.

పదవ తరగతి పరీక్షల్లో జిల్లా మూడో స్థానం

అమ్మాయిలదే హవా..

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ :

తెలంగాణ పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో జిల్లా మూడో స్థానంలో నిలిచింది. రాజన్న సిరిసిల్ల జిల్లా 98.27 ఉత్తీర్ణత శాతం నమోదయింది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. పదో తరగతి ఫలితాల్లో గతంలో జిల్లా రాష్ట్రంలో ఆరో స్థానంలో నిలిచింది. జిల్లాలో ప్రత్యేక తరగతులు నిర్వహణ చేపట్టడంతో పది ఫలితాల కోసం అభ్యసన స్టడీ మెటీరియల్స్ అందించడంతో ఫలితాల్లో కాస్త మెరుగుపడినట్లు ఉపాధ్యాయులు చర్చించుకుంటున్నారు.

ప్రథమ స్తానం మూడపల్లి,ద్వితీయ మాల్యాల

నవతెలంగాణ - చందుర్తి



మంగళవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల లో మూడపల్లి జిల్లా.పరిషత్ పాఠశాల కు చెందిన వట్టి మల్ల మని చరణ్ 9.8,మాల్యాల పాఠశాల కు చెందిన శ్రీదర్ల శ్రీజ 9.5 జి.పి.ఏ సాధించారు.అదేవిదంగా నర్సింగాపూర్, మర్రిగడ్డ, బండపల్లి,చందుర్తి, జిల్లా పరిషత్ పాఠశాల తో పాటు కస్తూర్బా గాంధీ మూడవ స్థానం లో జి. పి.ఏ సాధించాయి.దీంతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల ను పలువురు అభినందించారు.

స్టడీ సర్కిల్ ను సద్వినియోగం చేసుకోవాలి

అదనపు కలెక్టర్ పూజారి గౌతమి


స్టడీ సర్కిల్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ పూజారి గౌతమి

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ :

సిరిసిల్లలోని ఎస్సీ స్టడీ సర్కిల్ ను అదనపు కలెక్టర్ పూజారి గౌతమి మంగళవారం పరిశీలించారు. మూడు నెలల ఫౌండేషన్ కోర్సు మే 1 నుంచి ప్రారంభించనున్న నేపథ్యంలో సిరిసిల్లలోని ఎస్సీ స్టడీ సర్కిల్ లో భోజన, హాస్టల్, వసతి ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె ఐదు నెలల ఫౌండేషన్ కోర్సు లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో మాట్లాడారు. స్టడీ సర్కిల్ ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లి, లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్సీ స్టడీ సర్కిల్ ఇంచార్జీ డైరెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. మూడు నెలల ఫౌండేషన్ కోర్సు కోసం మొత్తం 50 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. 28 మంది యువతులు, 22 మంది యువకులు ఉన్నారని, వారందరికీ హాస్టల్, భోజన, వసతి వేరువేరుగా కల్పించామని పేర్కొన్నారు. ఇప్పటికే 5 నెలల ఫౌండేషన్ కోర్సు కొనసాగుతుందని వివరించారు. ఇక్కడ ఎస్సీ స్టడీ సర్కిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి ప్రచార కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్నిబాబు మంగళవారం కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరుతూ అందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఆ కరపత్రాలను కాంగ్రెస్ జెండాలను, పార్టీ కండువాలను మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లి ఆయా గ్రామాల్లో గ్రామశాఖ అధ్యక్షులకు అందించారు. మే 1వ తేది బుధవారం ఉదయం 9 గంటలకు ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్‌లో జరిగే కాంగ్రెస్ కార్నర్ మీటింగ్ ఈ నెల 3న ముఖ్యమంత్రి సిరిసిల్లకు వస్తుండంతో రద్దు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు ఏలూరి రాజయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండాపురం శ్రీనివాస్‌రెడ్డి, నంది కిషన్, బండారి బాల్‌రెడ్డి, అంతేర్పుల గోపాల్, కొర్రి రమేష్, వంగ బాల్‌రెడ్డి, భూమిరెడ్డి, చరణ్ గౌడ్, గణపతి నాయక్, ముద్రకోల శ్రీనివాస్, భగవంతరెడ్డి, సోషల్ మీడియా ప్రతినిధి బీపేట రాజుకుమార్, నీరటి భూమ రాజం పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ నుండి నిందితుడు పరార్

ఆలస్యంగా వెలుగు లోకి

నవతెలంగాణ - చందుర్తి : గంజాయి కేసులో నిందితుడు పోలీస్ స్టేషన్ నుండి పరార్ అయినట్లుగా ఆలస్యంగా తెలిసింది. కరీంనగర్ జిల్లా గర్షకుర్తి గ్రామానికి చెందిన ఓ యువకుడు గంజాయి సరఫరా చేస్తున్నట్లుగా సిసిఎస్ పోలీసులకు సమాచారం ఉండగా మర్రిగడ్డ గ్రామ సమీపంలో పట్టుకున్నట్లుగా తెలిసింది. దీంతో సీసీఎస్ పోలీసులు చందుర్తి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయాన్ని గోప్యంగా ఉంచారు. నిందితున్ని విచారణ చేపడుతున్న క్రమంలో బహిర్భూమికి వెళ్తానని నిండిదితుడు గోడ దూకి పరార్ అయినట్లుగా సమాచారం. ఎస్సై శ్రీకాంత్‌ను వివరణ కోరగా కానిస్టేబుల్‌ను కాపలా ఉంచాం కాని, అతని కండ్లుకప్పి పరార్ అయినట్లుగా పేర్కొన్నారు.

ఎస్ఎస్సి ఫలితాలలో పారడైజ్ విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ - కొత్తపల్లి



కరీంనగర్‌లోని ప్యారడైజ్ విద్యార్థులు ఎస్-ఎస్‌సి ఫలితాలలో అద్భుత ఫలితాలు సాధించినట్లు పాఠశాల చైర్మన్ డాక్టర్ పి.ఫాతిమారెడ్డి తెలిపారు. ప్యారడైజ్ పాఠశాలకు చెందిన 8మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారని, 10 జీపీఏ సాధించిన విద్యార్థులలో జే.సాద్విక, వి. శివాని, పి.హాసిని, బి.శరణ్య, కే.సతీష్‌రెడ్డి, సామియా రహీం, సాదియాసామ్రిన్, రుహీ తబస్సుమ్ ఉన్నారు. 9.8 జీపీఏ 17 మంది, 9.7 జిపిఏ 15 మంది, 9 జిపిఏ కంటే ఎక్కువగా 53 మందికి వచ్చాయి తెలిపారు. మంగళవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో ముఖ్యఅతిథిగా ప్యారడైజ్, సెయింట్ జార్జ్- సిబీఎస్‌ఈ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పి.ఫాతిమారెడ్డి పాల్గొని విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చక్కటి ప్రణాళికతో నిరంతర కృషి వల్లనే ఈ అద్భుత ఫలితాలు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అకాడమిక్ సీఈఓ ఉమాకాంత్, ప్రిన్సిపాల్ టీ.వసంత, వైస్ ప్రిన్సిపాల్ ఏ.మధు, ఏఓ శ్రీనివాస్‌రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భగవతి అర్విన్ ట్రీ విద్యార్థుల విజయకేతనం



నవతెలంగాణ - కరీంనగర్

2023-24 విద్యా సంవత్సరం పదోతరగతి ఫలితాల్లో నగరంలోని భగవతి అర్విన్ ట్రీ పాఠశాలలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని పాఠశాలల చైర్మన్ బి.రమణరావు తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు జి.రేవంత్‌రెడ్డి, వి.ప్రణతి, టి.కీర్తన, డి.శ్రీవాణి, పి.సాత్విక, టి.సంతోష్ 10 జీపీఏ సాధించారు. మొత్తం 53 మంది విద్యార్థులలో ఆరుగురు విద్యార్థులు 10జీపీఏ, ఇద్దరు విద్యార్థులు 9.8, ఒకరు 9. 7, తొమ్మిదిమంది 9.5 సాధించడం గర్వంగా ఉందని తెలిపారు. 9.0 జీపీఏ నుండి 10జీపీఏతో 35 మంది విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. పాఠశాల స్థాయిలో విద్యను పూర్తిచేసుకుని వారి ప్రతిభతో ఉన్నత విద్యలో ఎన్నో విజయాలను సాధించాలని, భవిష్యత్తులో వారు అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షిస్తూ భగవతి పాఠశాల చైర్మన్ బి.రమణారావు వారిని అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ బి.విజయలక్ష్మి విద్యార్థులకు తన ప్రత్యేక అభినందనలు తెలియచేస్తూ వారి కృషికి తగిన ఫలితం లభించిందన్నారు. ఇందుకు సహకరించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అచీవర్స్ విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ - కరీంనగర్



నగరంలో కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు మంగళవారం విడుదల చేసిన ఎస్ఎస్‌సీ ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో అత్యధిక జీపీఏలు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఎల్.ఆనంత్ సాయి, ఎల్.షణ్ముఖ సాయి, ఎం.దీక్షిత, ఎం.నిశ్చల 10 జీపీఏ సాధించి ముందు వరుసలో నిలిచారు. అత్యధిక జీ.పీ.ఏ.లు సాధించి 100శాతం ఉత్తీర్ణతతో జయకేతం ఎగురవేశారు. దీనిలో సబ్జెక్టులవారిగా తెలుగులో 15, హిందీలో 15, ఇంగ్లీషులో 21మంది, గణితంలో 15, సైన్స్‌లో 16, సోషల్‌లో 19మంది అత్యధికంగా సాధించి అగ్రగామిగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ సీహెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పల్లవి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో నారాయణ విద్యార్థుల హవా

నవతెలంగాణ - భగత్‌నగర్



తెలంగాణ పదోతరగతి ఫలితాల్లో నారాయణ విద్యార్థులు తమ ప్రతిభతో మెప్పించారు. స్థానిక బోయవాడలోని నారాయణ పాఠశాలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నారాయణ బ్రాంచ్ ఏజీఎం చైతన్యరావు 10 జీపీఏ సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్లాల భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ స్థాపించిన మూడు సంవత్సరాల నుండి 100శాతం ఉత్తీర్ణత సాధిస్తూ ఈ విద్యా సంవత్సరంలో ప్రతి ఆరుగురిలో ఒకరు 10 జీపీఏ నలుగురికి 9 జిపిఏ ఆపైన ఉత్తమ ఫలితాలను అందించినట్టు గర్వంగా తెలిపారు. ఏటేటా నారాయణ తమ ఫలితాలను తానే అధిగమిస్తుందన్నారు. ఉపాధ్యాయుల అకుంఠిత దీక్షకు ఈ ఫలితాలు నిదర్శనమన్నారు. ప్రతీ విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధతో నిరంతరం విజయాలను సాధిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అన్ని బ్రాంచీల ప్రిన్సిపాల్స్, హై స్కూల్ కోఆర్డినేటర్, అకాడమిక్ డీన్స్, వైస్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సప్తగిరి కాలనీ ప్రభుత్వ పాఠశాల జయకేతనం

నవతెలంగాణ - కరీంనగర్



పదోతరగతి ఫలితాల్లో నగరంలో సప్తగిరి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు జయకేతనాన్ని ఎగరవేశారు. దురిశేటి నందిని అనే విద్యార్థిని 10 జీపీఏ సాధించి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సత్తాను చాటింది. అంతేకాకుండా మొత్తం 62మంది విద్యార్థులకు 57మంది ఉత్తీర్ణులై 92.శాతంతో మంచి ఫలితాలను సాధించారు. తొమ్మిది మంది 9.5పైగా జీపీఏ, ముగ్గురు 8.5పైగా జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా 10 జీపీఏ వచ్చిన విద్యార్థిని దురిశేటి నందినిని జిల్లా విద్యాధికారి సిహెచ్‌వీఎస్.జనార్ధన్‌రావు అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నచ్చిన రంగంలో ఇష్టంతో కష్టపడి చదువుతూ పైకి రావాలని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని, ఇష్టంతో చదివితే ఎంత కష్టమైనా పని అయినా ఇబ్బంది ఉండదని అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని అన్నారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి కర్ర అశోక్‌రెడ్డి, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.రాజేందర్, ఉపాధ్యాయులు గాజుల రవీందర్, ప్రసాద్‌రావు, అమ్మాయి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టెన్త్ మండల టాపర్స్‌గా వివేకానంద విద్యార్థులు

- ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు
- ప్రతి పాఠశాలలోనూ వంద శాతం ఉత్తీర్ణత



అభినందిస్తున్న వివేకానంద హైస్కూల్ కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు



10 జీపీఏ సాధించిన గర్శకుర్తి హైస్కూల్ విద్యార్థి విష్ణువర్ధన్

నవతెలంగాణ - గంగాధర

పదోతరగతి పరీక్షా ఫలితాల్లో గంగాధర మండల కేంద్రంలోని వివేకానంద హైస్కూల్‌లో ఏడుగురు, న్యాలకొండపల్లి ఆదర్శ పాఠశాలలో ఆరుగురు విద్యార్థులు 10 జీపీఏ సాధించి ఆయా పాఠశాలలు మండల టాప్ స్కూల్స్ జాబితాలో నిలిచాయి. మండలంలోని కస్తూర్బాగాంధీ ఆశ్రమ పాఠశాల మినహా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లోనూ విద్యార్థిని, విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొత్తం 15 ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు ఉండగా, మొత్తం 584 మంది విద్యార్థిని, విద్యార్థులు టెన్త్ పరీక్షలు రాశారు. ఇందులో కస్తూర్బాగాంధీ ఆశ్రమ పాఠశాలలో ఒక్క విద్యార్థిని ఫెయిల్ కాగా, ప్రతి పాఠశాలలోనూ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. గంగాధర మండల కేంద్రంలోని వివేకానంద హైస్కూల్‌కు చెందిన ఎస్.సాత్విక, నిఖిత, సాత్విక, గీతాంజలి, అభిషేక్, లోకేశ్, రమేశ్ 10 జీపీఏ సాధించగా, 12 విద్యార్థులు 9.8 జీపీఏ సాధించారు. అదేవిధంగా న్యాలకొండన్నపల్లి మోడల్ స్కూల్‌కు చెందిన హర్షిణి, అశ్విని, సౌజన్య, అనుక్య, అనురాధన్, అక్షర అనే 10 జీపీఏ సాధించగా, 14 మంది 9.8 జీపీఏ సాధించారు. మధురానగర్ చౌరస్తాలోని సురభి హైస్కూల్‌కు చెందిన దీప్తిప్రియ, జశ్వంత్ 10 జీపీఏ, నలుగురు 9.8 జీపీఏ సాధించారు. మైనార్టీ గురుకుల పాఠశాలలో వర్షిత, జ్యోతిభాపూలే బాలిక గురుకులంలో శిరీష, హర్షిత, కీర్తన, గంగాధర బీసీ బాలుర గురుకులంలో నిరంజన్‌రెడ్డి, హేమంత్, గర్శకుర్తి ఉన్నత పాఠశాలలో కోడూరి విష్ణువర్ధన్ 10 జీపీఏ సాధించారు. న్యాలకొండన్నపల్లి మోడల్ స్కూళ్లో 10జీపీఏ సాధించిన విద్యార్థులను ఆ పాఠశాల ప్రిన్సిపాల్ బల్బీర్‌కౌర్ అభినందించగా, వివేకానంద, సురభి హైస్కూళ్లలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు పర్రెం లక్ష్మారెడ్డి, చిప్ప వీరేశం, హెచ్‌ఎంలు అనంతరెడ్డి, వీరనర్సయ్య అభినందించారు.

రాష్ట్రంలో జిల్లాకు ఏడవ స్థానం

పదోతరగతి ఫలితాల్లో 96.65శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ - కరీంనగర్

2024లో ఫలితాలు
పరీక్ష రాసిన విద్యార్థులు -12555
ఉత్తీర్ణులు - 12134మంది(96.65శాతం)
బాలురు 6677- ఉత్తీర్ణత 6400మంది
బాలికలు 5878 - ఉత్తీర్ణత 5734మంది

పదోతరగతి ఫలితాల్లో ఈ ఏడాది రాష్ట్రంలో కరీంనగర్ జిల్లా ఏడవ స్థానంలో నిలిచింది. మార్చి 18 నుంచి ఏప్రిల్3 వరకు పదో తరగతి వార్షిక పరీక్షలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా 77పరీక్ష కేంద్రాల్లో 12555 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. గత ఏడాది రాష్ట్రంలో జిల్లాలో కరీంనగర్ జిల్లా 4వ స్థానం పొందగా ఈ సంవత్సరం కూడా కరీంనగర్ రెండోస్థానం కైవసం చేసుకుంటుందని విద్యాశాఖధికారుల భావించినప్పటికి ఏడో స్థానంలో నిలిచింది. దీంతో జిల్లాలో జిల్లా విద్యాధికారితో పాటు ఎంఈవోలు అందరూ ఇంచార్జీల కావడంతో పదో తరగతి ఫలితాలోపై ప్రభావం పడిందని విద్యారంగా విశ్లేషకులు భావిస్తున్నారు. జిల్లాలో మొత్తం 12555 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 12134 మంది (96.65శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాల్లో బాలికల కంటే బాలుర పైచేయిగా నిలిచారు. బాలురు 95.85 శాతం, బాలికలు 96.65శాతం ఉత్తీర్ణత సాధించారు. పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా మే 17లోపు ప్రధానాపాధ్యాయులకు చాలానా చెల్లించాలన్నారు. రూ.50 అదనపు రుసుంతో విద్యార్థి హాజరయ్యే పరీక్షకు రెండు రోజుల ముందు చెల్లించే గడువు ఉన్నందున ప్రధానోపాధ్యాలు గమనించాలన్నారు. రికౌంటింగ్, రీవేరిఫికేషన్ కు మే 15 గడవు ఉందన్నారు. రీకౌంటింగ్‌కు రూ.5వందలు, రివేరిఫికేషన్‌కు రూ.వెయ్యి రూపాయిలు ప్రతి సబ్జెక్ట్‌కు విడివిడిగా చలానా ద్వారా చెల్లించి దరఖాస్తు ఫారాలను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. మరిన్ని వివరాకలు www.bse.telangana .gov.in సంప్రదించాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించడంలో కృషి చేసిన ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , బోదనేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

పదోతరగతి ఫలితాల్లో మానేరు విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ - కరీంనగర్



పదోతరగతి ఫలితాల్లో మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ జీపీఏ గ్రేడ్‌లను సాధించి విజయకేతనం ఎగురవేసినట్లు మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు 10కి 10జీపీఏ సాధించారు. అయిజా రెహనాజ్, బింగి సన్విత, వహీదున్నీస్సా, బి.అక్షయ, జె.జాహ్నవి, ఎన్.అక్షయ, కె.దీపాన్విత 10 జీపీఏ సాధించినట్లు తెలిపారు. అదే విధంగా 11 మంది విద్యార్థులు 9.8 జీపీఏ గ్రేడ్‌ను సాధించినట్లు చెప్పారు. 9.7 జీపీఏ గ్రేడ్ 12 మంది, 9.5 జీపీఏ 15 మంది విద్యార్థులు సాధించగా మొత్తం 9పై జీపీఏ గ్రేడ్‌ను 66 మంది విద్యార్థులు సాధించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అత్యుత్తమ జీపీఏ గ్రేడ్‌లు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. మానేరు విద్యాసంస్థల విద్యార్థులందరు ఉత్తీర్ణులై 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు. కరీంనగర్‌లో 38సంవత్సరాలుగా అత్యున్నతమైన ప్రమాణాలతో విద్యనందిస్తున్న ఏకైక విద్యాసంస్థ మానేరు అని అన్నారు. విద్యాసంస్థలలో విద్యనభ్యసించిన విద్యార్థులు నేడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత స్థానాల్లో నిలిచారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇటీవల వెల్లడైన ఇంటర్ ఫలితాల్లో సైతం మానేరు పూర్వ విద్యార్థులు స్టేట్ ర్యాంక్‌లను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులను మానేరు విద్యాసంస్థల డైరెక్టర్‌లు కడారి సునీతారెడ్డి, కడారి కృష్ణారెడ్డి, కడారి శ్వేతారెడ్డితో పాటు ప్రిన్సిపాల్‌లు, వైస్ ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

పదోతరగతి ఫలితాల్లో బ్లూబెల్స్ విద్యార్థులు విజయదుందుబి

నవతెలంగాణ - కరీంనగర్



కరీంనగర్ హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాలలో వరుసగా తొమ్మిదో సంవత్సరం 100శాతం ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించింది. 45మందిలో 9 మంది విద్యార్థులకు 10 జీపీఏ సాధించి, ప్రతి ఐదుగురిలో ఒకరికి 10 జీపీఏ సాధించడం అభినందనీయమని తెలిపారు. జి.సాయిస్నిగ్ధ రెడ్డి, బి.చరిష్మా, వి.ఆశిష్, వి.ఐశ్వర్య, ఎల్.మనివర్ధన్, జి.రష్మిల, బి.విష్ణువర్ధన్, పి.నాగ వర్షిత్ 10 జీపీలు సాధించారు. పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ జంగ సునీత, మనోహర్ రెడ్డి విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎం.తేజస్విని రావు 9.8, ఎస్ విశిష్ట 9.8జీపీఏ, ఎంవర్షిని, ఆర్.అశ్విత, టి.వంశీకృష్ణ, కే.హర్షిత, బి.విజ్ఞతేజ, వీ.హన్సిక రామన్ 9.7జీపీఏ, 9.5 జీపీఏ ఐదుగురు, 9.3 జీపీఏ ముగ్గురు, 9.2 జీపీఏ ఐదుగురు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 45 మంది విద్యార్థులకు గాను 30 మంది విద్యార్థులు 9 జీపీఏ సాధించారు. 100శాతం ఉత్తీర్ణత సాధించడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

విశ్వశాంతి విద్యార్థుల విజయకేతనం



నవతెలంగాణ - కరీంనగర్

పదవ తరగతి ఫలితాల్లో రాంనగర్‌లోని విశ్వశాంతి పాఠశాల విద్యార్థులు అత్యత్తమ జీపీఏ గ్రేడ్‌లను సాధించి విజయకేతనం ఎగరవేసినట్లు పాఠశాల డైరెక్టర్లు రమష్, అంజనేయులు, గిరిధర్, రాజేష్ తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో వారు మాట్లాడుతూ 10జీపీఏ 11మంది, 9.8 జీపీఏలు పదిమంది, 9.7 జీపీఏ 13మంది, 9.5 జీపీఏ ఆరుగురు, 9జీపీఏ 66మంది విద్యార్థులు సాధించి పదోతరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థులను వారు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సత్తా చాటిన ఎస్‌పీఆర్ విద్యార్థులు

నవతెలంగాణ - భగత్‌నగర్

తెలంగాణ సెకండరీ బోర్డు మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో నగునూర్ గ్రామంలోని ఎస్‌పీఆర్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన నేరెళ్ల శ్రావణి, రిషిత, కే.సిరిచందన, ఆర్.మురారి, ఏ.దివాకర్, ఇతర విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ ఉపేందర్ అభినందించారు. ఏటేటా ఎస్‌పీఆర్ తమ ఫలితాలను తామే అధిగమిస్తుందన్నారు. ఉపాధ్యాయుల అకుంఠిత దీక్షకు ఈ ఫలితాలు నిదర్శనమన్నారు. ప్రతీ విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధతో నిరంతరం విజయాలను సాధిస్తున్నామన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పదో తరగతి ఫలితాల్లో రామడుగు మండలం 99శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ - రామడుగు



10 జీపీఏ సాధించిన మక్కపల్లి దీపిక

పదో తరగతి పరీక్షలు మండలంలోని ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాల విద్యార్థులు మొత్తం 508 మంది రాయగా అందులో 503 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి మొత్తంగా 99శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు 253 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 250 మంది విద్యార్థులు పాసయ్యారు. దీంతో 98.8 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ తెలియజేశారు. అదేవిధంగా ప్రగతి హైస్కూల్ గోపాలరావుపేటలో చదివిన మక్కపల్లి దీపిక 10 జీపీఏ సాదించింది. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం సిబ్బంది దీపికను ఘనంగా సన్మానించారు.

సత్తా చాటిన ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు

నవతెలంగాణ - కరీంనగర్




పదవ తరగతి ఫలితాల్లో రాంనగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జీపీఏ గ్రేడ్‌లను సాధించి సత్తాచాటినట్లు ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ కరస్పాండెంట్ ఉప్పు లింగయ్య తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ఏ.పూజ, జీ.స్వాతి 10జీపీఏలు సాధించారని, ఏ.సింధూజ, ఎస్.రాంచరణ్‌లు 9.8జీపీఏలు సాధించగా, బి.అశ్విత 9.7 సాధించారని తెలిపారు. 9.0 అపైన జీపీఏను 47శాతం విద్యార్థులు సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ఈ అద్భుత ఫలితాల సాధనలో తోడ్పడిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం 10జీపీఏ సాధించడం తమ పాఠశాలలో ఒక ఆనవాయితీగా మారిందని పేర్కొన్నారు.

సెయింట్‌పాల్స్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - కరీంనగర్ : వావిలాలపల్లిలోని సెయింట్ పాల్స్ హైస్కూల్ విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో ప్రతిభను కనబరచినట్లు పాఠశాల చైర్మన్ రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ లీనా ప్రియదర్శిని తెలిపారు. పదో తరగతి ఫలితాల్లో 18 సంవత్సరాలుగా 100శాతం ఉత్తీర్ణత సాధిస్తూ విజయపరంపర కొనసాగిస్తుందని తెలిపారు. కొడదల జ్యోష్న 9.8 జీపీఏ, సదినేని వాసవి.9.5 జీపీఏ, కొడిల కీర్తన 9.2జీపీఏ, సింగదాసరి అఖిల్ 9.2 , గంగిపల్లి తేజశ్విని 9జీపీఏ , బండ కృష్ణ కార్తిక్, శివరాత్రి సంజయ్ 9జీపీఏలను సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించారు.

మండల టాపర్లుగా నిఖిల, హైమద్

నవతెలంగాణ - శంకరపట్నం





రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో చదువుతున్న తాడికల్ గ్రామానికి చెందిన విద్యార్థిని తాళ్ల నిఖిల 10/10 జీపీఏని సాధించింది. మండల కేంద్రం కేశవపట్నంలోని సాయి విద్యా మందిర్ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న ఎండి ముజామిల్ హైమద్ పదికి పది జీపీఏని సాధించి మండలంలో టాపర్లుగా నిలిచారు. ఇదే పాఠశాలలో చదువుతున్న జి.మానస 9.8 సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. అదేవిధంగా ఇదే పాఠశాల నుండి గత నెల నవోదయ పాఠశాల ప్రవేశ పరీక్షలలో మ్యాడారం కౌశిక్ ఆరవ తరగతిలో సీటును సాధించాడని తెలిపారు. మోడల్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపాల్ చిట్టా జ్యోతి, ఉపాధ్యాయ బృందానికి, సాయి విద్యా మందిర్ కరస్పాండెంట్ జ్ఞానికరావు, ప్రిన్సిపాల్ మేడారం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పావురాల రమేష్, రుబీనా, సాగరిక, షాహీనాకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. టాపర్లుగా నిలిచిన విద్యార్థులను మండలంలోని పలువురు అభినందనలతో ప్రశంసించారు.

ఫలించిన జిల్లా కలెక్టర్ కృషి..

పదో తరగతి ఫెయిలైన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

ఉత్తీర్ణత సాధించేలా ప్రోత్సాహం

95 మందికి 72 మంది ఉత్తీర్ణత

నవతెలంగాణ - కరీంనగర్

వారు పదో తరగతి పరీక్షలు రాశారు.. రెండు, మూడు సబ్జెక్టులో ఫెయిల్ అయ్యారు.. తర్వాత మళ్లీ పరీక్ష రాయాలనే ఆలోచన వారికి రాలేదు.. పరీక్ష ఫీజు కట్టలేక పోయారు.. ఏదో ఒక పని చేసుకుందాంలే అని ఊరుకున్నారు.. ఫీజు కట్టి పిల్లలు పాస్ చేయించి మంచి చదువులు చదివించాలనే ఆలోచన వారి తల్లిదండ్రులకు రాలేదు.. అలా రెండు, మూడు ఏండ్లు గడిచిపోయాయ్.. వారి అడ్రస్‌లు కూడా విద్యాశాఖ అధికారులకు తెలియకుండా పోయాయి. వారిపై గత అసెంబ్లీ ఎన్నికల ముందు పదవీ బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దృష్టి పడింది. కనీసం పదో తరగతి పాసైనా ఏదో ఒక చిన్న ఉద్యోగం చేసుకొని ఉపాధి పొందుతారనే ఆలోచనతో విద్యార్థులను ఎలాగైనా కన్విన్స్ చేసి పరీక్షలు రాయించి పాస్ చేయించాలని సంకల్పించారు. ఈ మేరకు వారి తల్లిదండ్రులతో ప్రత్యేకంగా కలెక్టర్ సమావేశమయ్యారు. విద్యార్థులు పరీక్షలు రాసేలా వారిని ఒప్పించారు. వివరాలు తెలుసుకొని పరీక్ష ఫీజు చెల్లించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ అధికారులు జిల్లాలో ఫెయిల్ అయిన 124 మంది వివరాలు సేకరించారు. వారందరూ పరీక్షలు రాసేలా ఫీజులు చెల్లించారు. ఫెయిల్ అయిన సబ్జెక్టుల్లో ప్రత్యేకంగా ఉపాధ్యాయులతో పాఠాలు చెప్పించారు. వారు ఆయా సబ్జెక్టుల్లో పట్టు సాధించేలా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. వార్షిక పరీక్షలకు వారిని అన్ని విధాలా సిద్ధం చేశారు. 124 మందిలో 95 మంది విద్యార్థులు కరీంనగర్ ఓల్డ్ హైస్కూల్, హుజూరాబాద్ ప్రభుత్వ హైస్కూల్లో పరీక్షలు రాశారు. ఇందులో 72 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలురు 40, బాలికలు 32 మంది పాసయ్యారు. 75.78 శాతం మేరకు ఉత్తీర్ణత సాధించారు. దీంతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కృషి ఫలించింది. కలెక్టర్ ఇచ్చిన ప్రోత్సాహం, ప్రత్యేక శ్రద్ధతో పదో తరగతిలో పాస్ అయ్యామని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. కలెక్టర్ స్ఫూర్తితోనే మరింత ఉన్నత చదువులు చదువుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు.

శ్రమిస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు..

కలెక్టర్ పమేలా సత్పతి

ఫెయిలైన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించడం చాలా ఆనందంగా ఉంది. గ్రేట్ అచీవ్మెంట్.. ఈ విద్యార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ను డీఈవో జనార్దన్‌రావు, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ నరసింహస్వామి కలిశారు. ఈ మేరకు వారు ఫెయిల్ అయిన విద్యార్థుల ఉత్తీర్ణతను కలెక్టర్‌కు వివరించారు. మంగళవారం సాయంత్రం 10వ తరగతిలో ఫెయిల్ అయి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు లోకిని అంజలి, జే లావణ్య, కొక్కు మణికంఠ సాయికిరణ్, ఎస్టి తన్వీర్, బుష్రా ఫాతిమా, కవ్వంపల్లి శివను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా వారికి డిక్షనరీలను అందజేశారు. విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యార్థులు పాస్ కావడం చాలా హ్యాపీగా ఉంది.. గ్రేట్ అచీవ్మెంట్.. అని పేర్కొన్నారు. పరీక్షలు రాసిన 95 మందిలో 72 మంది పాస్ కావడం నిజంగా గ్రేట్ అని తెలిపారు. కఠోర శ్రమ, పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని విద్యార్థులు నిరూపించారని అన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు మళ్లీ సప్లిమెంటరీ పరీక్షల్లో అవకాశం కల్పించాలని ఆదేశించారు. పాసైన విద్యార్థులతో మళ్లీ పరీక్షలు రాయించి మరింత ఉత్తీర్ణత సాధించేలా చూడాలన్నారు. త్వరలో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలో ఏడవ స్థానం సాధించినందుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి స్వీట్లు, బుక్స్‌ను డీఈఓ అందజేశారు. 96. 65శాతం ఉత్తీర్ణత సాధించారని జిల్లా కలెక్టర్‌కు వివరించారు. వారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.

పదిలో కాకతీయ విద్యాసంస్థ ప్రభంజనం

24 మంది విద్యార్థులకు 10జీపీఏ

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట పట్టణంలోని కాకతీయ విద్యాసంస్థల పదవ తరగతి విద్యార్థులు మంగళవారం ఎస్ఎస్సి బోర్డు ప్రకటించిన ఫలితాలలో ప్రభంజనం సృష్టించారని ఆ విద్యాసంస్థల చైర్మన్ ఆవిర్నేని సుధాకర్‌రావు తెలిపారు. ఎస్ఎస్‌సి 2024 ఫలితాలలో తమ పాఠశాల నుండి 24 మంది విద్యార్థులు 10జీపిఏ సాధించారని తెలిపారు. 20 మంది విద్యార్థులకు 9.8 జీపిఏ, 132 మంది విద్యార్థులు 9.0 జీపిఏపైన సాధించారన్నారు. కాకతీయ స్కూల్‌ను స్థాపించిన నాటి నుండి రాష్ట్రస్థాయి ర్యాంకులతో పాటు, అనేకమార్లు జిల్లా ర్యాంకులు సాధించి, గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులను ఉన్నత శిఖరాల వైపు నడిపిస్తున్న ఘనత తమదే అని అన్నారు. ఈ ఫలితాలకు సహకరించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా కాకతీయ విద్యాసంస్థల్లో ఇదే స్ఫూర్తితో మరింత ఉన్నత ఫలితాలు సాధిస్తామని చెప్పారు.

సెయింట్ జోసెఫ్ విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ - జమ్మికుంట



జమ్మికుంట పట్టణంలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారని పాఠశాల కరస్పాండెంట్ వై.సునీల్ కుమార్ తెలిపారు. మంగళవారం ఎస్ఎస్సి బోర్డు ప్రకటించిన పది ఫలితాలలో పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణతో పాటు అజయ్ అనే విద్యార్థికి10/10 జిపిఏ గ్రేడ్ సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మా పాఠశాల విద్యార్థులకు సుశిక్షులైన, అనుభవం ఉన్న ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యా బోధన చేయడం వల్లనే పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించినట్టు చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరంలో కూడా ఇంతకంటే మెరుగైన, నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించి, ఇంకా మంచి ఫలితాలను సాధించుటకు కృషి చేస్తామన్నారు. 10జిపిఏ గ్రేడ్ సాధించిన అజయ్‌ని పుష్పగుచ్ఛంతో పాఠశాల కరస్పాండెంట్ వై.సునీల్ కుమార్ అభినందించారు.

జాన్సన్ అండ్ కోరా విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ - కరీంనగర్

ఎస్ఎస్‌సి 2023-24 ఫలితాల్లో జాన్సన్ అండ్ కోరా విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఎం.సంహిత 10జీపీఏ, ఎస్.వైష్ణవి 9.8, హరిణి, సహస్ర 9.8 జీపీఏ, వైష్ణవి, సాత్విక్, మైథిలి, సంజన 9.7జీపీఏ, మరెన్నో 9.5, 9.3జీపీఏలు సాధించారు. కోరా విద్యార్థులు వి.అక్షిత 9.7.జీపీఏ, శ్రావ్య 9.3 జీపీఏ సాధించడం చాలా గర్వకారణం అని డైరెక్టర్స్ మహిపాల్‌రెడ్డి, వరప్రసాద్, హరికృష్ణ, రామ్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు. పాఠశాల డైరెక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ జాన్సన్ అండ్ కోరా సంస్థల విద్యార్థుల భవిష్యత్తుకు పునాది అని ఎంతో గర్వంగా చాటిచెప్పారని అన్నారు. ఎస్‌వీజేసీ కళాశాల డైరెక్టర్స్ అందరూ విద్యార్థులను అభినందించి వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

బోయవాడ శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - కరీంనగర్

స్థానిక బోయవాడలోని శ్రీ చైతన్య విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటారని పాఠశాలల ఏజీఎం రాజు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పద్మజారెడ్డి మాట్లాడుతూ బి.అఖిల, ఏ.హరిణి, ఐ.అక్షర, ఆర్.సంజన, వి.వర్షిత్, జీ.రితికరెడ్డి 10 జిపిఏ తోపాటు, 100 శాతం ఉత్తీర్ణత శాతం సాధించారని తెలిపారు. డీన్ సునీల్‌కాంత్ మాట్లాడుతూ 10 జీపీఏలు ఆరు, 9.8 జిపిఏలు ఐదు, 9.7 జిపిఏలు 9 మంది సాధించారని తెలిపారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ ప్రవీణ్, సి బ్యాచ్ ఇంచార్జ్ మహేష్, ఏఓ మనోహర్‌రెడ్డి, 10 క్లాస్ ఇన్‌చార్జి ఎం.శ్రీనివాస్, పీఈటీ. శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీకష్ణవేణి హైస్కూల్ ప్రభంజనం

నవతెలంగాణ - చొప్పదండి



చొప్పదండి మండల కేంద్రంలోని శ్రీ కష్ణవేణి హైస్కూల్ పదోతరగతి విద్యార్థినీ విద్యార్థులు మంగళవారం వెలువడిన ఎస్ఎస్‌సీ పరీక్ష ఫలితాలలో ప్రభంజనం సృష్టించినట్లుగా పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి తెలిపారు. 10జీపీఏ సాధించిన విద్యార్థిని కె.అక్షిత విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు మేడిశం భయ్యాగౌడ్, ఉపాధ్యాయులు అభినందించారు.

దళితుల పట్ల వివక్ష చూపితే చర్యలు

నవతెలంగాణ-ముత్తారం:
గ్రామాల్లో దళితుల పట్ల ఎవరైనా వివక్ష చూపితే చట్టపరంగా చర్యలుంటాయని అధికారులు హెచ్చరించారు. ముత్తారం మండలం దరియాపూర్ గ్రామంలో మంగళవారం సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. దళిత సంఘాల నాయకులు, వివిధ శాఖల మండల అధికారులు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎవరైనా గ్రామాల్లో దళితుల పట్ల వివక్ష చూపిన, అంటరాని వారిగా చూసిన, దేవాలయాల్లోకి అనుమతించకపోయినా చట్టపరంగా చర్యలు ఉంటాయని, ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసుపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ భవానీ ప్రసాద్, ఎంపీవో బైరి వేణు మాధవ్, కానిస్టేబుల్ సంతోష్, కార్యదర్శి ప్రేమలత, గ్రామస్తులున్నారు.


మాట్లాడుతున్న మండల అధికారులు

పది ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

నవతెలంగాణ-ముత్తారం:
మంగళవారం విడుదలయిన పది ఫలితాల్లో ముత్తారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ సత్తా చాటారు. అత్యుత్తమ జీపీఏ సాధించారు. మండలంలోని కస్తూరిభా గాంధీ పాఠశాలకు చెందిన మేడగొండ అక్షర 9.8 జీపీఏ గద్రెపల్లి వర్షిణి 9.5 జీపీఏ, గోనేల చైతన్య 9.5 జీపీఏ, గుర్రాల అక్షిత 9.3 జీపీఏ, గాజుల శ్రీజ 9.3 జీపీఏ సాధించారు. అదేవిధంగా అదేవిధంగా తెలంగాణ మోడల్ స్కూల్ దరియాపూర్ విద్యార్థులు కూడా అత్యుత్తమ జీపీఏ సాధించారు. మాదాసి శరణ్య 9.8, శ్రీపతి సంజన 9.7, మిన్నపురం రచన 9.7, పేరం రోషిణి 9.5, వేల్పుల సాద్విత్ 9.5, పందిళ్ల కావ్య 9.5, మాయ నిహారిక 9.5, కల్వల మణిదీప్ రెడ్డి 9.5 జీపీఏ సాధించారు. అంతేగాకుండా లక్కారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి కె.సకన్య 9.8 జీపీఏ, పోతారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి వై.రాజ్‌కుమార్ 9.7 జీపీఏ సాధించారు. కాగా మొత్తంలో మండలంలో 98.63 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో లక్ష్మి తెలిపారు. అత్యుత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.

పెద్దెల్లి ప్రకాష్ తల్లిని పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-గోదావరిఖని:
గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో టీపీసీసీ సెక్రటరీ పెద్దెల్లి ప్రకాష్ తల్లి అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ హాస్పిటల్‌కి వెళ్లి మంగళవారం పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకొని పరామర్శించి, ధైర్యంగా ఉండాలని చెప్పారు. వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం, అనుమతి లేని
డ్రోన్, డీజే సౌండ్స్‌పై నిషేధాజ్ఞల కొనసాగింపు

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

నవతెలంగాణ-గోదావరిఖని:
సాధారణ పౌరులు, ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను, చిన్నపిల్లలు, వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డీజే సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలను పొడగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-05-2024 నుండి 01-06-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. ఐపీసీ 188, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.



పెద్దపల్లి కాంగ్రెస్ పార్లమెంట్
ఎలక్షన్ ఇన్‌చార్జీగా పల్లికొండ శ్యాం

నవతెలంగాణ-గోదావరిఖని:
పెద్దపల్లి కాంగ్రెస్ పార్లమెంట్ ఎలక్షన్ ఇన్‌చార్జీగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ఫిషర్ మెన్ చైర్మన్ పల్లికొండ శ్యాం నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్ నియామకం ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావుకు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు, తెలంగాణ ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్‌కి ఈ సందర్భంగా పల్లికొండ శ్యామ్ కృతజ్ఞతలు తెలిపారు.


పల్లికొండ శ్యాం

ఆదానీ అంబానీలకు కొమ్ముకాస్తున్న బీజేపీని గద్దె దించాలి

సీపీఐ ఓదెల మండల కార్యదర్శి

నవతెలంగాణ-ఓదెల
కేంద్రంలోఆదానీ, అంబానీలకు కొమ్ముకాస్తున్న బీజేపీని గద్దె దించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఓదెల మండల కార్యదర్శి కోడం స్వామి అన్నారు.ఓదెల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీపీఐ, కాంగ్రెస్ పొత్తులో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డంవంశీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే పేదలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. గత పది సంవత్సరాలు బీజేపీ అధికారంలో ఉండి పేదలకు చేసింది ఏమీ లేదన్నారు. బుధవారం మేడే సందర్భంగా వాడవాడ, గ్రామ గ్రామగ్రామాన కర్షకులు,కార్మికులు ఎర్ర జెండా ఎగురవేయాలన్నారు. ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి ఆళ్ల శ్రీనివాసరెడ్డి, సీపీఐ పెద్దపల్లి జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె గట్టయ్య, హమాలీ కార్మికులు శంకరయ్య, వేల్పుల లింగన్న, తదితరులు పాల్గొన్నారు.



పదిపరీక్షా ఫలితాల్లో
ప్రభుత్వ పాఠశాలలో 97 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-ఓదెల
ఓదెల మండలంలోని కొలనూరు,పొత్కపల్లి, కనగర్తి, ఓదెల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, ఓదెల ఆదర్శ, ఓదెల కేజీబీవీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు 97 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రాజయ్య మాట్లాడుతూ ఓదెల మండలంలోని ప్రభుత్వ, ఆదర్శ పాఠశాల, కేజీబీవీ పాఠశాలలకు సంబంధించి 237 మంది విద్యార్థులు హాజరు కాగా 231 మంది ఉత్తీర్ణత సాధించగా 19 మంది 9 జీపీఏ సాధించారన్నారు. కేజీబీవీ పాఠశాలకు చెందిన కావటి శ్రావ్య 9.7 జీపీఏ సాధించినట్లు ఓదెల మండల విద్యాధికారి రాజయ్య తెలిపారు.



సింగరేణి కార్మికుడి సొంతింటి కలను నెరవేరుస్తాం

- కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను ఆశీర్వదించండి
- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్


కార్మికులతో మాట్లాడుతున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

నవతెలంగాణ-గోదావరిఖని:
గత పదేళ్ల పాలనలో కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు కార్మిక వర్గాన్ని అరిగోస పెట్టాయని, బీఆర్ఎస్, బీజేపీలు రెండు తోడు దొంగలేనని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. సింగరేణి ఆర్జీ-1 పరిధిలోని జీడీకే 2వ గని, సీఎస్పీ 1లో బాయి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులను కలుసుకుంటూ ఈసారి జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి శ్రీధర్‌బాబు నాయకత్వంలో సింగరేణి కార్మిక నాయకులు జనక్ ప్రసాద్‌ను వేజ్ బోర్డు చైర్మన్‌గా చేసి, కార్మికుల కష్టాల పక్షాన ప్రక్షాళన గావించేం దుకు కృషి చేస్తున్నామని, సింగరేణి కార్మికుల భవిష్యత్తు బంగారం అయ్యే విధంగా మరిన్ని బొగ్గు బావుల ఏర్పాటుకు రూపకల్పన చేపట్టా మని అన్నారు. సింగరేణి కార్మికులకు ప్రమాద బీమా ఒక కోటి రూపాయలు అందించే చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. సింగరేణి సంస్థలో కారుణ్య ఉద్యోగాల నియామక పత్రాలను అంబేద్కర్ విగ్రహం సాక్షిగా అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. కార్మికుల చెమట చుక్క రూపంతో సంపాదించిన డబ్బులతో నెలకొల్పిన మెడికల్ కాలేజీకి సింగరేణి మెడికల్ కాలేజ్ అని నామకరణం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. సింగరేణి కార్మికునిగా మీలో ఒక్కడిగా నిరాడంబరంతో వ్యవహరించే డైనమిక్ ఆఫీసర్ బలరాం నాయక్‌ని సీఎండీగా నియమించిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. సింగరేణి కార్మికుల గౌరవార్థం సింగరేణి కార్మికుని ప్రతిరూపాన్ని 10 లక్షల రూపాయలతో కొనుగోలు చేసి బంగ్లా గ్యాలరీలో ఏర్పాటు చేశానని, సింగరేణి కార్మికుని సొంత ఇంటి కలను నెరవేరుస్తామని, సింగరేణి కార్మికుల ఇళ్లకు సంబంధించిన పట్టాలను త్వరలోనే అందజేస్తామని, సింగరేణి సంస్థలో వచ్చిన లాభాలను కార్మికులకు కూడా అందజేస్తామని, సింగరేణి కార్మికుని వేతనానికి సంబంధించిన టాక్స్‌ని ఎత్తివేస్తామని అన్నారు. సింగరేణి కార్మికుల కుటుంబాల యువకులకు, పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ పెంపొందించేందుకు ట్రైనింగ్ సెంటర్‌ని త్వరలోనే ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. కార్మికుల దగ్గర పైసలు వసూలు చేసి పనులు పెట్టి ఇస్తానని చెప్పిన కొప్పుల ఇవాళ ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడని బీఆర్ఎస్, బీజేపీకి ఓటు వేస్తే దళారులకు ఓటు వేసినట్లేనని అన్నారు. రాబోయే రోజుల్లో కార్మిక పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి కోసం కార్మిక క్షేత్రంలో కార్మికుల అభివృద్ధి, సంక్షేమం కోసం పెద్దపల్లి ఎంపీగా గెలిచిన వెంటనే గడ్డం వంశీకృష్ణ మరిన్ని పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉపాధి బాటలు వేస్తాడని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, ఐఎన్‌టీయూసీ నాయకులున్నారు.

మేడే స్ఫూర్తితో సమరశీల పోరాటాలు

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు



నవతెలంగాణ-పెద్దపల్లి
పెద్దపల్లి జిల్లా సమస్త కార్మిక లోకానికి మేడే శుభాకాంక్షలు.ప్రపంచ కార్మిక దినోత్సవం మే 1న జరుపుకోవడం అంటే మేడే స్ఫూర్తితో దీక్ష బూనడం 1886లో అమెరికా దేశం చికాగో నగరంలో మార్కెట్ వద్ద ఎనిమిది గంటల పని దినం కోసం వీరోచితమైనటువంటి పోరాటం జరిగింది. ప్రదర్శన నిర్వహిస్తున్న కార్మిక సమూహంపై అప్పటి పాలకులు కాల్పులు జరపగా అనేకమంది వందల సంఖ్యలో క్షతగాత్రులు అయ్యారు. రక్తంతో కార్మికుని చొక్కా అతను పైకి ఎగరవేయడంతో ఎర్రజెండా ఆవిర్భవించింది.కార్మిక హక్కులు సాధించుకోవడం కోసం అమరులైన రోజు, కార్మిక సాధన కోసం జరిగే పోరాటానికి చిహ్నంగా ఎర్రజెండా పుట్టినరోజు మేడే ఒక ప్రత్యేకత. ఈ మేడే కులాలకు ప్రాంతాలకు ,మతాలకు రాష్ట్రాలకు దేశాలకు పరిమితం కాకుండా ఈ భూగోళం మీద ఉన్న ప్రపంచంలోని సమస్త శ్రామిక వర్గానికి అండగా నిలిచేదే ఎర్రజెండా పండగ. ప్రపంచంలో కార్పొరేట్ విధానం దేశంలో కార్పొరేట్ మతోన్మాద విధానాలతో కార్మిక వర్గ హక్కులు సౌకర్యాలు చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయి. ప్రైవేటు కార్పోరేట్ శక్తులకు అమ్ముతున్నారు.తద్వారా రిజర్వేషన్లు నిర్వీర్యం అవుతున్నాయి.దేశంలోని సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడంలో నేటి కేంద్ర బీజేపీ ప్రభుత్వం తహతహలాడుతున్నది. దేశ శ్రామికుల శ్రమను కారు చౌకగా పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడానికి కార్మిక చట్టాలన్నింటిని రద్దు చేసి నాలుగు లేబర్ కోట్లు తీసుకొచ్చింది.వీటి మూలంగా సమ్మె హక్కు ఎనిమిది గంటల పని దినం 12 గంటలు,సంఘం పెట్టుకునే హక్కు కార్మికుల సంక్షేమానికి ఉన్న సౌకర్యాలు అన్ని రద్దవుతున్నాయి. కార్మికుడు అనే నిర్వచనాన్ని మార్చేసి శ్రమకు విలువ లేకుండా చేస్తున్నారు. గతంలో ఎప్పుడు లేని ప్రమాదం భారతదేశంలోని కార్మిక వర్గం ఎదుర్కొంటున్నది. శ్రామిక వర్గ జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి. అందుకే భారతదే శంలోని కార్మిక వర్గం తమ హక్కులను సౌకర్యాలను చట్టాలను రక్షించుకోవాలంటే ఈ దేశంలోని ఉత్పత్తి శక్తులైన రైతాంగం వ్యవసాయ కూలీలతో కలిసి దేశవ్యాప్త సమరశీల పోరాటాలు నిర్వహించి ఈ కార్పొరేట్ మతోన్మాద విధానాలనుసరిస్తున్న ప్రభుత్వాలను ఓడించడమే నేటి మేడే ప్రధాన కర్తవ్యం.

బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పులకు మాలల మద్దతు


మాట్లాడుతున్న మాల మహానాడు అధ్యక్ష, కార్యదర్శులు

నవతెలంగాణ-గోదావరిఖని:
పార్లమెంటు ఎన్నికల్లో స్థానికుడు, నిస్వార్థపరుడు, కార్మిక హక్కులకై ఎన్నో పోరాటాలు చేసి జైలు జీవితం గడిపిన బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మాలల సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని మాల మహానాడు అధ్యక్ష, కార్యదర్శులు గద్దం నారాయణ, కడమండ శ్రీహరి తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ 60 సంవత్సరాల తమ తాతల తండ్రుల రాజకీయ ప్రస్థానంలో పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని కేంద్ర బిందువుగా చేసుకొని వేల కోట్ల ఆస్తులు కూడా పెట్టుకున్న గడ్డం వివేక్ కుటుంబం ఒక్క దళితునికి కూడా మేలు చేసిన చరిత్ర ఆ కుటుంబానికి లేదని వారు మండిపడ్డారు. పెద్దపల్లి, మంచిర్యాల రెండు జిల్లాలను కలుపుకుని పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి అభ్యర్థిగా గడ్డం వంశీయులు తప్ప వేరే ఏ దళిత నాయకుడు కాంగ్రెస్ పార్టీకి కనబడలేదా అని వారు ప్రశ్నించారు. ఈ విషయమై కాంగ్రెస్ పార్టీలో ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాలలు ఆలోచన చేయాలని వారు కోరారు. గత 60 సంవత్సరాలుగా దళిత ముసుగు వేసుకొని దళిత సమాజాన్ని మోసం చేస్తూ ఇప్పుడు వారి కుమారుడు గడ్డం వంశీని రాజకీయాల్లోకి తీసుకు రావడానికి వేల కోట్ల రూపాయల డబ్బు ప్రవాహాన్ని కొనసాగిస్తున్న అపర కుబేరుడు గడ్డం వివేక్ కుమారుడు, పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను చిత్తుచిత్తుగా ఓడించాలని వారు కోరారు. కార్మిక ముద్దుబిడ్డ, సౌమ్యుడు ఒక్క ఫోన్ కాల్ తోటే సమస్యను పరిష్కరించే గొప్ప మనసున్న వ్యక్తి కార్మిక హక్కుల సాధనకై అనేక ప్రజా పోరాటాలు, ప్రజా ఉద్యమాలు చేసి అందులో భాగంగా ప్రజల కోసం, కార్మికుల కోసం పలుమార్లు జైలు జీవితం అనుభవించిన వ్యక్తి బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాలమహానాడు నాయకులు డాక్టర్ శ్రీహరి, గోదా ఆగయ్య, సాయిరోహిత్, కోడిరాము, రేళ్ళ లక్ష్మీనారాయణ, పాత ఓదెలు, బొమ్మక రాయలింగం, దాసరి కష్ణ, బద్దం బెంజిమెన్, గాదం మల్లేష్, కొప్పుల మల్లేష్ పాల్గొన్నారు.

దేహదానానికి దంపతుల అంగీకారం..!

పెళ్లి రోజు సందర్భంగా దంపతుల నిర్ణయం

నవతెలంగాణ-కోల్‌సిటీ
మరణానంతరం మెడికల్ కాలేజీకి తమ దేహాలను అప్పగిస్తామని కట్కూరి రాజశేఖర్-శ్రీచందన దంపతులు అంగీకారాన్ని ప్రకటించారు. అందరికీ స్ఫూర్తిగా నిలిచిన ఈ దంపతులను పలువురు అభినందించారు. గోదావరిఖని రమేశ్ నగర్‌కు చెందిన కట్కూరి రాజశేఖర్ స్థానిక లక్ష్మీనగర్‌లో రెడీమేడ్ దుస్తుల వ్యాపారం చేస్తున్నాడు. సోమవారం తమ పెళ్లిరోజు సందర్భంగా రాజశేఖర్-శ్రీచందన దంపతులు రామగుండం ప్రభుత్వ మెడికల్ కాలేజీకి, మరణానంతరం దేహదానం చేయడానికి ముందుకు వచ్చారు. అంగీకార పత్రాలపై సంతకాలు చేసి, సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు అరెపెల్లి రాజమౌళికి అందజేశారు. మెడికల్ విద్యార్థుల వైద్య విద్యకు, పరిశోధనలకు దోహదపడేందుకు, దేహదానం చేస్తామని దంపతులు అంగీకారం ప్రకటించడం స్ఫూర్తి దాయకమని ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు రాజమౌళి అభినందించారు. అనంతరం దంపతులకు సదాశయ ఫౌండేషన్ ద్వారా అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ రాష్ట్ర ప్రతినిధి కే.ఎస్.వాసు తదితరులు పాల్గొన్నారు. దంపతులు తీసుకున్న స్ఫూర్తి దాయకమైన ఆదర్శ నిర్ణయాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రావణ్ కుమార్, కార్యదర్శి టి. లింగమూర్తి, రాష్ట్ర కార్యదర్శి భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణా రెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, పట్టణ అధ్యక్షురాలు అన్నపూర్ణ, కార్యదర్శి బొల్ల చంద్రశేఖర్, స్వచ్ఛంద సంఘాల ముఖ్య సలహాదారులు దయానంద్ గాంధీ, లయన్స్ క్లబ్ ప్రతినిధులు తానిపర్తి విజయలక్ష్మి, డాక్టర్ లక్ష్మీవాణి, శశికళ అభినందించారు.


ప్రశాంసా పత్రాన్ని అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యుడు

గూడెం గ్రామంలో సివిల్ రైట్స్ డే

నవతెలంగాణ-ఓదెల
ఓదెల మండలంలోని గూడెం గ్రామంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎస్సీ, ఎస్టీ వర్గాల జీవన విధానంలో మార్పు తీసుకువచ్చి, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఎస్సీ కాలనీలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓదెల తహసీల్దార్ యాకన్న మాట్లాడుతూ సివిల్ రైట్స్ డేని మండల, గ్రామ స్థాయిలో నిర్వహిస్తే ప్రజల సమస్యలపై యంత్రాంగానికి స్పష్టత వస్తుందని, పథకాల అమలులో జాప్యం లేకుండా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు.అంతేకాక గ్రామంలోని అన్ని వర్గాలు కుల,మత తారతమ్యాలు లేకుండా ఆర్థికాభివృద్ధి సాధించేలా ఉంటుందన్నారు.



పది ఫలితాలలో గోదావరిఖని కృష్ణవేణి ప్రభంజనం

నవతెలంగాణ-గోదావరిఖని:
గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో పదో తరగతి ఫలితాల్లో స్థానిక కృష్ణవేణి పాఠశాలలోని విద్యార్థులు ప్రభంజనం సృష్టించి, విజయకేతనం ఎగురవేశారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి కే.సాయినాథ్,ఎండి.నిహాల్, పి.శ్రేయస్. పి.సాత్విక్, ఎం.విగ్నేష్ 10జీపీఏ సాధించారు. అదేవిధంగా ఐదుగురు విద్యార్థులు కే.కీర్తన, ఎం.హర్షిత, కే.సహస్ర, టి.మనస్విని, ఎండి.అశ్రత్ రెహమాన్ 9.8జీపీఏ సాధించారు. కాగా వీరిని పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కరస్పాండెంట్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు. ఉత్తమ విద్యతోపాటు మంచి క్రమశిక్షణ అలవర్చుకొని పిల్లలు ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

కార్మికుడికి సన్మానం

నవతెలంగాణ,-కోల్‌సిటీ
సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యుడు, సింగరేణి, ఓసీపీ-1, టైర్‌సెక్షన్‌లో విధులు నిర్వహించి మంగళవారం ఉద్యోగ విరమణ పొందిన గాండ్ల రాజేశంను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్‌తో పాటు ఇతర సభ్యులు సత్కరించారు. 34 సంవత్సరాలు సింగరేణిలో సేవలందిచారని కొనియాడారు. ఉద్యోగం చేస్తూనే సదాశయ ఫౌండేషన్ పురోభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. వర్క్ షాప్ ఇన్‌చార్జీ జి.వి.సత్యనారాయణ, టైర్ సెక్షన్ ఇన్‌చార్జీ డి.రఘుకుమార్, ఐ. శ్రీనివాసరావు, యండీ. అబ్దుల్ అజీజ్ రాజేశం సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ సాయికృష్ణ, యూనియన్ నాయకులు రమేష్, సదానందం సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు బి.రవీందర్,సి. హెచ్.దేవేందర్, యన్.కనకయ్య, బి.ప్రవీణ్,బి.రాజనర్సు, యం.దేవేందర్, ప్రసాద్ పాల్గొన్నారు.



అడవీ శ్రీరాంపూర్ వాసికి నేషనల్ ఐకాన్ అవార్డు

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మండల రమేష్ నేషనల్ ఐకాన్ అవార్డు అందుకున్నారు. అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా స్నేహ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో సౌత్ గోవాలో నిర్వహించిన కార్యక్రమం సందర్భంగా అక్కడి డిప్యూటీ మేయర్ బాబు కురాడి చేతుల మీదుగా ఈ అవార్డును మండల రమేష్ అందుకున్నారు.



అవార్డు అందుకుంటున్న మండల రమేష్

ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు వహించాలి

మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న మండల వైద్యధికారి

నవతెలంగాణ-ముత్తారం:
ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు వహించా లని మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు సూచించారు. ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామంలో ప్రజలకు జ్వరాలు వస్తున్నాయన్న సమాచారంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్‌రావు తన వైద్య సిబ్బందితో కలిసి గ్రామంలో మంగళవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. మొత్తం 61 మందికి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 20 మంది రక్త నమూనాలను సేకరించి, పెద్దపల్లి ల్యాబ్‌కు తరలించారు. అనంతరం జ్వరపీడితులకు మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలని, ఎవరూ ఎండలో తిరగకూడదని, ఉపాధి హామీ కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పనులు చేయాలని, వీలైనంత వరకు తెల్ల రంగు దుస్తువులను ధరించడం శ్రేయస్కరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ లలితాదేవి, ఆరోగ్య పర్యవేక్షకురాలు లక్ష్మి, శోభ రాణి, ఆశా కార్యకర్తలు కల్పన, శశికళ, రజిత గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

పౌరహక్కుల దినోత్సవం



నవతెలంగాణ-జూలపల్లి
జూలపల్లి మండలం వడకపూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్స వాన్ని నిర్వహించారు. కార్యక్ర మంలో తహసీల్దార్ బషీర్ మాట్లాడుతూ 1989 పౌర హక్కుల చట్టం ,అత్యాచార నివారణ చట్టం, అనుచిత వ్యాఖ్యలు, బెదిరింపులు, కుల వివక్షత వంటి సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని గ్రామ ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీవో కిరణ్, ఆర్ఐ స్రవంతి, పంచాయతీ కార్యదర్శి మౌనిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


పది ఫలితాల్లో 100 శాతం
ఉత్తీర్ణత సాధించిన జూలపల్లి ప్రభుత్వ పాఠశాల

నవతెలంగాణ-జూలపల్లి
జూలపల్లి మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను పది ఫలితాల్లో100 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ సరస్వతి తెలిపారు. విద్యార్థులలో చారు బాషిని, పిట్టల శ్వేత 10 జీపీఏ సాధించి, పాఠశాల టాపర్లుగా నిలిచారని తెలిపారు. మరో ఇద్దరు విద్యార్థులలో చారు హాసిని, గుమ్మడి విఖిత 9.7 జీపీఏ సాధించి,సెకండ్ టాపర్లుగా నిలిచారని తెలిపారు. గత ఐదు సంవత్సరాల నుండి 10 జీపీఎస్ సాధిస్తున్న ఏకైక పాఠశాల అని ప్రధానోపాధ్యాయులు సరస్వతి తెలిపారు. సందర్భంగా పాఠశాల యజమాన్యం విద్యార్థిని, విద్యార్థులను అభినందించి, 100 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు హర్షం వ్యక్తం చేశారు.



గడ్డిమందు తాగి వ్యక్తి మృతి

నవతెలంగా-జూలపల్లి/ ఎలిగేడు
ఎలిగేడు మండలం లోకపేట గ్రామానికి చెందిన ముత్తుకుల వెంకటేశ్వర్లు(42) సంవత్సరాలు గడ్డి మందు తాగి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వెంకటేశ్వర్లకు రెండు సంవత్సరాల నుండి అనారోగ్య కారణంతో ఇబ్బంది పడుతూ బీపీ షుగర్ లివర్ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నాడు. వ్యాధుల కారణంగా బాధపడుతూ 17తేదిన ఒంటిగంట సమయంలో గడ్డి మందు తాగగ, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాదులో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మంగళవారం రోజున మృతి చెందాడని జూలపల్లి ఎస్సై ఎస్.శ్రీధర్ తెలిపారు. మృతుని భార్య శైలజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని జూలపల్లి ఎస్సై ఎస్.శ్రీధర్ తెలిపారు.


వెంకటేశ్వర్లు (ఫైల్)

కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటా విఫలం

-బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మినరసింహారావు

నవతెలంగాణ-కథలాపూర్

కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటా విఫలం చెందిందని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మినరసింహారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4 నెలల్లో ప్రజలను అయోమయానికి గురి చేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.2500 ఇవ్వలేదన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ లేడీస్ హాస్టల్ లో నీళ్లు రావడం లేదని ధర్నా చేస్తున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రవీణ్, వైస్ ఎంపీపీ గంద్ర కిరణ్ రావు, కతలాపూర్ మాజీ ఎంపీటీసీ రవీందర్, ప్రవీణ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చల్మెడ లక్ష్మినరసింహారావు

ఎండ దెబ్బతో రైతు మృతి

నవతెలంగాణ - చొప్పదండి



కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన రైతు ఐతరవేణి రాజేశం (49) మంగళవారం తీవ్ర ఎండదెబ్బతో మృతిచెందాడు. గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లను నేర్పడానికి వెళ్లిన రైతు తీవ్ర ఎండ తీవ్రతతో అక్కడికక్కడే మృతిచెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అక్కడికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు.. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే రైతు మృతచెందాడని, ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ హత్యనే అని రోపించారు. వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులను తేమ, లారీల కొరత పేరుతో తీసుకోవడం లేదని అన్నారు. తక్షణమే బాధితకుటుంబానికి ప్రభుత్వం రూ.25లక్షల పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

పోలీసు అధికారులకు ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ - కరీంనగర్ క్రైమ్

కరీంనగర్ పోలీసు కమిషనరేట్‌లో సుదీర్ఘ కాలం సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన సబ్ ఇన్‌స్పెక్టర్స్ మొహమ్మద్ ఆరిఫుద్దీన్, హెడ్ కానిస్టేబుల్ సారంగధరకు మంగళవారం కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వారిని డీసీపీ లక్ష్మీనారాయణ ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా చేసి పదవి విరమణ పొందడమే గొప్ప విజయం అన్నారు. పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. వారికి జ్ఞాపికలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఎ.లక్ష్మీనారాయణ, రిజర్వు ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి (వెల్ఫేర్), ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మిల్లర్ ట్రాక్టర్ బోల్తా.. ఇద్దరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ - తిమ్మాపూర్

మండలంలోని రేణికుంట గ్రామంలో మిల్లర్ ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం.. మంగళవారం పోలంపల్లి గ్రామనికి చెందిన మిల్లర్ కూలీలు బెజ్జంకి మండలం దేవక్కపల్లి గ్రామంలో స్లాబ్ వేసి వస్తుండగా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామ శివారులో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదంలో గాయపడిన వారిని స్థానికులు 108 సహాయంతో కరీంనగర్‌లోని ఓ ఆసప్రత్రికి తరలించారు.


బోల్తా పడిన మిల్లర్

అంకితభావంతో పనిచేసిన ఉద్యోగులకు గుర్తింపు

నవతెలంగాణ - తిమ్మాపూర్

అంకితభావంతో పనిచేసిన ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మి అన్నారు. మండలంలోని అలుగునూర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. అనంతరం రీజనల్ కోఆర్డినేటర్ మేరీ ఏసుపాదం ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. విద్యార్థులు నెలరోజులుగా కష్టపడి ఐఐటి, నీట్‌లలో సీట్లు సాధించాలని కోరారు. సమయాన్ని వృథా చేయకుండా చదివి ప్రతిభను నిరూపించుకోవాలని కోరారు. అనంతరం మేరీ ఏసుపాదం దంపతులకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


సన్మానిస్తున్న గురుకులాల కార్యదర్శి సీతాలక్ష్మి

'దళితులకు క్షమాపణ చెప్పాలి'

నవతెలంగాణ - తిమ్మాపూర్

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దళితుల సమావేశానికి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తమ్ముడు కవ్వంపల్లి ప్రకాష్ హాజరై దళితులను ఉద్దేశించి అవమానకరంగా మాట్లాడారని, ఆ మాటలు వెనక్కి తీసుకొని వెంటనే క్షమాపణ చెప్పాలని జిల్లా ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు ఎలుక ఆంజనేయులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దళితులు అంటే ఓట్లు అమ్ముకునే జాతిగా అభివర్ణించడం ఓ దళితుడిగా మీరు మాట్లాడడం శోచనీయమని అన్నారు. మీలాంటి మాటల వల్ల సమాజంలో మన జాతి పరువు మంట కలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అవహేళనంగా మాట్లాడిన మాటలు వెంటనే వెనక్కి తీసుకొని దళిత జాతికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

బ్రిడ్జి హామీ నిలబెట్టుకోవాలి..

నవతెలంగాణ - గన్నేరువరం

కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో గన్నేరువరం నుండి కరీంనగర్ మానేరు నదిపై బ్రిడ్జి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చి ఐదేండ్లు గడిచిపోయినా నిర్మాణం చేపట్టకపోవడంతో బ్రిడ్జి జేఏసీ అధ్యక్షుడు సంపతి ఉదయ్ కుమార్, ఆధ్వర్యంలో బ్రిడ్జి జేఏసీ నాయకులు మంగళవారం కరీంనగర్‌లో బండి సంజయ్‌ని కలిశారు. ఇచ్చిన బ్రిడ్జి హామీ గుర్తు చేసి బ్రిడ్జి హామీపై చర్చించారు. గన్నేరువరం నుండి కరీంనగర్‌కు మానేరు నదిపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, బ్రిడ్జి లేని కారణంగా సమయానికి 80 గ్రామాల ప్రజలకు విద్య వైద్యం అందని పరిస్థితి ఉందన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే బెజ్జంకి, ఇల్లంతకుంట, గన్నేరువరం మండలాలకు చెందిన 80 గ్రామాల ప్రజలకు కరీంనగర్ దగ్గర అవుతుందని తెలిపారు. దీనిపై బండి సంజయ్ సానుకూలంగా స్పందించి బ్రిడ్జి వేసేందుకు గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అప్రూవల్ ఇవ్వలేదని అప్రూవల్ ఇస్తే బ్రిడ్జి నిర్మాణం చేపట్టే వాళ్లమని బండి సంజయ్ తెలిపారని అన్నారు. ఎలక్షన్ కోడ్ ముగియగానే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బ్రిడ్జి సాంక్షన్ చేపిస్తామని తెలిపారని అన్నారు. కార్యక్రమంలో బ్రిడ్జి జేఏసీ నాయకులు పుల్లెల జగన్, పుల్లెల రాము, భామండ్ల రవీందర్, గుండా వెంకటేష్, ఘర్షకుర్తి ప్రవీణ్, దొగ్గల వెంకటేష్, మాసం ఆంజనేయులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్ బాబు

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన కాంగ్రెస్ జన జాతర బహిరంగ సభకు వచ్చి వడదెబ్బతో వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంబాల ఐలమ్మ మృతిచెందడం బాధాకరని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్ బాబు అన్నారు. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు.

కరెంట్‌షాక్‌తో ఒకరు మృతి

నవతెలంగాణ - హుజురాబాద్

హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన ముంజాల సంపత్(48) కరెంట్‌షాక్‌తో మంగళవారం మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సంపత్ క్రేన్ సహాయంతో బావిలో పూడిక తీయడానికి వెళ్లగా కరెంట్ షాక్‌కు గురయ్యాడు. వెంటనే అక్కడ ఉన్న గ్రామస్తులు ఆయన్ని హుజురాబాద్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మతోన్మాద బీజేపీని ఓడిద్దాం.. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక

నవతెలంగాణ - కరీంనగర్

నగరంలోని ప్రతిమ మల్టీప్లెక్స్‌లోని సమావేశ మందిరంలో ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో వివిధ ప్రజాసంఘాల ముఖ్య నాయకుల సమావేశం కొరివి వేణుగోపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అడహక్ కమిటీని ఏర్పాటు చేశారు. కన్వీనర్‌గా కొరివి వేణుగోపాల్, కో కన్వీనర్లుగా గుడికందుల సత్యం, జి.బీమా సాహెబ్, మార్వాడి సుదర్శన్, వసీముద్దీన్ హైమద్, సలహాదారులుగా వర్ణ వెంకటరెడ్డి, ఎంఏ మతిన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు.. బీజేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చి పది సంవత్సరాలు గడిచినా పేదలకు ఏమాత్రం పని చేయలేదని, కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటుందన్నారు. ఢిల్లీ కేంద్రంలో 750 మంది రైతులను పొట్టన పెట్టుకుందని, కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మిక హక్కులను కాల రాసిందని అన్నారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మణిపూర్ ఘటనలో మహిళలను రోడ్లపై నగ్నంగా ఊరేగించినా నరేంద్ర మోడీ కండ్లు మూసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీకి దేశభక్తి లేదని, వారికి ఉన్నదల్లా హిందుత్వం ముసుగులో ప్రజలను దోచుకొని కార్పొరేట్ కంపెనీలకు దేశ సంపదను అమ్ముకోవడమేనని అన్నారు. దేశానికి బంగారు పతకాలు అందించిన మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపీ లైంగిక వేధింపులు చేసినా నరేంద్ర మోడీకి కండ్లు కనిపించడం లేదా అని అన్నారు. కరీంనగర్ ఎంపీగా గెలిచిన బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఏం అభివృద్ధి సాధించారని ప్రశ్నించారు. బిజెపి కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 5న రెవెన్యూ గార్డెన్‌లో భారీ సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సులో ప్రజలు వివిధ సంఘాల నాయకులు పార్లమెంటు పరిధిలోని ముఖ్య నాయకులు హాజరై జయప్రదం చేసి బండి సంజయిని చిత్తుచిత్తుగా ఓడించి ఇండియా కూటమి అభ్యర్థి గెలిపించాలని అన్నారు. సమావేశంలో అజీజ్ మహమ్మద్, వర్ణ వెంకటరెడ్డి, ఎం.ఏ.మతిన్, గుడికందుల సత్యం, వర్ణ వెంకటరెడ్డి, జి.బీమా సాహెబ్, శ్రీనివాస్, కొంపల్లి సాగర్, కనకరాజు, వసీముద్దీన్, ఎండి అన్వర్, మార్వాడి సుదర్శన్, అభినవ్, మదన్ కుమార్, రాజగోపాల్, రాంపల్లి శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.


పాల్గొన్న వివిధ ప్రజా సంఘాల నాయకులు

కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న మోడీ

కార్మిక చట్టాల పునరుద్ధరణకు బీజేపీని ఓడిద్దాం

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య

నవతెలంగాణ - భగత్‌నగర్

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య అన్నారు. 138వ మేడే వాల్‌పోస్టర్లను మంగళవారం కరీంనగర్ పద్మనగర్‌లోని సివిల్ సప్లై గోదాంలో హమాలీ కార్మికులతో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్న 44కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, కార్మిక చట్టాల పునరుద్ధరణకై దేశంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించి దేశాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజలను రక్షించుకోవాలని అన్నారు. ఉపాధి హామీ కార్మికులకు 200 రోజుల పని దినాలు కల్పించి రోజుకు 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని కార్మికులు కర్షకులు అందరూ మేడే ఉత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు గొర్రె కనకయ్య, రాయమల్లు, తంగళ్ళపల్లి మల్లేశం, కొలిపాక సది, లక్ష్మయ్య, కార్మికులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

జిల్లా జైలును సందర్శించిన న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కె.వెంకటేష్



నవతెలంగాణ - కరీంనగర్ క్రైమ్

కరీంనగర్ జిల్లా జైలును జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కె.వెంకటేష్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జైలులో ఖైదీల యోగ క్షేమాలను, భోజన వసతులు, న్యాయ సేవా, ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తరువాత జైలులో క్యాంటీన్, జైలు ఆసుపత్ ములాఖత్‌లలో పనితీరు ఫోన్ సౌకర్యం, లైబ్రరి, వంటశాల, జైలు ఇండస్ట్రీ బాగా జరుగుతుందని అధికారులను అభినందించారు. ఖైదీలకు పలు చట్టాల పై అవగాహన కల్పించారు. అనంతరం మహిళా జైలును సందర్శించి ఖైదీలతో మాట్లాడుతూ వారి కేసు వివరాలను, బాగోగులను, జైలులో వారికి కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. జైలులో మహిళా ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రవేటు లాయరును పెట్టుకునే స్తోమత లేని ఖైదీలకు ప్రభుత్వ లాయర్‌ను నియమిస్తాము అని తెలిపారు. కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి కే.శ్రీనివాసు, జైలర్ పి.శ్రీనివాస్, బి.రమేష్, మరియు డిప్యూటీ జైలర్స్, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సంగీత, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లాయర్ తణుకు మహేష్, గార్డింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పది ఫలితాలల్లో సిద్ధార్థ విద్యాసంస్థల ప్రభంజనం



నవతెలంగాణ-జగిత్యాలటౌన్

పదో తరగతి ఫలితాలల్లో సిద్ధార్థ విద్యా సంస్థలు ప్రభంజనం సృష్టించారు. 25 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ నుండి 13 విద్యార్థులు 10 జీపీఏ, మానస ఎక్సలెన్స్ నుండి11 విద్యార్థులు 10 జీపీఏ, సూర్య గ్లోబల్ స్కూల్ నుంచి 1 విద్యార్థి 10 జీపీఏ సాధించారు. అంతే కాకుండా 44 మంది విద్యార్థులు 9.8 జీపీఏ సాధించారు. జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ నుంచి 14 విద్యార్థులు 9.8 జీపీఏ, మానస ఎక్సెలెన్స్ నుంచి 24 విద్యార్థులు, సూర్య గ్లోబల్ స్కూల్ నుంచి 06 విద్యార్థులు 9.8 జీపీఏ సాధించారు. అదే విధంగా 9.0 జీపీఏ పైన 223 విద్యార్థులు సాధించారు. జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ నుంచి 106, మానస ఎక్సలెన్స్ నుంచి 93, సూర్య గ్లోబల్ స్కూల్ నుండి 24 మంది విద్యార్థులు సాధించారు. సిద్ధార్థ విద్యా సంస్థల నుండి 100కి 100 శాతం ఉత్తీర్ణత సాధించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 10 జీపీఏ, 9.8 జీపీఏ సాధించిన విద్యార్థులను సిద్ధార్థ విద్యా సంస్థల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. అదే విధంగా పెద్ద సంఖ్యలో హాజరైన తల్లిదండ్రులు తమ పిల్లలు సాధించిన మార్కుల విషయంలో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, మానస, సూర్య స్కూల్స్ డైరెక్టర్లు బోయినపల్లి శ్రీధర్‌రావు, బియ్యాల హరి చరణ్‌రావు, రజితరావు, మౌనికరావు, అజిత ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తుంది.

-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

నవతెలంగాణ-మేడిపల్లి

బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని మాచాపూర్, వల్లంపల్లి, కల్వకోట, దమ్మన్నపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మాచపూర్ మాజీ సర్పంచ్ కుందూరి బాలరాజు బీఆర్ఎస్ పార్టీని వీడి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే రిజర్వేషన్ల రద్దు చేస్తుందని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో వెలిచాల రాజేందర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మేడిపల్లి మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని గంగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జెలెందేర్, అధికార ప్రతినిధి చేపూరి నాగరాజు, మార్గం నర్సారెడ్డి, ఎస్సీ సెల్ లాజర్,మార్గం గంగరాజాం,సీనియర్ నాయకులు మిట్టపల్లి రాజారెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

నవతెలంగాణ - జమ్మికుంట

బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పది సంవత్సరాలు నుండి ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ కరీంనగర్ లోక్‌సభ స్థానం అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలో ప్రచారంలో ఎమ్మెల్యే పార్టీ కౌశిక్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. బిజెపి అభ్యర్థి బండి సంజయ్ ఐదు సంవత్సరాలుగా ఎంపీగా ఉండి ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. కులం మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టడమే తప్ప ఈ ప్రాంతానికి ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయలేదని అన్నారు. ఈసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, కేడీసీసీ బ్యాంకు ఉపాధ్యక్షుడు పింగిలి రమేష్, తదితరులు ఉన్నారు.



ఎల్ఐసీ యూనియన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

నవతెలంగాణ - కరీంనగర్

కార్మికుల, ఇన్సూరెన్స్ ఉద్యమ నాయకుడు కామ్రేడ్ వేణుగోపాల్‌రావు తృతీయ వర్ధంతిని పురస్కరించుకొని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ కరీంనగర్ డివిజన్ ఆధ్వర్యంలో స్థానిక డివిజనల్ కార్యాలయం ముందు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎల్ఐసీ డివిజనల్ మేనేజర్ నారాయణ ప్రారంభిస్తూ జీవితమంతా ఉద్యమానికి అంకితమై కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడిన వేణుగోపాలరావు మన మధ్య లేకపోయినా వారి స్ఫూర్తిని కొనసాగిస్తూ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషం అని అన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి వామన్‌రావు మాట్లాడుతూ విశేషమైన విజ్ఞానం, సమూహతను సమ్మోహన పరిచే వాక్ చాతుర్యం, ఆశ్చర్యం కొలిపే అంకిత భావం అన్నింటికీ మించి అత్యంత అరుదైన మానవీయ కోణం కలిగిన నిత్య స్ఫూర్తి ప్రదాత వేణుగోపాల్‌రావు అని కొనియాడారు. దాదాపు 800 మందికి చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు రవీంద్రనాథ్, రామ్మోహన్‌రావు, సూర్యకళ, బసవేశ్వర్, శ్రీలత, డిఓ యూనిట్ నాయకుడు ఆనందం మహేష్, బ్రాంచ్ వన్ నాయకులు బత్తిని శ్రీనివాస్, డి.శ్రీనివాస్, బ్రాంచ్ టు నాయకుడు రాజేశ్వరరావుతో పాటు క్లాస్ 1 అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మహా కవి శ్రీశ్రీకి ఘన నివాళి


నివాళ్లర్పిస్తున్న తెలంగాణా సాహితి సభ్యులు

నవతెలంగాణ - కరీంనగర్ రూరల్

తెలంగాణ సాహితి కరీంనగర్ జిల్లా శాఖ నవతెలంగాణ బుక్ హౌస్ కరీంనగర్‌లో మహాకవి శ్రీశ్రీ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితి రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు, గౌరవ అధ్యక్షుడు ఆడెపు రాంనారాయణ, ప్రధాన కార్యదర్శి మానువాడ శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పురుషోత్తం సతీష్, అడ్వకేట్ బిరుదుల ప్రవీణ్, అడ్డిక రాజశేఖర్‌రెడ్డి, పురుషోత్తం విజ్ఞాన్ పాల్గొన్నారు.

సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్‌బాల్ టోర్నమెంట్‌కు వాణినికేతన్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ - కరీంనగర్

శాతవాహన యూనివర్సిటీలో ఈ నెల 23న జరిగిన కళాశాలల స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో నగరంలోని వాణినికేతన్ డిగ్రీ, పీజీ కళాశాలలో బీఎస్సీ డాటా సైన్స్ మొదటి సంవత్సరం చదువుతోన్న సీహెచ్.వినయ్ ఉత్తమ ప్రదర్శన కనబరిచాడు. ఈ సందర్భంగా నిర్వాహకులు వినయ్‌ని శాతవాహన యూనివర్సిటీ జట్టుకు ఎంపిక చేశారు. కేరళలోని కొట్టాయంలో నిర్వహించే సౌత్‌జోన్ హ్యాండ్‌బాల్ పోటీల్లో వినయ్ పాల్గొననున్నాడు. ఎంపిక అయిన విద్యార్థినిని వాణినికేతన్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్, శాతవాహన యూనివర్సిటీ ఈసీ మెంబర్ ఐ.దీపిక, కళాశాల ప్రిన్సిపాల్ డి.వేణుగోపాల్‌రెడ్డి, ఏవో వి.శ్రీకాంత్, ఫిజికల్ డైరెక్టర్లు సీహెచ్.రవీందర్, బి.సతీష్, కళాశాల అధ్యాపకులు అభినందించారు.


విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

సాహితీ సదస్సుపై దాడి అనాగరికం

మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శనగరపు తిరుపతయ్య

నవతెలంగాణ - జమ్మికుంట

హన్మకొండలో ఈ నెల 28న సెక్యులర్ రైటర్స్ ఫోరం (లౌకిక రచయితల వేదిక) ఆధ్వర్యంలో జరిగిన సాహితీ సదస్సుపై ఏబీవీపీ అనే విద్యార్థి సంఘం దాడిచేసి సభను అడ్డుకుంటూ బ్యానర్లను చింపివేయటం, మహిళా రచయితులనూ, ఇతరులనూ దుర్భాషలాడటం, వ్యక్తులపై భౌతిక దాడులకు పాల్పడటం అనాగరికమైన, అప్రజాస్వామికమైన ఉన్మాద చర్య అని ఈ దాడిని మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా కండిస్తున్నదని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శనిగరపు తిరుపతయ్య అన్నారు. ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి సాహితీ సమావేశం 'సాహిత్యంలో లౌకిక విలువలు' అనే అంశంపై నిర్వహించారన్నారు. మతోన్మాద ప్రేరేపిత విద్యార్థులు వారి రాజకీయ నాయకుల ఆదేశాలతో చేసిన ఈ మూకదాడి ఆధునిక సభ్య సమాజానికి సిగ్గుచేటని విమర్శించారు. భౌతిక దాడులకు దిగిన వ్యక్తులపైనా, వారిని పంపిన రాజకీయ నాయకులపైనా వెంటనే కేసులు నమోదు చేయించి, అరెస్టు చేయించాలని డిమాండ్ చేశారు.


కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి మేర్జ అనిల్‌కు డాక్టరేట్

నవతెలంగాణ - భగత్‌నగర్

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నమిలికొండ గ్రామానికి చెందిన మేర్జ అనిల్‌కు కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఆయన సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగంలో 'డెవలప్మెంట్ అండ్ అండర్ డెవలప్మెంట్ ఎమాంగ్ డిఫరెంట్ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ ఇన్ తెలంగాణా స్టేట్ - ఎ స్టడీ' అనే అంశంపై కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ పర్యవేక్షణలో పరిశోధన చేసారు. కాకతీయ యూనివర్సిటీ నుండి సోషల్‌వర్క్ విభాగంలో యూజీసీ నెట్ - జేఆర్ఎఫ్‌కు అర్హత సాధించిన ఏకైక విద్యార్థి అనిల్ కావడం గమనార్హం. ఆయన పలు సామాజిక అంశాలపై వివిధ వార్తా పత్రికల్లో 60కి పైగా ఎడిటోరియల్స్ రాశారు. ఈ సందర్భంగా అనిల్‌కు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డితో పాటు పలువురు పాలనాధికారులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

- బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వినోద్‌కుమార్‌కు పట్టం కట్టాలి
- డిప్యూటీ మేయర్ చల్లస్వరూపరాణీ హరిశంకర్
- 37 డివిజన్‌లో ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-,కరీంనగర్

ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కరీంనగర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ చల్లస్వరూపరాణీ హరిశంకర్ , బీఆర్ఎస్ నగర్ అధ్యక్షులు చల్లహరిశంకర్ పిలుపునిచ్చారు. 37వ డివిజన్‌ల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నగరానికి స్మార్ట్ తీసుకచ్చిన మాజీ ఎంపి బోయినిపల్లి వినోద్‌కుమార్‌కు పట్టం కట్టాలన్నారు. ఇంటింటా బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివద్ధి పనులను ప్రజలకు వివరించారు. ప్రజలు కేసీఆర్ పాలనలో ఎంతో సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ పాలనలో సమస్యలతో సతమతమవుతున్నారని చెప్పుకొచ్చారు. మహిళలకు రూ. 2500, పింఛను రూ. 4 వేలు, గ్యాస్ రూ.500కే ఇస్తామని మాట మార్చారని, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ అభివృద్ధి కోసం రూ.వెయ్యి కోట్లు తీసుకచ్చిన వినోద్‌కుమార్ ను గెలిపిస్తేనే కరీంనగర్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు సరైన తీర్పునివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో 37 వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఆరె రవి, బీఆర్ఎస్ నాయకులు , మహిళలు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జగిత్యాల
బుధవారం | మే 01, 2024 | www.navatelangana.com



మిగతా 2లో...

అరకొర వేతనాలు.. అత్తెసరు కూలి

- అసంఘటిత కార్మికుల వెతలు
- అమలు కాని 8గంటల పని విధానం
- పేరుకే లేబర్ శ్రామిక్‌కార్డులు.. 'కోడ్'ల పేరుతో కార్మికుల హక్కులు కాలరాసే యత్నం
- ఉమ్మడి జిల్లాలో10లక్షలపైనే అసంఘటితరంగ కార్మికులు
- కనీస వేతనాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్
- నేడు ప్రపంచ కార్మికుల దినోత్సవం.. మేడే..
- వేడుకలకు సిద్ధమైన కార్మిక సంఘాలు

కార్మికులు, అసంఘటిత కార్మికుల వెతలు అన్నీఇన్నీ కావు. అడుగడుగునా శ్రమ దోపడి.. అమలుకాని 8గంటల పని విధానం... అరకొర వేతనాలు, అత్తెసరు కూలి అన్నట్టుగా ఉద్యోగ, ఉపాధి భద్రత కరువై దినదిన గండంలా శ్రామికులు అనుభవిస్తున్న వెతలు వర్ణనాతీతమనే చెప్పాలి. కేంద్రంలోని మోడీ సర్కారు తీసుకొచ్చిన లేబర్‌కోడ్‌లతో ఉన్న హక్కులూ కోల్పోయిన కార్మికులకు 8గంటల పనిదినాలు పోయి 12గంటలకు చేరింది. వారంతంలో సెలవు అనే అంశాన్నే ఎత్తేడయంతో యజమాన్యాలు సెలవులివ్వకుండా సాగిస్తున్న శ్రమదోపిడి కండ్ల ఎదుటే కనిపిస్తోంది. ఇందుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కార్మిక క్షేత్రాలైన సిరిసిల్ల, రామగుండం సహా కరీంనగర్ వంటి నగరంలోనూ ఎక్కడ చూసినా అరకొర వేతనాలు, 12గంటల డ్యూటీ వంటి అంశాలే కనిస్తున్నాయి. మేడే సందర్భంగా కార్మికులు కోల్పోయిన హక్కులు, అందులోనూ మహిళా కార్మికుల వెతలపై ప్రత్యేక కథనం....

- నపతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

మేడే స్ఫూర్తితో హక్కులపై పోరాడుదాం

- ఉపాధి కోసం వెళ్లే కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు
- పోరాడి హక్కులు సాధించుకుంటే ప్రభుత్వాలు కాలరాస్తున్నాయి..
- కనీస వేతనం లేక బీడీ, హమాలీ, రవాణా, నిర్మాణ రంగాల కార్మికులు ఇబ్బందులు
- సీఐటీయూ జగిత్యాల జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన

3లో...



అరకొర వేతనాలు, అత్తెసరు కూలి

మొదటి పేజీ తరువాయి

కరీంనగర్ జిల్లాలో భవన నిర్మాణ, గ్రానైట్, తదితర రంగాల్లో 85వేల మందికిపైగా వలస కార్మికులు ఉన్నారు. స్థానికులు 2లక్షలకుపైగానే ఉన్నారు. కార్మికశాఖ లెక్కల ప్రకారం ఇతర రాష్ట్రాలకు చెందినకూలీలు ఆధార్, రేషన్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్ ఉంటేనే జిల్లాలో కార్మికుడిగా గుర్తింపు పొందే అవకాశం ఉంది. వలస వచ్చే కార్మికులకు, అలాంటి అవకాశాలు లేకపోవడంతో అనధికారికంగా ఏజెంట్ల వద్ద పని చేస్తూ సంవత్సరానికి కాంట్రాక్టు మాట్లాడుకుని పొట్ట పోసుకుంటున్నారు. జిల్లాలో ఇటుక బట్టీల్లో ఒడిశా కార్మికులు 3వేల మందికిపైగా ఉన్నారు. ప్లంబర్, పీఓపీ పనుల కోసం రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ కార్మికులు, లేబర్ పనుల కోసం చత్తీష్‌గఢ్, మహారాష్ట్రకు చెందిన వారు 30వేల మందికిపైగా ఇక్కడ జీవనోపాధి పొందుతున్నారు. ఇంటి నిర్మాణ మేస్త్రీలుగా ఆంధ్రప్రదేశ్‌కు చెనందినారు పది వేల కుటుంబాలకు చెందిన వారు ఉన్నట్టు సమాచారం. ఇజల్లాలో 550కిపైగా గ్రానైట్ క్వారీల్లో తమిళనాడు, మధ్యప్రదేశ్, మహారాష్ట్రకు చెందిన ఆరితోపాటు స్థానికులు కూడా పదిఏల మంది వరకు పని చేస్తున్నారు. అరకొర వేతనాలతో ఒక పూట పస్తులుండి కాలం వెళ్లదీస్తున్న కుటుంబాలెన్నో ఉన్నాయి. కార్మికులకు సౌకర్యాలు కల్పించాలని గ్రానైట్ వర్కర్స్ యూనియన్ చేస్తున్న పోరాటం నిరంతరం కొనసాగుతూనే ఉంది. వలస కార్మికులు పని చేసే చోట ప్రమాదవశాత్తు మరణిస్తే అధికారికంగా ఎలాంటి సాయమూ అందడం లేదు.

కార్మికక్షేత్రాలుగా పెద్దపల్లి, సిరిసిల్ల జిల్లాలు...

పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్, ఇతర పారిశ్రామిక వాడలతోపాటు పెద్దఎత్తున రైస్‌మిల్లుల్లోనూ రోజువారీ కూలీలు పని చేస్తున్నారు. ఇటు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు పెట్టింది పేరుగా ఉండగా ఇక్కడ పవర్‌లూమ్ కార్మికులు సుమారు 45వేల మంది పని చేస్తున్నారు. తొలుత పెద్దపల్లి జిల్లాను పరిశీలిస్తే ఇక్కడి ఎన్టీపీసీ రామగుండం పరిధిలో వందలాది వలస కార్మికులు పని చేస్తున్నారు. ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్, ఇతర పారిశ్రామిక ప్రాంతాల్లో రోజువారీ కూలీలుగా కొనసాగుతున్నారు. అత్యధికంగా రైస్‌మిల్లులుఉన్న సుల్తానాబాద్, మంథని, కమాన్‌పూర్‌ప్రాంతాల్లో బీహార్ కార్మికులు ఎక్కుగా పని చేస్తున్నారు. జిల్లాలోని సుమారు 150 రైస్‌మిల్లుల్లో 7500 మంది వరకు బిహారీలు ఉపాధి పొందుతున్నారు. రోజంతా కష్టపడితే వచ్చేది రూ.500 నుంచి వెయ్యి మాత్రమే. జిల్లాల్లోని ఇటుకబట్టీల్లో కార్మికుల పరిస్థితి అధ్వానమనే చెప్పాలి. 50కిపైగా ఇటుకబట్టీలు ఉండగా.. వందలాది మంది కార్మికులు పని చేస్తున్నారు. ఒక్కోసారి వీరికి కనీసం తిండి పెట్టడం లేదని ఆందోళనకు దిగిన సందర్భాలూ ఉన్నా అధికారులు చర్యలు తీసుకోకపోడంతో యాజమానులు వారిని బానిసల్లాగానే చూస్తుండటం గమనార్హం.

కట్టుబానిసత్వం...

ఏ 8గంటల పని కోసం జరిగిన పోరాటాల ఫలితంగా 'మేడే' ఆవిర్భవించిందో ఆ మౌలిక హక్కు నేడు కాలయరాయబడుతుంది. ఆర్టీసీ, బ్యాంకులు వంటి ప్రభుత్వం రంగ సంస్థల్లో పని చేసే మహిళలతోపాటు వైద్య, ఆరోగ్య రంగాల్లో పని చేస్తున్న నర్సులు, పారామెడికల్ సిబ్బంది, హౌస్‌కీపింగ్‌కార్మికులు, విద్యారంగంలో పని చేస్తున్న టీచర్లు, లెక్చరర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ వీరందరూ ఈ సమస్యలను ఎదుర్కొంటున్నారు. మన రాష్ట్రంలో విద్యాశాఖ పరిధిలోని కస్తూరిబా, గిరిజన, మోడల్ సంక్షేమస్కూళ్లు, హాస్టళ్లల్లో లక్షలాది మంది మహిళలు పని చేస్తున్నారు. వారు 24 గంటలు విధులు నిర్వర్తించాలి. కనీస వేతనం లేదు. ఉద్యోగభద్రత, సెలవులు ఏమీ లేవు. కట్టుబానిస బతుకులకు గురవుతున్నారు. వీరి పని పరిస్థితుల వల్ల లైంగిక వేధింపులతోపాటు కుటుంబం నుంచి కూడా సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తుంది. వీరికి కనీసం ప్రసూతి సెలవులు కూడా వర్తించవు.

పెనం మీద నుంచి పొయ్యిలోకి అన్నట్టుగా సాఫ్ట్ వేర్ రంగం

కరోనా అనంతరం ప్రపంచ వ్యాప్తంగా కార్మికవర్గ పరిస్థితి మారిపోయింది. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ 'వర్క్ ఫ్రం హోం' దీన్ని ప్రవేశపెట్టిన తరువాత అనేక రంగాల్లో 8గంటల పని విధానం అటకెక్కింది. ముఖ్యంగా అమెజాన్, డెలాయిట్, గూగూల్, మైక్రోసాఫ్ట్ వంటి చిన్నా, పెద్దా సాఫ్ట్ వేర్ కంపెనీల్లో పని చేసే వారిలో మహిళలు గణనీయంగా ఉఆన్నరు. వర్క్ ఫ్రం హోం మొదట్లో కొంత వెసులుబాటుగా అనిపించినప్పటికీ క్రమంగా పని భారం పెరగటాన్ని ప్రత్యక్షంగా చూశాం. అనేక సర్వేలు కూడా ఇదే విషయాన్ని వెల్లడించాయి. దీని వల్ల శారీరక, మానసిక అనారోగ్యాలకు కూడా గురయ్యారు. పెనం మీద నుంచి పొయ్యి మీద పడ్డ చందంగా గత ఏడాది సాఫ్ట్ వేర్ రంగంలో ఉద్యోగుల తొలగింపు ఊపందుకుంది. దీనిలో కూడాద మహిళలు టార్గెట్ చేయబడ్డారు. అలాగే కరోనా కాలంలో వలస మహిళల శాతం గణనీయంగా ఉంది. అన్ని రంగాల్లో ఉద్యోగాలు కోల్పోయిన వారి సంఖ్య చూస్తే ఇందులో కూడా మహిళలే ఎక్కువగా ఉన్నారు.

సేల్స్ గర్ల్స్ సమస్యలు వర్ణనాతీతం...

మన రాష్ట్రంలో సేల్స్‌గర్ల్స్ లక్షల సంఖ్యలో ఉంటారు. అందులోనూ కరీంనగర్, రామగుండం వంటి కార్పొరేషన్ నగరాల్లో కనీసంగా 20వేల మందికిపైగానే ఉంటారు. వీరి జీవితాలు, జీతాలు అత్యంత దుర్భరంగా ఉంటాయి. ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు 12 గంల పని చేయాలి. దీనికి తోడు పని స్రపధేవానికి వచ్చేప్పుడు, వెళ్లేప్పుడు బస్సుల్లో గంటల కొద్దీ ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఫలితంగా వారి ఆరోగ్యం బాగా దెబ్బతింటోంది. అరికాళ్లు, మోకాళ్లు, నడుంనొప్పివంటి సమస్యలతో బాధపడుతున్నారు. రుతుస్రావ సమయంలో అయితే మరింత కష్టంగా ఉంటోంది. మధ్యాహ్న భోజనం చేసే సమయంలో మాత్రమే కూర్చునే అవకాశం దొరుకుంది. మిగిలిన సమయమంతా నిల్చొనే ఉండాలి. అయితే ఈ పద్ధతికి కేరళ, తమిళనాడు రాష్ట్రాలు స్వస్తి పలిఆకియి. కేరళలో 2018లో 'రైట్ టు సిట్' అనే నినాదంతో కూర్చొనే హక్కు కోసం కొంత మంది సేల్స్ గర్ల్స్ నిరసన వ్యక్తం చేశారు. వీరి న్యాయమైన డిమాండ్‌ను అర్థం చేసుకున్న కేరళ ప్రభుత్వం 2019 జనవరిలో కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌లోని ఉద్యోగులందరూ కూర్చునే ఏర్పాటు తప్పనిసని చేస్తూ ' కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్'ను సవరించింది. 2022 సెప్టెంబర్ 13న తమిళ నాడు కూడా ఇదే నిర్ణయం చేసింది. తెలంగాణ ప్రభుత్వం కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవాలి.

కార్మిక ఐక్యతకు సంకేతం... మేడే దినోత్సవం

అమెరికా సామ్రాజ్యవాదుల శ్రమదోపిడికి వ్యతిరేకంగా 20 గంటలు పనిచేయాల్సిన దుర్భర పరిస్థితి నుండి 8 గంటల పనిదినం కోసం అమెరికన్ కార్మికవర్గం ఇచ్చిన పిలుపు యావత్ ప్రపంచ కార్మికవర్గాన్ని కదిలించింది. భూస్వామ్య పెట్టుబడీదారి వర్గాలకు వ్యతిరేకంగా శ్రామికవర్గం సాగించిన పోరాటాన్ని అణిచివేయటానికి పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ యంత్రాంగం దుర్మార్గమైన చర్యలకు పూనుకొన్నాయి. 8 గంటల పనిదినం కోసం 1886 మే 1వ తేదీ నుండి సమ్మెకు అమెరికాలోని కార్మికవర్గం పిలుపునిచ్చింది. మే 3వ తేదీన "మెకార్మిక్ హార్వెస్టర్ వర్క్స్" వద్ద సమ్మె చేస్తున్న కార్మికులపై పోలీసులు కాల్పులు జరుపగా 6గురు కార్మికులు అక్కడికక్కడే మరణించారు.

ఈ సంఘటనకు నిరసనగా మే 4వ తేదీన "హేమార్కెట్ స్క్వేర్"లో సభ ఏర్పాటు చేశారు. కార్మిక నాయకులు పార్సన్స్, స్పైస్, కార్మికులనుద్దేశించి ప్రసంగించారు. కొద్దిసేపట్లో సభ ప్రశాంతంగా ముగుస్తుందనగా పోలీసులు రంగప్రవేశం చేసి పథకం ప్రకారం బాంబు ప్రయోగించి విచ్చలవిడిగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 8 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా పెద్ద ఎత్తున కార్మికులకు గాయాలయ్యాయి. శ్రామిక వర్గం హక్కుల కోసం చేస్తున్న పోరాటానికి పెట్టుబడీదారి వర్గం ఇచ్చిన ప్రతిఫలం అది.

అనంతరం జరిగిన బూటకపు విచారణలో "హేమార్కెట్ స్క్వేర్"లో ప్రసంగించిన కార్మిక నాయకులు పార్సన్స్, స్పైస్‌లకు ఉరిశిక్ష, ఫియల్డన్, స్క్వాబ్, లూయిలింగ్, ఆస్కార్ నీబ్‌లకు యావజ్జీవ జైలుశిక్ష విధించారు. ఉరిశిక్ష విధించిన నేపథ్యంలో సైతం, కార్మిక నాయకులు స్పైస్ కార్మిక వర్గ చైతన్యాన్ని గూర్చి హెచ్చరిస్తూ "మమ్మల్ని ఉరితీసి కార్మికోద్యమాన్ని తీరని కోరికలతో దీన స్థితిలో ఉన్న లక్షలాది కార్మికులు తమ విముక్తి సాధించుకునేందుకు సాగించే ఉద్యమాన్ని ఆపగలరనుకుంటే అలాగే ఉరితీయండి. ఇక్కడ మీరు ఒక నిప్పురవ్వను ఆర్పివేయవచ్చు కాని అక్కడ, ఇక్కడ మీ ముందు, వెనుక ఎక్కడపడితే అక్కడ అగ్నిజ్వాలలు ఎగిసిపడుతాయి. అది ఒక అంతర జ్వాల. దీనిని మీరు ఆపలేరు" అని స్పైస్ పేర్కొన్నారు.

1888 డిసెంబర్‌లో అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్, ఆ తర్వాత 1889 జూలైలో 2వ అంతర్జాతీయ కార్మికసంస్థ, 1890 మే '1' తేదీన దేశవ్యాపిత సమ్మె ద్వారా "మేడే" పాటించాలని పిలుపునిచ్చాయి. మనదేశంలో మొదటిసారిగా 1862లో హౌరాలోని రైల్వే కార్మికులు 8 గంటలు పనిదినం కోసం సమ్మె చేశారు. 1923 మే 1న మన దేశంలో మొట్టమొదటిసారిగా మద్రాసు బీచ్‌లో కా॥సింగారవేలు చెట్టియార్ నాయకత్వంలో మేడే జరిగింది. 1967లో పశ్చిమబెంగాల్‌లోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం 'మేడే' ను జీతంతో కూడిన సెలవుగా ప్రకటించింది.

ప్రపంచబ్యాంకు, ఐఎమ్ఎఫ్ ప్రైవేటీకరణ విధానాల ఫలితంగా ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ, పెట్టుబడుల ఉపసంహరణ, కార్మికచట్టాలలో మార్పులు విఆర్ఎస్, పెన్షన్ సంస్కరణలు, ఉద్యోగుల సంఖ్య కుదింపు, డిఏ నిలుపుదల, ఎల్‌టిసి రద్దు, కంపాసినేట్ నియామకాల రద్దు, వివిధ రకాల అడ్వాన్సులు, అలవెన్సులు, సౌకర్యాలు, సదుపాయాల ఉపసంహరణ వంటి అంశాలు కార్మిక వర్గాన్ని తీవ్ర పోరాటాల వైపు నెట్టుతున్నాయి.

లాభాలు ఆర్జిస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను సైతం ప్రైవేటీకరణ చేయటం ప్రభుత్వాలకు రివాజుగా మారింది. కార్మిక చట్టాలను లేబర్‌కోడ్‌లుగా మార్పుచేసే ప్రక్రియ యజమానులకు అనుకూలంగానూ, కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసేవిగాను ఉండి కార్మిక వర్గ భవిష్యత్తును సవాలు చేస్తున్నవి. దేశ కార్మిక వర్గంలో 60%గా ఉన్న వ్యవసాయ కార్మికులకు సమగ్రచట్టం లేకపోగా వ్యవసాయ చట్టాలలో మార్పుల పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున రైతుల ప్రయోజనాలను దెబ్బతీసేందుకు ఉపక్రమించింది. ఇటీవల జరిగిన రైతాంగ పోరాటం, రైతుల, వ్యవసాయ రంగ దయనీయ పరిస్థితులను దేశ ప్రజల ముందుంచింది. సమరశీల రైతాంగ పోరాటానికి తలొగ్గి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో తిరిగి మరల దేశ రైతాంగం ఉద్యమానికి సంసిద్ధమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి.

దేశ కార్మిక వర్గంలో అధికశాతంగా వున్న అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించవలసివుంది. డబ్ల్యూటిఓ నిబంధనలకు తలొగ్గి దిగుమతులపై పరిమాణాత్మక ఆంక్షలు తొలగించటం వలన దేశీయ పరిశ్రమ దివాళా తీస్తోంది. చిన్న మరియు సూక్ష్మ తరహా పరిశ్రమలు అనేకం లక్షలాదిగా మూతపడుతున్నాయి.

అన్ని రకాల సీలింగులు తొలగిస్తూ, బోనస్ చెల్లింపుల చట్టానికి సవరణ తీసుకురావాలని కార్మికవర్గం పోరాటం చేస్తుండగా మరొక ప్రక్క ప్రభుత్వం పిఎఫ్ పై వడ్డీ తగ్గింపు, ఏపిఎఫ్‌పై ఇన్‌కంటాక్స్ విధించటం, నూతన పెన్షన్ స్కీమ్ అమలు, పెన్షన్ నిధుల ప్రైవేటీకరణ వంటి చర్యల ద్వారా కార్మికులు సాధించుకున్న సదుపాయాలను హరిస్తున్నది. ఆర్థిక వ్యవస్థను దారిలో పెట్టాలనే సాకుతో, కఠిన నిర్ణయాలు పేరుతో ప్రభుత్వాలు ప్రకటించే కార్మిక వ్యతిరేక నిర్ణయాలను, సవాళ్ళను ఎదుర్కునే సంసిద్ధతతో కార్మికులు, ఉద్యోగులు భవిష్యత్తులో కార్యోన్ముఖులవటం నేటి మన "మేడే" ప్రధాన కర్తవ్యం.

ఇన్సూరెన్స్, డిఫెన్స్, రైల్వేస్ వంటి కీలక రంగాలలో విదేశీ పెట్టుబడులను అనుమతించటంతో పాటుగా క్రమేపీ ఎఫ్‌డిఐ శాతాన్ని పెంచుతున్నారు. లాభాలలో ఉన్న పబ్లిక్ రంగ సంస్థలను, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ఎల్ఐసి వంటి కీలక ఆర్థిక సంస్థలలో కూడా డిజిన్వెస్ట్‌మెంట్ విధానాన్ని అమలుచేస్తున్నారు. కార్మిక చట్టాలను లేబర్‌కోడ్‌లుగా మార్పుచేయడంతో పాటు వాటిని దేశ వ్యాప్తంగా అమలుచేయడానికి ప్రభుత్వం పూనుకుంటోంది.

సంస్కరణలను వేగవంతం చేయడంలో భాగంగా శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగాలను కల్పించే స్థానంలో "హైర్ అండ్ ఫైర్", కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాలను అమలుపరుస్తున్న ఫలితంగా దేశంలో నిరుద్యోగం తారాస్థాయికి చేరింది. విదేశీ పర్యటనలకు ప్రాముఖ్యతనిస్తూ, పలు బహుళజాతి కంపెనీలను ఆహ్వానించటం చూస్తూనే ఉన్నాం. వ్యవసాయరంగం కుదేలై బహిరంగంగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడే దయనీయ పరిస్థితికి దేశం దిగజారింది.

ప్రణాళికా సంఘాన్ని రద్దుచేయడం, "మేకిన్ ఇండియా" నినాదం, నోట్ల రద్దు, జిఎస్‌టి, న్యాయవ్యవస్థలో జోక్యం, బ్యాంకుల విలీనం, ఎల్ఐసి, బ్యాంకులు వంటి ఆర్థిక సంస్థల డిజిన్వెస్ట్‌మెంట్, రాజ్యాంగం ప్రసాదించిన ప్రజా–కార్మిక హక్కులను అణచివేయడం, పోరాటాలు, ఉద్యమాలపై నిర్బంధాలు వంటివి వివాదాస్పదంగా మారాయి.

దేశంలో కార్పొరేట్లే సంపదను సృష్టిస్తున్నారని, సంపద పంపిణీ ప్రభుత్వ బాధ్యత కాదని ప్రకటించి కార్పొరేట్ అధినేతలకి తన విధానమేమిటో తెలియపరచటంతో పాటు తీవ్రమైన ఆదాయ అంతరాలకు దారితీసే విధానాలకు ప్రభుత్వం పాల్పడుతున్నది. వివిధ ప్రభుత్వాలు ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, డిఏలు, పెన్షన్స్‌లో కోత విధించాలని నిర్ణయించాయి. కార్పొరేట్ వర్గాలకు రాయితీలు, పారిశ్రామిక వర్గాలకు ప్యాకేజీలు ప్రకటిస్తూ, కార్మిక, ఉద్యోగ వర్గ సదుపాయాలలో కోతలు విధించాలనే నిర్ణయాలు ఆమోదయోగ్యం కాదు.

పాలకుల విధానాల వల్ల నష్టపోతున్న కష్టాలకు గురిఅవుతున్న వివిధ తరగతుల ప్రజానీకాన్ని ఐక్యం చేయడం ప్రభుత్వరంగ సంస్థలను, జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని కాపాడుకోవడం, దేశ సమైఖ్యత, సమగ్రత, కార్మికవర్గ ఐక్యతకు ముప్పుతెచ్చే విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా కార్మికవర్గ ఐక్యతను నిలబెట్టుకోవడం నేటి మన "మేడే" కర్తవ్యం.



- జి. కిషోర్ కుమార్, 9440905501

మేడే స్ఫూర్తితో హక్కులపై పోరాడుదాం

కార్మికుల త్యాగాలను స్మరించుకునే మేడే స్ఫూర్తితో కేంద్రంలోని మనువాద బీజేపీ ప్రభుత్వంపై పోరాటం ఉధృతం చేస్తామని సీఐటీయూ జగిత్యాల జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన స్పష్టం చేశారు. మోడీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేట్ యజమాన్యాలకు తొత్తుగా వ్యవహరిస్తూ కార్మికుల కనీస హక్కులను కాల రాస్తోందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని కార్మికులకు ఉపాధి కరువయ్యిందని, కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. జగిత్యాల జిల్లా వాసులు ఉపాధి కోసం హైదరాబాద్, ముంబాయి లేదా గల్ఫ్ బాట పడుతున్నారు. జిల్లాలో పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందడం లేదు. ఉన్న కొన్ని పరిశ్రమల్లోనూ ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకొచ్చి పని చేయిస్తున్నారని వాపోయారు. మేడే స్ఫూర్తితో జగిత్యాల జిల్లాలో భవిష్యత్తులో బీడీ, హమాలీ, రవాణా, నిర్మాణ రంగ కార్మికులు, అసంఘటిత కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తామని వివరించారు. అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా సీఐటీయూ కన్వీనర్ ఇందూరి సులోచనతో ప్రత్యేక ఇంటర్వ్యూ..

నవతెలంగాణ జగిత్యాలటౌన్

- ఉపాధి కోసం వెళ్లే కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు
- పోరాడి హక్కులు సాధించుకుంటే ప్రభుత్వాలు కాలరాస్తున్నాయి..
- కనీస వేతనం లేక బీడీ, హమాలీ, రవాణా, నిర్మాణ రంగాల కార్మికులు ఇబ్బందులు
- సీఐటీయూ జగిత్యాల జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన



జిల్లాలో కార్మికుల పరిస్థితి ఎలా ఉంది , ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయా ?

ఇందూరి సులోచన : జగిత్యాలలో కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉంది. జిల్లాలో ఉపాధి అవకాశాలు లభించడం లేదు. ఉపాధి కోసం హైదరాబాద్, ముంబాయితో పాటు దుబాయి తదితర గల్ఫ్ విదేశాలకు వలస వెళ్తున్నారు. ఏ కార్మికుడికి చేతినిండా పనిలేదు. పని చేసిన వేతనాలు లేవు. సక్రమంగా జీతాలు చెల్లించడం లేదు. తక్కువ జీతానికే పని చేయించుకుంటు శ్రమ దోపిడీ చేస్తున్నారు. అందరూ సీఐటీయూ జెండా పట్టుకుని పోరాటం చేస్తేనే ఏ రంగంలోని వారికైనా వేతనాలు వస్తున్నాయి.

బిజెపి అధికారంలోకి వచ్చాక కార్మిక చట్టాల అమలు ఎలా ఉంది.?

ఇందూరి సులోచన :బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత కార్మిక చట్టాలన్నింటిని నాశనం చేసింది. 10 సంవత్సరాల పాలనలో లేబర్ కోడ్లను రద్దు చేసింది. కార్మికులకు స్వేచ్ఛ లేకుండా చేయడంతో శ్రమదోపిడి గురవుతున్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి పని గంటలను పెంచింది. ఏ రంగంలోని కార్మికుడైన బీజేపీ రావద్దని, కార్మికులకు సమావేశం పెట్టుకునే అవకాశం ఉండాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిన గాని ఆ జీవోలను బయటకు రాకుండా అడ్డుకుంటున్న బిజెపికి కార్మికవర్గం పూర్తిగా వ్యతిరేకంగా ఉంది.

జిల్లాలో భవిష్యత్తులో ఏ రంగాల్లో దృష్టి కేంద్రీకరించి ఉద్యమాలు చేయనున్నారు.?

ఇందూరి సులోచన : ప్రతి రంగంలో ఆశ, అంగన్వాడి, మున్సిపల్, మధ్యాహ్న భోజన, బీడీ, గ్రామపంచాయతీ, భవన నిర్మాణ కార్మికులు ఇలా ప్రతి రంగంలోని కార్మికుల సంఘాలను సిఐటియు ద్వారా ఐక్యం చేసి పార్లమెంట్ ఎన్నికలు పూర్తవగానే వారందరిని సమ్మెలోకి దించి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం. కార్మికులు ఎప్పుడు పేదవాడి గానే ఉంటున్నాడు. ఈ వేసవిలో కార్మికులు ఎండలో పని చేస్తుండడం వలన వడదెబ్బ తగలడం, ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. వడదెబ్బ తగిలి చనిపోయిన వారిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.

కార్మిక, కర్షక ఐక్యత కోసం జిల్లాలో మీరు చేసిన కృషి, చేపట్టిన ఉద్యమాలు ?

ఇందూరి సులోచన :ఇప్పటి వరకు చాలా ఉద్యమాలు చేశాం. ఉపాధి హామీ కూలీలకు పని గంటలు తగ్గించి పని రోజులు పెంచాలని, కూలి రోజులను పెంచాలని, ఏ రంగంలో పని చేసే వారికైనా కనీసం వేతనం చెల్లించాలి. పిఎఫ్, ఈఎస్ఐ ఉండాలని పోరాటాలు చేసాం. నిరంతరం చేస్తూనే ఉంటాం.

జిల్లాలో కార్మికుల పరిస్థితి ఎలా ఉంది. ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయా?

ఇందూరి సులోచన : జగిత్యాల జిల్లాల కార్మికుల పరిస్థితి చాలా అధ్వానంగా ఉంది. ఏ కార్మికునికి చేతినిండా పని లేదు. పనిచేసిన వేతనాలు లేవు. సక్రమంగా జీతాలు చెల్లించడం లేదు. తక్కువ జీతానికి పని చేయించుకుంటూ శ్రమ దోపిడి చేస్తున్నారు. అందరూ సీఐటీయూ జెండా పట్టుకుని పోరాటం చేస్తేనే ఏ రంగంలోని వారికైనా వేతనాలు వస్తున్నాయి. అది కూడా కనీస వేతనం లేదు.

జిల్లాలో సిఐటియు చేపట్టిన ప్రధాన ఉద్యమాలు?

ఇందూరి సులోచన :ప్రధానంగా మేడే. ఎన్నికలు వచ్చిన సందర్భంగా బిజెపిని ఓడించాలని కార్మికుల పక్షాన ఉద్యమం చేస్తున్నాం. మే డే సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయం నుంచి జెండా దాకా ర్యాలీ తీసి లేబర్ అడ్డా దగ్గర జెండా ఆవిష్కరణ చేస్తాం. ఇందులో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలి.

మేడే సందర్భంగా కార్మికులకు మీరు ఇచ్చే సందేశం?

ఇందూరి సులోచన : ఎందరో కార్మికుల పోరాట ఫలితంగా మే డే జరుపుకుంటున్నాం. పోరాడి సాధించుకున్న హక్కుల కోసం కార్మికవర్గం ఐక్యంగా ఉండాలి. పాలక వర్గాలు ఎప్పుడూ కార్పొరేట్ శక్తులతో కలిసి కార్మికులను శ్రమ దోపిడీ చేయాలని చూస్తాయి. వాటిని కార్మికులు ఐక్యంగా పోరాటం చేసి సాధించుకోవాలి. ప్రతీ కార్మికుడు మే డేను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి.

బాల కార్మికుల నిర్మూలనకు చర్యలు

డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీస్ హరీశ్

నవతెలంగాణ జగిత్యాలటౌన్

జిల్లాలో ఎక్కడైనా బడి ఈడు పిల్లలను పనుల్లో పెట్టుకుంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా సంక్షేమ శాఖ (డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీస్) హరీశ్ పేర్కొన్నారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం (బాల రక్షా భవన్) పని చేస్తోందని తెలిపారు. ఎక్కడైనా హోటళ్లు, వ్యాపార సంస్థలు, వ్యవసాయ పొలాలు, ఇంట్లో బానిసలుగా పని చేస్తుంటే స్పెషల్ ఆపరేషన్ ద్వారా గుర్తించి అందుకు బాధ్యులైన వారిపై కటినంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకు తరచుగా ఆపరేషన్ ముష్కాన్, ఆపరేషన్ స్మైల్ తో పాటు లేబర్ ఆఫీసర్ ద్వారా జిల్లాలో పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు.

జిల్లాలో బాల కార్మికుల నిర్మూలను ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు.?

డీసీపీవో :చిన్నారులు బాల కార్మికులుగా మారకుండా జిల్లాల కొన్ని శాఖల సమన్వయంతో బృందాలుగా ఏర్పడి



ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తాం. ప్రతి సంవత్సరం జనవరిలో ఆపరేషన్ స్మైల్, ప్రతి సంవత్సరం జూలైలో ఆపరేషన్ ముస్కాన్ చేపడుతున్నాం.

ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ ఏ శాఖల అధికారులు ఆధ్వర్యంలో నిర్వహిస్తారు?

డీసీపీఓ : ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ పేరుతో చేపట్టే బృందంలో పోలీస్‌శాఖ, విద్యాశాఖ, మహిళా సంక్షేమం (ఉమెన్స్ వెల్ఫేర్), పిల్లల సంక్షేమశాఖ (చైల్డ్ వెల్ఫేర్ శాఖ), ఆరోగ్యశాఖ, రెవెన్యూ శాఖల నుంచి అధికారులు ఉంటారు.

ఈ కార్యక్రమంల ముఖ్య ఉద్దేశం ఏమిటీ?

డీసీపీవో:ప్రతి సంవత్సరం జనవరిలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం, ప్రతి సంవత్సరం జూలైలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం నిర్వహిస్తాం. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం తప్పిపోయిన పిల్లలను గుర్తించడం, బాల కార్మికులను గుర్తించడం వంటివి చేస్తుంటాం.అలా గుర్తించిన పిల్లలను సంక్షేమ శాఖ కమిటీ ముందు హాజరు పరుస్తాం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆ కమిటీ తగు చర్యలు తీసుకుంటుంది.

ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాల్లో ఎంతమంది పిల్లలను గుర్తించారు. ?

డీసీపీఓ2023 ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో 12 మందిని గుర్తించాం. వారందరూ బాలురే. 2023లో ఆపరేషన్ ముస్కాన్‌కు సంబంధించి 36 మంది పిల్లలను గుర్తించగా, అందులో 35 మంది బాలురు, ఒక బాలిక. 2024 ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా 45 మందిని గుర్తించగా అందులో 43 మంది బాలురు కాగా ఇద్దరు బాలికలు. బాలికలు ఇద్దరు భిక్షాటన చేసేవారే.

2016 మహిళా, శిశుఅభివృద్ధి శాఖ వివరాలను తెలుపగలరు.?

డీసీపీవో: 2016 మహిళా, శిశుఅభివృద్ధి శాఖ నిబంధనల ప్రకారం రెండు కేటగిరీలు కలవు. అందులో ఏ కేటగిరి ప్రకారం 14 సంవత్సరాలలోపు వాళ్లు పని చేయొద్దు, వీరు చదువుకోవాలి. బి కేటగిరిలో 14- 18 సంవత్సరాల వయసు వారు కొన్ని పనులను మాత్రమే చేసుకోవచ్చు. ప్రమాదకర పనులు చేయొద్దు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత వయసు గల పిల్లలకు ఏవైనా ఇబ్బందులు తలెత్తితే 1098కు ఫోన్ చేయవచ్చని, లేదా జిల్లా కేంద్రంలోని తమ కార్యాలయంలో నేరుగా సంప్రదించవచ్చని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం.



భవన నిర్మాణ కార్మికులకు భద్రత ఏది.?

నవతెలంగాణ-మేడిపల్లి


కార్మికుల శ్రమకు తగ్గ ఫలితమే కాదు.. కనీస భద్రత లేకుండా పోయింది. ప్రపంచ కార్మికుల పండుగ మే డే వస్తోంది.. పోతోంది. ఘనంగా వేడుకలు జరుగుతున్నాయి. కానీ కార్మికుల బతుకుల్లో మాత్రం మార్పు రావడం లేదు. ఉపాధి, భద్రత కలగానే మిగులుతోంది. కండల్ని కరిగించినా కనీస వేతనం వారికి దక్కడం లేదు. సమాన వేతనాలు.. క్రమబద్ధమైన పనివేళలు..వారంతపు సెలవులు ఇలాంటివి నేటికీ వారికి అందని ద్రాక్షగానే మిగిలాయి. ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రయివేటీకరణ నేపథ్యంలో కార్మిక హక్కులు కనుమరుగవుతున్నాయి. లక్షలాది మంది కార్మికుల ఉపాధికి గండిపడుతోంది.కార్మిక దినోత్సవం 'మే' ప్రత్యేక కథనం



పట్టణాలు భవన నిర్మాణ కార్మికులకు అడ్డాగా మారుతున్నాయి. జగిత్యాల జిల్లాలో ఎక్కువ ఆంధ్ర, ఇతర రాష్ట్రాల్లోని నలుమూలల నుంచి ఉపాధి కోసం క్యూ కడుతున్నారు. జిల్లాకు వలస వచ్చే ప్రతి ఒక్కరికి ఇక్కడ పని లభిస్తోంది. ఉపాధి దొరుకుతుంది. కానీ, శ్రమశక్తి మాత్రం దోపిడీకి గురవుతోంది. జగిత్యాల, మెట్‌పల్లి, కోరుట్ల, రాయికల్, ఇతర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున కార్మికులు పనిచేస్తున్నారు.

కార్మిక సంక్షేమం

కార్మిక శాఖ భవన నిర్మాణ కార్మికుల కోసం అనేక పథకాలను అమలు నామాత్రంగా ఉంటున్నాయి. భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు ప్రభుత్వం ఇచ్చే ఫీజులు, ఉపకార వేతనాలు సరిగా అందడం లేదు. ప్రసూతి, అంత్యక్రియలకు ఆర్థిక సాయం, కార్మికుల మృతదేహం స్వగ్రామానికి తరలించడానికి రవాణా ఖర్చు, ప్రమాద బీమా, ఎక్స్‌గ్రేషియా వంటివి అమలు కావడం లేదు. సంక్షేమ పథకాలు కార్మికులకు అందని దాక్షగానే మారాయి.



































అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలి

తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు రజిత




నవతెలంగాణ-మల్యాల

అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పుకు లోబడి గ్రాడ్యుటి ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు రజిత డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ టీచర్ కు పది లక్షలు ఆయాలకు ఐదు లక్షలు ఇవ్వాలి టూజీ ఫోన్ లను మార్చాలని, తెలంగాణాలో ఆయా గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో పని చేస్తున్న టీచర్లను ఆయాలను వెంటనే పర్మినెంట్ చేయాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రభుత్వ ఉద్యోగులు లాగే మాకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందేలా ప్రభుత్వం కృషి చేయాలి సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా గ్రాడ్యుటి చెల్లించాలన్నారు పదవీ విరమణ పొందుతున్న టీచర్స్‌కు కనీసం రూ.10 లక్షలు ఆయాకు ఐదు లక్షలు ఇవ్వాలన్నారు. ఆన్‌లైన్ సర్వేలలో 2జీ ఫోన్లో ఇబ్బందులు తలెత్తుతున్న దృశ్య అధికారులు ఆలోచించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించి వెంటనే అంగన్వాడీలకు అంగన్వాడీలకు కనీసం 4జి సేవలు అందించే ఫోన్లు సరఫరా చేయాలని ఆమె డిమాండ్ చేశారు.













'అడ్డ' గోలు దోపిడీ..!

- అసంఘటిత కార్మికుల తీరని వేతలు
- అమలు కాని 8 గంటల పని విధానం
- శ్రమ దోపిడీకి గురవుతున్న శ్రామికులు
- పేరుకే లేబర్ శ్రామిక్ కార్డులు
- 'కోడ్'ల పేరుతో కార్మిక హక్కులు కాలరాసే యత్నం
- నేడు ప్రపంచ శ్రామిక దినోత్సవం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

కార్మికులు, అసంఘటిత కార్మికుల వెతలు అన్నీ ఇన్నీ కావు. అడుగడుగునా శ్రమ దోపిడీ, అమలు కాని 8 గంటల పనివిధానం, అరకొర వేతనం, అత్తెసరు కూలీ, ఉద్యోగ భద్రతలేక, 'ఉపాధి' కరువై దినదిన గండంలా శ్రామికులు అనుభవిస్తున్న వేదన వర్ణనాతీతం. ఇవి చాలదన్నట్లు యాజమాన్యాలు, పెట్టుబడి దారులకు అనుకూలంగా కేంద్రంలోని కోడ్లను తెచ్చి శ్రామిక హక్కులను పూర్తిగా హరించి వేయాలనే కుట్రపూరిత వైఖరితో వ్యవహరిస్తుంది.

పోరాడి సాధించుకున్న హక్కుల పరిరక్షణ కోసం కారల్ మార్క్స్ చెప్పినట్లు మరో పోరాటం చేయడమే శరణ్యం. 'పోరాడితే పోయేదేం లేదు.. బానిస సంకెళ్ల తప్ప' అని గుర్తెరిగి 'మేడే' స్ఫూర్తిని చాటి చెబుతూ 'నవతెలంగాణ' ప్రత్యేక కథనం...

"అడ్డ' గోలు బతుకులు..పొద్దు పొడవకముందే లేచి.. చద్ది చంకనెట్టుకుని.. కిలో మీటర్ల దూరం పయనించి.. నగరంలోని అడ్డాల మీదకు చేరే కూలీల వెనుక కన్నీటి వ్యథలున్నాయి. 6 గంటలకే అడ్డా మీద నిల్చుంటే ఒక్కో రోజు 10 గంటల వరకు పని దొరక్క తెచ్చిన సద్ది కూడా సహించక గుండె నిండా బాధతో వట్టి చేతులతో ఇళ్లకు వెళుతున్నారు. రాను పోను రూ.100 పైగా రవాణా చార్జీలు అవుతున్నాయి. జిల్లా కేంద్రంలో వందలాది మంది కూలీలు ఉండే అడ్డాలు పట్టణంలో పలు వైపుల ఉన్నాయి. వీటిలో నటరాజ్ టాకీస్ చౌరస్తా, మంచినీళ్ళ బావి, కొత్త బస్టాండ్ ఏరియా, అన్నపూర్ణ చౌరస్తా, శ్రీరామ టాకీస్ చౌరస్తా, గోవిందపల్లె, బాంబే షాపింగ్ మాల్ ఏరియా ముఖ్యమైన అడ్డాలు. ఇవే కాకుండా జిల్లా కేంద్రంలో పలు చోట్ల కూలీలు పనుల కోసం రోడ్లపై నిలబడుతుంటారు. జిల్లాలో వేలాది మంది అడ్డా కూలీలుగా బతుకు వెళ్లదీస్తున్నారు. అత్యధికులు భవన నిర్మాణ పనులపై ఆధారపడి జీవిస్తున్నారు. వీరికి పని కల్పించే పేరుతో కొందరు బ్రోకర్లు దోపిడీకి పాల్ప డుతున్నారు. రోజువారి పని కల్పించే సమయంలో వారి నుండి కమిషన్లు కూడా స్వీకరిస్తున్నారు. అంతేకాకుండా ఒక్కో ట్రిప్పుకు రూ.50 నుంచి రూ.200 వరకూ దండుకుంటున్నారు. ఇన్ని బాధలు భరించినా నెలలో 10 రోజుల పని జరు గుతుంది అని అడ్డా శ్రామికులు వాపోతున్నారు. ఏళ్ల తరబడి అడ్డాల మీద ఉంటున్న వీరిలో అత్యధిక లకు లేబర్ కార్డులు (ఈ శ్రమ్) గాని, ఉపాధి హామీ జాబ్ కార్డులు కానీ లేకపోవడం గమనార్హం. ఒకే అడ్డ మీద నుండి



10, 20 సంవత్సరాలుగా పనులకు వెళ్తున్న వారు ఉన్నారు. రోజు కూలి యాభై, రెండు రూపాయలు బస్సు చార్జి ఉన్నప్పటి నుంచి ఇదే కూలి పనులు చేస్తున్నారు. పొట్ట బట్ట తప్ప మరొకటి లేకుండా కుటుంబాలను వెల్ల దీస్తున్నారు. ప్రస్తుతం రోజువారి కూలీ 600 నుండి 800 వరకు లభిస్తుంది. కానీ ఎక్కువ మందికి పని దొరకడం లేదు. వయోభారం, రోగాలు నొప్పులతో అలమటించేవారు అనేకులు ఇక్కడ బతుకు వేట సాగిస్తున్నారు. పొట్ట చేత పట్టుకు వచ్చిన కూలీల పొట్ట కొట్టే బ్రోకర్లు కూడా ఇక్కడే తయారయ్యారు.

ఒక్కోసారి పనిలేక..దోపిడీ ఎదుర్కోలేక..

ఒక్కోసారి పనిలేక.. దోపిడీ ఎదుర్కోలేక శ్రామికులు వేదన భరిత జీవితాన్ని సాగిస్తున్నారు. పట్టణంలో రూపాయలు 600 చొప్పున కూలి లభిస్తుందని వస్తున్నారు. కానీ సగం మంది నెలలో 10, 20 రోజులు పని లేని కారణంగా చార్జీలు కోల్పోయి ఇళ్లకు వెళుతున్నారు. ఈ క్రమంలోనే బ్రోకర్లు పని చూపిస్తామనే పేరుతో దండుకుంటున్నారు. 70 సంచుల ఇసుక (ఒక ట్రిప్పు) సింగిల్ స్టేర్ మీదకు మోస్తే రోజు వారీ కూలి రూ. వెయ్యికి పైగా చెల్లించాలి. రెండో స్టెర్ మీదకు మోస్తే రూ.200 పైగా అదనంగా అంటే రూ.1200 చెల్లిస్తున్నారు. ఇలాఎన్ని స్టేర్ల మీదకు మోసినా స్టేర్‌కు రూ.200 చొప్పున కూలి చెల్లిస్తున్నారు. ఇక్కడ ఓవైపు శ్రమ దోపిడీ జరుగుతుంటే మరోవైపు బ్రోకర్లు ట్రిప్పుకు రూ.200 చొప్పున కూలీల నుంచి దండు కుంటున్నారు. కంకర పనికి రూ.700 అయితే కూలీలకు రూ.600 ఇస్తున్నారు. మరోవైపు బిల్డర్లు సాయంత్రం 6 గంటల వరకు కూడా పని చేయిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని కూలీలు వాపోతున్నారు.

ఉపాధి హామీ పనులు కరువై...

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం పనుల్లో కేంద్రం కోత పెట్టింది. ఉదయం, సాయంత్రం హాజరుతో అనేక మంది ఈ పనులకు దూర మవుతున్నారు. ఏటేటా ఎన్ఆర్ఇజిఎస్ నిధులు తగ్గిస్తోంది. తెల్ల రేషన్ కార్డు ఉన్న ఒక్కో కుటుంబానికి వంద రోజుల పని చూపించాల్సిన ప్రభుత్వం అరకొర పని దినాలనే కల్పిస్తుంది. కుటుంబానికి ఐదారు రోజుల పనిదినాలు కూడా కల్పించని కారణంగా అనేక మంది అడ్డాకూలీలుగా బతుకు సాగించాల్సి వస్తోంది. కుటుంబంలో తల్లి దండ్రులు ఉపాధిహామీ పనులకు వెళ్తే పిల్లలు అండా మీదకు రావాల్సి వస్తోంది.

ఇతర రాష్ట్రాల కూలీల బతుకులు దయానీయం..

వివిధ రాష్ట్రాల నుండి ఉపాధి నిమిత్తం వచ్చే కూలీల బతుకులు దుర్భరంగా గడుస్తున్నాయి. వారు భవన నిర్మాణ రంగంలో, ఇటుక బట్టిలలో పని చేస్తుంటారు. వారు పని చేసే ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో ఉండవు. అంతేకాకుండా పని గంటలకు కూడా నిర్ణీత గడువు ఉండదు. భవన నిర్మాణ రంగంలో పనిచేసేవారు ఉదయం 5 గంటలకే పనికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్ప డుతున్నాయి. సాయంత్రం ఆరు ఏడు గంటల వరకు కూడా పని చేయాల్సిందే. భోజన విషయంలో కూడా యజమానులు పెట్టే నాసిరకం భోజనాలు తింటూనే పని చేస్తుంటారు. అదే విధంగా ఇటుక బట్టీలలో పని చేసే కార్మికులు కూడా కనీస వసతులు లేని ప్రదేశాలలో పని చేస్తుంటారు. కనీసం ఆయా జిల్లా స్థాయి అధికారులు వారి ఆలనా పాలనకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పరిశీలించిన సందర్భాలు లేవంటే అతిశయోక్తి కాదు.

ఊళ్లో పనిలేక అడ్డాకూలీగా మారా

పోశయ్య, జగిత్యాల గ్రామీణం

ముసలాయనకు కళ్లు కనిపించట్లేదు. ఆపరేషన్ చేయించా. ఊళ్లో పనిలేదు. వ్యవసాయ పనులు దొరకట్లే ఉపాధిపనులు ఇవ్వట్లే 60 ఏళ్లు వచ్చినా పని చేయక తప్పట్లే. మాలు, ఇసుక, సిమెంట్, కంకర ఏ పనంటే ఆపని చేయాలి. ఇక్కడ బ్రోకర్లు దోపిడీ చేస్తున్నా పనుల కోసం భరించక తప్పట్లేదు.

హమాలీల బతుకు బరువు..!

- హమాలీలకు వర్తించని కార్మిక చట్టాలు
- బస్తాలు నింపడంలో నిబంధనలు పాటించని వైనం
- భారం అయినా మోయకతప్పని పరిస్థితి

నవతెలంగాణ- జగిత్యాలటౌన్

భారత రాజ్యాంగం అమలులోనికి వచ్చి 73 సంవత్సరాలు గడిచింది. దేశం అనేక రంగాల్లో అభివృద్ధిని సాధించింది. స్వావలంబన దిశగా వడివడిగా ప్రయాణిస్తోంది. రానున్న ఐదు సంవత్సరాలలో దేశం నయాభారత్ గా రూపు దిద్దుకుంటుందని ప్రపంచంలో మూడో అభివద్ధి దేశంగా ముందుకెళ్తుందని ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగాలలో నొక్కి చెబుతున్నారు. సాంకేతిక రంగంలో అనేక దేశాల కంటే ముందడుగులో ఉన్నది వాస్తవమే. అయినా దురదృష్టశాత్తు దేశం కోసం, ప్రజల కోసం, వారి అవసరాలు తీర్చు కొనుటకు నిరంతరం, అహెూరాత్రులు, శ్రమిస్తున్న కార్మికులు, కర్షకుల జీవితాల్లో ఎటువంటి మార్పు లేదు. స్వాతంత్ర్యానికి పూర్వం ఉన్న పరిస్థితులే ఇప్పుడు కూడా కొనసాగుతుండటం విచారకరం. కర్మాగారాల్లో నిరంతరం పనిచేస్తూ దేశాన్ని ప్రగతి పథంలోనికి నడిపిస్తున్న కార్మికులకు తగినంత జీవన భృతి లభించుటలేదు. ఎన్ని పోరాటాలు చేసినా విజ్ఞప్తులు చేసినా పరిస్థితులలో చెప్పుకోదగ్గ మార్పు కానరావడం లేదు. చెవిటివాని ముందు శంఖం ఊదిన విధంగానే ఉంది.

ముఖ్యంగా హామాలీ కార్మికులు తమ శక్తికి మించి అధిక బరువులు మోస్తున్నా.. వారి బతుకులకు మాత్రం భద్రత లేకుండా పోతోంది. వారంలో నాలుగు రోజులకు మించి పని దొరకని పరిస్థితి. ఇక పని ఉన్న రోజుల్లో వచ్చే కూలీ కూడా అంతంత మాత్రమే...ఆ సమయంలో ఏదైనా కారణం చేత ప్రమాదానికి గురైతే పట్టించుకునే వారెవ్వరూ ఉండరు. అటు యాజమాన్యం గానీ, ఇటు ప్రభుత్వం నుంచి గానీ ఎలాంటి సాయమూ అందని పరిస్థితి నెలకొంది. మేడే సందర్భంగా నవతెలంగాణ ప్రత్యేక కథనం..

రెక్కలు ముక్కలు చేసుకునే హమాలీ కార్మికులకు కార్మిక చట్టాలేవీ వర్తించవు.



సరుకులను ఒక చోటి నుంచి మరో చోటుకు తరలించే క్రమంలో హమాలీల శ్రమ చాలా కీలకం. కానీ అందుకు తగ్గట్టుగా కూలీ రాకపోవడంతో దుర్భర పరిస్థితి అనుభవిస్తున్నారు. రైస్ మిల్లులు, మార్కెట్లు తదితర శాఖల్లో సుమారు వేల మంది హమాలీలు పని చేస్తున్నారు. మార్కెటింగ్ విభాగంలో ఎగుమతి, దిగుమతి చేసేవారికి బస్తాలను బట్టి కూలీ ఇస్తారు. పనిలేకపోతే వారు అలా ఖాళీగా ఉండడమే. కొన్ని సందర్భాల్లో వారంలో మూడు రోజులు కూడా పని దొరకని పరిస్థితి నెలకొంది. ఇక రైసుమిల్లులు, మార్కెట్ కమిటీల పరిధిలో హమాలీలకైతే ఏ రోజు పని ఉంటోందో.. ఏ రోజు ఉండదో కచ్చితంగా చెప్పలేం. పని సమయంలో ఒక వేళ ఏదైనా ప్రమాదానికి గురైతే యజమాన్యం పట్టించుకోదు. కానీ కార్మికశాఖ నుంచి కూడా వీరికి ఎలాంటి గుర్తింపులేదు. ఫలితంగా అసంఘటితరంగలోనే కష్టాల జీవితం వెళ్లదీస్తున్నారు.

అధిక బరువులతో అనారోగ్యం పాలు..

ప్రభుత్వ నిబంధనల ప్రకారం 50 కిలోలకు మించిన తూకాలను హమాలీలతో మోయించ కూడదు. కానీ దీన్ని ఎక్కడా పాటించడంలేదు. రైస్ మిల్లులు, ప్రయివేటు ట్రాన్స్‌పోర్టు నిర్వహకులు దీన్ని యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. దీంతో హమాలీ కార్మికులు తమ శక్తికి మించి అధిక బరువులు మోయడంతో వెన్నునొప్పి, కీళ్ల నొప్పుల బారిన పడి అనారోగ్యం బారిన పడుతున్నారు. అంతేగాక అధిక బరువులతో ప్రమాదవశాత్తు కిందపడిపోతే ఇక వారు మళ్లీ కోలుకొని విధంగా గాయాలపాలవుతున్నవారు ఉన్నారు. దీంతో ఆయా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇలాంటి వారిని ఆదుకునేందుకు, హమాలీల వైద్యం అందించేలా వారి సంక్షేమానికి ప్రత్యేక వేల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేయాల్సిందిగా హమాలీలు కోరుతున్నారు. కానీ దీన్ని ప్రభుత్వాలు పట్టించుకున్న దాఖలాల్లేవు.

డిమాండ్లు ఇవే...

- పని సమయంలో ఒక వేళ ఏదైనా ప్రమాదానికి గురైతే ప్రభుత్వం, యజమాన్యం పట్టించుకొనేలా చర్యలు తీసుకోవాలి.
- కార్మికశాఖ నుంచి గుర్తింపు ఉండేలా చూడాలి
- హమాలీల సంక్షేమానికి ప్రత్యేక వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలి.
- ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలి.
- 55ఏండ్లు పైబడిన వారికి పింఛన్ సౌకర్యం కల్పించాలి.

నిత్యం ప్రమాదంలో గీత కార్మికులు

- ఉపాధి కోల్పోతున్న కల్లుగీత కార్మికులు
- ప్రమాదకర వత్తితో బతుకీడుస్తున్న కుటుంబాలు
- రూ.కోట్లలో పన్నులు కడుతున్నా ప్రభుత్వ సాయం శూన్యం
- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు



నవతెలంగాణ-జగిత్యాలటౌన్

బతుకే ప్రమాదకరం... క్షణ క్షణం భయం భయం.. తాటిచెట్టు ఎక్కేందుకు వెళ్లిన గీత కార్మికుడు క్షేమంగా తిరిగొస్తాడో రాడో అన్న ఉత్కంఠ నిజాం సుదీర్ఘ పాలన నాటి నుంచీ ఇప్పటికీ వేదనాభరిత జీవితాలను అనుభవిస్తున్నారు గీత కార్మికులు. వారి జీవితాలు రోజురోజుకు దిగజారిపోతున్నాయి. ఆధునిక హంగుల పేరుతో రియల్ ఎస్టేట్ వీరి వృత్తిని చెట్ల రూపంలో నరికేస్తుండగా, మరో వైపు మొగిపురుగు తాకి గ్రామాల్లో తాటి, ఈతచెట్లు అంతరించిపోతున్నాయి. బెల్టుషాపుల అనుమతితో మద్యం ఏరులై పారుతుండటంతో కుల వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న గీత కార్మికులకు ఉపాధి కరువైంది. దుర్భర జీవితాలు గడుపుతున్నారు.

ఎన్ని ప్రభుత్వాలు మారినా కల్లుగీత కార్మికుల రక్షణకు తీసుకున్న చర్యలు మాత్రం శూన్యం. ప్రభుత్వం వీరి పొట్టకొట్టేందుకు మద్యం షాపులు, బెల్టు షాపులను ప్రోత్సహిస్తోంది. ఆరోగ్యానికి ఉపకరించే కల్లు అమ్మకాలను ప్రచారం చేయకుండా వ్యక్తుల జీవితాలను, కుటుంబాలను, సమాజాన్ని నాశనం చేసే మద్యం విక్రయాలను ప్రభుత్వమే ప్రచారం చేసి అమ్మకాలను ప్రోత్సహిస్తోంది. ఇలాంటి పరిస్థితులలో గ్రామ స్థాయి నుంచి కల్లు గీత కార్మికులను చైతన్యపరిచి పాలకుల మీద ఒత్తిడి తెచ్చి గీత వృత్తి రక్షణకు, సంక్షేమం కోసం గీత కార్మికులు పోరాడుతున్నారు.

గీత కార్మికులతో పాటు వృత్తి పరికరాలు తయారు చేసే కుమ్మరి, కమ్మరి వాళు ఆధారపడి జీవిస్తున్నారు. ఒకప్పుడు వృత్తే ప్రధాన జీవనాధారంగా ఉండేది. ఇప్పుడు లిక్కర్, శీతల పానీయాల ప్రవేశంతో కల్లుకు గిరాకి తగ్గి గీత కార్మికులు ఉపాధిని కోల్పోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి ప్రవేశపెట్టిన ఆసరా ఫించన్‌లు, ఎక్స్‌గ్రేషియా పథకాలు ఉపశమనాలే తప్ప ఉపాధిని పెంపొందించే శాశ్వత మార్గాలు కాదని కార్మికులు విమర్శిస్తున్నారు. కల్లుగీత వృత్తిని పరిశ్రమగా గుర్తించి ప్రభుత్వం గుర్తించాలని కోరుతున్నారు.

బెల్టు షాపులతో వృత్తిపై ప్రభావం..

తాటిచెట్టు ఎక్కడమంటే ఎన్నో సవాళ్లతో కూడుకున్న పని. ఎంతో చాకచక్యంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రాణాలకే ముప్పు. ఈ వత్తిలో ప్రమాదాలబారిన పడి, వైకల్యం పొందినవారు రాష్ట్రంలో 10వేల మందికి పైగానే ఉంటారు. ఎక్కేటప్పుడే తాళ్లను ఒక్కటికి పదిసార్లు సరిచూసుకోవాలి. మళ్లీ కిందకు దిగేంత వరకూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిందే. ముఖ్యంగా వేకువజామున, రాత్రి సమయాల్లో, వర్షాకాలం, చలికాలం, ఈదురుగాలులు వీస్తున్నప్పుడు పరిస్థితి మరీ దారుణంగా ఉంటుంది.

ఆదాయమే పరమావధిగా భావిస్తున్న ప్రభుత్వం ఎక్సైజ్‌శాఖను ప్రధాన వనరుగా ఎంచుకుంది. దీంతో ఎక్కడబడితే అక్కడే గ్రామాల్లో బెల్ట్‌షాపులు పుట్టగొడుగుల్లా వెలిశాయి. 'గతంలో పనులు చేసుకొని వచ్చే వారు అలసట మరచిపోవడానికి కల్లు తాగేవారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం బార్లు, వైనుషాపులకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తుంది. పల్లెల్లో సైతం ఇవి గ్రామ నడిబొడ్డులో దర్శనమిస్తున్నాయి. దాంతో కల్లుకున్న ప్రాధాన్యం తగ్గిపోయింది. రోజంతా కష్టపడి తీసిన కల్లు పూర్తి స్థాయిలో అమ్ముకోలేకపోతుండటంతో కటుంబ పోషణభారమై గీత కార్మికులు పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

కల్లుగీత కార్మికుల డిమాండ్స్:

- నూతన కల్లు విధానం రూపోందించి, గీత వృత్తిని పరిశ్రమగా గుర్తించాలి.
- కల్లుగీత కార్మికుల సంక్షేమానికి రూ.5వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించాలి.
- ప్రభుత్వామే సర్దార్ పాపన్న జయంతి ఉత్సవాలను నిర్వహించాలి. అన్ని జిల్లా కేంద్రాలలో పాపన్న విగ్రహాన్ని ప్రతిష్ఠించాలి.
- ఫింక్షన్‌ను రూ.3వేలకు పెంచాలి. సభ్యత్వం రేషన్‌కార్డు ఉన్నావారందరికి ఫింఛన్ ఇవ్వాలి.
- ప్రతి సొసైటీ, టీఎఫ్‌టీ, గ్రామానికి చెట్లు పెంచటానికి 10 ఎకరాల భూమిని ఇచ్చి హైబ్రిడ్ ఈత, తాటి చెట్లను ఇవ్వడంతో పాటు నీటి సౌకర్యం కల్పించాలి.
- కేరళ, కర్ణాటక, తమిళనాడు తరహాలో మండల కేంద్రంలో ప్రభుత్వం మీరా ప్రాజెక్టును ఏర్పాటు చేయాలి.
- వత్తిలో ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.10లక్షలు, గాయపడితే రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియాను మెడికల్ బోర్డు ఆంక్షలు లేకుండా వెంటనే ఇవ్వాలి.
- భూమి లేని కల్లుగీత వత్తిదారుల కుటుంబాలకు 3ఎకరాల భూమి ఇవ్వాలి.
- ఇళ్ళులేని కల్లుగీత వత్తిదారులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్ళను నిర్మించి ఇవ్వాలి.
- అర్హులైన కల్లుగీత కార్మికులందరికి ఆయా సోసైటిలలో సభ్యత్వం,గుర్తింపు కార్డులు ఇవ్వాలి.
- నీటి ప్రాజెక్టులు తాటి,ఈత ఉత్పత్తుల పరిశ్రమలు నెలకొల్పాలి.
- కల్లులో ఉన్న ఉపయోగాలను ప్రభుత్వమే ప్రచారం చేసి మార్కెట్ కల్పించాలి.
- డిగ్రీ, ఆపై చదువుకున్న గీత కుటుంబాలలోని నిరుద్యోగులకు రూ.3వేల భృతి కల్పించాలి.
- షెడ్యూల్డ్ ఏరియాలో రద్దయిన సొసైటీలను పునరుద్దరించాలి.

ఇటుక బట్టీల్లో మగ్గుతున్న కార్మికులు

- కార్మికులకు దక్కని భరోసా..
- పిట్టగూళ్లను తలపించే నివాసాలు..
- అరకొర వసతులతో అవస్థలు..
- బాల కార్మికులుగా మారుతున్న వారి పిల్లలు
- వర్తించని కార్మిక చట్టాలు



నవతెలంగాణ- జగిత్యాల

ఇటుక బట్టీలు కార్మికుల బతుకులను ఛిద్రం చేస్తున్నాయి. అక్రమంగా వ్యాపారం నిర్వహిస్తున్న వ్యక్తులు బట్టీ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా వ్యాపారం కొనసాగిస్తున్నారు. వ్యాపారులు నిబంధనలు ఉల్లఘించినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. జిల్లాలోని పలు మండల కేంద్రాలు, గ్రామాల్లో సుమారు 70 వరకు ఇటుక బట్టీలు నడుస్తున్నాయి.

కార్మికులకు దక్కని భరోసా..

ఇటుక బట్టీల్లో పనిచేసే కార్మికులకు ఎలాంటి భరోసా లేకుండా పోయింది. ఒరిస్సా, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి తక్కువ డబ్బులకు తీసుకొచ్చి పని చేయించుకుంటున్నారు. ముందుగా కొంత డబ్బు వారికి అడ్వాన్సుగా ఎరవేసి తక్కువ రూపాయలకు కోరుట్ల, మెట్‌పల్లి, ధర్మపురి, రాయికల్, జగిత్యాల ప్రాంతాలకు తీసుకువచ్చి పని కల్పిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పని చేసే ప్రతి కార్మికుడికి, కార్మికురాలికి బ్యాంకు ఖాతా తప్పనిసరిగా తీయాలి. కార్మికులు ఎక్కడైతే పని చేస్తారో అక్కడ రేకులతో షెడ్డు నిర్మాణం, స్నానం చేయడానికి బాత్రూమ్ తాత్కలికంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కార్మికుల పిల్లలు చదువుకు దూరం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. వారానికి ఒకసారి ఖర్చుల కోసం సామా నులకు కొంత డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది. నెల తరువాత వారు పనిచేసిన వేతనానికి చెందిన డబ్బులు చేతికి లేదంటే వారు తీసిన బ్యాంకు ఖాతాలోకి తప్పనిసరిగా జమచేయాలి. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న చర్యలు మాత్రం కనిపించడం లేదు.

పిట్టగూళ్లను తలపించే నివాసాలు..

వలస కూలీల ఉపాధి కోసం కుటుంబ సభ్యులందరితో కలిసి ఇక్కడకు వలస వస్తున్నారు. వీరు ఇటుక బట్టీ ప్రాంతంలోనే పిట్టగూళ్ల లాంటి ఇరుకుగ గదుల్లో నివాసం ఉంటున్నారు. సమయమంటూ లేకుండా నిరంతరం పని చేస్తూనే ఉంటున్నారు. ఈ విషయంపై పౌర హక్కులు, ప్రజాసంఘాల నాయకలు పలుమార్లు అధికారులకు ఫిర్యాదుచేసినా ప్రయోజనం లేకుండా పోతోంది.

జిల్లాలోని మండలాలు, గ్రామాల్లో వేల సంఖ్యలో ఇటుక బట్టీలు వలస కూలీలు పనిచేస్తున్నట్లు కార్మిక శాఖ అధికారుల అంచనా.

ఆరుబయటే స్నానాలు..

ఆడ, మగ, చిన్న, పెద్ద అనే తేడా లేకుండా కూలీలు ఇటుక బట్టీల సమీపంలోని బావులు, చెరువులు, ఇతర నీటి వనరుల్లో స్నానాలు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

వైద్యసేవలు అంతంతే..

కూలీలకు వైద్యసేవలు అందడం లేదు. మట్టిపనిలో నిమగ్నమయ్యే కూలీలతోపాటు వారి వెంట వచ్చిన చిన్నారులు, ఇతరులు వ్యాధుల బారిన పడితే యజమానులు ఏదో ఓ మందుబిళ్ల వారి చేతిలో పెట్టి మింగిన తర్వాత మళ్లీ పనులు చేయిస్తున్నారు. అనూహ్యంగా ప్రమాదాలు, దాడి సంఘటనలు జరిగితేనే వైద్యాధికారులు స్పందించి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నారు. అలా కాకుండా నెలకోసారైనా ఇటుక బట్టీల వద్దే ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేలా కలెక్టర్ చొరవ చూపితే వలస జీవుల ప్రాణాలకు భరోసా కలుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వలసకూలీల్లో ఎక్కువమంది రక్త హీనతతో బాధపడుతున్నారు. దానిని అధిగమించేందుకు శనగలను కూలీలకు అందిస్తే పౌష్టికాహారం అందుతుందని అంటున్నారు.

చట్టాల అమలుపై పట్టింపేది?

కార్మికుల సంక్షేమం కోసం చట్టాలేవీ బట్టీల్లో పని చేసే వలస కూలీలకు వర్తింపజేయడం లేదు. అనూహ్య సంఘటన చోటుచేసుకుంటేనే హడావుడి చేసే కార్మిక, రెవెన్యూ, పోలీసు అధికారులు.. ఆ తర్వాత బట్టీల్లో ఏం జరుగుతుందో కనీసం తెలుసుకునే కనీస ప్రయత్నాలు చేయడం లేదు.



సమస్యల సుడిగుండంలో మధ్యాహ్న భోజన కార్మికులు

- అందని సమాన పనికి సమాన వేతనం
- కనిపించని ఉద్యోగ భద్రత కల్పించాలి

నవతెలంగాణ-సారంగాపూర్

చాలీచాలని వేతనాలతో బతుకులీడుస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యల సుడిగుండంలో అల్లాడుతున్నారు. సుమారు 20 ఏళ్లుగా మధ్యాహ్నం బడి పిల్లలకు అన్నం వండి వడ్డిస్తూ పగటిపూట తల్లి పాత్రను పోషిస్తూ పిల్లల విద్యా వికాసానికి తోడ్పాటునందిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల పాత్ర సమాజంలో వెలకట్టలేనిది. రెండు దశాబ్దాల కాలంగా నమ్ముకున్న పనిని పట్టుకొని ఉండలేక విడిచి ఉండలేక అంతర్మదనం చెందుతున్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా తమ తలరాత మారడం లేదని వాపోతున్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు ఉన్న పాలకులు తుంగలో తొక్కేస్తున్నారు. ఎన్నికల ముందు ఎన్నో హామీలు గుప్పిస్తున్న పార్టీలు గద్దెనెక్కాక తమ సమస్యలపై దృష్టి సారించడం లేదని మధ్యాహ్న భోజన కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఎన్ని పోరాటాలు చేసినా ఏ ప్రభుత్వం స్పందించడం లేదు. విద్యార్థులకు అందించే భోజనానికి సంబంధించి కూరగాయలు, ముడి సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నప్పటికీ మెనూ ధరలను పెరిగిన ధరలకు అనుగుణంగా అందించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా ఆలోచనలు చేయడం లేదు. జనవరి 2004 సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం అనుకున్న ఫలితాలను సాధించి పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంతోపాటు విద్య ప్రమాణాలను సైతం మెరుగుపరిచింది. అయితే ఈ పథకానికి కాలానికి అనుగుణంగా బడ్జెట్ కేటాయింపుల్లో మాత్రం ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి అవలంబించాయనే చెప్పవచ్చు. పథకం ప్రారంభం మొదట్లో ఒక్కో విద్యార్థికి రూ.1-25 పైసలు అందించగా ప్రస్తుతం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5-45 పైసలు 6,7,8 తరగతుల విద్యార్థులకు రూ. 8-17 పైసలు 9,10 తరగతి విద్యార్థులకు రూ.10-67 పైసలు అందిస్తున్నారు. వీటితోపాటు మధ్యాహ్న భోజన కార్మికులకు సెప్టెంబర్ 2011లో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నెలకు వెయ్యి రూపాయల వేతనం ప్రకటించగా జులై 2023 లో అప్పటి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు రూ.3వేలకు పెంచారు. ఈ పెంచిన అరకొర జీతాలు రెండు మూడు నెలలకోమారు వస్తుం డడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమాన పనికి సమాన వేతనం అందిస్తూ తమ వేతనాన్ని రూ.18లకు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వంట పాత్రలు సమకూర్చుతూ ఆయా పాఠశాలల్లో వంట గదుల నిర్మాణాలు చేపట్టాలని, వంట చేసేందుకు సరిపడు ఎల్పిజి గ్యాస్ సిలిండర్లు అందించాలని, విద్యార్థులకు అందించే కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని, డ్రెస్ కోడ్ అమలు చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

కనీస వేతనం ఇవ్వాలి



రెండు దశాబ్దాలుగా చాలీచాలని వేతనంతో మధ్యాహ్న భోజన కార్మికురాలిగా పని చేస్తున్న. వ్యవసాయ కూలీకి వెళితే రోజు రూ.500 ఇస్తున్నారు. ఆ మాత్రం కూలి సైతం మాకు గిట్టుబాటు కావడం లేదు. ప్రభుత్వం మాకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. ఇప్పుడు ఇస్తున్న రూ. 3వేలు కాకుండా రూ.18 వేలకు పెంచాలి.

-బింగి నర్సమ్మ మధ్యాహ్న భోజన కార్మికురాలు

ఉద్యోగ భద్రత కల్పించాలి



ఏ ప్రభుత్వాలు వచ్చిన మమ్మల్ని చిన్నచూపు చూస్తున్నాయి. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ రేట్లు పెంచాలి. ఉద్యోగ భద్రత కల్పిస్తూ మధ్యాహ్న భోజన థకంలో ప్రమాణాలు పెంచాలి. మమ్మల్ని ప్రభుత్వం శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి.

-యాదరవేని పద్మ, మధ్యాహ్న భోజన కార్మికురాలు

'పది' ఫలితాల్లో శ్రీచైతన్య మల్కాపూర్ బ్రాంచ్ ఘన విజయం

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ నగరంలోని మల్కాపూర్ శ్రీ చైతన్య బ్రాంచ్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఘన విజయం సాధించారు, 100శాతం ఉత్తీర్ణతతో ముందు స్థాయిలో నిలిచారు. ఉవిద్యార్థులు కష్టానికి, ఉపాధ్యాయుల తోడ్పాటుకు తగిన ఫలితం లభించిందని యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఉత్తమ గ్రేడ్లు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపింది. విద్యార్థులను పాఠశాల చైర్మెన్ మల్లెపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య ,ఏజీఎం ఎం. రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, ప్రిన్సిపాల్ కష్ణవేణి , అకడమిక్ డీన్ జయవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్ శ్రీవిద్య, డీన్ జయవర్ధన్

గుండు, అరగుండులను చిత్తు చేయాలి

సెమీఫైనల్స్‌లో కేసీఆర్‌ను ఓడించినట్టే.. ఈ ఫైనల్స్‌లో బీజేపీనీ ఓడించాలి

- కాంగ్రెస్ జనజాతర బహిరంగసభలో సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు
- బీఆర్ఎస్, బీజేపీలపై మాటలతూటాలతో' హస్తం' శ్రేణుల్లో జోష్
- విజయవంతమైన కాంగ్రెస్ జన గర్జన సభ
- లోక్‌సభ పరిధిలోని నలుమూలల నుంచి భారీగా హాజరైన కాంగ్రెస్ శ్రేణులు
- రాజేందర్‌రావుకు లక్షకు పైగా మెజార్టీ ఇస్తామని ఘంటాపథంగా ప్రకటన


తెలంగాణకు కేంద్రంలోని బీజేపీ సర్కారు గాడిదగుడ్డు ఇచ్చిందంటూ గుడ్డు బొమ్మతో సీఎం ప్రదర్శన, సభకు హాజరైన జనం

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / జమ్మికుంట

కరీంనగర్‌లో అరగుండు సంజయ్, నిజామాబాద్‌లో గుండు అరింద్‌ను ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలి. మొన్నటి సెమీ ఫైనల్స్‌లో కేసీఆర్‌ను ఓడించినట్టుగానే.. ఇప్పుడు జరగుతున్న ఫైనల్స్‌లో మోడీని గుజరాత్‌కు, బీజేపోళ్లను సూరత్‌కే పరిమితం చేస్తూ బీజేపీని ఓడించాలి.' అంటూ సీఎం రేవంతొరెడ్డి బీజేపీ, బీఆర్ఎస్‌లపై మాటలతూటాలతో 'హస్తం' శ్రేణుల్లో జోష్ నింపారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర వేదికగా కరీంనగర్ అభ్యర్థి వెలిచాలను పార్లమెంట్‌కు పంపించాలని పిలుపునిచ్చారు. మంగళవారం కాంగ్రెస్ జనగర్జన సభతో జమ్మికుంట పట్టణంతో జనజాతరను తలపించింది.కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు విజయాన్ని కాంక్షిస్తూ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణంలో జనగర్జన సభను నిర్వహించింది. ఈ సభకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుండి వేలాది మంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వెలిచాల అభిమానులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలుమార్లు విద్యావంతుడైన రాజేంద్ర రావుకు లక్ష మెజార్టీ ఇస్తారా అంటూ రేవంత్ రెడ్డి అడిగినప్పుడల్లా జైకొడుతూ పార్టీ శ్రేణులు సభా ప్రాంగణం దద్దరిల్లేలా నినదించారు. అరగుండు బండి సంజయ్.. గుండు అరవింద్ లు తెలంగాణలో నియంత ఎంపీలు అని, రాష్ట్రంలో కారు పార్టీ గ్యారేజీకి పోయిందని, పార్టులుగా విడదీసి పాత ఇనుముకు వేయాల్సి వచ్చిందంటూ వ్యాఖ్యలు చేస్తూ సీఎం తన పార్టీ శ్రేణుల్లో ఫుల్ జోష్ నింపారు. ఐదేళ్లుగా ఎంపీగా ఉన్న బండి సంజయ్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు శూన్యమై తేటతెల్లం కావడంతోపాటు, ఆయన చేసిన మోసంపైన ప్రజలు గుర్రుగా ఉన్నారని అన్నారు. 24 గంటలు రామ జపం చేస్తూ రాక్షస పాలన కొనసాగిస్తున్నారని బీజేపీ టార్గెట్‌గా మాట్లాడారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ, కొండగట్టు ఆలయాలకి ప్రసాద్ స్కీం ద్వారా నిధులు తేలేని బండి సంజయ్ దేవుడ్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లి, బండి వైఫల్యాలను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. దివంగత జగపతిరావు రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఒక దఫా ఎమ్మెల్సీగా కరీంనగర్ కు చేసిన సేవలు మరువ లేనివన్నారు. ఆయన తనయుడు రాజేందర్ రావును ఎంపీగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

జనజాతర సభలో ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, హుజురాబాద్ కాంగ్రెస్ ఇన్‌చార్జి వోడితల ప్రణవ్ , సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి, ఇతర ముఖ్యనేతలు, సహా పెద్దఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

పదేళ్ల పాలనలో బీజేపీ ప్రజల నడ్డి విరిచింది

కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు


సీఎంకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే సత్యం, కరీంనగర్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు

పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పాలనలో ప్రజలు గోసపడ్డారని, అన్ని వస్తువుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచిందని కాంగ్రెస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు విమర్శించారు. 2014లో 60 రూపాయలు ఉన్న పెట్రోల్ ధరలు నేడు 105 రూపాయలకు చేరాయని, 12 శాతం ఉన్న జీఎస్టీని 18 శాతానికి పెంచడంతో నిత్యవసర వస్తువుల ధరల పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ కనీసం 2లక్షల ఉద్యోగాలూ ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. రాముడు పేరు చెప్పుకుంటూ రాక్షసుడి పాలన కొనసాగిస్తున్న బీజేపీని మే 15 జరగబోయే ఎన్నికల్లో పాతాళానికి తొక్కేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జగపతిరావు తనయుడుగా తమ ముందుకు వస్తున్న తనను ఒక్కసారి ఆశీర్వదించి ఎంపీగా గెలిపించాలని కోరారు.

నోటీసులిస్తే గజగజ వణికే ప్రభుత్వంకాదిదీ...

- ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఘోరపరాభవం తప్పదు
- భార్య మంగళసూత్రాలు అమ్ముకున్న సంజయ్‌కి
- కోట్ల రూపాయలెక్కడివి?
- రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్‌ను గెలిపించాలే!
- వెలిచాల రాజేందర్‌రావును పార్లమెంట్‌కు పంపించాలి
- రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్


మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

నోటీసులిస్తే గజగజ వణుకుతూ ఢిల్లీ వెళ్తామని బీజేపీ అనుకున్నది. కానీ ఇక్కడ వణికే ప్రభుత్వం కాదు.. వణికించే సర్కారు అని తెలియదని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తొలి, రెండో దశ ఎన్నికల్లోనే బీజేపీ ఓటమి తేలిపోయిందని, అందుకే ప్రధాని స్థాయిలో ఉన్న మోడీ దిగజారి మాట్లాడుతున్నాడని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు, ఎస్టీ,ఎస్సీ, బీసీ, మైనార్టీలు సహా బలహీనవర్గాల రిజర్వేషన్ల భద్రతకు కాంగ్రెస్‌ను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని, కరీంనగర్ నుంచి రాజేందర్‌రావును పార్లమెంట్‌కు పంపించాలని కోరారు. కాంగ్రెస్ జనజాతర సభలో పొన్నం ప్రసంగిస్తూ దేశంలో ప్రజాస్వామ్యం కాపాడాలంటే ,రాజ్యాంగం నాలుగు కాలాల పాటు ఉండాలంటే స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ వారసులంగా రాహుల్ గాంధీ నాయకత్వంలో మరింత కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. తాను ఐదేండ్లు కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు తెలంగాణ కోసం పోరాడుతూనే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానన్నారు. తన తరువాత వచ్చిన వినోద్ కుమార్‌గానీ, ఇప్పుడు సంజయ్‌గానీ చేసిన ఏ ఒక్క పనీ లేదన్నారు. ఒడి సంజయ్ మతపరమైన అంశాలు , వివాదాస్పదమైన అంశాలు తప్ప నియోజవర్గ ప్రజల కష్టాలు గానీ, అభివద్ధి కోసం ఎప్పుడు పట్టించుకోలేదని విమర్శించారు. ప్రచారంలో బీజేపీ వాళ్లు 'రాముడి ఫోటో వచ్చిందా? అక్షింతలు వచ్చాయా.'? అని అడుగుతున్నారు తప్ప తాము చేసిన అభివృద్ధి ఏంటో చెప్పుకోలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నారన్నారు. రిజర్వేషన్ల కు వ్యతిరేకంగా మాట్లాడే బండి సంజయ్ ని ఇంటికి పంపించాలని కోరారు. నామినేషన్ కోసం భార్య మంగళ సూత్రాలు అమ్ముకున్నానని చెప్పుకున్న వ్యక్తి ఇప్పుడు కోట్ల రూపాయలు ఎక్కడి నుండి ఖర్చు పెడుతున్నవాని ప్రశ్నించారు. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాలా రాజేందర్ రావు గారు చదువుకున్న వ్యక్తని, ఆయనను పార్లమెంట్‌కు పంపించి అభివృద్ధి సాధించుకోవాలన్నారు.

రైతుల పట్ల కేవలం బీఆర్ఎస్‌కే ప్రేమ

- పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు అభివద్ధికి పట్టం కట్టాలి
- ఎంపీగా కరీంనగర్‌కు స్మార్ట్‌సిటీ హోదా, రూ.వెయ్యి కోట్ల నిధులు తెచ్చా
- ఐదేండ్ల పదవీకాలలో సంజయ్ ఐదు కొత్తలు తేలేదు..
- రాష్ట్రాన్ని బాగుపర్చాలన్నా.. రక్షించాలన్నా.. బీఆర్ఎస్ గెలుపు అవశ్యం
- బీఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వినోద్‌కుమార్


మాట్లాడుతున్న బీఆర్ఎస్ కరీంనగర్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్

నవతెలంగాణ - కరీంనగర్ రూరల్

రైతుల పట్ల కేవలం బీఆర్ఎస్ మాత్రమే ప్రేమ ఉందని, రాష్ట్రంలో అధికారంలో వచ్చి నాలుగునెలల్లోనే అన్నదాతల పట్ల కాంగ్రెస్ వ్యవహరిస్తున్న కక్షపూరిత వ్యవహారం బయటపడిందనిబీఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌అన్నారు. తాను ఎంపీగా ఉన్న 2014-2019 మధ్యకాలంలోనే కరీంనగర్ స్మార్ట్‌సిటీ హోదా.. రూ.వెయ్యి కోట్ల నిధులు తెచ్చానని, రహదారులు, రైల్వేలైన్లు, ఇతర ఎన్నో అభివృద్ధి పనులు చేశానని తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అభివృద్ధికే పట్టం గట్టి, తెలంగాణ రక్షణ కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కరీంనగర్ రూరల్ మండలంలోని చామన్‌పల్లిలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో వినోద్‌కుమార్ ప్రసంగించారు. రూతులు అవస్థలు పడొద్దని రైతుబంధు పథకానికి రూపకల్పన చేసింది బీఆర్ఎస్ అని, ఇలా పెట్టుబడినిచ్చిన ప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేదని అన్నారు. రైతులకు నార్లు పోసేప్పుడు ఇవ్వాల్సిన రైతుబంధు వరి కోతల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరకొరగా ఇస్తోందని, రైతుబీమా అమలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో ఎండిపోయిన ప్రాజెక్టులు, చెరువులు కండ్ల ఎదుటే కనిపిస్తున్నాయని అన్నారు. ఆ ప్రభుత్వ అసమర్థతతోనే రాష్ట్రంలో కరువు వచ్చిందన్నారు. నదుల అనుసంధానం పేరుతో కేంద్రంలోని బీజేపీ కుట్ర చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. బండి సంజయ్ ఎప్పుడైనా తెలంగాణ కోసం ఒక్క మాట మాట్లాడలేదని, కనీసం ఒక్క గుడి, బడి కూడా తేలేదని విమర్శించారు. పార్లమెంట్ లో ఏనాడు బండి మాట్లాడలేదన్నారు. నలుగురు బీజేపీ ఎంపీలు, ముగ్గురు కాంగ్రెస్ ఎంపీలు గెలిచి ఒక్క సారి కూడా నవోదయ పాఠశాల కోసం ఒక్క మాట మాట్లాడలేదని చెప్పారు. కానీ బీఆర్ఎస్ సర్కారు కరీంనగర్‌లో రూ.50కోట్లతో తిరుమల తిరుపతి దేవస్థానానికి పునాదులు వేసిందని, కొండగట్టు ఆలయానికి 334 ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరించిందన్నారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు, పదేండ్లు అధికారంలో ఉండి కేంద్రం నుంచి తెలంగాణకు రూపాయి ఇవ్వని బీజేపీ తగిన గుణపాఠం చెప్పి ఈ ఎన్నికల్లో తనను భారీమెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయనవెంట కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సహా బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

వాణినికేతన్ విజయకేతనం



నవతెలంగాణ - కరీంనగర్

పదవ తరగతి ఫలితాల్లో స్థానిక మంకమ్మతోటలోని వాణినికేతన్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జీపీఏ గ్రేడ్‌ను సాధించిడంతో పాటు వంద శాతం ఉత్తీర్ణతతో గగనతలంలో విజయపతకాన్ని ఎగరవేశారని పాఠశాల డైరెక్టర్ పి.రేణుక తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 52శాతం విద్యార్థులు 9 జీపీఏ అఖండ విజయం సాధించి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నిలిచారన్నారు. డి.శశాంక్, ఎం.భువనవిజయ్, కే.కశ్యపవర్ధ, ఎస్.సాయిలాస్య 10జీపీలు సాధించారని తెలిపారు. విలువలతో కూడిని విద్యకే ధ్యేయంగా ఉంటూ సమాజాభివృద్ధికి తోడ్పడే విధంగా అప్రతమితంగా ముందుకు దూసుకెళ్తూ విద్యార్థులను తీర్చిదిద్దడం వాణినికేతన్ ప్రత్యేకత అన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

పదో తరగతి ఫలితాలలో సిద్ధార్థ ప్రభంజనం

32 మంది విద్యార్థులకు 10జీపీఏ

విద్యాసంస్థల చైర్మన్ శ్రీపాల్‌రెడ్డి



నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ మంకమ్మతోట, భగత్‌నగర్ సిద్ధార్థ విద్యా సంస్థల విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో విజయభేరి మోగించారు. 32 మంది విద్యార్థులు 10 జీపీఏ, 21 మంది విద్యార్థులు 9.8 జీపీఏ సాధించగా, 176 మంది విద్యార్థులు 9 జీపీఏ అంతకన్నా ఎక్కువ పాయింట్లు సాధించి పాఠశాల కీర్తిని నలుదిశల చాటారు. ఇందులో భగత్‌నగర్ నుండి 101 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 19 మంది విద్యార్థులు 10 జీపీఏ, ఆరుగురు విద్యార్థులు 9.8 జీపీఏలు సాధించగా 67 మంది విద్యార్థులు 9 జీపీఏ అంతకన్నా ఎక్కువ పాయింట్లు సాధించారు. అదే విధంగా మంకమ్మతోట క్యాంపస్ నుండి 206 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 13 మంది విద్యార్థులు 10 జీపీఏ, 15 మంది విద్యార్థులు 9.8 జీపీఏలు సాధించగా, 109 మంది విద్యార్థులు 9 జీపీఏ అంతకన్నా ఎక్కువ పాయింట్లు సాధించి విజయకేతనం ఎగురవేసారు. ఈ విద్యాసంవత్సరం మొత్తం 307 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, 99శాతం ఉత్తీర్ణతతో విజయ ప్రభంజనం సృష్టించారు. ఈ ఫలితాల పట్ల పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్రెడ్డి హర్షం వ్యక్తపరుస్తూ, ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికి పేరు, పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విజయదుందుబి



నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ జ్యోతినగర్‌లోని సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు మంగళవారం ప్రకటించిన 10వ తరగతి ఫలితాలలో 100శాతం ఉత్తీర్ణులైనట్లు పాఠశాల చైర్మెన్ సీహెచ్.శ్రీనివాసరావు తెలిపారు. గర్రెపల్లి సాత్విక రాణి 10 జీపీఏ, చింతపల్లి శ్రాగ్వి 9.8 జీపీఏ, పల్లెర్ల రోహిత్ 9.7 జీపీఏ, సజ్జన శ్రేయాస్ 9.7జీపీఏ, సీహెచ్.దీయ 9.5జీపీఏ, జీ.అఖిల 9.5జీపీఏ, 9.0. జీపీఏపైన 21మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఉత్తర్ణత సాధించిన విదార్థులను పాఠశాల చైర్మన్ సిహెచ్.శ్రీనివాస్‌రావు, డైరెక్టర్ సిహెచ్.నీలిమ, ఉపాధ్యాయులు పుష్పగుచ్చాలతో అభినందించారు.

పదోతరగతి ఫలితాల్లో రత్నం ప్రభంజనం



నవతెలంగాణ - కరీంనగర్

పదవ తరగతి ఫలితాల్లో స్థానిక విద్యానగర్‌లోని రత్నం పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జీపీఏ గ్రేడ్‌లను సాధించి ప్రభంజనం సృష్టించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కే.రమేష్, ప్రిన్సిపాల్ కే.ప్రవీణ్ తెలిపారు. మంగళవారం పాఠవాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ 11 మంది విద్యార్థులు 10జీపీఏ, 17 మంది విద్యార్థులు 9.8జీపీఏ, 13 మంది విద్యార్థులు 9.7జీపీఏ ఆపైన ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. పాఠశాల వ్యవస్థాపకులు కే.రత్నయ్య, పాఠశాల కరస్పాండెంట్ కే.రమేష్, ప్రిన్సిపాల్ కే.ప్రవీణ్ ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ఈ అద్భుత ఫలితాల సాధనలో తోడ్పడిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం 10జీపీఏ సాధించడం తమ పాఠశాలలో ఒక ఆనవాయితీగా మారిందని పేర్కొన్నారు.

లారెల్ విద్యార్థుల విజయదుందుబి

నవతెలంగాణ - కరీంనగర్



పదోతరగతి ఫలితాల్లో సప్తగిరికాలనీలోని లారెల్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జీపీఏ సాధించి విజయకేతనం ఎగరవేశారని పాఠశాల కరస్పాండెంట్ బి.వెంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ బి.మంజులరావు తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 10 విద్యార్థులు 10జీపీఏ, 10 మంది విద్యార్థులు 9.8జీపీఏ సాధించినట్లు తెలిపారు. 41 మంది విద్యార్థులు 9 జీపీఏకు పైగా సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ఈ అద్భుత ఫలితాల సాధనలో తోడ్పడిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

కాకతీయ విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ - కరీంనగర్



నగరంలో కట్టరాంపూర్‌లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాల విద్యార్థులు ఎస్ఎస్సీ ఫలితాలలో వరుసగా 10జీపీఏ సాధించి విజయకేతనం ఎగురవేశారు. మంగళవారం విడుదలైన ఎస్ఎస్సీ - 2024 ఫలితాలలో ఇద్దరు విద్యార్థులు ఔషా శ్రీనివాసన్, కె.శశాంక్ 10జీపీఏతో, ముగ్గురు విద్యార్థులు హేమంత్, ఏ.శివాని, నందిని 9.8 జీపీఏతో మొత్తంగా 13 మంది విద్యార్థులు 9.0 జీపీఏ సాధించారని పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ తెలిపారు. పాఠశాల నుండి పబ్లిక్ పరీక్షలకు హాజరైన విద్యార్థులు అందరూ ఉత్తీర్ణతతో 100శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఉత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులను అభినందించారు. సహకరించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ దశరథం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌ని ఓడించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి


బహిరంగ సభలో ప్రసంగిస్తున్న మిల్కూరి వాసుదేవరెడ్డి

నవతెలంగాణ - జమ్మికుంట

కరీంనగర్ ఎంపీ స్థానం బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌ని ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో కాంగ్రెస్ నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఐదు సంవత్సరాల నుండి ఇక్కడ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. మతాల పేరుతో రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి సీపీఐ(ఎం) మద్దతు ఇస్తున్నదని. కరీంనగర్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్‌రావుకు ఓటు వేసి మంచి మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

రాష్ట్రస్థాయిలో 135 అత్యధిక 10జీపీఏలతో అల్ఫోర్స్ ప్రభంజనం

- అత్యుత్తమ బోధనతోనే అగ్రశేణి ఫలితాలు

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి



విద్యార్థులను అభినందిస్తున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్

అత్యుత్తమ భోధన ద్వారా అగ్రశేణిలో ఫలితాలను సాధించవచ్చుని, ఉజ్వల భవిష్యత్తుకు పునాది అని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రెనిటాట్స్ ప్రాంగణంలో 10వ తరగతి ఫలితాలలో అల్ఫోర్స్ గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్‌కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ 10 జిపిఏలు సాధించడం పట్ల ఏర్పాటు చేసిన విజయోత్సవ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. అల్ఫోర్స్ గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్‌కు చెందిన అత్యధిక 135 మంది విద్యార్థులు 10జిపిఏ సాధించడం చాలా గొప్ప విషయమని తెలుపుతూ జిల్లాలో అగ్రగామిగా కొనసాగటం చాలా స్పూర్తిదాయకమన్నారు. అత్యుత్తమ ఫలితాలకు అల్ఫోర్స్ నిర్వచనమని చెప్పారు. 139 మంది విద్యార్థులు 9.8 జిపిఏ సాధించారని, 113 మంది విద్యార్థులు 9.7 జిపిఏ సాధించారని తెలిపారు. 1140 మంది విద్యార్థులకు 747 మంది విద్యార్థులు 9జిపిఏ ఆపై మార్కులు సాధించడం విశేషం అన్నారు. ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఐఐటి-జెఈఈ (మెయిన్) ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రస్థాయి ఉత్తమ మార్కులను వివిధ విభాగాల్లో ప్రశంసనీయ ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారని చెప్పారు. అత్యధిక స్థాయిలో 10 జిపిఏలు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తు విజేతలందరికి పుష్పగుచ్చాలను అందజేసి, అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని అకాక్షించారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ ప్రోత్సాహాన్ని అందిస్తున్న తల్లిదండ్రులకు, విజయపరంపరను కొనసాగించడానికి ఆహోర్నిశలు కృషిచేస్తున్న ఉపాధ్యాయులకు సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారమిత విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ



నవతెలంగాణ - కరీంనగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదోతరగతి వార్షిక ఫలితాల్లో పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. పారమిత స్టేట్ సిలబస్ కేవలం పారమిత ఉన్నత పాఠశాలలోనే ఉన్నది. ఈ ఫలితాలు కేవలం పారమితకు సంబంధించిన ఒకే పాఠశాలది. మొత్తం 210 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 24 మంది విద్యార్థులు 10 జీపిఏ, 20 మంది విద్యార్థులు 9.8 జీపిఏలు సాధించారు. 210 మంది విద్యార్థులల్లో 37 శాతం విద్యార్థులు 9.5 జీపిఏ, 61 శాతం విద్యార్థులు 9 ఆపై జీపిఏ, 85 శాతం విద్యార్థులు 8 జీ.పి.ఏలు సాధించారు. ఆంగ్ల భాషలో 9 ఆపైన జీపిఏలు 88 శాతం మంది విద్యార్థులు సాధించి ఆశ్చర్యకరమైన అత్యుత్తమ ఫలితాలను సాధించారు. పారమిత విద్యాసంస్థలలో నైపుణ్యాలకు పెద్దపీట వేసి ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని తట్టుకునే విధంగా విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతామని చైర్మన్ తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనుకర్‌రావు, రశ్మిత ప్రసాద్, రాకేష్, ప్రాచీ, వినోదరావ్, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, ఉపాధ్యాయలు అభినందించారు. పాఠశాలకు ఉత్తమ సహకారాన్నందిచిన తల్లిదండ్రులకు చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
జగిత్యాల
బుధవారం | మే 1, 2024 | www.navatelangana.com

పది ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం


విద్యార్థులను అభినందిస్తున్న కరెస్పాండెంట్, డైరెక్టర్, ప్రన్సిపాల్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

పదో తరగతి ఫలితాల్లో జిల్లాలోని ప్రముఖ విద్యా సంస్థ అయిన శ్రీ చైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పది ఫలితాల్లో ఐదుగురు విద్యార్థులు 10/10 జీపీఏ, 9.8 జీపీఏ పైన 11 మంది విద్యార్థులు, 9.0 జీపీఏపైన 44 మంది విద్యార్థులు సాధించారు ఈ సందర్భంగా కరెస్పాండెంట్ గంగారెడ్డి, డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపల్ గంగాధర్, వైస్ ప్రిన్సిపల్ శ్రీదేవి, గైడ్ నరసయ్యలు అభినందించారు.


పీసీఆర్ ఎస్‌ఐ రమేష్‌ను సన్మానిస్తున్న అదనపు ఎస్పీ

విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం

- అదనపు ఎస్పీ వినోద్ కుమార్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

విధి నిర్వహణలో అందరి మన్ననలు పొంది ఉద్యోగ విరమణ పొందిన పీసీఆర్ ఎస్‌ఐ రమేష్‌నుశాలువా, పులమాలలతో అదనపు ఎస్పీ వినోద్‌కుమార్ ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. మంగళవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాల యంలో జరిగిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొని అదనపు ఎస్పీ మాట్లాడారు. ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణ మన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. సుమారు 41 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఎస్.ఐ రమేష్ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ జానీమియ, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ రఫీక్ ఖన్, ఆర్ఎస్‌ఐలు కృష్ణ, వినోద్‌రెడ్డి, పీసీఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో చల్మెడ ప్రచారం


మాట్లాడుతున్న చల్మెడ లక్ష్మీనరసింహస్వామి

నవతెలంగాణ-మేడిపల్లి

మేడిపల్లి మండలంలోని కట్లకుంట, తొంబరావుపేట, గుండ్లపల్లి, పొరుమల్ల గ్రామాలలో మంగళవారం బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రచారం నిర్వహించారు. కట్లకుంట, తొంబరావుపేట గ్రామాల్లోని ఉపాధి హామీ కూలీలతో కాసేపు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరిట ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలంటే మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం పొరుమల్ల గ్రామంలోని రేణుకా మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు ప్రవీణ్, రత్నాకర్‌రావు, గంగారెడ్డి, తిరుపతి, ఎంపీటీసీ రాజేశ్వర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు భూమయ్య, నాయకులు అంగడి ఆనంద్, రావు శ్రీనివాసరావు, ఎంపీటీసీ పన్నాల లావణ్య రాజేశ్వర్ రెడ్డి, హైమద్, అంకం సాగర్, వైస్ ఎంపీపీ దొంతి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎల్లమ్మ పట్నాలకు హాజరైన నాయకులు


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి, ఎమ్మెల్సీ రమణ

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాలరూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో ఎల్లమ్మ పట్నాలు కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజీరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్, మాజీ మంత్రి రాజేశం గౌడ్, మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి హాజరై ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సభా ప్రాంగణాన్ని పరిశీలించిన జీవన్ రెడ్డి


ఏర్పాట్లు పరిశీలిస్తున్న జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ- కోరుట్ల

నేడు కోరుట్ల పట్టణంలో సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ సందర్భంగా ఏర్పాట్లును కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. సమావేశాన్ని ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ఉన్నారు.

అందరికీ 'ఆదర్శ'ంగా విద్యార్థులు

నవతెలంగాణ మేడిపల్లి



మేడిపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ (ఆదర్శ పాఠశాల) విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో 10 జీపీఏను కే. వైష్ణవి మండల మొదటి ర్యాంకుగా నిలిచారు. ద్వితీయంగా 9.8 జీపీఏ సిహెచ్ సంజన నిలిచారు. విద్యార్థుల 100శాతం ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపల్ రాజేందర్ హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థులను పలువురు అభినందించారు.

భూ కబ్జా చేసిన వారే పార్టీని వీడారు

- ఐదు సార్లు ఓడిపోయిన నేనే ఎమ్మెల్యే అన్నట్లు జువ్వాడి తిరుగుతున్నాడు.
- ఎన్నికల ప్రచార మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం


మాట్లాడుతున్న విద్యాసాగర్ రావు

భూములు కబ్జాలు చేసి వాటిని కాపాడుకోవడానికి ఇల్లీగల్ పనులు చేసిన వారే ఇప్పుడు పార్టీలు మారుతున్నారని అవి ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మకపేట, డబ్బా, ఎర్రాపూర్, గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకరు కబ్జా చేసిన భూములు కాపాడుకోవడానికి మరొకరు, అవిశ్వాస తీర్మానం పెట్టి డబ్బులు తీసుకోవడానికి ప్రయత్నాలు చేసి పార్టీ మారారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఎన్నోసార్లు పోటీ చేసి ఓడిపోయి ఇప్పుడు నేనే ఎమ్మెల్యేను అనే రీతిలో జువ్వాడి వర్గీలు ఉన్నారని విమర్శించారు. ప్రభుత్వం మారినంత మాత్రాన ఏదో జరిగిపోతుంది అనే ఉద్దేశంతో పార్టీలు మారుతున్నారని అన్నారు. పార్టీలు మారిన వారంతా ఆకాశవాదులని ఇప్పుడున్న వారే పార్టీ జెండా మోసే నాయకులని అన్నారు. రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడు శిష్యుడని ఇప్పుడేమో సోనియా అమ్మ అంటూ పబ్బం గడుపుతున్నాడని విమర్శించారు. తాము అధికారంలో ఉన్నప్పుడే డబ్బా గ్రామానికి రెండు టేన్ హెచ్‌పి మోటర్లు ఇచ్చినట్లు తెలిపారు. పదేండ్లల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని పిలుపు నిచ్చారు. తనకు రాజకీయ భవిష్యత్తును ఇచ్చింది ఇబ్రహీంపట్నం మండలమేనని గుర్తు చేశారు. తన కొడుకుని కూడా ఆశీర్వదించి ఎమ్మెల్యేగా చేశారని, మీ వెంటే నేను ఉంటానని మీ అవసరాలను తీర్చడానికి ఎల్లవేళలా పని చేస్తానని విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చిన్నారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎలాల దశరథ్ రెడ్డి, నాయకులు నేమూరి సత్యనారాయణ, తోకల డేవిడ్, సుంకరి రాజేష్, కోటి అరుణ్, ఎలుక అశోక్ గౌడ్, కోటి రాజారెడ్డి, పాల్గొన్నారు.

నర్సరీలలో మొక్కలను అందుబాటులో ఉంచాలి

జగిత్యాల అదనపు కలెక్టర్ దివాకర

నవతెలంగాణ-జగిత్యాలటౌన్


పరిశీలించిన పరిశీలిస్తున్న అదనపుల కలెక్టర్

నర్సరీలలోని మొక్కలను వచ్చే హరితహారం కార్యక్రమం లోగా నాటేందుకు సిద్ధం ఉంచాలని, నిరంతర పారిశుధ్య కార్యక్రమం కొనసాగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం మెట్‌పల్లి మండలంలోని పలు గ్రామాలలో నర్సరీలు, అమ్మఆదర్శ పాఠశాలల పనులు, తదితర కార్యక్రమాలను ఆయన పరిశీ లించారు. పెద్దాపూర్ తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించారు. నిర్మాణంలో ఉన్న స్కూల్ భవనాల పనులను త్వరగా పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నాటికి విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా చింతల్‌పేట, చెవుల మద్ది, వెల్లుల గ్రామపంచాయతీలో నర్సరీలను, రోడ్లను, డ్రైనేజీలను పరిశీలించారు. ప్రతి నర్సరీలో 100 శాతం మొక్కలు బతికించే విధంగా ప్రతిరోజు మొక్కలకు నిరంతరం వాటరింగ్ చేయాలన్నారు. అదే విధంగా గత రెండు వారాలుగా జరుగుతున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలోని అన్ని రోడ్లను డ్రైనేజీలను నిరంతరం శుభ్రపరచాలన్నారు. చలివేంద్రాలలో పరిశుభ్రమైన నీటిని పోయించాలని, పశువుల తొట్లలో పరిశుభ్రమైన నీటిని ఉంచాలని తెలిపారు. హీట్ వేవ్స్ దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వారి వెంట డీపీవో దేవరాజ్, ఎంపీవో మహేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నారాయణ, రవి, ఫీల్డ్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

- నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సాధారణ పరిశీలకురాలు అలిస్ వాజ్ ఆర్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్


పరిశీలిస్తున్న సాధారణ పరిశీలకురాలు అలిస్ వాజ్ ఆర్

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పకడ్బందీగా చేప ట్టాలని నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సాధారణ పరిశీలకురాలు అలిస్ వాజ్ అర్ అన్నారు. మంగళవారం కోరుట్ల, జగిత్యాల శాసనసభ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలు, రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యుషన్ కేంద్రాలను ఆమె పరిశీలించి మాట్లాడారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. కోరుట్ల నియోజకవర్గం పరిధిలోని ఎస్ఎఫ్ఎస్. హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఈ.వి.ఎం. స్ట్రాంగ్ రూమ్‌లను రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యుషన్ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 5 పోలింగ్ కేంద్రాలను, పైడి మడుగు గ్రామీణ ప్రాంతంలోని పోలింగ్ కేంద్రాలను, కోరుట్ల పట్టణంలోని గౌతమ్ హై స్కూల్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోని పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో ఆనంద్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం జగిత్యాల గ్రామీణ మండలం చలిగల్ ప్రభుత్వ ప్రైమరీ స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్‌లలోని పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో పి. మధుసూధన్‌తో కలిసి పరిశీలించారు. జగిత్యాల పట్టణంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యుషన్ కేంద్రాన్ని, కమిషనింగ్ హాల్‌ను పరిశీలకురాలు పరిశీలించారు. ఈ కార్య క్రమాలలో ఆమె వెంట సంబంధిత ఆర్డీవోలు ఆనంద్ కుమార్, మధుసూదన్, తహసీల్దార్లు కిషన్, రాం మోహన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గ్రూప్ 1 పకడ్బందీగా నిర్వహించాలి


వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అధికారులు

నవతెలంగాణ జగిత్యాలటౌన్

గ్రూప్1 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్ష కేంద్రాలలో సదుపాయాల కల్పన వివరాలు సమర్పించాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి నికోలస్ అన్నారు. మంగళవారం జిల్లాల నోడల్ అధికారులు, పోలీస్ నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ 9న జరుగనున్న గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు పరీక్ష కేంద్రాలను ఇప్పటికే గుర్తించామని, ఆయా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, సీటింగ్, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, సీసీ కెమెరాలు తదితర ఏర్పాట్లపై చెక్ లిస్ట్ ప్రకారం ఆర్డీఓలు పరిశీలించి నివేదికలు పంపించాలని తెలిపారు. పరీక్ష సమయంలో అభ్యర్థులను విస్తృత తనిఖీ చేయడం, ఎలాంటి వస్తువులు అనుమతించడం జరగదని వివరంగా తెలియజేశారు. కమీషన్ ఆదేశాల మేరకు పరీక్షను సజావుగా నిర్వహించాలని తెలిపారు. బందోబస్తు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని తెలిపారు. వీడియో సమావేశం అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లాలో 31 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందులో జగిత్యాలలో 26, కోరుట్లలో 4, జేఎన్టీయూలో ఒకటి ఏర్పాటుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. ఆయా కేంద్రాలను ఆర్డీఓలు పరిశీలించి నివేదికలను రేపటిలోగా చెక్ లిస్ట్ ప్రకారం సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు పి.మధుసూదన్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వంబర్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో సేవలు మరువలేనివి

నవతెలంగాణ-సారంగాపూర్


ఎంపీడీవోను సన్మానిస్తున్న కార్యాలయ సిబ్బంది

మండల పరిషత్ అభివృద్ధి ధికారి వాసాల వెంకటేశం సేవలు మరువలేనివని పలువురు పేర్కొన్నారు. మంగళవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పదవి విరమణ పొందిన ఎంపీడీవో వెంకటేశం దంపతులను కార్యాలయ సిబ్బంది పూల మాలలు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. పదవి విరమణ పొందిన వెంకటేశం తన శేష జీవితం ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో హాయిగా సాగాలని ఆకాంక్షించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పది ఫలితాల్లో ఇబ్రహీంపట్నం విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

మంగళవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో ఇబ్రహీంపట్నం మండలం టాపర్‌గా గోధుర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని శృతి నిలిచింది. మోడల్ స్కూల్ విద్యార్థులు జీ. ప్రణయ్ 9.5, కే. శ్యాం కుమార్ 9.5, జీ. హరిణి 9.5, నివేద, 9.5, నచ్చికెత్9.3 ,ఆర్ భాను శ్రీ 9.3, బి హంసిని 9.2, డి ధరణి 9.2, అభిషేక్ 9.2, ఇంకా చాలామంది విద్యార్థులు ప్రత్యేక మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ దాసరి నవీన్ పేర్కొన్నారు.

ఎమ్మెల్యే సంజయ్ ప్రత్యేక పూజలు


అనంతరం కార్యకర్తలతో సంజయ్

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ శ్రీ వెంకటేశ్వరస్వామి లక్ష్మి కళ్యాణ మహోత్సవంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, దొంతుల తుకారం, దోమకొండ రాజన్న, మామిడి సురేష్ రెడ్డి, తోకల శేఖర్, గౌండ్ల అంజన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కంట్రోల్ రూం, 1950 ఫిర్యాదుల పరిశీలన


పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలన అధికారిణి

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, ఎన్నికల కంట్రోల్ రూం, 1950 ఫిర్యాదుల విభాగాలను జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాతో కలిసి నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సాధారణ పరిశీలకురాలు అలిస్ వాజ్ ఆర్‌లు పరిశీలించారు. వారి వెంట అదనపు కలెక్టర్ పి.రాంబాబు, ఆర్డీఓ జగిత్యాల పి.మధుసూదన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంతరావు, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్. భీమ్‌కుమార్, ఎన్ని కల విభాగం పర్యవేక్షకులు హకీమ్ పాల్గొన్నారు.

పది ఫలితాల్లో 'నలంద' ప్రభంజనం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

పదో తరగతి ఫలితాలలో నలంద హైస్కూల్ వాణి నగర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ముగ్గురికి 10 జీపీఏ, 9 జీపీఏకి పైగా 14 గురికి, 8జీపీఏకి పైగా 32 గురికి, 7 జీపీఏకి పైగా 52 గురికి రాగా, 52 మంది విద్యార్థులు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

వ్యవసాయ అధికారి దీపిక


వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులు అధికారులు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి దీపిక కోరారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని భవనంలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు శాస్త్రవేత్తలు పలు సూచనలు చేశారు. పచ్చి రొట్ట ఎరువులసాగు వేసవిలో కూరగాయల సాగు. నేల సాగు పరీక్ష పద్ధతులపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. మట్టి పరీక్ష నమూనాల సేకరణ పద్ధతి, సమస్యాత్మక నేలల పునరుద్ధరణ, నివారణ చర్యల పైన వేసవిలో కూరగాయల సాగు విధానంపై అవలంబించవలసిన పద్ధతులపై శాస్త్రవేత్తల ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ అనిత. డాక్టర్ సుకృత్‌కుమార్, వ్యవసాయ అధికారి దీపిక, వ్యవ సాయ విస్తీర్ణ అధికారులు శ్యామ్ కుమార్, నరేష్, రవళిక రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం


ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-కథలాపూర్

మండలంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారంటీలపై ప్రజలకు వివరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-కథలాపూర్



కథలాపూర్ మండలంలోని భూషణరావుపేట గ్రామంలో డీసీఎ వ్యాన్, బైక్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. హిమాయత్‌నగర్‌పల్లెకు చెందిన అరవింద్ బైక్‌పై జగిత్యాలకు వెళుతుండగా, జగ్గయ్య సాగర్ నుంచి చింతకుంట వెళ్తున్న డీసీఎం ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. ఈఘటనలో అరవి ంద్‌కు తీవ్ర గాయలయ్యాయి.

'పది'లో 100శాతం ఉత్తీర్ణతతో విజ్ఞాన్ ప్రభంజనం

నాలుగు 10 జీపీఏ సాధించిన విద్యార్థులు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడయం పాఠశాల విద్యార్థులు ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 4గురు విద్యార్థులు 10 జీపీఏ సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ లతీఫ్ మాట్లాడుతూ 45 మంది విద్యార్థులు పాఠశాల నుండి పరీక్షలు రాయడం జరిగిందన్నారు. మండలంలోని 4గురు విద్యార్థులు చింత రిశ్వంత్, కామీడి సాహితి, కానమేని రేష్మిత, షేక్ ఆలీయా షహరీన్‌లు 10 జీపీఏ సాధించారన్నారు. 9.8 ఐదుగురు, 9.7 ఆరుగురు, 9.5 తొమ్మిది మంది, 9.2 ఇద్దరికి, 9.0 నలుగురికి రావడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం మా పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణతలు సాధిస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో, మంచి నాణ్యమైన విద్యను అభ్యసించడం జరుగుతుందన్నారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు కరస్పాండెంట్ లతీఫ్, ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్, డైరెక్టర్లు నాయిమా, ఆషఉలు అభినందించారు.



CHINTHA RISHWANTH. HT.No.2414102515. 10GPA



KAMIDI SAHITHI. H.No. 2414102439. 10GPA



SHAIK ALIYA SHIREEN. H.N 2414102507.10GPA



KANAMENI RESHMITHA. H.No. 2414102573. 10GPA

కామ్రేడ్ సామల మల్లేశం మృతి తీరనిలోటు

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : సీపీఐ సీనియర్ నాయకుడు సామల మల్లేశం మృతి కార్మికలోకానికి, పార్టీకి తీరని లోటని జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో సీపీఐ సీనియర్ నాయకుడు సామల మల్లేశం మృతిచెందాడు. ఆయన కుటుంబ సభ్యులను మంగళవారం చాడ వెంకట్‌రెడ్డి పరామర్శించారు. సామల మల్లేశం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయిని చెరువులో వేలాది మంది ప్రజలను సమీకరించి ఇండ్ల స్థలాల కోసం నిరంతరం పోరాటం కొనసాగించి స్థలాలు ఇప్పించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. మూడు దశాబ్దాలుగా కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసి జైలు జీవితం కూడా అనుభవించారన్నారు. అలాంటి గొప్ప నాయకుడు కోల్పోవడం కార్మిక వర్గానికి తీరని లోటని అన్నారు. ఆయనతో పాటు సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, జిల్లా కార్యవర్గ సభ్యులు పంతం రవి, కడారి రాములు, అజ్జ వేణు, మీసం లక్ష్మణ్, సోమ నాగరాజు, నల్ల చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

'పది'లో జిల్లాకు మూడో స్థానం

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్

పదో తరగతి పరీక్షల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాకు మూడోస్థానంలో నిలిచింది. జిల్లాలో బాలురు 3079, బాలికలు 3391 ఉండగా మొత్తం 6470 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ తెలిపారు. బాలురు 97.43శాతం, బాలికలు 99.03శాతం మొత్తం 98.27శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం రాష్ట్ర సగటున ఉత్తీర్ణత 91.31 శాతం ఉందని, రాజన్న సిరిసిల్ల జిల్లా 98.27శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో మూడవ స్థానం సాధించింది అన్నారు. గత సంవత్సరం 94.37శాతం ఉత్తీర్ణతతో ఆరవ స్థానం సాధించిన జిల్లా ఈ సంవత్సరం మూడవ స్థానం పొందడం సంతోషకరంగా ఉందని ఆయన తెలిపారు.

జిల్లాలోనే మోడల్ స్కూల్ విద్యార్థులు ఫస్ట్

నవతెలంగాణ - ముస్తాబాద్



మండలంలోని నామాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థులు పదో తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించి జిల్లాలోని మొదటి ర్యాంకుగా నిలిచారు. మొత్తం 99 విద్యార్థులు పరీక్ష రాయగా, 99 మంది విద్యార్థులు ఉతీర్ణు య్యారు. ఉత్తీర్ణత శాతం 100 . ఉత్తీర్ణులైన వారిలో మోతే శివమణి (ముస్తాబాద్) కారెడ్ల వేరోనిక (చికోడ్)ఆదే లహరిక (గూడెం) విద్యార్థులు పదికి పది జీపీఏ సాధించగా ,9.8 జిపిఏ ఇద్దరు విద్యార్థులు ,9.7 నలుగురు విద్యార్థులు ,9.5 జీపీఏ ను 9 మంది విద్యార్థులు మొత్తంగా 9 మరియు అంతకంటే ఎక్కువ జీపీఎ సాధించినటువంటి విద్యార్థులు 38 మంది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు. అదేవిధంగా ఆవునూరు ప్రభుత్వ పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించి జిల్లాలోని అత్యుత్తమ ఫలితాలను సాధించింది.

మృతికి కారణమైన వ్యక్తికి ఐదేండ్ల జైలు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బొమ్మెర అంజయ్య మృతికి కారణమైన రంగు నాగరాజురకు సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత 5ఏండ్ల జైలు శిక్షతో పాటు రూ.2వేల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెల్లడించినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గొల్లపల్లి గ్రామానికి చెందిన బొమ్మెర అంజయ్య ఇంటి వద్ద అదే గ్రామానికి చెందిన రంగు నాగరాజు జులై 27, 2020 రోజున పెంపుడు కుక్క, అంజయ్య ఇంటి ముందట మూత్ర విసర్జన చేయడంతో బొమ్మెర అంజయ్య అభ్యంతరం వ్యక్తం చేయగా ఇరువురి మధ్య గొడవ జరిగింది. ఆగ్రహించిన నాగరాజు అంజయ్యపై దాడి చేయగా స్పృహ కోల్పోయాడు. అప్పటికే గుండె జబ్బుతో బాధపడుతున్న అంజయ్యని ఆసుపత్రికి తరలిస్తుండగా దారిలో మృతిచెందాడు. దీంతో అంజయ్య కుమారుడు భీంచంద్ ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ వెంకటకృష్ణ కేసు నమోదు చేసి, అప్పటి సిఐ బన్సిలాల్ కోర్టులో చార్జిషీట్ దాఖాలు చేశారు. ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సింగరావు వాదించగా అప్పటి, ప్రస్తుతం సిఎంఎస్‌లు శ్రీకాంత్, రవీంద్రనాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్స్ శ్రీనివాస్, సిఎంఎస్ కానిస్టేబుల్ నరేందర్‌లు కోర్టులో 13 మంది సాక్షులను ప్రవేశపెట్టారు. పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో రంగు నాగరాజుకు ఐదేండ్ల జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధించినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

క్రీడాకారులకు టీ-షర్ట్స్ పంపిణీ



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఎస్పి మ్యాస్ట్రో స్థాపించిన ఇంటర్నేషనల్ ఓమౌజయ యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ లక్ష్యాలలో భాగంగా యువత శారీరక, మానసిక ధృఢత్వంతో జీవించాలనే ఉద్దేశంతో ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల ఓమోజయ ఆధ్వర్యంలో మంగళవారం టీ షర్ట్లు, బ్యాట్‌లను జ్ఞాపికలు అందించారు. నిరంతరం యువతను క్రీడలలో ప్రోత్సహించడంలో ఐఏయూవైఎస్ఏ ఎల్లప్పుడు ముందు ఉంటుందని ఐఏయూవైఎస్ఏ అధ్యక్షులు తిరుమల రిషి అన్నారు. వెంకటాపూర్ గ్రామ యువత నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా మంగళవారం ఫైనల్ మ్యాచ్‌లో విజేతలకు, రెండవ స్థానంలో నిలిచిన రెండు జట్టు సభ్యులకు టీ షర్ట్స్ జ్ఞాపికలు, బ్యాట్‌లను ప్రోత్సాహకంగా ఇచ్చినట్టు తెలిపారు. ది సెలబ్రేటింగ్ పాత్ ఆఫ్ ఎన్లైటన్మెంట్ సంస్థ ప్రతినిధులు శ్రీపరమా బ్రహ్మప్రజ్ఞ, శ్రీపరమే త్రిగునాత్మక సిద్ధి కలిసి ఐఏయూవైఎస్ఏ అధ్యక్షులు తిరుమల రిషి, వర్కింగ్ ప్రెసిడెంట్ పురుషోత్తం చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఐఏయూవైఎస్ఏ కోర్ టీం సభ్యులు హుస్సేన్ బాషా, వంశీ, టోర్నమెంట్ నిర్వాహకులు రాజేందర్, క్రికెట్ క్రీడాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

పదిలో విద్యా కుసుమాలు

- గురుకుల విద్యార్థుల ప్రభంజనం..
- 11మంది విద్యార్థులకు 10 జీపీఏ

నవతెలంగాణ - తంగళ్ళపల్లి

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తంగళ్లపల్లి మండల విద్యార్థులు విద్య కుసుమాలుగా అవతరించారు. మంగళవారం ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో గురుకుల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మండలంలోని నేరెళ్ల తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ లోని పదో తరగతి విద్యార్థులు ఆరుగురు 10 జిపిఎ సాధించగా.. తెలంగాణ మైనారిటీ స్కూల్ విద్యార్థులు ముగ్గురు 10 జిపిఏ సాధించారు. అలాగే టి ఎస్ మోడల్ స్కూల్ మండేపల్లి విద్యార్థులు ఇద్దరు 10 జిపిఏ సాధించడంతో మండల వ్యాప్తంగా మొత్తం 11మంది విద్యార్థులు 10 జిపిఏ సాధించి ప్రభంజనం సష్టించారు. మండల వ్యాప్తంగా 8 పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత సాధించారు.ఇ. హర్షిణి,ఎం. హవిలా, పి.జాగృతి, కె.జీవన, ఎన్.నేహా,డి. ప్రవని, ఎం.సంతోష్, ఇ.హర్షిత్, కె.నమిత, జి.అక్షయ, జి.రాజేశ్వరిని విద్యార్థులు 10జీపీఏ సాధించారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థిని విద్యార్థులను విద్యాశాఖ అధికారులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. అలాగే వీరితోపాటు సిరిసిల్ల పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ గ్రామానికి చెందిన విద్యార్థినీ మోర స్పందన 10 జీపీఏ సాధించారు. విద్యార్థినినీ పలువురు అభినందించారు.

3న రాష్ట్ర ముఖ్యమంత్రి సిరిసిల్లకు రాక

నవతెలంగాణ - సిరిసిల్ల : ఈ నెల 3న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల బహిరంగ సభలో పాల్గొంటారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం పేర్కొన్నారు. అలాగే బుధవారం మే డే సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్లలో వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 3న పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి పర్యటనపై కాంగ్రెస్ నేతలతో సమీక్ష సమావేశం ఉంటుందని తెలిపారు. సమీక్ష సమావేశంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు పాల్గొంటారని పేర్కొన్నారు.

రెయిన్‌బో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన పదోతరగతి ఫలితాలలో రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. హాజరైన 16 మంది విద్యార్థులలో నలుగురు విద్యార్థులు 10 జీపీఏ, ఇద్దరు 9.8, ఇద్దరు విద్యార్థులు 9.7, మరో ఆరుగురు విద్యార్థులు 9.0 జిపిఏ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ నాగుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉన్నారు.

పదోతరగతిలో చొప్పదండి 94.34 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ - చొప్పదండి : మంగళవారం వెలువడిన పదోతరగతి పరీక్ష ఫలితాలలో చొప్పదండి మండలం 94.34శాతం ఉత్తీర్ణత సాధించినట్టు మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ తెలిపారు. 495 మందికి పరీక్ష రాయగా 467 మంది పాస్ అయ్యారు. 28మంది ఫెయిల్ అయ్యారు. మండలంలో 10జీపీఏ ఐదుగురు, 9.8 ఐదుగురు సాధించారు. ప్రభుత్వం పాఠశాలల్లో జెడ్‌పీహెచ్ఎస్ కాట్నపల్లి, జెడ్‌పీహెచ్ఎస్ గుమ్లాపూర్, టీఎస్ మోడల్ స్కూల్ 100శాతం ఉత్తీర్ణత సాధించగా, ప్రయివేటు పాఠశాలలు శ్రీ కృష్ణవేణి, వీణాదారి హై స్కూల్, లిటిల్ హైలాండ్ పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లుగా తెలిపారు.

'పది' ఫలితాల్లో సత్తాచాటిన సరస్వతి

నవతెలంగాణ - రామడుగు : పదో తరగతి ఫలితాల్లో వెలిచాల సరస్వతి హైస్కూల్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణతతో మండలంలో సత్తాచాటినట్లు హెచ్ఎం ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. తమ స్కూల్కు చెందిన దుబ్బాక రాంచరణ్ 10, వీర అక్షిత, దైవాల మణిదీప్ 9.8 జీపీఏ సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. 29 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 9 జీపీఏ పైన 15 మంది, 8 జీపీఏ పైన 11 మంది, మరో ముగ్గురు 7 జీపీఏ పైన సాధించినట్లు ఆయన వివరించారు.

వందశాతం ఉత్తీర్ణతతో ఎలగందల్ మోడల్ స్కూల్

నవతెలంగాణ - కొత్తపల్లి : పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఎలగందల్ మోడల్ స్కూల్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. 99 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందరు ఉత్తీర్ణులయ్యారు. ఆరుగురు విద్యార్థులు బాకారపు అఖిల, కొండపల్లి సారధి, నర్సింగోజు దేవిశ్రీసత్య, పెందోట సృజనశ్రీ, పురుషోత్తం ఐశ్వర్య, తాటికొండ అశ్విత 10 జీపీఏ, ఐదుగురు విద్యార్థులు 9.8 జీపీఏ, ఎనిమిది మంది విద్యార్థులు 9.7 జీపీఏ, 13మంది విద్యార్థులు 9.5 జీపీఏ, ఏడుగురు విద్యార్థులు 9.3 జీపీఏ, 56 మంది విద్యార్థులు 9కి పైగా జీపీఏ సాధించారని ప్రిన్సిపాల్ వి.సరిత తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ వి.సరిత, డీఈఓ జనార్దన్‌రావు, ఎంఈఓ మధుసుధనాచారి, ఉపాధ్యాయులు అభినందించారు.

పదోతరగతి ఫలితాలలో సిఓఈ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - తిమ్మాపూర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదో తరగతి ఫలితాలలో కరీంనగర్ కార్పొరేషన్ పరిధి అలుగునూరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రం విద్యార్థులు 100శాతం ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జి. దేవేందర్ తెలిపారు. 142 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. అలాగే అత్యధికంగా 20 మంది విద్యార్థులు 10 జీపిఏ పొందినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ దేవేందర్ అభినందించారు.

రుద్రవరంలో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ - వేములవాడ : వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు హరికృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం పార్లమెంటు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు కష్టాలు పడుతున్నారని, 24 గంటలు కరెంటు రావట్లేదని, నీటి కరువు ఏర్పడిందని అన్నారు. ఢిల్లీలో తెలంగాణ గళం వినిపించాలంటే వినోద్ కుమార్‌తోనే సాధ్యమని గుర్తు చేశారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ - రుద్రంగి

రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ 3న రుద్రంగి లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు బహిరంగ సభకు వస్తున్నట్టు తెలిపారు. మహిళలు గ్రామ ప్రజలు రైతులు బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. జెడ్పీటీసీ గట్ల మీనయ్య, మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

పదోతరగతి ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్



తెలంగాణ పదవతరగతి పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదల కాగా సిరిసిల్ల పట్టణంలోని బర్డ్స్ అండ్ ఫ్లవర్స్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల చైర్మన్ రామయ్యశర్మ తెలిపారు. కరస్పాండెంట్ కళ్యాణి శర్మ మాట్లాడుతూ పి.అక్షయ, ఎ.విశ్వమ్ 10జీపీఏ, జి.కె.కృష్ణహసిజ 9.8, , వి.మేఘన 9.7, ఎన్.శ్రీలేఖ 9.7, ఫారియానాజ్ 9.5, యు.వెంకటేష్ 9.5, పి.అమూల్య 9.3, కె.దీక్షిత 9.3, బి.శ్రీవర్దన్ 9.2, డి.వశిష్ఠ 9.2, డి.రాహుల్ 9.0, బి.సిద్దుగణేష్ 8.8, పి.రేవంత్ఆర్య 8.7, కె.అభినవ్ పటేల్ 8.0జీపీఏ సాధించి, 100శాతంఉత్తీర్ణత సాధించారని తెలిపారు. పదోతరగతి పరీక్షల్లో అద్భుతంగా ఫలితాలు రావడంతో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు స్వీట్స్ పంచుకొని, పాఠశాల ముందు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేసి, విద్యార్థులను అభినందించారు.

శ్రీ చైతన్య హై స్కూల్..

పట్టణంలోని శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. జె.వరుణ్ తేజ్, సిహెచ్.హన్విత్ పటేల్, కె.సుజిత్ సాయి, ఎన్.దీప్తి, టి.లాన్య, ఏం.స్పందన, జి.వర్షిని, కే.కళ్యాణి, ఎస్.హిమానిందు 10 జీపీఏ సాధించారు. 9.8 జీపీఏ 16 మంది విద్యార్థులు, 9.7 జిపిఏ 8 మంది, 9.5 జిపిఏ 12 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

- జిల్లాలోని 13 కేజీబీవీలలో పదవ తరగతి పరీక్షలకు 464 మంది విద్యార్థులు హాజరుకాగా 462 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 99.56శాతం ఉత్తీర్ణత శాతంతో రాష్ట్రస్థాయి కేజీబీవీలలో మూడో స్థానంలో నిలిచారు. జిల్లాలోని 13 కేజీబీవీలలో 12 కేజీబీవీలు 100శాతం ఉత్తీర్ణత సాధించాయి.

కేజీబీవీ సిరిసిల్ల పాఠశాల విద్యార్థి వి.ఆవిష్క, వేములవాడ విద్యార్థిని బి.అక్షయ 10 జిపిఏ సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ అభినందించారు.

గ్రూప్ 1 పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు

వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి నికోలస్

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్



టిఎస్పిఎస్సి గ్రూప్ 1 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్ష కేంద్రాలలో సదుపాయాల కల్పన వివరాలు సమర్పించాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి నికోలస్ అన్నారు. మంగళవారం అన్ని జిల్లాల నోడల్ అధికారులు, పోలీస్ నోడల్ అధికారులతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 9న జరుగనున్న గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు పరీక్ష కేంద్రాలను ఇప్పటికే గుర్తించామన్నారు. ఆయా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, సీటింగ్, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, సిసి కెమెరాలు తదితర ఏర్పాట్లపై చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలించి నివేదికలు పంపించాలని తెలిపారు. పరీక్ష సమయంలో అభ్యర్థులను తనిఖీ చేయాలన్నారు. ఎలాంటి వస్తువులు అనుమతి ఉండదన్నారు. కమిషన్ ఆదేశాల మేరకు పరీక్షను సజావుగా నిర్వహించాలని తెలిపారు. కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటుచేయాలని తెలిపారు. వీడియో సమావేశం అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి మాట్లాడుతూ.. జిల్లాలో 20పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తామని వివరించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, ఆర్సీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సెలవులు ముగిసేలోగా మరమ్మతులు పూర్తవ్వాలి

- సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
- వట్టెంల, ఫాజుల్ నగర్లో పాఠశాలల పరిశీలన

నవతెలంగాణ - వేములవాడ రూరల్



వేసవి సెలవులు ముగిసేలోగా ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు, మరమ్మతు పనులు పూర్తి చేయాలని సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద వేములవాడ రూరల్ మండలంలోని వట్టెంల, ఫాజుల్ నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చేయనున్న మరమ్మతు పనుల ప్రణాళికను కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయా స్కూల్‌లలో తరగతి గదులు, మరుగుదొడ్లు, నీటి వసతి, విద్యుత్ సౌకర్యాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమ్మ ఆదర్శ పాఠశాల కింద తరగతి గదులు, మరుగుదొడ్లలో మరమ్మతు పనులు చేయించాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తాగునీటి వసతి కల్పించాలని ఆదేశించారు. తరగతి గదులలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు అవసరం మేరకు ఏర్పాటు చేయాలని వివరించారు. ఆయా పనులు త్వరగా మొదలు పెట్టి నాణ్యతా ప్రమాణాల ప్రకారం పూర్తి చేయించాలని ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. ఆయన వెంట జడ్పీ సీఈవో ఉమారాణి, డీఈఓ రమేష్ కుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇద్దరు కూలీల మధ్య గొడవ

ఒకరు మృతి..



నవతెలంగాణ - వేములవాడ : వేములవాడ - చెక్కపల్లి రహదారిలోని వేములవాడ రూరల్ ఎంపీపీ బండ మల్లేశం వ్యవసాయ మామిడి తోటలో కొన్ని రోజులుగా పనిచేస్తున్న ఇద్దరు వ్యక్తుల మధ్య గొడవ జరగగా అందులో ఒక వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన మంగళవారం చోటుచేసుకుంది. డీఎస్పీ నాగేంద్రచారి, పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి ఆనందం, రాజయ్య తాగిన మైకంలో ఇద్దరి మధ్య మాటలు పెరిగి గొడవకు దారితీసింది. కోపంతో ఆనందం జూలపల్లి మండలం తేలుకుంట గ్రామానికి చెందిన మర్రిపల్లి రాజయ్య (64)ను పదునైన ఇనుప పారతో బలంగా తలపై బాదడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి కుమారుడు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుగా పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపారు. వారి వెంట ఎస్సై అంజయ్య, ఎల్లా గౌడ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

విద్యోదయ విద్యార్థుల అఖండ విజయం

నలుగురికి 10 జీపీఏ

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ విద్యార్థులు ఎస్ఎస్‌సి 2024 ఫలితాలలో అఖండ విజయం సాధించినట్లు ఆ పాఠశాల చైర్మన్ ఏబూసి రామస్వామి తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పాఠశాల నుండి మొలుగురి వర్షిత, మండల పవన్, కర్రె వరుణ్ సాయి, రామంచ సూర్య ప్రశాంత్ 10/10 జీపీఏ గ్రేడ్ సాధించినట్లు చెప్పారు. చేలికా శివబాలాజీ, మామిడి శివ కుమార్, పాండురాజుల రాహుల్ 9.8 గ్రేడ్ జిపిఏ సాధించారన్నారు. పరీక్షకు హాజరైన 83 మంది విద్యార్థులలో 36 మంది విద్యార్థులు జిపిఏ 9.0 ఆపైన సాధించారన్నారు. తక్కువ మంది విద్యార్థులతో ఎక్కువ జీపీఏలు సాధించిన ఏకైక విద్యాసంస్థ విద్యోదయ హైస్కూల్ అని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ ఏబూసి రామస్వామి పుష్పగుచ్చాలతో అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షల్లో జిల్లా మూడో స్థానం

అమ్మాయిలదే హవా..

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ :

తెలంగాణ పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో జిల్లా మూడో స్థానంలో నిలిచింది. రాజన్న సిరిసిల్ల జిల్లా 98.27 ఉత్తీర్ణత శాతం నమోదయింది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. పదో తరగతి ఫలితాల్లో గతంలో జిల్లా రాష్ట్రంలో ఆరో స్థానంలో నిలిచింది. జిల్లాలో ప్రత్యేక తరగతులు నిర్వహణ చేపట్టడంతో పది ఫలితాల కోసం అభ్యసన స్టడీ మెటీరియల్స్ అందించడంతో ఫలితాల్లో కాస్త మెరుగుపడినట్లు ఉపాధ్యాయులు చర్చించుకుంటున్నారు.

ప్రథమ స్తానం మూడపల్లి,ద్వితీయ మాల్యాల

నవతెలంగాణ - చందుర్తి



మంగళవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల లో మూడపల్లి జిల్లా.పరిషత్ పాఠశాల కు చెందిన వట్టి మల్ల మని చరణ్ 9.8,మాల్యాల పాఠశాల కు చెందిన శ్రీదర్ల శ్రీజ 9.5 జి.పి.ఏ సాధించారు.అదేవిదంగా నర్సింగాపూర్, మర్రిగడ్డ, బండపల్లి,చందుర్తి, జిల్లా పరిషత్ పాఠశాల తో పాటు కస్తూర్బా గాంధీ మూడవ స్థానం లో జి. పి.ఏ సాధించాయి.దీంతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల ను పలువురు అభినందించారు.

స్టడీ సర్కిల్ ను సద్వినియోగం చేసుకోవాలి

అదనపు కలెక్టర్ పూజారి గౌతమి



స్టడీ సర్కిల్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ పూజారి గౌతమి

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ :

సిరిసిల్లలోని ఎస్సీ స్టడీ సర్కిల్ ను అదనపు కలెక్టర్ పూజారి గౌతమి మంగళవారం పరిశీలించారు. మూడు నెలల ఫౌండేషన్ కోర్సు మే 1 నుంచి ప్రారంభించనున్న నేపథ్యంలో సిరిసిల్లలోని ఎస్సీ స్టడీ సర్కిల్ లో భోజన, హాస్టల్, వసతి ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె ఐదు నెలల ఫౌండేషన్ కోర్సు లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో మాట్లాడారు. స్టడీ సర్కిల్ ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లి, లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్సీ స్టడీ సర్కిల్ ఇంచార్జీ డైరెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. మూడు నెలల ఫౌండేషన్ కోర్సు కోసం మొత్తం 50 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. 28 మంది యువతులు, 22 మంది యువకులు ఉన్నారని, వారందరికీ హాస్టల్, భోజన, వసతి వేరువేరుగా కల్పించామని పేర్కొన్నారు. ఇప్పటికే 5 నెలల ఫౌండేషన్ కోర్సు కొనసాగుతుందని వివరించారు. ఇక్కడ ఎస్సీ స్టడీ సర్కిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి ప్రచార కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్నిబాబు మంగళవారం కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరుతూ అందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఆ కరపత్రాలను కాంగ్రెస్ జెండాలను, పార్టీ కండువాలను మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లి ఆయా గ్రామాల్లో గ్రామశాఖ అధ్యక్షులకు అందించారు. మే 1వ తేది బుధవారం ఉదయం 9 గంటలకు ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్‌లో జరిగే కాంగ్రెస్ కార్నర్ మీటింగ్ ఈ నెల 3న ముఖ్యమంత్రి సిరిసిల్లకు వస్తుండంతో రద్దు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యులు ఏలూరి రాజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండాపురం శ్రీనివాస్‌రెడ్డి, నంది కిషన్, బండారి బాల్‌రెడ్డి, అంతేర్పుల గోపాల్, కొర్రి రమేష్, వంగ బాల్‌రెడ్డి, భూమిరెడ్డి, చరణ్ గౌడ్, గణపతి నాయక్, ముద్రకోల శ్రీనివాస్, భగవంతరెడ్డి, సోషల్ మీడియా ప్రతినిధి బీపేట రాజుకుమార్, నీరటి భూమ రాజం పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ నుండి నిందితుడు పరార్

ఆలస్యంగా వెలుగు లోకి

నవతెలంగాణ - చందుర్తి : గంజాయి కేసులో నిందితుడు పోలీస్ స్టేషన్ నుండి పరార్ అయినట్లుగా ఆలస్యంగా తెలిసింది. కరీంనగర్ జిల్లా గర్షకుర్తి గ్రామానికి చెందిన ఓ యువకుడు గంజాయి సరఫరా చేస్తున్నట్లుగా సిసిఎస్ పోలీసులకు సమాచారం ఉండగా మర్రిగడ్డ గ్రామ సమీపంలో పట్టుకున్నట్లుగా తెలిసింది. దీంతో సీసీఎస్ పోలీసులు చందుర్తి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయాన్ని గోప్యంగా ఉంచారు. నిందితున్ని విచారణ చేపడుతున్న క్రమంలో బహిర్భూమికి వెళ్తానని నిండిదితుడు గోడ దూకి పరార్ అయినట్లుగా సమాచారం. ఎస్సై శ్రీకాంత్‌ను వివరణ కోరగా కానిస్టేబుల్‌ను కాపలా ఉంచాం కాని, అతని కండ్లుకప్పి పరార్ అయినట్లుగా పేర్కొన్నారు.

ఎస్ఎస్సీ ఫలితాలలో పారడైజ్ విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ - కొత్తపల్లి



కరీంనగర్‌లోని ప్యారడైజ్ విద్యార్థులు ఎస్‌ఎస్‌సి ఫలితాలలో అద్భుత ఫలితాలు సాధించినట్లు పాఠశాల చైర్మన్ డాక్టర్ పి.ఫాతిమారెడ్డి తెలిపారు. ప్యారడైజ్ పాఠశాలకు చెందిన 8మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారని, 10 జీపీఏ సాధించిన విద్యార్థులలో జే.సాద్విక, వి. శివాని, పి.హాసిని, బి.శరణ్య, కే.సతీష్‌రెడ్డి, సామియా రహీం, సాదియాసాత్రమిన్, రుహీ తబస్సుమ్ ఉన్నారు. 9.8 జీపీఏ 17 మంది, 9.7 జిపిఏ 15 మంది, 9 జిపిఏ కంటే ఎక్కువగా 53 మందికి వచ్చాయి తెలిపారు. మంగళవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో ముఖ్యఅతిథిగా ప్యారడైజ్, సెయింట్ జార్జ్- సిబీఎస్ఈ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పి.ఫాతిమారెడ్డి పాల్గొని విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చక్కటి ప్రణాళికతో నిరంతర కృషి వల్లనే ఈ అద్భుత ఫలితాలు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అకాడమిక్ సీఈఓ ఉమాకాంత్, ప్రిన్సిపాల్ టీ.వసంత, వైస్ ప్రిన్సిపాల్ ఏ.మధు, ఏఓ శ్రీనివాస్‌రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భగవతి అర్విన్ ట్రీ విద్యార్థుల విజయకేతనం



నవతెలంగాణ - కరీంనగర్

2023-24 విద్యా సంవత్సరం పదోతరగతి ఫలితాల్లో నగరంలోని భగవతి అర్విన్ ట్రీ పాఠశాలలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని పాఠశాలల చైర్మన్ బి.రమణరావు తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు జి.రేవంత్‌రెడ్డి, వి.ప్రణతి, టి.కీర్తన, డి.శ్రీవాణి, పి.సాత్విక, టి.సంతోష్ 10 జీపీఏ సాధించారు. మొత్తం 53 మంది విద్యార్థులలో ఆరుగురు విద్యార్థులు 10జీపీఏ, ఇద్దరు విద్యార్థులు 9.8, ఒకరు 9. 7, తొమ్మిదిమంది 9.5 సాధించడం గర్వంగా ఉందని తెలిపారు. 9.0 జీపీఏ నుండి 10జీపీఏతో 35 మంది విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. పాఠశాల స్థాయిలో విద్యను పూర్తిచేసుకుని వారి ప్రతిభతో ఉన్నత విద్యలో ఎన్నో విజయాలను సాధించాలని, భవిషత్తులో వారు అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షిస్తూ భగవతి పాఠశాల చైర్మన్ బి.రమణారావు వారిని అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ బి.విజయలక్ష్మి విద్యార్థులకు తన ప్రత్యేక అభినందనలు తెలియచేస్తూ వారి కృషికి తగిన ఫలితం లభించిందన్నారు. ఇందుకు సహకరించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అచీవర్స్ విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ - కరీంనగర్



నగరంలో కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు మంగళవారం విడుదల చేసిన ఎస్ఎస్‌సీ ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో అత్యధిక జీపీఏలు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఎల్.ఆనంత్ సాయి, ఎల్.షణ్ముఖ సాయి, ఎం.దీక్షిత, ఎం.నిశ్చల 10 జీపీఏ సాధించి ముందు వరుసలో నిలిచారు. అత్యధిక జీ.పీ.ఏ.లు సాధించి 100శాతం ఉత్తీర్ణతో జయకేతం ఎగురవేశారు. దీనిలో సబ్జెక్టులవారిగా తెలుగులో 15, హిందీలో 15, ఇంగ్లీషులో 21మంది, గణితంలో 15, సైన్స్‌లో 16, సోషల్‌లో 19మంది అత్యధికంగా సాధించి అగ్రగామిగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ సీహెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పల్లవి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో నారాయణ విద్యార్థుల హవా

నవతెలంగాణ - భగత్‌నగర్



తెలంగాణ పదోతరగతి ఫలితాల్లో నారాయణ విద్యార్థులు తమ ప్రతిభతో మెప్పించారు. స్థానిక బోయవాడలోని నారాయణ పాఠశాలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నారాయణ బ్రాంచ్ ఏజీఎం చైతన్యరావు 10 జీపీఏ సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్లాల భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ స్థాపించిన మూడు సంవత్సరాల నుండి 100శాతం ఉత్తీర్ణత సాధిస్తూ ఈ విద్యా సంవత్సరంలో ప్రతి ఆరుగురిలో ఒకరు 10 జీపీఏ నలుగురికి 9 జిపిఏ ఆపైన ఉత్తమ ఫలితాలను అందించినట్టు గర్వంగా తెలిపారు. ఏటేటా నారాయణ తమ ఫలితాలను తానే అధిగమిస్తుందన్నారు. ఉపాధ్యాయుల అకుంఠిత దీక్షకు ఈ ఫలితాలు నిదర్శనమన్నారు. ప్రతీ విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధతో నిరంతరం విజయాలను సాధిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అన్ని బ్రాంచీల ప్రిన్సిపాల్స్, హై స్కూల్ కోఆర్డినేటర్, అకాడమిక్ డీన్స్, వైస్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సప్తగిరి కాలనీ ప్రభుత్వ పాఠశాల జయకేతనం

నవతెలంగాణ - కరీంనగర్



పదోతరగతి ఫలితాల్లో నగరంలో సప్తగిరి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు జయకేతనాన్ని ఎగరవేశారు. దురిశెటి నందిని అనే విద్యార్థిని 10 జీపీఏ సాధించి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సత్తాను చాటింది. అంతేకాకుండా మొత్తం 62మంది విద్యార్థులకు 57మంది ఉత్తీర్ణులై 92.శాతంతో మంచి ఫలితాలను సాధించారు. తొమ్మిది మంది 9.5పైగా జీపీఏ, ముగ్గురు 8.5పైగా జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా 10 జీపీఏ వచ్చిన విద్యార్థిని దురిశెటి నందినిని జిల్లా విద్యాధికారి సిహెచ్‌విఎస్.జనార్ధన్‌రావు అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నచ్చిన రంగంలో ఇష్టంతో కష్టపడి చదువుతూ పైకి రావాలని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని, ఇష్టంతో చదివితే ఎంత కష్టమైనా పని అయినా ఇబ్బంది ఉండదని అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని అన్నారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి కర్ర అశోక్‌రెడ్డి, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.రాజేందర్, ఉపాధ్యాయులు గాజుల రవీందర్, ప్రసాద్‌రావు, అమ్మాయి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టెన్త్ మండల టాపర్స్‌గా వివేకానంద విద్యార్థులు

- ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు

- ప్రతి పాఠశాలలోనూ వంద శాతం ఉత్తీర్ణత



అభినందిస్తున్న వివేకానంద హైస్కూల్ కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు



10 జీపీఏ సాధించిన గర్శకుర్తి హైస్కూల్ విద్యార్థి విష్ణువర్ధన్

నవతెలంగాణ - గంగాధర

పదోతరగతి పరీక్షా ఫలితాల్లో గంగాధర మండల కేంద్రంలోని వివేకానంద హైస్కూల్‌లో ఏడుగురు, న్యాలకొండపల్లి ఆదర్శ పాఠశాలలో ఆరుగురు విద్యార్థులు 10 జీపీఏ సాధించి ఆయా పాఠశాలలు మండల టాప్ స్కూల్స్ జాబితాలో నిలిచాయి. మండలంలోని కస్తూర్బాగాంధీ ఆశ్రమ పాఠశాల మినహా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లోనూ విద్యార్థిని, విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొత్తం 15 ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు ఉండగా, మొత్తం 584 మంది విద్యార్థిని, విద్యార్థులు టెన్త్ పరీక్షలు రాశారు. ఇందులో కస్తూర్బాగాంధీ ఆశ్రమ పాఠశాలలో ఒక్క విద్యార్థిని ఫెయిల్ కాగా, ప్రతి పాఠశాలలోనూ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. గంగాధర మండల కేంద్రంలోని వివేకానంద హైస్కూల్‌కు చెందిన ఎస్.సాత్విక, నిఖిత, సాత్విక, గీతాంజలి, అభిషేక్, లోకేశ్, రమేశ్ 10 జీపీఏ సాధించగా, 12 విద్యార్థులు 9.8 జీపీఏ సాధించారు. అదేవిధంగా న్యాలకొండన్నపల్లి మోడల్ స్కూల్‌కు చెందిన హర్షిణి, అశ్విని, సౌజన్య అనుక్య, అనురాధన్, అక్షర అనే 10 జీపీఏ సాధించగా, 14 మంది 9.8 జీపీఏ సాధించారు. మధురానగర్ చౌరస్తాలోని సురభి హైస్కూల్‌కు చెందిన దీప్తిప్రియ, జశ్వంత్ 10 జీపీఏ, నలుగురు 9.8 జీపీఏ సాధించారు. మైనార్టీ గురుకుల పాఠశాలలో వర్షిత, జ్యోతిభాపూలే బాలిక గురుకులంలో శిరీష, హర్షిత, కీర్తన, గంగాధర బీసీ బాలుర గురుకులంలో నిరంజన్‌రెడ్డి, హేమంత్, గర్శకుర్తి ఉన్నత పాఠశాలలో కోడూరి విష్ణువర్ధన్ 10 జీపీఏ సాధించారు. న్యాలకొండన్నపల్లి మోడల్ స్కూల్లో 10జీపీఏ సాధించిన విద్యార్థులను ఆ పాఠశాల ప్రిన్సిపాల్ బల్బీర్‌కౌర్ అభినందించగా, వివేకానంద, సురభి హైస్కూళ్లలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు పర్రెం లక్ష్మారెడ్డి, చిప్ప వీరేశం, హెచ్ఎంలు అనంతరెడ్డి, వీరనర్సయ్య అభినందించారు.

రాష్ట్రంలో జిల్లాకు ఏడవ స్థానం

పదోతరగతి ఫలితాల్లో 96.65శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ - కరీంనగర్

2024లో ఫలితాలు
పరీక్ష రాసిన విద్యార్థులు -12555
ఉత్తీర్ణులు - 12134మంది(96.65శాతం)
బాలురు 6677- ఉత్తీర్ణత 6400మంది
బాలికలు 5878 - ఉత్తీర్ణత 5734మంది

పదోతరగతి ఫలితాల్లో ఈ ఏడాది రాష్ట్రంలో కరీంనగర్ జిల్లా ఏడవ స్థానంలో నిలిచింది. మార్చి 18 నుంచి ఏప్రిల్3 వరకు పదో తరగతి వార్షిక పరీక్షలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా 77పరీక్ష కేంద్రాల్లో 12555 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. గత ఏడాది రాష్ట్రంలో జిల్లాలో కరీంనగర్ జిల్లా 4వ స్థానం పొందగా ఈ సంవత్సరం కూడా కరీంనగర్ రెండోస్థానం కైవసం చేసుకుంటుందని విద్యాశాఖధికారుల భావించినప్పటికి ఏడో స్థానంలో నిలిచింది. దీంతో జిల్లాలో జిల్లా విద్యాధికారితో పాటు ఎంఈవోలు అందరూ ఇంచార్జీల కావడంతో పదో తరగతి ఫలితాల్లోపై ప్రభావం పడిందని విద్యారంగా విశ్లేషకులు భావిస్తున్నారు. జిల్లాలో మొత్తం 12555 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 12134 మంది (96.65శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాల్లో బాలికల కంటే బాలుర పైచేయిగా నిలిచారు. బాలురు 95.85 శాతం, బాలికలు 96.65శాతం ఉత్తీర్ణత సాధించారు. పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా మే 17లోపు ప్రధానాపాధ్యాయులకు చాలానా చెల్లించాలన్నారు. రూ.50 అదనపు రసుంతో విద్యార్థి హాజరయ్యే పరీక్షకు రెండు రోజుల ముందు చెల్లించే గడువు ఉన్నందున ప్రధానోపాధ్యాయులు గమనించాలన్నారు. రికౌంటింగ్, రీవేరిఫికేషన్ కు మే 15 గడవు ఉందన్నారు. రీకౌంటింగ్‌కు రూ.5వందలు, రివేరిఫికేషన్‌కు రూ.వెయ్యి రూపాయిలు ప్రతి సబ్జెక్ట్‌కు విడివిడిగా చలానా ద్వారా చెల్లించి దరఖాస్తు ఫారాలను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. మరిన్ని వివరాకలు www.bse.telangana .gov.in సంప్రదించాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించడంలో కృషి చేసిన ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , బోదనేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

పదోతరగతి ఫలితాల్లో మానేరు విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ - కరీంనగర్



పదోతరగతి ఫలితాల్లో మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ జీపీఏ గ్రేడ్‌లను సాధించి విజయకేతనం ఎగురవేసినట్లు మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు 10కి 10జీపీఏ సాధించారు. అయిజా రెహనాజ్, బింగి సన్విత, వహీదున్నీస్సా, బి.అక్షయ, జె.జాహ్నవి, ఎన్.అక్షయ, కె.దీపాన్విత 10 జీపీఏ సాధించినట్లు తెలిపారు. అదే విధంగా 11 మంది విద్యార్థులు 9.8 జీపీఏ గ్రేడ్‌ను సాధించినట్లు చెప్పారు. 9.7 జీపీఏ గ్రేడ్ 12 మంది, 9.5 జీపీఏ 15 మంది విద్యార్థులు సాధించగా మొత్తం 9పై జీపీఏ గ్రేడ్‌ను 66 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అత్యుత్తమ జీపీఏ గ్రేడ్‌లు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. మానేరు విద్యాసంస్థల విద్యార్థులందరు ఉత్తీర్ణులై 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. కరీంనగర్‌లో 38సంవత్సరాలుగా అత్యున్నతమైన ప్రమాణాలతో విద్యనందిస్తున్న ఏకైక విద్యాసంస్థ మానేరు అని అన్నారు. విద్యాసంస్థలలో విద్యనభ్యసించిన విద్యార్థులు నేడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత స్థానాల్లో నిలిచారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇటీవల వెల్లడైన ఇంటర్ ఫలితాల్లో సైతం మానేరు పూర్వ విద్యార్థులు స్టేట్ ర్యాంక్‌లను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులను మానేరు విద్యాసంస్థల డైరెక్టర్‌లు కడారి సునీతారెడ్డి, కడారి కృష్ణారెడ్డి, కడారి శ్వేతారెడ్డితో పాటు ప్రిన్సిపాల్‌లు, వైస్ ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

పదోతరగతి ఫలితాల్లో బ్లూబెల్స్ విద్యార్థులు విజయదుందుబి

నవతెలంగాణ - కరీంనగర్



కరీంనగర్ హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాలలో వరుసగా తొమ్మిదో సంవత్సరం 100శాతం ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించింది. 45మందిలో 9 మంది విద్యార్థులకు 10 జీపీఏ సాధించి, ప్రతి ఐదుగురిలో ఒకరికి 10 జీపీఏ సాధించడం అభినందనీయమని తెలిపారు. జి.సాయిస్నిగ్ధ రెడ్డి, బి.చరిష్మా, వి.ఆశిష్, వి.ఐశ్వర్య, ఎల్.మనివర్ధన్, జి.రష్మిల, బి.విష్ణువర్ధన్, పి.నాగ వర్షిత్ 10 జీపీలు సాధించారు. పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ జంగ సునీత, మనోహర్ రెడ్డి విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎం.తేజస్విని రావు 9.8, ఎస్ విశిష్ట 9.8జీపీఏ, ఎంవర్షిని, ఆర్.అశ్విత, టి.వంశీకృష్ణ, కే.హర్షిత, బి.విజ్ఞతేజ, వీ.హన్సిక రామన్ 9.7జీపీఏ, 9.5 జీపీఏ ఐదుగురు, 9.3 జీపీఏ ముగ్గురు, 9.2 జీపీఏ ఐదుగురు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 45 మంది విద్యార్థులకు గాను 30 మంది విద్యార్థులు 9 జీపీఏ సాధించారు. 100శాతం ఉత్తీర్ణత సాధించడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

విశ్వశాంతి విద్యార్థుల విజయకేతనం



నవతెలంగాణ - కరీంనగర్

పదవ తరగతి ఫలితాల్లో రాంనగర్‌లోని విశ్వశాంతి పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ జీపీఏ గ్రేడ్‌లను సాధించి విజయకేతనం ఎగరవేసినట్లు పాఠశాల డైరెక్టర్లు రమష్, అంజనేయులు, గిరిధర్, రాజేష్ తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో వారు మాట్లాడుతూ 10జీపీఏ 11మంది, 9.8 జీపీఏలు పదిమంది, 9.7 జీపీఏ 13మంది, 9.5 జీపీఏ ఆరుగురు, 9జీపీఏ 66మంది విద్యార్థులు సాధించి పదోతరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థులను వారు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సత్తా చాటిన ఎస్‌పీఆర్ విద్యార్థులు

నవతెలంగాణ - భగత్‌నగర్

తెలంగాణ సెకండరీ బోర్డు మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో నగునూర్ గ్రామంలోని ఎస్‌పీఆర్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన నేరెళ్ల శ్రావణి, రిషిత, కే.సిరిచందన, ఆర్.మురారి, ఏ.దివాకర్, ఇతర విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ ఉపేందర్ అభినందించారు. ఏటేటా ఎస్‌పీఆర్ తమ ఫలితాలను తామే అధిగమిస్తుందన్నారు. ఉపాధ్యాయుల అకుంఠిత దీక్షకు ఈ ఫలితాలు నిదర్శనమన్నారు. ప్రతీ విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధతో నిరంతరం విజయాలను సాధిస్తున్నామన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పదో తరగతి ఫలితాల్లో రామడుగు మండలం 99శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ - రామడుగు



10 జీపీఏ సాధించిన మక్కపల్లి దీపిక

పదో తరగతి పరీక్షలు మండలంలోని ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాల విద్యార్థులు మొత్తం 508 మంది రాయగా అందులో 503 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి మొత్తంగా 99శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు 253 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 250 మంది విద్యార్థులు పాసయ్యారు. దీంతో 98.8 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ తెలియజేశారు. అదేవిధంగా ప్రగతి హైస్కూల్ గోపాలరావుపేటలో చదివిన మక్కపల్లి దీపిక 10 జీపీఏ సాదించింది. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం సిబ్బంది దీపికను ఘనంగా సన్మానించారు.

సత్తా చాటిన ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు

నవతెలంగాణ - కరీంనగర్





పదవ తరగతి ఫలితాల్లో రాంనగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జీపీఏ గ్రేడ్‌లను సాధించి సత్తాచాటినట్లు ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ కరస్పాండెంట్ ఉప్పు లింగయ్య తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ఏ.పూజ, జీ.స్వాతి 10జీపీఏలు సాధించారని, ఏ.సింధూజ, ఎస్.రాంచరణ్‌లు 9.8జీపీఏలు సాధించగా, బి.అశ్విత 9.7 సాధించారని తెలిపారు. 9.0 అపైన జీపీఏను 47శాతం విద్యార్థులు సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ఈ అద్భుత ఫలితాల సాధనలో తోడ్పడిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం 10జీపీఏ సాధించడం తమ పాఠశాలలో ఒక ఆనవాయితీగా మారిందని పేర్కొన్నారు.

సెయింట్‌పాల్స్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - కరీంనగర్ : వావిలాలపల్లిలోని సెయింట్ పాల్స్ హైస్కూల్ విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో ప్రతిభను కనబరచినట్లు పాఠశాల చైర్మన్ రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ లీనా ప్రియదర్శిని తెలిపారు. పదో తరగతి ఫలితాల్లో 18 సంవత్సరాలుగా 100శాతం ఉత్తీర్ణత సాధిస్తూ విజయపరంపర కొనసాగిస్తుందని తెలిపారు. కొడదల జ్యోష్న 9.8 జీపీఏ, సదినేని వాసవి.9.5 జీపీఏ, కొడిల కీర్తన 9.2జీపీఏ, సింగదాసరి అఖిల్ 9.2 , గంగిపల్లి తేజస్విని 9జీపీఏ , బండ కృష్ణ కార్తిక్, శివరాత్రి సంజయ్ 9జీపీఏలను సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించారు.

మండల టాపర్లుగా నిఖిల, హైమద్

నవతెలంగాణ - శంకరపట్నం







రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో చదువుతున్న తాడికల్ గ్రామానికి చెందిన విద్యార్థిని తాళ్ల నిఖిల 10/10 జీపీఏని సాధించింది. మండల కేంద్రం కేశవపట్నంలోని సాయి విద్యా మందిర్ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న ఎండి ముజామిల్ హైమద్ పదికి పది జీపీఏని సాధించి మండలంలో టాపర్లుగా నిలిచారు. ఇదే పాఠశాలలో చదువుతున్న జి.మానస 9.8 సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. అదేవిధంగా ఇదే పాఠశాల నుండి గత నెల నవోదయ పాఠశాల ప్రవేశ పరీక్షలలో మ్యాడారం కౌశిక్ ఆరవ తరగతిలో సీటును సాధించాడని తెలిపారు. మోడల్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపాల్ చిట్టా జ్యోతి, ఉపాధ్యాయ బృందానికి, సాయి విద్యా మందిర్ కరస్పాండెంట్ జ్ఞానికరావు, ప్రిన్సిపాల్ మేడారం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పావురాల రమేష్, రుబీనా, సాగరిక, షాహినాకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. టాపర్లుగా నిలిచిన విద్యార్థులను మండలంలోని పలువురు అభినందనలతో ప్రశంసించారు.

ఫలించిన జిల్లా కలెక్టర్ కృషి..

పదో తరగతి ఫెయిలైన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

ఉత్తీర్ణత సాధించేలా ప్రోత్సాహం

95 మందికి 72 మంది ఉత్తీర్ణత

నవతెలంగాణ - కరీంనగర్

వారు పదో తరగతి పరీక్షలు రాశారు.. రెండు, మూడు సబ్జెక్టుల్లో ఫెయిల్ అయ్యారు.. తర్వాత మళ్లీ పరీక్ష రాయాలనే ఆలోచన వారికి రాలేదు.. పరీక్ష ఫీజు కట్టలేక పోయారు.. ఏదో ఒక పని చేసుకుందాంలే అని ఊరుకున్నారు.. ఫీజు కట్టి పిల్లలు పాస్ చేయించి మంచి చదువులు చదివించాలనే ఆలోచన వారి తల్లిదండ్రులకు రాలేదు.. అలా రెండు, మూడు ఏండ్లు గడిచిపోయాయ్.. వారి అడ్రస్‌లు కూడా విద్యాశాఖ అధికారులకు తెలియకుండా పోయాయి. వారిపై గత అసెంబ్లీ ఎన్నికల ముందు పదవీ బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దృష్టి పడింది. కనీసం పదో తరగతి పాసైనా ఏదో ఒక చిన్న ఉద్యోగం చేసుకొని ఉపాధి పొందుతారనే ఆలోచనతో విద్యార్థులను ఎలాగైనా కన్విన్స్ చేసి పరీక్షలు రాయించి పాస్ చేయించాలని సంకల్పించారు. ఈ మేరకు వారి తల్లిదండ్రులతో ప్రత్యేకంగా కలెక్టర్ సమావేశమయ్యారు. విద్యార్థులు పరీక్షలు రాసేలా వారిని ఒప్పించారు. వివరాలు తెలుసుకొని పరీక్ష ఫీజు చెల్లించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ అధికారులు జిల్లాలో ఫెయిల్ అయిన 124 మంది వివరాలు సేకరించారు. వారందరూ పరీక్షలు రాసేలా ఫీజులు చెల్లించారు. ఫెయిల్ అయిన సబ్జెక్టుల్లో ప్రత్యేకంగా ఉపాధ్యాయులతో పాఠాలు చెప్పించారు. వారు ఆయా సబ్జెక్టుల్లో పట్టు సాధించేలా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. వార్షిక పరీక్షలకు వారిని అన్ని విధాలా సిద్ధం చేశారు. 124 మందిలో 95 మంది విద్యార్థులు కరీంనగర్ ఓల్డ్ హైస్కూల్, హుజూరాబాద్ ప్రభుత్వ హైస్కూల్లో పరీక్షలు రాశారు. ఇందులో 72 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలురు 40, బాలికలు 32 మంది పాసయ్యారు. 75.78 శాతం మేరకు ఉత్తీర్ణత సాధించారు. దీంతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కృషి ఫలించింది. కలెక్టర్ ఇచ్చిన ప్రోత్సాహం, ప్రత్యేక శ్రద్ధతో పదో తరగతిలో పాస్ అయ్యామని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. కలెక్టర్ స్ఫూర్తితోనే మరింత ఉన్నత చదువులు చదువుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు.

శ్రమిస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు..

కలెక్టర్ పమేలా సత్పతి

ఫెయిలైన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించడం చాలా ఆనందంగా ఉంది. గ్రేట్ అచీవ్మెంట్.. ఈ విద్యార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ను డీఈవో జనార్ధన్‌రావు, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ నరసింహస్వామి కలిశారు. ఈ మేరకు వారు ఫెయిల్ అయిన విద్యార్థుల ఉత్తీర్ణతను కలెక్టర్‌కు వివరించారు. మంగళవారం సాయంత్రం 10వ తరగతిలో ఫెయిల్ అయి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు లోకిని అంజలి, జే లావణ్య, కొక్కు మణికంఠ సాయికిరణ్, ఎస్డి తన్వీర్, బుష్రా ఫాతిమా, కవ్వంపల్లి శివను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా వారికి డిక్షనరీలను అందజేశారు. విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యార్థులు పాస్ కావడం చాలా హ్యాపీగా ఉంది.. గ్రేట్ అచీవ్మెంట్.. అని పేర్కొన్నారు. పరీక్షలు రాసిన 95 మందిలో 72 మంది పాస్ కావడం నిజంగా గ్రేట్ అని తెలిపారు. కఠోర శ్రమ, పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని విద్యార్థులు నిరూపించారని అన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు మళ్లీ సప్లిమెంటరీ పరీక్షల్లో అవకాశం కల్పించాలని ఆదేశించారు. పాసైన విద్యార్థులతో మళ్లీ పరీక్షలు రాయించి మరింత ఉత్తీర్ణత సాధించేలా చూడాలన్నారు. త్వరలో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలో ఏడవ స్థానం సాధించినందుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి స్వీట్లు, బుక్సను డీఈఓ అందజేశారు. 96. 65శాతం ఉత్తీర్ణత సాధించారని జిల్లా కలెక్టర్‌కు వివరించారు. వారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.

పదిలో కాకతీయ విద్యాసంస్థ ప్రభంజనం

24 మంది విద్యార్థులకు 10జీపీఏ

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట పట్టణంలోని కాకతీయ విద్యాసంస్థల పదవ తరగతి విద్యార్థులు మంగళవారం ఎస్ఎస్సి బోర్డు ప్రకటించిన ఫలితాలలో ప్రభంజనం సృష్టించారని ఆ విద్యాసంస్థల చైర్మన్ ఆవిర్నేని సుధాకర్‌రావు తెలిపారు. ఎస్ఎస్‌సి 2024 ఫలితాలలో తమ పాఠశాల నుండి 24 మంది విద్యార్థులు 10జిపిఏ సాధించారని తెలిపారు. 20 మంది విద్యార్థులకు 9.8 జిపిఏ, 132 మంది విద్యార్థులు 9.0 జిపిఏపైన సాధించారన్నారు. కాకతీయ స్కూల్‌ను స్థాపించిన నాటి నుండి రాష్ట్రస్థాయి ర్యాంకులతో పాటు, అనేకమార్లు జిల్లా ర్యాంకులు సాధించి, గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులను ఉన్నత శిఖరాల వైపు నడిపిస్తున్న ఘనత తమదే అని అన్నారు. ఈ ఫలితాలకు సహకరించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా కాకతీయ విద్యాసంస్థల్లో ఇదే స్ఫూర్తితో మరింత ఉన్నత ఫలితాలు సాధిస్తామని చెప్పారు.

సెయింట్ జోసెఫ్ విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ - జమ్మికుంట



జమ్మికుంట పట్టణంలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారని పాఠశాల కరస్పాండెంట్ వై.సునీల్ కుమార్ తెలిపారు. మంగళవారం ఎస్ఎస్సి బోర్డు ప్రకటించిన పది ఫలితాలలో పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణతో పాటు అజయ్ అనే విద్యార్థికి10/10 జిపిఏ గ్రేడ్ సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మా పాఠశాల విద్యార్థులకు సుశిక్షులైన, అనుభవం ఉన్న ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యా బోధన చేయడం వల్లనే పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించినట్టు చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరంలో కూడా ఇంతకంటే మెరుగైన, నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించి, ఇంకా మంచి ఫలితాలను సాధించుటకు కృషి చేస్తామన్నారు. 10జిపిఏ గ్రేడ్ సాధించిన అజయ్‌ని పుష్పగుచ్చంతో పాఠశాల కరస్పాండెంట్ వై.సునీల్ కుమార్ అభినందించారు.

జాన్సన్ అండ్ కోరా విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ - కరీంనగర్

ఎస్ఎస్‌సి 2023-24 ఫలితాల్లో జాన్సన్ అండ్ కోరా విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఎం.సంహిత 10జీపీఏ, ఎస్.వైష్ణవి 9.8, హరిణి, సహస్ర 9.8 జీపీఏ, వైష్ణవి, సాత్విక్, మైథిలి, సంజన 9.7జీపీఏ, మరెన్నో 9.5, 9.3జీపీఏలు సాదించారు. కోరా విద్యార్థులు వి.అక్షిత 9.7.జీపీఏ, శ్రావ్య 9.3 జీపీఏ సాధించడం చాలా గర్వకారణం అని డైరెక్టర్స్ మహిపాల్‌రెడ్డి, వరప్రసాద్, హరికృష్ణ, రామ్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు. పాఠశాల డైరెక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ జాన్సన్ అండ్ కోరా సంస్థల విద్యార్థుల భవిష్యత్తుకు పునాది అని ఎంతో గర్వంగా చాటిచెప్పారని అన్నారు. ఎస్‌వీజేసీ కళాశాల డైరెక్టర్స్ అందరూ విద్యార్థులను అభినందించి వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

బోయవాడ శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - కరీంనగర్

స్థానిక బోయవాడలోని శ్రీ చైతన్య విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటారని పాఠశాలల ఏజీఎం రాజు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పద్మజారెడ్డి మాట్లాడుతూ బి.అఖిల, ఏ.హరిణి, ఐ.అక్షర, ఆర్.సంజన, వి.వర్షిత్, జీ.రితికరెడ్డి 10 జిపిఏ తోపాటు, 100 శాతం ఉత్తీర్ణత శాతం సాధించారని తెలిపారు. డీన్ సునీల్‌కాంత్ మాట్లాడుతూ 10 జీపీఏలు ఆరు, 9.8 జిపిఏలు ఐదు, 9.7 జిపిఏలు 9 మంది సాధించారని తెలిపారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ ప్రవీణ్, సి బ్యాచ్ ఇంచార్జ్ మహేష్, ఏఓ మనోహర్‌రెడ్డి, 10 క్లాస్ ఇన్‌చార్జి ఎం.శ్రీనివాస్, పీఈటీ. శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీకష్ణవేణి హైస్కూల్ ప్రభంజనం

నవతెలంగాణ - చొప్పదండి



చొప్పదండి మండల కేంద్రంలోని శ్రీ కష్ణవేణి హైస్కూల్ పదోతరగతి విద్యార్థినీ విద్యార్థులు మంగళవారం వెలువడిన ఎస్ఎస్‌సీ పరీక్ష ఫలితాలలో ప్రభంజనం సృష్టించినట్లుగా పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి తెలిపారు. 10జీపీఏ సాధించిన విద్యార్థిని కె.అక్షిత విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు మేడిశం భయ్యాగౌడ్, ఉపాధ్యాయులు అభినందించారు.

దళితుల పట్ల వివక్ష చూపితే చర్యలు

నవతెలంగాణ-ముత్తారం:
గ్రామాల్లో దళితుల పట్ల ఎవరైనా వివక్ష చూపితే చట్టపరంగా చర్యలుంటాయని అధికారులు హెచ్చరించారు. ముత్తారం మండలం దరియాపూర్ గ్రామంలో మంగళవారం సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. దళిత సంఘాల నాయకులు, వివిధ శాఖల మండల అధికారులు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎవరైనా గ్రామాల్లో దళితుల పట్ల వివక్ష చూపిన, అంటరాని వారిగా చూసిన, దేవాలయాల్లోకి అనుమతించక పోయినా చట్టపరంగా చర్యలు ఉంటాయని, ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసుపై ప్రజలకు



మాట్లాడుతున్న మండల అధికారులు

వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ భవానీ ప్రసాద్, ఎంపీవో బైరి వేణు మాధవ్, కానిస్టేబుల్ సంతోష్, కార్యదర్శి ప్రేమలత, గ్రామస్తులున్నారు.

పది ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

నవతెలంగాణ-ముత్తారం:
మంగళవారం విడుదలయిన పది ఫలితాల్లో ముత్తారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ సత్తా చాటారు. అత్యుత్తమ జీపీఏ సాధించారు. మండలంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలకు చెందిన మేడగొండ అక్షర 9.8 జీపీఏ గర్రెపల్లి వర్షిణి 9.5 జీపీఏ, గోనేల చైతన్య 9.5 జీపీఏ, గుర్రాల అక్షిత 9.3 జీపీఏ, గాజుల శ్రీజ 9.3 జీపీఏ సాధించారు. అదేవిధంగా అదేవిధంగా తెలంగాణ మోడల్ స్కూల్ దరియాపూర్ విద్యార్థులు కూడా అత్యుత్తమ జీపీఏ సాధించారు. మాదాసి శరణ్య 9.8, శ్రీపతి సంజన 9.7, మిన్నపురం రచన 9.7, పేరం రోషిణి 9.5, వేల్పుల సాద్విత్ 9.5, పందిళ్ల కావ్య 9.5, మాయ నిహారిక 9.5, కల్వల మణిదీప్ రెడ్డి 9.5 జీపీఏ సాధించారు. అంతేగాకుండా లక్కారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి కె.సకన్య 9.8 జీపీఏ, పోతారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి వై.రాజ్‌కుమార్ 9.7 జీపీఏ సాధించారు. కాగా మొత్తంలో మండలంలో 98.63 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో లక్ష్మి తెలిపారు. అత్యుత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.

పెద్దెల్లి ప్రకాష్ తల్లిని పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-గోదావరిఖని:
గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో టీపీసీసీ సెక్రటరీ పెద్దెల్లి ప్రకాష్ తల్లి అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాగూర్ హాస్పిటల్‌కి వెళ్లి మంగళవారం పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకొని పరామర్శించి, ధైర్యంగా ఉండాలని చెప్పారు. వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం, అనుమతి లేని
డ్రోన్, డీజే సౌండ్స్‌పై నిషేధాజ్ఞల కొనసాగింపు

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

నవతెలంగాణ-గోదావరిఖని:



సాధారణ పౌరులు, ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను, చిన్నపిల్లలు, వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డీజే సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలను పొడగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-05-2024 నుండి 01-06-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. ఐపీసీ 188, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

పెద్దపల్లి కాంగ్రెస్ పార్లమెంట్
ఎలక్షన్ ఇన్‌చార్జ్‌గా పల్లికొండ శ్యాం

నవతెలంగాణ-గోదావరిఖని:
పెద్దపల్లి కాంగ్రెస్ పార్లమెంట్ ఎలక్షన్ ఇన్‌చార్జ్‌గా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ఫిషర్ మెన్ చైర్మన్ పల్లికొండ శ్యాం నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్ నియామకం ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావుకు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు, తెలంగాణ ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్‌కి ఈ సందర్భంగా పల్లికొండ శ్యామ్ కృతజ్ఞతలు తెలిపారు.



పల్లికొండ శ్యాం

ఆదానీ అంబానీలకు కొమ్ముకాస్తున్న బీజేపీని గద్దె దించాలి

సీపీఐ ఓదెల మండల కార్యదర్శి

నవతెలంగాణ-ఓదెల



కేంద్రంలోఆదానీ, అంబానీలకు కొమ్ముకాస్తున్న బీజేపీని గద్దె దించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఓదెల మండల కార్యదర్శి కోడం స్వామి అన్నారు.ఓదెల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీపీఐ, కాంగ్రెస్ పొత్తులో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డంవంశీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే పేదలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. గత పది సంవత్సరాలు బీజేపీ అధికారంలో ఉండి పేదలకు చేసింది ఏమీ లేదన్నారు. బుధవారం మేడే సందర్భంగా వాడవాడ, గ్రామ గ్రామగ్రామాన కర్షకులు,కార్మికులు ఎర్ర జెండా ఎగురవేయాలన్నారు. ఈ సమావేశంలో మండల సహయ కార్యదర్శి ఆళ్ల శ్రీనివాసరెడ్డి, సీపీఐ పెద్దపల్లి జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె గట్టయ్య, హమాలీ కార్మికులు శంకరయ్య, వేల్పుల లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

పదిపరీక్షా ఫలితాల్లో
ప్రభుత్వ పాఠశాలలో 97 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-ఓదెల
ఓదెల మండలంలోని కొలనూరు,పొత్కపల్లి, కనగర్తి, ఓదెల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, ఓదెల ఆదర్శ, ఓదెల కేజీబీవీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు 97 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రాజయ్య మాట్లాడుతూ ఓదెల మండలంలోని ప్రభుత్వ, ఆదర్శ పాఠశాల, కేజీబీవీ పాఠశాలలకు సంబంధించి 237 మంది విద్యార్థులు హాజరు కాగా 231 మంది ఉత్తీర్ణత సాధించగా 19 మంది 9 జీపీఏ సాధించారన్నారు. కేజీబీవీ పాఠశాలకు చెందిన కావటి శ్రావ్య 9.7 జీపీఏ సాధించినట్లు ఓదెల మండల విద్యాధికారి రాజయ్య తెలిపారు.



సింగరేణి కార్మికుడి సొంతింటి కలను నెరవేరుస్తాం

- కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను ఆశీర్వదించండి
- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్



కార్మికులతో మాట్లాడుతున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

నవతెలంగాణ-గోదావరిఖని:
గత పదేళ్ల పాలనలో కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు కార్మిక వర్గాన్ని అరిగోస పెట్టాయని, బీఆర్ఎస్, బీజేపీలు రెండు తోడు దొంగలేనని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. సింగరేణి ఆర్జీ-1 పరిధిలోని జీడీకే 2వ గని, సీఎస్‌పీ 1లో బాయి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులను కలుసుకుంటూ ఈసారి జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి శ్రీధర్‌బాబు నాయకత్వంలో సింగరేణి కార్మిక నాయకులు జనక్ ప్రసాద్‌ను వేజ్ బోర్డు చైర్మన్‌గా చేసి, కార్మికుల కష్టాల పక్షాన ప్రక్షాళన గావించేం దుకు కృషి చేస్తున్నామని, సింగరేణి కార్మికుల భవిష్యత్తు బంగారం అయ్యే విధంగా మరిన్ని బొగ్గు బావుల ఏర్పాటుకు రూపకల్పన చేపట్టా మని అన్నారు. సింగరేణి కార్మికులకు ప్రమాద బీమా ఒక కోటి రూపాయలు అందించే చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. సింగరేణి సంస్థలో కారుణ్య ఉద్యోగాల నియామక పత్రాలను అంబేద్కర్ విగ్రహం సాక్షిగా అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. కార్మికుల చెమట చుక్క రూపంతో సంపాదించిన డబ్బులతో నెలకొల్పిన మెడికల్ కాలేజీకి సింగరేణి మెడికల్ కాలేజ్ అని నామకరణం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. సింగరేణి కార్మికునిగా మీలో ఒక్కడిగా నిరాడంబరంతో వ్యవహరించే డైనమిక్ ఆఫీసర్ బలరాం నాయక్‌ని సీఎండీగా నియమించిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. సింగరేణి కార్మికుల గౌరవార్థం సింగరేణి కార్మికుని ప్రతిరూపాన్ని 10 లక్షల రూపాయలతో కొనుగోలు చేసి బంగ్లా గ్యాలరీలో ఏర్పాటు చేశానని, సింగరేణి కార్మికుని సొంత ఇంటి కలను నెరవేరుస్తామని, సింగరేణి కార్మికుల ఇళ్లకు సంబంధించిన పట్టాలను త్వరలోనే అందజేస్తామని, సింగరేణి సంస్థలో వచ్చిన లాభాలను కార్మికులకు కూడా అందజేస్తామని, సింగరేణి కార్మికుని వేతనానికి సంబంధించిన టాక్స్‌ని ఎత్తివేస్తామని అన్నారు. సింగరేణి కార్మికుల కుటుంబాల యువకులకు, పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ పెంపొందించేందుకు ట్రెనింగ్ సెంటర్‌ని త్వరలోనే ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. కార్మికుల దగ్గర పైసలు వసూలు చేసి పనులు పెట్టి ఇస్తానని చెప్పిన కొప్పుల ఇవాళ ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడని బీఆర్ఎస్, బీజేపీకి ఓటు వేస్తే దళారులకు ఓటు వేసినట్లేనని అన్నారు. రాబోయే రోజుల్లో కార్మిక పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి కోసం కార్మిక క్షేత్రంలో కార్మికుల అభివృద్ధి, సంక్షేమం కోసం పెద్దపల్లి ఎంపీగా గెలిచిన వెంటనే గడ్డం వంశీకృష్ణ మరిన్ని పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉపాధి బాటలు వేస్తాడని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, ఐఎన్‌టీయూసీ నాయకులున్నారు.

మేడే స్ఫూర్తితో సమరశీల పోరాటాలు

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు

నవతెలంగాణ-పెద్దపల్లి
పెద్దపల్లి జిల్లా సమస్త కార్మిక లోకానికి మేడే శుభాకాంక్షలు.ప్రపంచ కార్మిక దినోత్సవం మే 1న జరుపుకోవడం అంటే మేడే స్ఫూర్తితో దీక్ష బూనడం 1886లో అమెరికా దేశం చికాగో నగరంలో మార్కెట్ వద్ద ఎనిమిది గంటల పని దినం కోసం వీరోచితమైనటువంటి పోరాటం జరిగింది. ప్రదర్శన నిర్వహిస్తున్న కార్మిక సమూహంపై అప్పటి పాలకులు కాల్పులు జరపగా అనేకమంది వందల సంఖ్యలో క్షతగాత్రులు అయ్యారు. రక్తంతో కార్మికుని చొక్కా అతను పైకి ఎగరవేయడంతో ఎర్రజెండా ఆవిర్భవించింది.కార్మిక హక్కులు సాధించుకోవడం కోసం అమరులైన రోజు, కార్మిక సాధన కోసం జరిగే పోరాటానికి చిహ్నంగా ఎర్రజెండా పుట్టినరోజు మేడే ఒక ప్రత్యేకత. ఈ మేడే కులాలకు ప్రాంతాలకు ,మతాలకు రాష్ట్రాలకు దేశాలకు పరిమితం కాకుండా ఈ భూగోళం మీద ఉన్న ప్రపంచంలోని సమస్త శ్రామిక వర్గానికి అండగా నిలిచేదే ఎర్రజెండా పండగ. ప్రపంచంలో కార్పొరేట్ విధానం దేశంలో కార్పొరేట్ మతోన్మాద విధానాలతో కార్మిక వర్గ హక్కులు సౌకర్యాలు చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయి. ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు అమ్ముతున్నారు.తద్వారా రిజర్వేషన్లు నిర్వీర్యం అవుతున్నాయి.దేశంలోని సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడంలో నేటి కేంద్ర బీజేపీ ప్రభుత్వం తహతహలాడుతున్నది. దేశ శ్రామికుల శ్రమను కారు చౌకగా పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడానికి కార్మిక చట్టాలన్నింటిని రద్దు చేసి నాలుగు లేబర్ కోట్లు తీసుకొచ్చింది.వీటి మూలంగా సమ్మె హక్కు ఎనిమిది గంటల పని దినం 12 గంటలు,సంఘం పెట్టుకునే హక్కు కార్మికుల సంక్షేమానికి ఉన్న సౌకర్యాలు అన్ని రద్దవుతున్నాయి. కార్మికుడు అనే నిర్వచనాన్ని మార్చేసి శ్రమకు విలువ లేకుండా చేస్తున్నారు. గతంలో ఎప్పుడు లేని ప్రమాదం భారతదేశంలోని కార్మిక వర్గం ఎదుర్కొంటున్నది. శ్రామిక వర్గ జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి. అందుకే భారతదే శంలోని కార్మిక వర్గం తమ హక్కులను సౌకర్యాలను చట్టాలను రక్షించుకోవాలంటే ఈ దేశంలోని ఉత్పత్తి శక్తులైన రైతాంగం వ్యవసాయ కూలీలతో కలిసి దేశవ్యాప్త సమరశీల పోరాటాలు నిర్వహించి ఈ కార్పొరేట్ మతోన్మాద విధానాలనుసరిస్తున్న ప్రభుత్వాలను ఓడించడమే నేటి మేడే ప్రధాన కర్తవ్యం.



బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పులకు మాలల మద్దతు

నవతెలంగాణ-గోదావరిఖని:
పార్లమెంటు ఎన్నికల్లో స్థానికుడు, నిస్వార్థపరుడు, కార్మిక హక్కులకై ఎన్నో పోరాటాలు చేసి జైలు జీవితం గడిపిన బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మాలల సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని మాల మహానాడు అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం నారాయణ, కడమండ శ్రీహరి తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ 60 సంవత్సరాల తమ తాతల తండ్రుల రాజకీయ ప్రస్థానంలో పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని కేంద్ర బిందువుగా చేసుకొని వేల కోట్ల ఆస్తులు కూడా పెట్టుకున్న గడ్డం వివేక్ కుటుంబం ఒక్క దళితునికి కూడా మేలు చేసిన చరిత్ర ఆ కుటుంబానికి లేదని వారు మండిపడ్డారు. పెద్దపల్లి, మంచిర్యాల రెండు జిల్లాలను కలుపుకుని పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి అభ్యర్థిగా గడ్డం వంశీయులు తప్ప వేరే ఏ దళిత



మాట్లాడుతున్న మాల మహానాడు అధ్యక్ష, కార్యదర్శులు

నాయకుడు కాంగ్రెస్ పార్టీకి కనబడలేదా అని వారు ప్రశ్నించారు. ఈ విషయమై కాంగ్రెస్ పార్టీలో ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాలలు ఆలోచన చేయాలని వారు కోరారు. గత 60 సంవత్సరాలుగా దళిత ముసుగు వేసుకొని దళిత సమాజాన్ని మోసం చేస్తూ ఇప్పుడు వారి కుమారుడు గడ్డం వంశీని రాజకీయాల్లోకి తీసుకు రావడానికి వేల కోట్ల రూపాయల డబ్బు ప్రవాహాన్ని కొనసాగిస్తున్న అపర కుబేరుడు గడ్డం వివేక్ కుమారుడు, పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను చిత్తుచిత్తుగా ఓడించాలని వారు కోరారు. కార్మిక ముద్దుబిడ్డ, సౌమ్యుడు ఒక్క ఫోన్ కాల్ తోటే సమస్యను పరిష్కరించే గొప్ప మనసున్న వ్యక్తి కార్మిక హక్కుల సాధనకై అనేక ప్రజా పోరాటాలు, ప్రజా ఉద్యమాలు చేసి అందులో భాగంగా ప్రజల కోసం, కార్మికుల కోసం పలుమార్లు జైలు జీవితం అనుభవించిన వ్యక్తి బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాలమహానాడు నాయకులు డాక్టర్ శ్రీహరి, గోదా ఆగయ్య, సాయిరోహిత్, కోడిరాము, రేళ్ళ లక్ష్మీనారాయణ, పాత ఓదెలు, బొమ్మక రాయలింగం, దాసరి కష్ణ, బద్దం బెంజిమెన్, గాదం మల్లేష్, కొప్పుల మల్లేష్ పాల్గొన్నారు.

దేహదానానికి దంపతుల అంగీకారం..!

పెళ్లి రోజు సందర్భంగా దంపతుల నిర్ణయం

నవతెలంగాణ-కోల్‌సిటీ
మరణానంతరం మెడికల్ కాలేజీకి తమ దేహాలను అప్పగిస్తామని కట్కూరి రాజశేఖర్-శ్రీచందన దంపతులు అంగీకారాన్ని ప్రకటించారు. అందరికీ స్ఫూర్తిగా నిలిచిన ఈ దంపతులను పలువురు అభినందించారు. గోదావరిఖని రమేశ్ నగర్‌కు చెందిన కట్కూరి రాజశేఖర్ స్థానిక లక్ష్మీనగర్‌లో రెడీమేడ్ దుస్తుల వ్యాపారం చేస్తున్నాడు. సోమవారం తమ పెళ్లిరోజు సందర్భంగా రాజశేఖర్-శ్రీచందన దంపతులు రామగుండం ప్రభుత్వ మెడికల్ కాలేజీకి, మరణానంతరం దేహదానం చేయడానికి ముందుకు వచ్చారు. అంగీకార పత్రాలపై సంతకాలు చేసి, సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు అరెపెల్లి రాజమౌళికి అందజేశారు. మెడికల్ విద్యార్థుల వైద్య విద్యకు, పరిశోధనలకు దోహదపడేందుకు, దేహదానం చేస్తామని దంపతులు అంగీకారం ప్రకటించడం స్ఫూర్తి దాయకమని ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు రాజమౌళి అభినందించారు. అనంతరం దంపతులకు సదాశయ ఫౌండేషన్ ద్వారా అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ రాష్ట్ర ప్రతినిధి కే.ఎస్.వాసు తదితరులు పాల్గొన్నారు. దంపతులు తీసుకున్న స్ఫూర్తి దాయకమైన ఆదర్శ నిర్ణయాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రావణ్ కుమార్, కార్యదర్శి టి. లింగమూర్తి, రాష్ట్ర కార్యదర్శి భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణా రెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, పట్టణ అధ్యక్షురాలు అన్నపూర్ణ, కార్యదర్శి బొల్లి చంద్రశేఖర్, స్వచ్ఛంద సంఘాల ముఖ్య సలహాదారులు దాయానంద్ గాంధీ, లయన్స్ క్లబ్ ప్రతినిధులు తానిపర్తి విజయలక్ష్మి, డాక్టర్ లక్ష్మీవాణి, శశికళ అభినందించారు.



ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యుడు

గూడెం గ్రామంలో సివిల్ రైట్స్ డే

నవతెలంగాణ-ఓదెల
ఓదెల మండలంలోని గూడెం గ్రామంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎస్సీ, ఎస్టీ వర్గాల జీవన విధానంలో మార్పు తీసుకువచ్చి, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఎస్సీ కాలనీలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓదెల తహసీల్దార్ యాకన్న మాట్లాడుతూ సివిల్ రైట్స్ డేని మండల, గ్రామ స్థాయిలో నిర్వహిస్తే ప్రజల సమస్యలపై యంత్రాంగానికి స్పష్టత వస్తుందని, పథకాల అమలులో జాప్యం లేకుండా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు.అంతేకాక గ్రామంలోని అన్ని వర్గాలు కుల,మత తారతమ్యాలు లేకుండా ఆర్థికాభివృద్ధి సాధించేలా ఉంటుందన్నారు.



పది ఫలితాలలో గోదావరిఖని కృష్ణవేణి ప్రభంజనం

నవతెలంగాణ-గోదావరిఖని:
గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో పదో తరగతి ఫలితాల్లో స్థానిక కృష్ణవేణి పాఠశాలలోని విద్యార్థులు ప్రభంజనం సృష్టించి, విజయకేతనం ఎగురవేశారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి కే.సాయినాథ్,ఎండి.నిహాల్, పి.శ్రేయస్. పి.సాత్విక్, ఎం.విగ్నేష్ 10జీపీఏ సాధించారు. అదేవిధంగా ఐదుగురు విద్యార్థులు కే.కీర్తన, ఎం.హర్షిత, కే.సహస్ర, టి.మనస్విని, ఎండి.ఆశ్రత్ రెహమాన్ 9.8జీపీఏ సాధించారు. కాగా వీరిని పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కరస్పాండెంట్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు. ఉత్తమ విద్యతోపాటు మంచి క్రమశిక్షణ అలవర్చుకొని పిల్లలు ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

కార్మికుడికి సన్మానం

నవతెలంగాణ,-కోల్‌సిటీ



సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యుడు, సింగరేణి, ఓసీపీ-1, టైర్‌సెక్షన్‌లో విధులు నిర్వహించి మంగళవారం ఉద్యోగ విరమణ పొందిన గాండ్ల రాజేశంను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్‌తో పాటు ఇతర సభ్యులు సత్కరించారు. 34 సంవత్సరాలు సింగరేణిలో సేవలందిచారని కొనియాడారు. ఉద్యోగం చేస్తూనే సదాశయ ఫౌండేషన్ పురోభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. వర్క్ షాప్ ఇన్‌చార్జీ జి.వి.సత్యనారాయణ, టైర్ సెక్షన్ ఇన్‌చార్జీ డి.రఘుకుమార్, ఐ. శ్రీనివాసరావు, యండీ. అబ్దుల్ అజీజ్ రాజేశం సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ సాయికృష్ణ, యూనియన్ నాయకులు రమేష్, సదానందం సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు బి.రవీందర్,సి. హెచ్.దేవేందర్, యన్.కనకయ్య, బి.ప్రవీణ్,బి.రాజనర్సు, యం.దేవేందర్, ప్రసాద్ పాల్గొన్నారు.

అడవీ శ్రీరాంపూర్ వాసికి నేషనల్ ఐకాన్ అవార్డు

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మండల రమేష్ నేషనల్ ఐకాన్ అవార్డు అందుకున్నారు. అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా స్నేహ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో సౌత్ గోవాలో నిర్వహించిన కార్యక్రమం సందర్భంగా అక్కడి డిప్యూటీ మేయర్ బాబు కురాడి చేతుల మీదుగా ఈ అవార్డును మండల రమేష్ అందుకున్నారు.



అవార్డు అందుకుంటున్న మండల రమేష్

ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు వహించాలి

మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న మండల వైద్యాధికారి

నవతెలంగాణ-ముత్తారం:
ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు వహించా లని మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు సూచించారు. ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామంలో ప్రజలకు జ్వరాలు వస్తున్నాయన్న సమాచారంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్‌రావు తన వైద్య సిబ్బందితో కలిసి గ్రామంలో మంగళవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. మొత్తం 61 మందికి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 20 మంది రక్త నమూనాలను సేకరించి, పెద్దపల్లి ల్యాబ్‌కు తరలించారు. అనంతరం జ్వరపీడితులకు మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలని, ఎవరూ ఎండలో తిరగకూడదని, ఉపాధి హామీ కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పనులు చేయాలని, వీలైనంత వరకు తెల్ల రంగు దుస్తువులను ధరించడం శ్రేయస్కరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ లలితాదేవి, ఆరోగ్య పర్యవేక్షకురాలు లక్ష్మి, శోభ రాణి, ఆశా కార్యకర్తలు కల్పన, శశికళ, రజిత గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

పౌరహక్కుల దినోత్సవం



నవతెలంగాణ-జూలపల్లి
జూలపల్లి మండలం వడకపూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్స వాన్ని నిర్వహించారు. కార్యక్ర మంలో తహసీల్దార్ బషీర్ మాట్లాడుతూ 1989 పౌర హక్కుల చట్టం ,అత్యాచార నివారణ చట్టం, అనుచిత వ్యాఖ్యలు, బెదిరింపులు, కుల వివక్షత వంటి సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని గ్రామ ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీవో కిరణ్, ఆర్ఐ స్రవంతి, పంచాయతీ కార్యదర్శి మౌనిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో 100 శాతం
ఉత్తీర్ణత సాధించిన జూలపల్లి ప్రభుత్వ పాఠశాల

నవతెలంగాణ-జూలపల్లి
జూలపల్లి మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను పది ఫలితాల్లో100 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ సరస్వతి తెలిపారు. విద్యార్థులలో చారు బాషిని, పిట్టల శ్వేత 10 జీపీఏ సాధించి, పాఠశాల టాపర్లుగా నిలిచారని తెలిపారు. మరో ఇద్దరు విద్యార్థులలో చారు హాసిని, గుమ్మడి విఖిత 9.7 జీపీఏ సాధించి,సెకండ్ టాపర్లుగా నిలిచారని తెలిపారు. గత ఐదు సంవత్సరాల నుండి 10 జీపీఎస్ సాధిస్తున్న ఏకైక పాఠశాల అని ప్రధానోపాధ్యాయులు సరస్వతి తెలిపారు. సందర్భంగా పాఠశాల యజమాన్యం విద్యార్థిని, విద్యార్థులను అభినందించి, 100 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు హర్షం వ్యక్తం చేశారు.



గడ్డిమందు తాగి వ్యక్తి మృతి

నవతెలంగా-జూలపల్లి/ ఎలిగేడు
ఎలిగేడు మండలం లోకపేట గ్రామానికి చెందిన ముత్తుకుల వెంకటేశ్వర్లు(42) సంవ త్సరాలు గడ్డి మందు తాగి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వెంకటేశ్వర్లకు రెండు సంవత్సరాల నుండి అనారోగ్య కారణంతో ఇబ్బంది పడుతూ బీపీ షుగర్ లివర్ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నాడు. వ్యాధుల కారణంగా బాధపడుతూ 17తేదిన ఒంటిగంట సమయంలో గడ్డి మందు తాగగ, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాదులో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మంగళవారం రోజున మృతి చెందాడని జూలపల్లి ఎస్సై ఎస్.శ్రీధర్ తెలిపారు. మృతుని భార్య శైలజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని జూలపల్లి ఎస్సై ఎస్.శ్రీధర్ తెలిపారు.



వెంకటేశ్వర్లు (ఫైల్)

నవతెలంగాణ
నమస్తే తెలుగు దినపత్రిక
14
కరీంనగర్
బుధవారం | మే 1, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటా విఫలం

-బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

నవతెలంగాణ-కథలాపూర్

కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటా విఫలం చెందిందని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4 నెలల్లో ప్రజలను అయోమయానికి గురి చేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.2500 ఇవ్వలేదన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ లేడీస్ హాస్టల్ లో నీళ్ల రావడం


మాట్లాడుతున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

లేదని ధర్నా చేస్తున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రవీణ్, వైస్ ఎంపీపీ గంద్ర కిరణ్ రావు, కతలాపూర్ మాజీ ఎంపీటీసీ రవీందర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఎండ దెబ్బతో రైతు మృతి

నవతెలంగాణ - చొప్పదండి



కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన రైతు ఐతరవేణి రాజేశం (49) మంగళవారం తీవ్ర ఎండదెబ్బతో మృతిచెందాడు. గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లను నేర్పడానికి వెళ్లిన రైతు తీవ్ర ఎండ తీవ్రతతో అక్కడికక్కడే మృతిచెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అక్కడికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు.. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే రైతు మృతచెందాడని, ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ హత్యనే అని రోపించారు. వరి ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులను తేమ, లారీల కొరత పేరుతో తీసుకోవడం లేదని అన్నారు. తక్షణమే బాధితకుటుంబానికి ప్రభుత్వం రూ.25లక్షల పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

పోలీసు అధికారులకు ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ - కరీంనగర్ క్రైమ్

కరీంనగర్ పోలీసు కమిషనరేట్‌లో సుదీర్ఘ కాలం సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన సబ్ ఇన్‌స్పెక్టర్స్ మొహమ్మద్ ఆరిఫుద్దీన్, హెడ్ కానిస్టేబుల్ సారంగధరకు మంగళవారం కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వారిని డీసీపీ లక్ష్మీనారాయణ ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా చేసి పదవి విరమణ పొందడమే గొప్ప విజయం అన్నారు. పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. వారికి జ్ఞాపికలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఎ.లక్ష్మీనారాయణ, రిజర్వు ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి (వెల్ఫేర్), ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మిల్లర్ ట్రాక్టర్ బోల్తా.. ఇద్దరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ - తిమ్మాపూర్


బోల్తా పడిన మిల్లర్

మండలంలోని రేణికుంట గ్రామంలో మిల్లర్ ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం.. మంగళవారం పోలంపల్లి గ్రామనికి చెందిన మిల్లర్ కూలీలు బెజ్జంకి మండలం దేవక్కపల్లి గ్రామంలో స్లాబ్ వేసి వస్తుండగా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామ శివారులో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదంలో గాయపడిన వారిని స్థానికులు 108 సహాయంతో కరీంనగర్‌లోని ఓ ఆసప్రత్రికి తరలించారు.

అంకితభావంతో పనిచేసిన ఉద్యోగులకు గుర్తింపు

నవతెలంగాణ - తిమ్మాపూర్


సన్మానిస్తున్న గురుకులాల కార్యదర్శి సీతాలక్ష్మి

అంకితభావంతో పనిచేసిన ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మి అన్నారు. మండలంలోని అలుగునూర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. అనంతరం రీజనల్ కోఆర్డినేటర్ మేరీ ఏసుపాదం ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. విద్యార్థులు నెలరోజులుగా కష్టపడి ఐఐటి, నీట్‌లలో సీట్లు సాధించాలని కోరారు. సమయాన్ని వృథా చేయకుండా చదివి ప్రతిభను నిరూపించుకోవాలని కోరారు. అనంతరం మేరీ ఏసుపాదం దంపతులకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'దళితులకు క్షమాపణ చెప్పాలి'

నవతెలంగాణ - తిమ్మాపూర్

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దళితుల సమావేశానికి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తమ్ముడు కవ్వంపల్లి ప్రకాష్ హాజరై దళితులను ఉద్దేశించి అవమానకరంగా మాట్లాడారని, ఆ మాటలు వెనక్కి తీసుకొని వెంటనే క్షమాపణ చెప్పాలని జిల్లా ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు ఎలుక ఆంజనేయులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దళితులు అంటే ఓట్లు అమ్ముకునే జాతిగా అభివర్ణించడం ఓ దళితుడిగా మీరు మాట్లాడడం శోచనీయమని అన్నారు. మీలాంటి మాటల వల్ల సమాజంలో మన జాతి పరువు మంట కలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అవహేళనంగా మాట్లాడిన మాటలు వెంటనే వెనక్కి తీసుకొని దళిత జాతికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

బ్రిడ్జి హామీ నిలబెట్టుకోవాలి..

నవతెలంగాణ - గన్నేరువరం

కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో గన్నేరువరం నుండి కరీంనగర్ మానేరు నదిపై బ్రిడ్జి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చి ఐదేండ్లు గడిచిపోయినా నిర్మాణం చేపట్టకపోవడంతో బ్రిడ్జి జేఏసీ అధ్యక్షుడు సంపతి ఉదయ్ కుమార్, ఆధ్వర్యంలో బ్రిడ్జి జేఏసీ నాయకులు మంగళవారం కరీంనగర్‌లో బండి సంజయ్‌ని కలిశారు. ఇచ్చిన బ్రిడ్జి హామీ గుర్తు చేసి బ్రిడ్జి హామీపై చర్చించారు. గన్నేరువరం నుండి కరీంనగర్‌కు మానేరు నదిపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, బ్రిడ్జి లేని కారణంగా సమయానికి 80 గ్రామాల ప్రజలకు విద్య వైద్యం అందని పరిస్థితి ఉందన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే బెజ్జంకి, ఇల్లంతకుంట, గన్నేరువరం మండలాలకు చెందిన 80 గ్రామాల ప్రజలకు కరీంనగర్ దగ్గర అవుతుందని తెలిపారు. దీనిపై బండి సంజయ్ సానుకూలంగా స్పందించి బ్రిడ్జి వేసేందుకు గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అప్రూవల్ ఇవ్వలేదని అప్రూవల్ ఇస్తే బ్రిడ్జి నిర్మాణం చేపట్టే వాళ్లమని బండి సంజయ్ తెలిపారని అన్నారు. ఎలక్షన్ కోడ్ ముగియగానే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బ్రిడ్జి సాంక్షన్ చేపిస్తామని తెలిపారని అన్నారు. కార్యక్రమంలో బ్రిడ్జి జేఏసీ నాయకులు పుల్లెల జగన్, పుల్లెల రాము, భామండ్ల రవీందర్, గుండా వెంకటేష్, ఘర్షకుర్తి ప్రవీణ్, దొగ్గల వెంకటేష్, మాసం ఆంజనేయులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్ బాబు

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన కాంగ్రెస్ జన జాతర బహిరంగ సభకు వచ్చి వడదెబ్బతో వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంబాల ఐలమ్మ మృతిచెందడం బాధాకరని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్ బాబు అన్నారు. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు.

కరెంట్‌షాక్‌తో ఒకరు మృతి

నవతెలంగాణ - హుజురాబాద్

హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన ముంజాల సంపత్(48) కరెంట్‌షాక్‌తో మంగళవారం మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సంపత్ క్రేన్ సహాయంతో బావిలో పూడిక తీయడానికి వెళ్లగా కరెంట్ షాక్‌కు గురయ్యాడు. వెంటనే అక్కడ ఉన్న గ్రామస్తులు ఆయన్ని హుజురాబాద్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మతోన్మాద బీజేపీని ఓడిద్దాం.. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక

నవతెలంగాణ - కరీంనగర్

నగరంలోని ప్రతిమ మల్టీప్లెక్స్‌లోని సమావేశ మందిరంలో ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో వివిధ ప్రజాసంఘాల ముఖ్య నాయకుల సమావేశం కొరివి వేణుగోపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అడహక్ కమిటీని ఏర్పాటు చేశారు. కన్వీనర్‌గా కొరివి వేణుగోపాల్, కో కన్వీనర్లుగా గుడికందుల సత్యం, జి.బీమా సాహెబ్, మార్వాడి సుదర్శన్, వసీముద్దీన్ హైమద్, సలహాదారులుగా వర్ల వెంకటరెడ్డి, ఎంఏ మతిన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు.. బీజేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చి పది సంవత్సరాలు గడిచినా పేదలకు ఏమాత్రం పని చేయలేదని, కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటుందన్నారు. ఢిల్లీ కేంద్రంలో 750 మంది రైతులను పొట్టన పెట్టుకుందని, కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మిక హక్కులను కాల రాసిందని అన్నారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మణిపూర్ ఘటనలో మహిళలను రోడ్లపై నగ్నంగా ఊరేగించినా నరేంద్ర మోడీ కండ్లు మూసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీకి దేశభక్తి లేదని, వారికి ఉన్నదల్లా హిందుత్వం ముసుగులో ప్రజలను దోచుకొని కార్పొరేట్ కంపెనీలకు దేశ సంపదను అమ్ముకోవడమేనని అన్నారు. దేశానికి బంగారు పతకాలు అందించిన మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపీ లైంగిక వేధింపులు


పాల్గొన్న వివిధ ప్రజా సంఘాల నాయకులు

చేసినా నరేంద్ర మోడీకి కండ్లు కనిపించడం లేదా అని అన్నారు. కరీంనగర్ ఎంపీగా గెలిచిన బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఏం అభివృద్ధి సాధించారని ప్రశ్నించారు. బిజెపి కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 5న రెవెన్యూ గార్డెన్‌లో భారీ సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సులో ప్రజలు వివిధ సంఘాల నాయకులు పార్లమెంటు పరిధిలోని ముఖ్య నాయకులు హాజరై జయప్రదం చేసి బండి సంజయిని చిత్తుచిత్తుగా ఓడించి ఇండియా కూటమి అభ్యర్థి గెలిపించాలని అన్నారు. సమావేశంలో అజీజ్ మహమ్మద్, వర్ల వెంకటరెడ్డి, ఎం.ఎ.మతిన్, గుడికందుల సత్యం, వర్ల వెంకటరెడ్డి, జి.బీమా సాహెబ్, శ్రీనివాస్, కొంపల్లి సాగర్, కనకరాజు, వసీముద్దీన్, ఎండి అన్వర్, మార్వాడి సుదర్శన్, అభినవ్, మదన్ కుమార్, రాజగోపాల్, రాంపల్లి శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న మోడీ

కార్మిక చట్టాల పునరుద్ధరణకు బీజేపీని ఓడిద్దాం

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య

నవతెలంగాణ - భగత్‌నగర్

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య అన్నారు. 138వ మేడే వాల్‌పోస్టర్లను మంగళవారం కరీంనగర్ పద్మనగర్‌లోని సివిల్ సప్లై గోదాంలో హమాలీ కార్మికులతో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్న 44కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, కార్మిక చట్టాల పునరుద్ధరణకై దేశంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించి దేశాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజలను రక్షించుకోవాలని అన్నారు. ఉపాధి హామీ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కార్మికులకు 200 రోజుల పని దినాలు కల్పించి రోజుకు 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని కార్మికులు కర్షకులు అందరూ మేడే ఉత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు గొర్రె కనకయ్య, రాయమల్లు, తంగళ్ళపల్లి మల్లేశం, కొలిపాక సది, లక్ష్మయ్య, కార్మికులు పాల్గొన్నారు.

జిల్లా జైలును సందర్శించిన న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కె.వెంకటేష్



నవతెలంగాణ - కరీంనగర్ క్రైమ్

కరీంనగర్ జిల్లా జైలును జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కె.వెంకటేష్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జైలులో ఖైదీల యోగ క్షేమాలను, భోజన వసతులు, న్యాయ సేవా, ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తరువాత జైలులో క్యాంటీన్, జైలు ఆసుపత్ ములాఖత్‌లలో పనితీరు ఫోన్ సౌకర్యం, లైబ్రరి, వంటశాల, జైలు ఇండస్ట్రీ బాగా జరుగుతుందని అధికారులను అభినందించారు. ఖైదీలకు పలు చట్టాల పై అవగాహన కల్పించారు. అనంతరం మహిళా జైలును సందర్శించి ఖైదీలతో మాట్లాడుతూ వారి కేసు వివరాలను, బాగోగులను, జైలులో వారికి కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. జైలులో మహిళా ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రవేటు లాయరును పెట్టుకునే స్తోమత లేని ఖైదీలకు ప్రభుత్వ లాయర్‌ను నియమిస్తాము అని తెలిపారు. కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి కే.శ్రీనివాసు, జైలర్ పి.శ్రీనివాస్, బి.రమేష్, మరియు డిప్యూటీ జైలర్స్, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సంగీత, లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ లాయర్ తణుకు మహేష్, గార్డింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పది ఫలితాలల్లో సిద్ధార్థ విద్యాసంస్థల ప్రభంజనం



నవతెలంగాణ-జగిత్యాలటౌన్

పదో తరగతి ఫలితాలల్లో సిద్ధార్థ విద్యా సంస్థలు ప్రభంజనం సృష్టించారు. 25 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ నుండి 13 విద్యార్థులు 10 జీపీఏ, మానస ఎక్సలెన్స్ నుండి11 విద్యార్థులు 10 జీపీఏ, సూర్య గ్లోబల్ స్కూల్ నుంచి 1 విద్యార్థి 10 జీపిఏ సాధించారు. అంతే కాకుండా 44 మంది విద్యార్థులు 9.8 జీపీఏ సాధించారు. జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ నుంచి 14 విద్యార్థులు 9.8 జీపిఏ, మానస ఎక్సెలెన్స్ నుంచి 24 విద్యార్థులు, సూర్య గ్లోబల్ స్కూల్ నుంచి 06 విద్యార్థులు 9.8 జీపీఏ సాధించారు. అదే విధంగా 9.0 జీపీఏ పైన 223 విద్యార్థులు సాధించారు. జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ నుంచి 106, మానస ఎక్సలెన్స్ నుంచి 93, సూర్య గ్లోబల్ స్కూల్ నుండి 24 మంది విద్యార్థులు సాధించారు. సిద్దార్థ విద్యా సంస్థల నుండి 100కి 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 10 జిపిఏ, 9.8 జీపీఏ సాధించిన విద్యార్థులను సిద్దార్థ విద్యా సంస్థల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. అదే విధంగా పెద్ద సంఖ్యలో హాజరైన తల్లిదండ్రులు తమ పిల్లలు సాధించిన మార్కుల విషయంలో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, మానస, సూర్య స్కూల్స్ డైరెక్టర్లు బోయినపల్లి శ్రీధర్‌రావు, బియ్యాల హరి చరణ్‌రావు, రజితరావు, మౌనికరావు, అజిత ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తుంది.

-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

నవతెలంగాణ-మేడిపల్లి

బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని మాచాపూర్, వల్లంపల్లి, కల్వకోట, దమ్మన్నపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మాచపూర్ మాజీ సర్పంచ్ కుందూరి బాలరాజు బీఆర్ఎస్ పార్టీని వీడి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే రిజర్వేషన్ల రద్దు చేస్తుందని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో వెలిచాల రాజేందర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మేడిపల్లి మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని గంగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జెలెందేర్, అధికార ప్రతినిధి చేపూరి నాగరాజు, మార్గం నర్సారెడ్డి, ఎస్సీ సెల్ లాజర్,మార్గం గంగరాజాం,సీనియర్ నాయకులు మిట్టపల్లి రాజారెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

నవతెలంగాణ - జమ్మికుంట

బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పది సంవత్సరాలు నుండి ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ కరీంనగర్ లోక్‌సభ స్థానం అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలో ప్రచారంలో ఎమ్మెల్యే పార్టీ కౌశిక్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. బిజెపి అభ్యర్థి బండి సంజయ్ ఐదు సంవత్సరాలుగా ఎంపీగా ఉండి ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. కులం మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టడమే తప్ప ఈ ప్రాంతానికి ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయలేదని అన్నారు. ఈసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, కేడీసీసీ బ్యాంకు ఉపాధ్యక్షుడు పింగిలి రమేష్, తదితరులు ఉన్నారు.



ఎల్ఐసీ యూనియన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

నవతెలంగాణ - కరీంనగర్

కార్మికుల, ఇన్సూరెన్స్ ఉద్యమ నాయకుడు కామ్రేడ్ వేణుగోపాల్‌రావు తృతీయ వర్ధంతిని పురస్కరించుకొని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ కరీంనగర్ డివిజన్ ఆధ్వర్యంలో స్థానిక డివిజనల్ కార్యాలయం ముందు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎల్ఐసీ డివిజనల్ మేనేజర్ నారాయణ ప్రారంభిస్తూ జీవితమంతా ఉద్యమానికి అంకితమై కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడిన వేణుగోపాలరావు మన మధ్య లేకపోయినా వారి స్ఫూర్తిని కొనసాగిస్తూ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషం అని అన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి వామన్‌రావు మాట్లాడుతూ విశేషమైన విజ్ఞానం, సమూహతను సమ్మోహన పరిచే వాక్ చాతుర్యం, ఆశ్చర్యం కొలిపే అంకిత భావం అన్నింటికీ మించి అత్యంత అరుదైన మానవీయ కోణం కలిగిన నిత్య స్ఫూర్తి ప్రదాత వేణుగోపాల్‌రావు అని కొనియాడారు. దాదాపు 800 మందికి చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు రవీంద్రనాథ్, రామ్మోహన్‌రావు, సూర్యకళ, బసవేశ్వర్, శ్రీలత, డిఓ యూనిట్ నాయకుడు ఆనందం మహేష్, బ్రాంచ్ వన్ నాయకులు బత్తిని శ్రీనివాస్, డి.శ్రీనివాస్, బ్రాంచ్ టు నాయకుడు రాజేశ్వరరావుతో పాటు క్లాస్ 1 అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మహా కవి శ్రీశ్రీకి ఘన నివాళి


నివాళ్లర్పిస్తున్న తెలంగాణా సాహితి సభ్యులు

నవతెలంగాణ - కరీంనగర్ రూరల్

తెలంగాణ సాహితి కరీంనగర్ జిల్లా శాఖ నవతెలంగాణ బుక్ హౌస్ కరీంనగర్‌లో మహాకవి శ్రీశ్రీ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితి రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు, గౌరవ అధ్యక్షుడు ఆడెపు రాంనారాయణ, ప్రధాన కార్యదర్శి మానువాడ శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పురుషోత్తం సతీష్, అడ్వకేట్ బిరుదుల ప్రవీణ్, అడ్డిక రాజశేఖర్‌రెడ్డి, పురుషోత్తం విజ్ఞాన్ పాల్గొన్నారు.

సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్‌బాల్ టోర్నమెంట్‌కు వాణినికేతన్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ - కరీంనగర్


విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

శాతవాహన యూనివర్సిటీలో ఈ నెల 23న జరిగిన కళాశాలల స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో నగరంలోని వాణినికేతన్ డిగ్రీ, పీజీ కళాశాలలో బీఎస్సీ డాటా సైన్స్ మొదటి సంవత్సరం చదువుతోన్న సీహెచ్.వినయ్ ఉత్తమ ప్రదర్శన కనబరిచాడు. ఈ సందర్భంగా నిర్వాహకులు వినయ్‌ని శాతవాహన యూనివర్సిటీ జట్టుకు ఎంపిక చేశారు. కేరళలోని కొట్టాయంలో నిర్వహించే సౌత్‌జోన్ హ్యాండ్‌బాల్ పోటీల్లో వినయ్ పాల్గొననున్నాడు. ఎంపిక అయిన విద్యార్థినిని వాణినికేతన్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్, శాతవాహన యూనివర్సిటీ ఈసీ మెంబర్ ఐ.దీపిక, కళాశాల ప్రిన్సిపాల్ డి.వేణుగోపాల్‌రెడ్డి, ఏవో వి.శ్రీకాంత్, ఫిజికల్ డైరెక్టర్లు సీహెచ్.రవీందర్, బి.సతీష్, కళాశాల అధ్యాపకులు అభినందించారు.

సాహితీ సదస్సుపై దాడి అనాగరికం

మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శనగరపు తిరుపతయ్య

నవతెలంగాణ - జమ్మికుంట

హన్మకొండలో ఈ నెల 28న సెక్యులర్ రైటర్స్ ఫోరం (లౌకిక రచయితల వేదిక) ఆధ్వర్యంలో జరిగిన సాహితీ సదస్సుపై ఏబీవీపీ అనే విద్యార్థి సంఘం దాడిచేసి సభను అడ్డుకుంటూ బ్యానర్లను చింపివేయటం, మహిళా రచయితలనూ, ఇతరులనూ దుర్భాషలాడటం, వ్యక్తులపై భౌతిక దాడులకు పాల్పడటం అనాగరికమైన, అప్రజాస్వామికమైన ఉన్మాద చర్య అని ఈ దాడిని మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా కండిస్తున్నదని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శనిగరపు తిరుపతయ్య అన్నారు. ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి సాహితీ సమావేశం 'సాహిత్యంలో లౌకిక విలువలు' అనే అంశంపై నిర్వహించారన్నారు. మతోన్మాద ప్రేరేపిత విద్యార్థులు వారి రాజకీయ నాయకుల ఆదేశాలతో చేసిన ఈ మూకదాడి ఆధునిక సభ్య సమాజానికి సిగ్గుచేటని విమర్శించారు. భౌతిక దాడులకు దిగిన వ్యక్తులపైనా, వారిని పంపిన రాజకీయ నాయకులపైనా వెంటనే కేసులు నమోదు చేయించి, అరెస్టు చేయించాలని డిమాండ్ చేశారు.

కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి మేర్గ అనిల్‌కు డాక్టరేట్

నవతెలంగాణ - భగత్‌నగర్

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నమిలికొండ గ్రామానికి చెందిన మేర్గ అనిల్‌కు కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఆయన సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగంలో 'డెవలప్మెంట్ అండ్ అండర్ డెవలప్మెంట్ ఎమాంగ్ డిఫరెంట్ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ ఇన్ తెలంగాణా స్టేట్ - ఎ స్టడీ' అనే అంశంపై కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ పర్యవేక్షణలో పరిశోధన చేసారు. కాకతీయ యూనివర్సిటీ నుండి సోషల్‌వర్క్ విభాగంలో యూజీసీ నెట్ - జేఆర్ఎఫ్‌కు అర్హత సాధించిన ఏకైక విద్యార్థి అనిల్ కావడం గమనార్హం. ఆయన పలు సామాజిక అంశాలపై వివిధ వార్తా పత్రికల్లో 60కి పైగా ఎడిటోరియల్స్ రాశారు. ఈ సందర్భంగా అనిల్‌కు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డితో పాటు పలువురు పాలనాధికారులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

- బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వినోద్‌కుమార్‌కు పట్టం కట్టాలి
- డిప్యూటీ మేయర్ చల్లస్వరూపరాణీ హరిశంకర్
- 37 డివిజన్‌లో ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-,కరీంనగర్

ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కరీంనగర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ చల్లస్వరూపరాణీ హరిశంకర్ , బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్లహరిశంకర్ పిలుపునిచ్చారు. 37వ డివిజన్‌ల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నగరానికి స్మార్ట్ తీసుకచ్చిన మాజీ ఎంపి బోయినిపల్లి వినోద్‌కుమార్‌కు పట్టం కట్టాలన్నారు. ఇంటింటా బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివద్ధి పనులను ప్రజలకు వివరించారు. ప్రజలు కేసీఆర్ పాలనలో ఎంతో సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ పాలనలో సమస్యలతో సతమతమవుతున్నారని చెప్పుకొచ్చారు. మహిళలకు రూ. 2500, పింఛను రూ. 4 వేలు, గ్యాస్ రూ.500కే ఇస్తామని మాట మార్చారని, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ అభివృద్ధి కోసం రూ.వెయ్యి కోట్లు తీసుకచ్చిన వినోద్‌కుమార్ ను గెలిపిస్తేనే కరీంనగర్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు సరైన తీర్పునివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో 37 వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఆరె రవి, బీఆర్ఎస్ నాయకులు , మహిళలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

పెద్దపల్లి

బుధవారం | మే 01, 2024 | www.navatelangana.com





అరకొర వేతనాలు.. అత్తెసరు కూలి

- అసంఘటిత కార్మికుల తీరని వెతలు
- అమలు కాని 8గంటల పని విధానం
- పేరుకే లేబర్ శ్రామిక్‌కార్డులు.. 'కోడ్'ల పేరుతో కార్మికుల హక్కులు కాలరాసే యత్నం
- ఉమ్మడి జిల్లాలో అసంఘటితరంగ కార్మికులు పది లక్షలపైనే..
- కనీస వేతనాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్
- నేడు ప్రపంచ కార్మికుల దినోత్సవం.. మేడే..
- వేడుకలకు సిద్ధమైన కార్మిక సంఘాలు

కార్మికులు, అసంఘటిత కార్మికుల వెతలు అన్నీఇన్నీ కావు. అడుగడుగునా శ్రమ దోపడి.. అమలుకాని 8గంటల పని విధానం... అరకొర వేతనాలు, అత్తెసరు కూలి అన్నట్టుగా ఉద్యోగ, ఉపాధి భద్రత కరువై దినదిన గండంలా శ్రామికులు అనుభవిస్తున్న వెతలు వర్ణనాతీతమనే చెప్పాలి. కేంద్రంలోని మోడీ సర్కారు తీసుకొచ్చిన లేబర్‌కోడ్‌లతో ఉన్న హక్కులూ కోల్పోయిన కార్మికులకు 8గంటల పనిదినాలు పోయి 12గంటలకు చేరింది. వారంతంలో సెలవు అనే అంశాన్నే ఎత్తేడయంతో యజమాన్యాలు సెలవులివ్వకుండా సాగిస్తున్న శ్రమదోపిడి కండ్ల ఎదుటే కనిపిస్తోంది. ఇందుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కార్మిక క్షేత్రాలైన సిరిసిల్ల, రామగుండం సహా కరీంనగర్ వంటి నగరంలోనూ ఎక్కడ చూసినా అరకొర వేతనాలు, 12గంటల డ్యూటీ వంటి అంశాలే కనిస్తున్నాయి. మేడే సందర్భంగా కార్మికులు కోల్పోయిన హక్కులు, అందులోనూ మహిళా కార్మికుల వెతలపై ప్రత్యేక కథనం....

▸ మిగతా 3లో...

- నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

వలస కార్మికులంటే చులకనెందుకు?

- ఆ కార్మిక చట్టాలను పట్టించుకోని ప్రభుత్వాలు
- కనీస వేతనం..సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం
- ప్రమాద స్థలాల్లో పనులు
- పట్టించుకోని కార్మికశాఖ

7లో...




నవతెలంగాణ

సఫాయివాలాకు సలాం..

పరిశుభ్రతలో ప్రథమం.. అభివృద్ధిలో అధమం..

- గ్రామ, నగర పారిశుధ్యంలో వారిదే ముఖ్య భూమిక
- కఠినశ్రమకు అవమానాలే ఫలితాలు
- అరకొర జీతాలతో పారిశుధ్య కార్మికుల అవస్థలు
- పట్టించుకోని ప్రభుత్వాలు





నవతెలంగాణ-కోల్‌సిటి

ఊరంతా నిద్రపోతున్న సమయంలో వారు మేల్కొంటారు. గ్రామ, నగర ప్రజలంతా పారబోసిన చెత్తను తొలగిస్తారు. వీధులు, రోడ్లు అన్ని చక్కగా ఊడ్చి ఎలాంటి చెత్తా చెదారం కనిపించకుండా తరలిస్తారు. మనం తినే ఆహారమైన దాని సమయం గడిస్తే కనీసం ఆ వాసనను కూడా మనం భరించలేము. అలాంటి వ్యర్థ పదార్థాలనెన్నో వారి చేతులతో ఎత్తిపోస్తారు. ఎంత కంపు వాసనలోనైనా భరించి నగర ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా పరిశుభ్రతను కాపాడుతున్నారు. మల, మూత్రాలను విసర్జించే స్థలాల్లో సైతం వారు సేవలందిస్తారు. మనం ఎంత శుభ్రంగా ఉన్నా మన పరిసరాలు పరిశుభ్రంగా లేకుంటే అది మన ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. అలాంటి ప్రభావాల ప్రజలపై మనమందరం ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేస్తున్న వారిలో పారిశుధ్య కార్మికులు ముందు వరుసలో ఉంటారు. మే డే సందర్భంగా సఫాయి కార్మికులందరికీ సలాం..



చాలీ చాలని వేతనాలు..

ప్రపంచ విపత్తు కోవిడ్ కష్టకాలంలో వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నా పారిశుధ్య కార్మికులు మాత్రం ధైర్యంగా వారి సేవలను కొనసాగించారు. కుటుంబ సభ్యులు సైతం భయపడి కనీసం శవాలను సైతం తరలించలేని పరిస్థితుల్లో అన్ని తామై పారిశుధ్య కార్మికులే ఎన్నో అనాథ శవాలకు అంతిమ సంస్కారాలు నిర్వహించారు. అప్పుడు ఆ కార్మికులను పొగడ్తలతో ఆకాశానికి ఎత్తినా...అది కార్మికుల కడుపులు నింపలేదు. తర్వాత కాలంలో యధావిధిగా ప్రభుత్వాలు వారిని విస్మరించాయి. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సుమారు 500 మంది వరకు పారిశుధ్య కార్మికులు పనిచేస్తుండగా వారిలో 90 శాతం మంది 30 ఏళ్లకు పైగా ఇదే పనిలో ఉన్నారు. అయినప్పటికీ వారి కనీసం వేతనం కేవలం రూ. 15 వేలు మాత్రమే. ఈఎస్ఐ, పీఎఫ్ పేరిట సుమారు రూ. 2 వేల వరకు కట్టింగ్ పోగా చివరికి వారి చేతికి వచ్చేది కేవలం రూ.13 వేలు మాత్రమే. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్న ఈ తరుణంలో ఈ జీతాలతో వారి జీవనం ఎంతో దుర్భరంగా మారింది.



ఆరోగ్యానికి నో గ్యారంటీ..

భరించలేని ఎన్నో వ్యర్థాలను నిత్యం శుభ్రం చేసే పారిశుధ్య కార్మికులు ఆ వ్యర్థాలపై ఉండే క్రిమికీటకాల కారణంగా తరుచుగా అనారోగ్యం బారిన పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో వారికి నాణ్యమైన వైద్యం అందించే పరిస్థితి లేదు. కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం ఉన్నా పారిశ్రామిక ప్రాంతమైన రామగుండంలో ఆస్పత్రి లేకపోవడంతో ఇక్కడి కార్మికులు ఇతర ప్రాంతాలకు వెళ్లలేని పరిస్థితి. చేతిలో తగినన్ని డబ్బులు లేక కార్మికులు నాణ్యమైన వైద్యాన్ని చేయించుకోలేక పారిశుధ్య కార్మికులు తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారు. ఈ ప్రాంతంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం జరిగితే మున్సిపల్ కార్మికులకు ఎంతో ఉపయోగం. గత ప్రభుత్వాలు విస్మరించినా ప్రజాపాలన ప్రభుత్వం ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం చేపాట్టాలని వేడుకుంటున్నారు.

దయనీయంగా కార్మిక కుటుంబాలు..

30 ఏళ్లుగా పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నా చాలీచాలని వేతనాలతో వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందించలేకపోతున్నారు. దీంతో యువత చాలా మంది నిరుద్యోగులుగా మిగులుతున్నారు. చాలా మంది యువకులు వారి తల్లి, తండ్రి స్థానంలో చివరకు అదే జీతానికి అదే పారిశుధ్య పని చేస్తూ సఫాయి కార్మికులుగా మిగిలిపోతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో తమ పిల్లలను పారిశుధ్య కార్మికులుగా మార్చాల్సిన దయనీయ పరిస్థితి దాపురిస్తోందని ఆ కార్మికులు మనోవ్యధకు గురవుతున్నారు.

అవమానాలు..ఛీత్కారాలే..

ఎండనకా,వాననకా పారిశుధ్య పనులు చేసే పరిసరాల పరిశుభ్రతను కాపాడే కార్మికులకు చివరికి దక్కేది అవమానాలు ఛీత్కారాలేనని వారు వాపోతున్నారు. తాము ఏదో తప్పుడు పని చేస్తున్నట్లుగా ఎవరూ దగ్గరికి రానీయకపోవడం, అంటరాని వారిగా చూడడం వారిని దారుణంగా కలిచివేస్తోందని కార్మికులు తమ బాధ వ్యక్తం చేస్తున్నారు. పనిస్థలాల్లో ఎవరినైనా కనీసం తాగడానికి నీళ్లు అడిగినా వారు ఇచ్చే పరిస్థితి లేదని విచారం వ్యక్తం చేశారు.

కనీస సౌకర్యాలు కల్పించాలి..

పారిశుధ్య కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, డబుల్ బెడ్ రూం ఇళు, ఆరోగ్య బీమా, నాణ్యమైన వైద్యంతో పాటు పారిశుద్ధ్య కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ప్రభుత్వ హయంలో అవి నెరవేరుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

అరకొర వేతనాలు, అత్తెసరు కూలి

మొదటి పేజీ తరువాయి

కరీంనగర్ జిల్లాలో భవన నిర్మాణ, గ్రానైట్, తదితర రంగాల్లో 85వేల మందికిపైగా వలస కార్మికులు ఉన్నారు. స్థానికులు 2లక్షలకుపైగానే ఉన్నారు. కార్మికశాఖ లెక్కల ప్రకారం ఇతర రాష్ట్రాలకు చెందినకూలీలు ఆధార్, రేషన్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్ ఉంటేనే జిల్లాలో కార్మికుడిగా గుర్తింపు పొందే అవకాశం ఉంది. వలస వచ్చే కార్మికులకు, అలాంటి అవకాశాలు లేకపోవడంతో అనధికారికంగా ఏజెంట్ల వద్ద పని చేస్తూ సంవత్సరానికి కాంట్రాక్టు మాట్లాడుకుని పొట్ట పోసుకుంటున్నారు. జిల్లాలో ఇటుక బట్టీల్లో ఒడిశా కార్మికులు 3వేల మందికిపైగా ఉన్నారు. ప్లంబర్, పీఓపీ పనుల కోసం రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ కార్మికులు, లేబర్ పనుల కోసం చత్తీష్‌గడ్, మహారాష్ట్రకు చెందిన వారు 30వేల మందికిపైగా ఇక్కడ జీవనోపాధి పొందుతున్నారు. ఇంటి నిర్మాణ మేస్త్రీలుగా ఆంధ్రప్రదేశ్‌కు చెనందినారు పది వేల కుటుంబాలకు చెందిన వారు ఉన్నట్టు సమాచారం. ఇజల్లాలో 550కిపైగా గ్రానైట్ క్వారీల్లో తమిళనాడు, మధ్యప్రదేశ్, మహారాష్ట్రకు చెందిన ఆరితోపాటు స్థానికులు కూడా పదిఏల మంది వరకు పని చేస్తున్నారు. అరకొర వేతనాలతో ఒక పూట పస్తులుండి కాలం వెళ్లదీస్తున్న కుటుంబాలెన్నో ఉన్నాయి. కార్మికులకు సౌకర్యాలు కల్పించాలని గ్రానైట్ వర్కర్స్ యూనియన్ చేస్తున్న పోరాటం నిరంతరం కొనసాగుతూనే ఉంది. వలస కార్మికులు పని చేసే చోట ప్రమాదవశాత్తు మరణిస్తే అధికారికంగా ఎలాంటి సాయమూ అందడం లేదు.

కార్మికక్షేత్రాలుగా పెద్దపల్లి, సిరిసిల్ల జిల్లాలు...

పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్, ఇతర పారిశ్రామిక వాడలతోపాటు పెద్దఎత్తున రైస్‌మిల్లుల్లోనూ రోజువారీ కూలీలు పని చేస్తున్నారు. ఇటు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు పెట్టింది పేరుగా ఉండగా ఇక్కడ పవర్‌లూమ్ కార్మికులు సుమారు 45వేల మంది పని చేస్తున్నారు. తొలుత పెద్దపల్లి జిల్లాను పరిశీలిస్తే ఇక్కడి ఎన్టీపీసీ రామగుండం పరిధిలో వందలాది వలస కార్మికులు పని చేస్తున్నారు. ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్, ఇతర పారిశ్రామిక ప్రాంతాల్లో రోజువారీ కూలీలుగా కొనసాగుతున్నారు. అత్యధికంగా రైస్‌మిల్లులుఉన్న సుల్తానాబాద్, మంథని, కమాన్‌పూర్‌ప్రాంతాల్లో బీహార్ కార్మికులు ఎక్కుగా పని చేస్తున్నారు. జిల్లాలోని సుమారు 150 రైస్‌మిల్లుల్లో 7500 మంది వరకు బిహారీలు ఉపాధి పొందుతున్నారు. రోజంతా కష్టపడితే వచ్చేది రూ.500 నుంచి వెయ్యి మాత్రమే. జిల్లాల్లోని ఇటుకబట్టీల్లో కార్మికుల పరిస్థితి అధ్వానమనే చెప్పాలి. 50కిపైగా ఇటుకబట్టీలు ఉండగా.. వందలాది మంది కార్మికులు పని చేస్తున్నారు. ఒక్కోసారి వీరికి కనీసం తిండి పెట్టడం లేదని ఆందోళనకు దిగిన సందర్భాలూ ఉన్నా అధికారులు చర్యలు తీసుకోకపోడంతో యాజమానులు వారిని బానిసల్లాగానే చూస్తుండటం గమనార్హం.

కట్టుబానిసత్వం...

ఏ 8గంటల పని కోసం జరిగిన పోరాటాల ఫలితంగా 'మేడే' ఆవిర్భవించిందో ఆ మౌలిక హక్కు నేడు కాలయరాయబడుతుంది. ఆర్టీసీ, బ్యాంకులు వంటి ప్రభుత్వం రంగ సంస్థల్లో పని చేసే మహిళలతోపాటు వైద్య, ఆరోగ్య రంగాల్లో పని చేస్తున్న నర్సులు, పారామెడికల్ సిబ్బంది, హౌస్‌కీపింగ్‌కార్మికులు, విద్యారంగంలో పని చేస్తున్న టీచర్లు, లెక్చరర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ వీరందరూ ఈ సమస్యలను ఎదుర్కొంటున్నారు. మన రాష్ట్రంలో విద్యాశాఖ పరిధిలోని కస్తూరిబా, గిరిజన, మోడల్ సంక్షేమస్కూళ్లు, హాస్టళ్లల్లో లక్షలాది మంది మహిళలు పని చేస్తున్నారు. వారు 24 గంటలు విధులు నిర్వర్తించాలి. కనీస వేతనం లేదు. ఉద్యోగభద్రత, సెలవులు ఏమీ లేవు. కట్టుబానిస బతుకులకు గురవుతున్నారు. వీరి పని పరిస్థితుల వల్ల లైంగిక వేధింపులతోపాటు కుటుంబం నుంచి కూడా సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తుంది. వీరికి కనీసం ప్రసూతి సెలవులు కూడా వర్తించవు.

పెనం మీద నుంచి పొయ్యిలోకి అన్నట్టుగా సాఫ్ట్ వేర్ రంగం

కరోనా అనంతరం ప్రపంచ వ్యాప్తంగా కార్మికవర్గ పరిస్థితి మారిపోయింది. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ 'వర్క్ ఫ్రం హోం' దీన్ని ప్రవేశపెట్టిన తరువాత అనేక రంగాల్లో 8గంటల పని విధానం అటకెక్కింది. ముఖ్యంగా అమెజాన్, డెలాయిట్, గూగూల్, మైక్రోసాఫ్ట్ వంటి చిన్నా, పెద్దా సాఫ్ట్ వేర్ కంపెనీల్లో పని చేసే వారిలో మహిళలు గణనీయంగా ఉఆన్నరు. వర్క్ ఫ్రం హోం మొదట్లో కొంత వెసులుబాటుగా అనిపించినప్పటికీ క్రమంగా పని భారం పెరగటాన్ని ప్రత్యక్షంగా చూశాం. అనేక సర్వేలు కూడా ఇదే విషయాన్ని వెల్లడించాయి. దీని వల్ల శారీరక, మానసిక అనారోగ్యాలకు కూడా గురయ్యారు. పెనం మీద నుంచి పొయ్యి మీద పడ్డ చందంగా గత ఏడాది సాఫ్ట్ వేర్ రంగంలో ఉద్యోగుల తొలగింపు ఊపందుకుంది. దీనిలో కూడాద మహిళలు టార్గెట్ చేయబడ్డారు. అలాగే కరోనా కాలంలో వలస మహిళల శాతం గణనీయంగా ఉంది. అన్ని రంగాల్లో ఉద్యోగాలు కోల్పోయిన వారి సంఖ్య చూస్తే ఇందులో కూడా మహిళలే ఎక్కువగా ఉన్నారు.

సేల్స్ గర్ల్స్ సమస్యలు వర్ణనాతీతం...

మన రాష్ట్రంలో సేల్స్‌గర్ల్స్ లక్షల సంఖ్యలో ఉంటారు. అందులోనూ కరీంనగర్, రామగుండం వంటి కార్పొరేషన్ నగరాల్లో కనీసంగా 20వేల మందికిపైగానే ఉంటారు. వీరి జీవితాలు, జీతాలు అత్యంత దుర్భరంగా ఉంటాయి. ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు 12 గంల పని చేయాలి. దీనికి తోడు పని స్రపధేవానికి వచ్చేప్పుడు, వెళ్లేప్పుడు బస్సుల్లో గంటల కొద్దీ ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఫలితంగా వారి ఆరోగ్యం బాగా దెబ్బతింటోంది. అరికాళ్లు, మోకాళ్లు, నడుంనొప్పివంటి సమస్యలతో బాధపడుతున్నారు. రుతుస్రావ సమయంలో అయితే మరింత కష్టంగా ఉంటోంది. మధ్యాహ్న భోజనం చేసే సమయంలో మాత్రమే కూర్చునే అవకాశం దొరుకుంది. మిగిలిన సమయమంతా నిల్చొనే ఉండాలి. అయితే ఈ పద్ధతికి కేరళ, తమిళనాడు రాష్ట్రాలు స్వస్తి పలిఆకియి. కేరళలో 2018లో 'రైట్ టు సిట్' అనే నినాదంతో కూర్చొనే హక్కు కోసం కొంత మంది సేల్స్ గర్ల్స్ నిరసన వ్యక్తం చేశారు. వీరి న్యాయమైన డిమాండ్‌ను అర్థం చేసుకున్న కేరళ ప్రభుత్వం 2019 జనవరిలో కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌లోని ఉద్యోగులందరూ కూర్చునే ఏర్పాటు తప్పనిసని చేస్తూ ' కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్'ను సవరించింది. 2022 సెప్టెంబర్ 13న తమిళ నాడు కూడా ఇదే నిర్ణయం చేసింది. తెలంగాణ ప్రభుత్వం కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవాలి.

సమస్యల పరిష్కారానికి స్వతంత్ర ఐక్య పోరాటాల నిర్మాణం


వై.యాకయ్య, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి



మేడే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో ఐక్య పోరాటాలు, సమరశీల ఉద్యమాలు పెరగాల్సిన అవసరం ఉంది. పెద్దపల్లి జిల్లాలో సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సిఎల్, బసంత్ నగర్, తదితర ప్రభుత్వ, ప్రైవేటు పరిశ్రమల్లో పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులు సుమారు 30 వేల మంది పని చేస్తున్నారు. అసంఘటిత రంగాలైన హమాలీ, బిల్డింగు, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్, రైస్ మిల్లు, తదితర రంగా ల్లో సుమారు 50 వేల మంది పని చేస్తున్నారు. స్థానిక సంస్థలు, స్కీం వర్కర్స్, ప్రభుత్వ ఉద్యోగులు, షాప్ ఎం ప్లాయిస్, ప్రైవేటు విద్యాసంస్థలు, హాస్పిటల్స్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, కార్పొరేషన్ కలిపి సుమారు పదివేల మంది పని చేస్తున్నారు. ఇటుక బట్టీలు, జన్నింగ్, ఆయిల్ మిల్స్, ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్టు నిర్మాణం, సింగరేణి ఓసీపీలో, రైస్ మిల్స్ రంగాల్లో సుమారు 25 వేల మంది వలస కార్మికులు పని చేస్తున్నారు. జిల్లాలో మొత్తం 1 లక్షా 15 వేల మంది కార్మికులు, ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద కార్పొరేట్ విధానాల మూలంగా కార్మిక వర్గానికి సవాళ్లను అధిగమించడం కోసం కార్మిక వర్గాన్ని చైతన్య పరుస్తాం. సమస్యలకు కారణమైన విధానాలు, ఆ విధానాల వెనుకున్న రాజకీయాలను కార్మిక వర్గానికి అర్థం చేయించడమే ప్రధాన కర్తవ్యంగా ముందుకు వెళ్తాం. అందుకు జిల్లాలో ఉన్న ప్రతి కార్మికున్ని, కార్మికురాలిని చేరుకోవడమే మా లక్ష్యంగా పని చేస్తాం.

మోడీ ప్రభుత్వం కార్మిక వర్గాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నది

పాతపల్లి ఎల్లయ్య, సంఘటిత, అసంఘటిత కార్మిక సంఘాల నాయకుడు



మోడీ సర్కారు కార్మిక వర్గాన్ని అణిచి వేసే ప్రయత్నంలో యాజమా న్యం అనుకూలంగా ఉండేలా కార్మిక చట్టాలను తీసుకువచ్చింది. దీని వల్ల కార్మిక వర్గం ప్రమాదంలో పడనుంది. మోడీ పాలన సంఘటిత, అసంఘటి కార్మిక వర్గాలకు ఒరిగిందేమీ లేకపోగా, నష్టం చేకూరే పరిస్థితులు ఏర్పడ్డా యి. కార్మిక వర్గాలు అలాగే చూసుకుంటూ ఉంటే మోడీ ప్రభుత్వం కార్మిక వర్గాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తుంది. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు మినిమం వేజెస్ కష్టంతో కూడుకు న్నటువంటి వేతనాలను చెల్లించాలి. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు అనేక రోజులుగా కనీస వేతనాలు ఇవ్వకుండా అనేక ఇబ్బందులు చేస్తున్నారు. సంఘటిత అసంఘటిత కార్మికులకు పిఎఫ్, ఎస్ఐ కార్డుల సౌకర్యాలు కల్పించాలి.

అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి

తుమ్మల రాజారెడ్డి, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు



కోల్ ఇండియా సింగరేణి గని కార్మికులు, ప్రభు త్వ రంగ సంస్థలు సహజ సంపద బొగ్గు గనుల కార్మికుల హక్కుల రక్షణ కోసం చికాగో అమ రవీరుల స్ఫూర్తితో పోరా టా లకు సిద్ధం కావాలి. బొగ్గు బ్లాకులను గుత్త పెట్టుబడిదారులకి కేటాయించాలని బీజేపీ చూస్తున్నది. ఇలాంటి ప్రజా కార్మిక వ్యతిరేక విధానలతో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వంపై పోరాటం తప్ప మరో మార్గం లేదని సీఐటీయూ భావిస్తున్నది. రానున్న 2024 పార్లమెంటు ఎన్నికలలో ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి.

ఐక్య పోరాటాలకు అంకితం కావాలి

వేల్పుల కుమారస్వామి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



రెండవ సారి అధికారంలోకి వచ్చిన మోడీ సర్కారు దేశం మొత్తాన్ని బడా పారిశ్రామిక వేత్తలకు కట్టబడెతుంది. లాభా ల్లో నడు స్తున్న ప్రభుత్వ రంగ సంస్థలకు నష్టాలను చూపుతూ, వాటిని పెట్టబడి దారి శక్తుల వంశం చేస్తుంది. ఇటు కార్మిక వర్గాన్ని అణిచివేసేందుకు పూర్తి కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువస్తుంది. రైతాంగాన్ని కూడా కట్టబానిసలుగా మార్చేందుకు నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకు వచ్చింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచింది. మేడే అమరవీరుల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గం పోరాటాలకు పదును పెట్టాలి. గ్రామీణ ప్రాంతంలో రైతు, వ్యవసాయ కూలీలు, సామాన్య ప్రజలను కలుపుకుని ఐక్య పోరాటాలు నిర్వహించాలి.

పోరాటంలో ఎల్లపుడూ సంఘీభావంగా నిలుస్తాం

జనక్ ప్రసాద్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్




మే డే రోజు న ఐ ఎన్ టి యుసి ఒక ట్రేడ్ యూ నియన్ నాయ కునిగా, న్యాయ మైన హక్కుల కోసం ప్రపంచ వ్యా ప్తంగా కార్మి కులు చేస్తున్న పోరాటంలో ఎల్ల పుడూ సంఘీభావంగా నిలుస్తాం. దేశ వ్యాప్తంగా కార్మికుల హక్కులను కాలరాస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాల రద్దు కోసం దేశ వ్యాప్తంగా ఉన్న కార్మికులు ఐక్యం కావడం అత్యవసరం. కార్మిక హక్కులను అణగదొక్కేందుకు బిజెపి అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక నియమావళిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ప్రతి చోటా కార్మికుల సంక్షేమం కోసం సమష్టిగా పోరాడాలని తెలుపుతూ యావత్ కార్మిక లోకానికి అంతర్జాతీయ కార్మిక దినోత్సవ (మే డే) శు భాకాంక్షలు తెలిపారు.

బీజేపీని ఓడించు.. నిన్ను నువ్వు రక్షించుకో..

మెండె శ్రీనివాస్, సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థలను బొగ్గు పరిశ్రమను గుత్త పెట్టుబడిదారులకు కారు చౌకగా అప్పచెబుతోంది. కార్మికులకు రక్షణ కవచం లాంటి కార్మిక చట్టాలను మార్చి, పెట్టుబడిదారులకు అనుకూ లంగా కార్మికులను కట్టు బానిసలుగా మార్చే, నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చింది. మే13 న జరిగే పార్లమెంటు ఎన్నికలలో మరొకసారి ఈ బిజెపి మోడీ ప్రభుత్వం వస్తే నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ ఎన్ఎంపి పేరుతో, ఇప్పటికీ మిగిలిన ప్రభుత్వ రంగ సంస్థలతోపాటు బొగ్గు పరిశ్రమను కూడా అమ్మేస్తుంది. కార్మిక చట్టాలను అమలు చేస్తుందని, ఎనిమిది గంటల పని దినం ప్లేస్ లో 12 గంటల పనిదినం అమలు చేస్తుంది. ఇప్పుడు అందిస్తున్న కార్మికుల సంక్షేమ తీసివే స్తుందని, జీత భత్యాల బోనసులు తదితర అనేక రకాలైన హక్కుల రక్షణ కోసం పోరాడే హక్కు లేకుండా చేస్తుందని, సమ్మె హక్కు లేకుండా చేస్తుంది. సమ్మె చేస్తే జీతభత్యాలలో కోతలు నాయకులపై కేసులు పెట్టి జైలుకు పంపించే ప్రయత్నం చేస్తుంది. 2024 మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో మోడీ బిజెపి ప్రభుత్వం ఓడిపోవడమే దీనికి పరిష్కారం. కార్మిక కర్షక మేలుకో, ఈ పాలక మోడీ బిజెపి ప్రభుత్వాన్ని ఓడించు నిన్ను నువ్వు రక్షించుకో.



చికాగో అమరుల త్యాగ ఫలితమే మేడే : కడారి సునీల్

- ఏఐటీయూసీ పెద్దపల్లి డిస్టిక్ జనరల్ సెక్రెటరీ

నవతెలంగాణ-పెద్దపల్లి

1886లో చికాగో నగరంలో పని గంటలు తగ్గించాలని వీరోచిత పోరాటం,తుపాకి తూటాలకు చిందిన కార్మికుల రక్తం,12. 14 గంటల పనిబారం నుండి విముక్తి ఎనిమిది గంటల పని దినం అమలు చికాగో అమరుల త్యాగ ఫలితమే మే డే.త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులు చట్టాలు నేటి పాలకులు హరించి వేస్తున్నారు.కార్మిక హక్కుల చట్టాలకు తూట్లు పొడుస్తున్నారు.లేబర్ కోడ్లు మారుస్తున్నారు. యూని యన్లు లేకుండా కుట్రలు చేస్తున్నారు.44 లేబర్ కోడులను నాలుగు లేబర్ కోడలుగా కుదించి పారిశ్రామిక పెట్టుబడిదారులకు కాంట్రాక్టర్లకు అనుకూల చట్టాలు చేస్తున్నారు.మళ్లీ పని గంటలు 12 గంటలు చేయాలని కుట్ర కుతంత్రాలు చేస్తున్నారు.పోరాడి సాధించుకున్న హక్కులు చట్టాలు రక్షించుకోవడానికి చికాగో అమరవీరుల సాక్షిగా మళ్లీ పోరాటాలు ఉధృతం చేయాలి. 138వ మే డే సందర్భంగా మళ్ళీ పోరాటాలు చేయడం కోసం ఐక్య సంఘటన ఏర్పడడం,ఐక్య పోరాటాల ద్వారానే మిలిటెంట్ పోరాటాలు రూపకల్పన జరుగుతుంది.అప్పుడే చికాగో అమరులకు మనమిచ్చే నిజమైన నివాళి.



















ప్రభుత్వాలు శ్రామిక మహిళల సమస్యలు పరిష్కరించడంలో విఫలం

జి.జ్యోతి, శ్రామిక మహిళా పెద్దపల్లి జిల్లా కన్వీనర్



నవతెలంగాణ-పెద్దపల్లి
శ్రామిక మహిళ సమన్వయ కమిటీ సీఐటీయూ తరుపున మేడే శుభాకాంక్షలు... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రామిక మహిళల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యాయి. జిల్లాలో అంగన్వాడీ,ఆశ, ఐకేపీ,వీవోఏ, మున్సిపల్, గ్రామపంచాయతీ, భవన నిర్మాణ రంగంలో,ఆర్టీసీ, సింగరేణి సంస్థలు పనిచేస్తున్న మహిళలు, షాపింగ్ మాల్స్, ప్రైవేటు రంగంలో వేలాదిమంది పనిచేస్తున్న శ్రామిక మహిళలకు కనీస వేతనాలు, చట్టబద్ధ సౌకర్యాలు ఇప్పటికీ అందడం లేదు.పాలక వర్గాలు మహిళలను ఒక ఓటు బ్యాంకుగా చూస్తుంది.హామీలు తప్ప వారికి న్యాయం జరగడం లేదు.పని స్థలాల్లో శ్రామిక మహిళల మీద లైంగిక దాడులు జరుగుతున్నాయి. కఠినమైన చట్టాలు చేయడం లేదు.రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. మేడే స్ఫూర్తితో శ్రామిక మహిళలు ఉద్యమాలను ఉధృతం చేయాలి.

సమానపని..అసమాన జీతాలు..

- ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికుల శ్రమ దోపిడీ
- అరకొర వేతనాల్లో ఏజెన్సీల కోతలు
- ఏజెన్సీ వ్యవస్థ రద్దుతోనే న్యాయం
- ఒప్పంద సేవల ఉద్యోగుల డిమాండ్



ఏజెన్సీలను రద్దు చేయాలని ఆందోళన చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు(ఫైల్)

నవతెలంగాణ-కోల్‌సిటి
చేసే పని సమానమే అయినా చెల్లించే వేతనాల్లో భారీతేడా.. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీం కోర్టు సైతం చెప్పినా అమలుకు నోచుకోని పరిస్థితి.. జీతాలు పెరుగుతాయన్న ఆశలో ఉద్యోగాన్ని వదులుకోలేక.. వచ్చే జీతాలతో బతుకు బండిని నడపలేక నలిగిపోతున్నారు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు.. కనీస వేతనాలు ఇవ్వాలని, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు తమ వేతనాలను దోపిడిని అరికట్టి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పిస్తూ నాలుగైదు నెలలకోసారి కాకుండా ప్రతీ నెలా వేతనాలు వచ్చేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నారు.

నెరవేరని హామీలు..
ప్రత్యేక రాష్ట్రంలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చినా అది నెరవేరలేదు. పైగా పలు ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసేందుకు ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలను తెరమీదకు తెచ్చింది. దీనికి పలు నిబంధనలు రూపొందించినా అవి అమలుకు నోచుకోవడం లేదు. దీంతో ప్రభుత్వ అధికారులు, ఏజెన్సీల నిర్వాహకులు కలిసి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు శ్రమను దోచుకుంటున్నారు.

కొరవడిన పర్యవేక్షణ ..
కలెక్టర్, ఉపాధి కల్పనా అధికారి పర్యవేక్షణలో కొనసాగాల్సిన ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు నిబంధన ఉల్లంఘిస్తున్నా అధికారులు పట్టంచుకోవడం లేదు. గత ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు వారి అనుచరులు అనధికారికంగా పదుల సంఖ్యలో ఏజెన్సీలను నెలకొల్పి లక్షల రూపాయల నగదును బిల్లుల రూపంలో దోపిడీ చేశారు. కొన్నిచోట్ల ప్రభుత్వ శాఖల అధికారులే బినామీ పేర్లతో ఈ ఏజెన్సీలను నడిపిస్తూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలను కాజేస్తున్నారు.

లక్షకు పైగా ఉద్యోగులు ..
రాష్ట్ర వ్యాప్తంగా సుమారు లక్షా యాభై వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారు. వీరికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనం, అలవెన్సులు, సెలవులు, ఇతర ప్రయోజనాలు కల్పించాలని 2007లో అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినా అది అమలు కావడం లేదు. ఉద్యోగులు హక్కులైన నిర్ణీత పనిగంటలు, సకాలంలో వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ లాంటి వాటిని ఏజెన్సీలు పట్టించుకోవడం లేదు.

భారీగా వసూళ్లు..
ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రుల్లో సెక్యూరిటీ గార్డు, శానిటేషన్ విభాగాలతో పాటు పలు హోదాల్లో ఔట్ సోర్సింగ్ సిబ్బందిని నియమించుకునేటప్పుడు మోసపూరిత హామీలతో ఏజెన్సీల నిర్వాహకులు లక్షల రూపాయల ముడుపులు వసూళ్లు చేస్తున్నారు. వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, లీవుల, ఇతర అలవెన్సుల వివరాలను పొందుపరిచే జీతపు చీటిలను సైతం ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు ఇవ్వడం లేదు.

శ్రమించకుండానే లక్షల్లో సొమ్ము..
ఒక్కో ఏజెన్సీ కింద 150 మంది వరకు ఉద్యోగులను నియమించుకుని వారి వేతనం నుంచి నెలకు రూ. 4 వేల వరకు ఏజెన్సీలు కట్ చేస్తూ ఎలాంటి శ్రమ చేయకుండానే లక్షల రూపాయాలను అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నాయి. ఔట్ సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేస్తే ఒక్కో కార్మికుడికి ఐదు నుంచి ఆరు వేలకు లబ్ధి చేకురుతందని ప్రజాపాలన ప్రభుత్వం దీనిపై ఆలోచించాలని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వేడుకుంటున్నారు.

బిస్వాల్ కమిటీ, సుప్రీం కోర్టు సూచనలు పాటించాలి

పులి లక్ష్మయ్య, తెలంగాణ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు జేఏసీ



2020లో బిస్వాల్ కమిటీ సూచనల మేరకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు కేటగిరీల వారీగా రూ.19 వేలు, రూ.22.9 వేలు. రూ.31 వేల వరకు ఉండాలని సూచిస్తూ ప్రతీ ఉద్యోగికి సంవత్సరానికి 1000 ఇంక్రిమెంట్ ఇవ్వాలని పేర్కొంది. సుప్రీంకోర్టు జీవోనెం.17, 2017 ఆదేశాల మేరకు ఒక శాఖలోని ప్రభుత్య ఉద్యోగితో సమానంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగి పనిచేస్తున్నపుడు వేతనంలో వ్యత్యాసం చూపడం శ్రమ దోపిడీ కింద పరిగణించాలని పేర్కొంది. సమానపనికి సమాన వేతనం ఉండాలని సూచించింది. ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి వేతనాలు ప్రభుత్వమే చెల్లిస్తే ఉద్యోగులకు న్యాయం జరుగుతుంది.

ఇటుకబట్టీ..బతుకు వెట్టీ



- బట్టీల్లో కానరాని కార్మిక హక్కులు
- వలస శ్రామికుల జీవితాలు దయనీయం
- అమానుష ఘటనలతో గాలిలో కలుస్తున్న ప్రాణాలు
- పట్టించుకోని ప్రభుత్వాలు

నవతెలంగాణ, కోల్‌సిటీ :
ఇటుకబట్టీ కార్మికుల శ్రమ.. వెట్టి చాకిరితో ఆవిరైపోతోంది.. ఎండనకా.. వాననకా నిత్యం 12 గంటలకు పైగా దుమ్మూ, ధూళిలో చెమటోడ్చుతున్న వారి శ్రమకు తగిన ఫలితం దక్కడం లేదు. కనీస వేతనం, పనిచేసే చోట కల్పించాల్సిన సౌకర్యాలు, కార్మిక హక్కులు లాంటి వాటి జాడే కనిపించడం లేదు. వలస కార్మికులు ఎక్కువగా ఉండే ఇటుకబట్టీల్లో అమానుష ఘటనలు నిత్యం సంభవిస్తున్నా అవాంఛనీయ ఘటనలతో ఎందరో కార్మికులు బలైపోతున్నా.. ఎవరూ వలసకార్మిక చట్టాల ఊసెత్తడం లేదు. కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలులో ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కిస్తుండడంతో 75 ఏళ్ల అమృతోత్సవాల స్వతంత్ర భారతంలో శ్రామికుల వెట్టి బతుకులు మారడం లేదు.

ప్రాణాలతో చెలగాటం..
పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్, రామగుండం, గోదావరి పరివాహక ప్రాంతంలోని పలుచోట్ల భారీగా ఇటుకల తయారీ కంపెనీలు ఉన్నాయి. వీటి నిర్వాహకులు ఒడిషాతో పాటు పలు రాష్ట్రాల నుంచి వలస కార్మికులను తీసుకువచ్చి ఇక్కడ పనులు చేయిస్తున్నారు. వారికి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన ఇటుక బట్టీల యజమానులు వారికి కనీసం వసతులు కల్పించకుండా వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఫలితంగా గడిచి ఆరునెలలో వివిధ కారణాలతో పదుల సంఖ్యలో కార్మికులు తమ ప్రాణాలు కోల్పోయారు. వందలమంది అస్వస్థతకు గురై వారి ఆరోగ్యాలను కోల్పోయారు.

యథేచ్ఛగా శ్రమ దోపిడీ..
ఒడిషాకు చెందిన వలస కార్మికులు అధిక సంఖ్యలో పనిచేస్తున్న ఇటుకల తయారీ రంగంలో వారి శ్రమను దళారులు దోచుకుంటున్నారు. ఒడిషాలోని పేదరికాన్ని అవకాశంగా తీసుకుని వారికి డబ్బు ఆశ చూపి బ్రోకర్లు కార్మికులను ఇక్కడికి తరలిస్తున్నారు. యథేచ్ఛగా వలస కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్నారు. ఆరు నెలల కాలానికి ఒక్కో కార్మికుడికి రూ.25 వేలు ఇచ్చేలా ఒప్పందం చేసుకుంటున్నారు. కూలీలకు రోజుకు రూ. 150 కూలీ గిట్టని దయనీయ పరిస్థితి. దళారులు మాత్రం బట్టీల యజమానుల వద్ద ఒక్కో కూలీకి రూ. 75 వేలు చొప్పున వసూలు చేస్తున్నారు. కార్మిక శాఖ, మానవవనరుల విభాగం, పోలీసు విభాగాలకు వలసకార్మికుల వివరాలు, వారికి కల్పిస్తున్న సౌకర్యాలు, జీతభత్యాల సమాచారం అందించాల్సి ఉన్నా బ్రోకర్లు, ఇటుకబట్టీల యజమానులు అది పాటించడం లేదు.



ఇటుకబట్టీ నుంచి వెలువడుతున్న పొగ అక్కడే పనిచేస్తున్న కార్మికులు



పనిస్థలాల్లో అధ్వాన వసతి ..
ఇటుక బట్టీల వద్దే కార్మికులకు వసతి కల్పిస్తుండడం, అక్కడి పరిస్థితులు దుర్భరంగా ఉండడం, బట్టీల నుంచి వచ్చే వేడి, పొగ, దుమ్ము, ధూళితో కార్మికులు అనారోగ్యం బారిన పడుతున్నారు. వారికి కనీస సౌకర్యాలు సైతం కల్పించకపోవడంతో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. అనారోగ్యం బారిన పడినా కూలీలపై విధించిన కఠిన ఆంక్షలతో వారు పనిచేయక తప్పని పరిస్థితి.

దుర్భర జీవితం..
సుల్తానాబాద్ ప్రాంతంలోని ఇటుకబట్టీలో అనారోగ్యానికి గురై విశ్రాంతి తీసుకుంటున్న కార్మికుడు పనికి రావాలని యజమాని కాలితో తన్నుతూ దాడికి పాల్పడ్డాడు. దీనిని వారించిన కార్మికుడి భార్యను బాలింత అని చూడకుండా ఆ యజమాని ఆమెను కడుపులో తన్ని ఆమెను తీవ్రమైన అస్వస్థతకు గురిచేశాడు. బట్టీల్లో పనిచేస్తున్న ఓ బాలికపై గుర్తుతెలియని వ్యక్తులు అత్యాచారం చేసినా, మరో బాలికపై హత్యాచారం జరిగినా ఆ విషయాలు ఏవీ బయటకు రానివ్వకుండా బట్టీల యజమానులు చక్కబెట్టారు.

కార్మిక చట్టాల ఉల్లంఘన..
కుటుంబాలతో వలస వచ్చిన కార్మికుల పిల్లలకు చదువు సౌకర్యం కల్పించాల్సి ఉన్నా అది నెరవేర్చకపోగా వారితో పనిచేయిస్తూ బాలకార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తున్నారు. దీంతో చిన్నారుల బాల్యం ఇటుకబట్టీల్లో ఇంకిపోతోంది. నిర్బంధ శ్రమ, వెట్టిచాకిరీ, బాల కార్మిక వ్యవస్థ, పంటపొలాల్లో బట్టీల నిర్వహణ లాంటి చట్టాల ఉల్లంఘన జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులు ఇటుక బట్టీలపై ప్రత్యేక దృష్టి సారించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

వలస కార్మికులంటే చులకనెందుకు..?

- ఆ కార్మిక చట్టాలను పట్టించుకోని ప్రభుత్వాలు
- కనీస వేతనం..సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం
- ప్రమాద స్థలాల్లో పనులు
- పట్టించుకోని కార్మికశాఖ


రామగుండం ఎన్టీపీసీలో పనిచేసేందుకు వెళ్తున్న వలసకార్మికులు

నవతెలంగాణ-రామగుండం

ఉపాధిని వెతుక్కుంటూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలివెళ్తున్న వలస కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పనిచేసే చోటుకు సంబంధించిన భాష తెలియక, అక్కడి ఉండేందుకు కనీస సౌకర్యాలు లేక, వారి ఆహారపు అలవాట్లకు తగిన భోజనం దొరకక బతుకు జీవుడా అంటు కాలం వెల్లదీస్తున్నారు. ప్రభుత్వం నిబంధనల మేరకు వలస కార్మికులకు కల్పించాల్సిన వసతులు, అమలు చేయాల్సిన చట్టాలపై ప్రభుత్వాలు, సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో వలస కూలీలు పడరానిపాట్లు పడడమే కాకుండా చివరకు వారి విలువైన ప్రాణాలను కోల్పోతున్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం కావడంతో ఈ ప్రాంతంలోని సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్, జెన్‌కో, నిర్మాణ రంగాల్లో ఇతర కంపెనీల్లోని వలస కార్మికులు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు.

లోపభూయిష్టంగా కార్మికుల వివరాల నమోదు..

ఒక ప్రాంతానికి వచ్చే వలస కార్మికుల వివరాలు సంబంధిత కాంట్రాక్టర్, కార్మిక శాఖ అధికారులతో పాటు ఆ ప్రాంతంలోని పోలీస్ శాఖ కార్యాలయంలో వలస కార్మిక కుటుంబ వివరాలు పొందుపరచబడి ఉండాలి. కానీ ఈ శాఖల నిర్లక్ష్యం కారణంగా ఆ వివరాలను సేకరించడం లేదు. ఫలితంగా కార్మికుడు ఎవరైనా ప్రమాదవశాత్తు గాయపడినా, మరణిస్తే ఆ వివరాలు అధికారులు తెలుసుకునేందుకు చాలా సమయం పడుతోంది.


కనీస సౌకర్యాలు లేని కార్మికులు నివసించే గది

వేతనాలు తక్కువ.. పని ఎక్కువ..

స్థానికేతర కార్మికులను ఇతర ప్రాంతాలను బ్రోకర్ ద్వారా, కాంట్రాక్టర్ ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించినప్పుడు వారికి యజమానులు ఇచ్చే వేతనాలు, అలవెన్సులు, సౌకర్యాలు వివరాలు కాంట్రాక్టర్ ముందస్తుగానే ఆ కార్మికులకు తెలిపి వారిని తీసుకురావాల్సి ఉంటుంది. దానికి సంబంధించి ఒక ఒప్పందపత్రాన్ని సైతం రాసి నివేదిక రూపంలో వలసకార్మికుడి కుటుంబసభ్యులకు తెలియజేయాలి. కానీ అది జరగడం లేదు. స్థానిక కార్మికులైతే వారు హక్కులు ఇతర అలెవెన్సులపై ప్రశ్నిస్తారన్న భయంతో స్థానిక కాంట్రాక్టర్లు, యజమానులు వారిని ఉద్యోగాల్లో నియమించుకోవడం లేదు.

ప్రాణాలకు నో గ్యారంటీ..

వలస కార్మికులను ఇతర ప్రాంతాలకు తరలించేటప్పుడు ఆ కార్మికుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్య సమీక్ష చేయించి ఆ పనికి ఆ కార్మికుడి ఆరోగ్యం సహకరిస్తుందా లేదా అని పరిశీలన చేయాల్సి ఉంటుంది. కానీ కాంట్రాక్టర్లు ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు. ఫలితంగా పనిప్రదేశాల్లో పనిఒత్తిడి, వాతావరణ పరిస్థితులు, ఇతర కారణాల కారణంగా వలస కూలీలు ప్రాణాలు కోల్పోతున్నారు. గాయపడిన, చనిపోయిన కార్మికుడి వివరాలు స్వయంగా వారి బంధుమిత్రులకు అందజేయాలి. స్థానిక అధికారులతో విచారణ జరిపించి ప్రమాదకారణాలు సొంత నివేదికలు అందజేయాలని. గాయపడిన కార్మికులకు సొంత ఖర్చులతో దగ్గరుండి కాంట్రాక్టర్ చికిత్స చేయించాల్సి ఉన్నా ఇవేవి అమలుకు నోచుకోవడం లేదు. దీనికి తోడు మరణించిన వారి వివరాలను కాంట్రాక్టర్లు గోప్యంగా ఉంచి ఆ శవాలను గుట్టుగా కార్మికుల స్వస్థలాకు తరలించి చేతులు దులుపు కుంటున్నారు.

కార్మిక బీమా కరువు..

కార్మికశాఖ ఆధ్వర్యంలో వలస కార్మికులకు కార్మిక బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నా ప్రభుత్వ అధికారులు గానీ, కాంట్రాక్టర్లు పట్టించుకోవడం లేదు. వేతనాల చెల్లింపు చట్టం, మెటర్నిటీ లబ్ధి హక్కు, నష్టపరిహార చట్టాలను స్థానిక అధికారులు అమలు చేయాల్సి ఉన్నా వారు పట్టించుకోవడం లేదు.

కార్మికుల పిల్లలకు చదువు లేదు..

వలస కార్మికులు వారి కుటుంబాలకు పనిస్థలాల్లో క్యాంపు ఏర్పాటు చేయడంతో పాటు వారికి ఆరోగ్య పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, క్యాంటీన్లు, కార్మికుల పిల్లలకు చదువుతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నా...అవి అమలుకు నోచుకోవడం లేదు. దీనిపై ప్రభుత్వాలు నోరు మెదపడం లేదు. కార్మికుల కుటుంబ సభ్యులు, వారి పిల్లలపై అత్యాచారాలు, హత్య ఘటనలు జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. పెద్దపల్లి జిల్లాలోని ఇటుకబట్టీల్లో పనిచేస్తున్న వలసకార్మికులు ఇలాంటి ఘటనల బారిన పడ్డ వాటిని బయటరాకుండా అధికారులు, కాంట్రాక్టర్లు గుట్టుగా పనిచక్కబెట్టారు.



కార్మికులకు ఈ-శ్రమ్ కార్డ్ ఎంతో ప్రయోజకరం

ఈ-శ్రమ్‌లో నమోదైన ప్రతి కార్మికుడికి 2 లక్షల ప్రమాద బీమా

జూలపల్లి-నవతెలంగాణ

అసంఘటిత రంగంలోని కార్మికులకు ఆర్థిక భద్రత కల్పించడంతోపాటు సంఘటిత రంగ కార్మికులతో సమానంగా ప్రయోజనాలు కల్పించేందుకు ప్రభుత్వం ఈ ఏడాది ఆగస్టులో ఈ-శ్రమ పోర్టల్‌ను ప్రారంభించింది. ఈ పోర్టల్ ద్వారా దేశంలోని అసంఘటిత రంగ కార్మికులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి అన్ని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వారికి అందజేయడమే ప్రభుత్వ ఉద్దేశం. ఇందుకోసం కూలీలకు ఈ-శ్రమ్ కార్డులు అందజేస్తున్నారు. ప్రభుత్వ పథకాల నుంచి సులభంగా ఉపాధి పొందే అవకాశాలను చూపుతున్నారు.

ఈ-శ్రమ్ కార్డ్ అంటే ఏమిటి?

ఈ-శ్రమ్ కార్డ్ అనేది కార్మికులకు ప్రభుత్వం జారీ చేసిన ప్రత్యేక కార్డు. ఇది కార్మికుడు అసంఘటిత రంగంలోని వాడని రుజువు చేస్తుంది. ఇప్పుడు కార్మికులు తమ ప్రయోజనాలను పొందేందుకు పెద్దగా పరుగులు తీయాల్సిన అవసరం ఉండదు. దీన్ని చూపించడం లేదా సమర్పించడం ద్వారా అసంఘటిత రంగ కార్మికులకు అందుబాటులో ఉన్న అన్ని ప్రయోజనాలు అందుతాయి.

ఈ-శ్రమ్ కార్డ్ ప్రయోజనాలు ఏమిటి?

ఈ-శ్రమ్ కార్డు పొందిన కూలీలు దేశంలో ఎక్కడైనా ఉపాధి పొందడం సులభం అవుతుంది. డేటాబేస్‌లో వారికి సంబంధించిన డేటా వల్ల వారు పనిని సులభంగా పొందుతారు. ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదైన కార్మికుడికి రూ.2 లక్షల ప్రమాద బీమా కవరేజీ ఉంటుంది. పోర్టల్‌లో నమోదైన కార్మికుడు ప్రమాదానికి గురైతే, మరణం లేదా పూర్తి అంగవైకల్యం సంభవించినప్పుడు రూ.2 లక్షల మొత్తం ఇస్తారు. అదే సమయంలో కార్మికుడు పాక్షికంగా అంగవైకల్యం కలిగి ఉంటే ఈ బీమా పథకం కింద లక్ష రూపాయలకు అర్హులు ఈ కార్డు సహాయంతో అసంఘటిత రంగ కార్మికులకు ప్రధాన మంత్రి శ్రమ యోగి మాన్ ధన్ యోజన, స్వయం ఉపాధి కోసం జాతీయ పెన్షన్ పథకం, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ప్రజా పంపిణీ వ్యవస్థ, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, జాతీయ ప్రభుత్వ పథకాలైన సామాజిక సహాయ పథకం, ఆయుష్మాన్ భారత్, నేత కార్మికులకు ఆరోగ్య పథకం, ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన, ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం వంటి వాటి ద్వారా ప్రయోజనం పొందుతారు.

నమోదు ప్రక్రియ, షరతులు ఏమిటి?

అసంఘటిత రంగంలో పనిచేసే 16 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల ఎవరైనా ఈ కార్డు కోసం నమోదు చేసుకోవచ్చు. వర్కర్ స్వయంగా లేదా ఈ-శ్రమ్ పోర్టల్ **https://eshram.gov.in** ద్వారా కామన్ సర్వీస్ సెంటర్ (**CSC**)ని సందర్శించడం ద్వారా నమోదు చేసుకోవచ్చు. నమోదు పూర్తిగా ఉచితం. కార్మికులు పోర్టల్ లేదా కామన్ సర్వీస్ సెంటర్‌లో రిజిస్ట్రేషన్ కోసం ఎటువంటి చెల్లింపులు చేయనవసరం లేదు.






ఏ పత్రాలు అవసరమవుతాయి?

పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ కోసం, కార్మికులు పేరు, వృత్తి, చిరునామా, విద్యార్హత, నైపుణ్యం వంటి సమాచారాన్ని అందించాలి. మీరు రిజిస్ట్రేషన్ కోసం ఆధార్ నంబర్‌ను నమోదు చేసిన వెంటనే అక్కడ ఉన్న డేటాబేస్ నుంచి వర్కర్ మొత్తం సమాచారం పోర్టల్‌లో స్వయంచాలకంగా కనిపిస్తుంది. వ్యక్తి మిగిలిన అవసరమైన సమాచారాన్ని పూరించాలి. కార్మికుడు ఈ-శ్రమ్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ కోసం ఆధార్ నంబర్, ఆధార్ లింక్ చేసిన మొబైల్ నంబర్. బ్యాంక్ ఖాతా అవసరం ఒక కార్మికుడికి ఆధార్‌తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్ లేకపోతే, అతను/ఆమె సమీపంలోని **CSC**ని సందర్శించి బయోమెట్రిక్ ప్రమాణీకరణ ద్వారా నమోదు చేసుకోవచ్చు.

లేబర్ ఇన్సూరెన్స్ కార్మికులకు వరం

• లేబర్ ఇన్సూరెన్స్‌తో ఎన్నో ప్రయోజనాలు



నవతెలంగాణ-పెద్దపల్లి

తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ ఒక వరం...భవన, ఇతర నిర్మాణ రంగంలలో పనిచేయు కార్మికుల సంక్షేమంకై 1996 సంవత్సరంలో చట్టం చేయబడింది. తెలంగాణ నిబంధనలు 1998 సంవత్సరంలో రూపొందించారు.

లబ్ధిదారులుగా నమోదు చేసుకొనుటకు కావలసిన అర్హతలు

1) భవన నిర్మాణ కార్మికుడై/కార్మికురాలై వుండవలెను. (ఉదా: తాపీ మేస్త్రీ ప్లంబర్లు, పేయింటర్లు, టైల్స్, వడ్రంగి, వడ్డెర కార్మికులు, ఇతర నిర్మాణరంగ కార్మికులు).

2) 18నుండి 60 సంవత్సరాలలోపు వయస్సు కలిగినవారు మాత్రమే అర్హులు.

3)నమోదు చేయు దినం నాటికి ముందు గత 12 నెలల్లో 90 రోజులకు తక్కువ కాకుండా భవన లేదా ఇతర నిర్మాణ రంగంలో పనిచేసి వుండవలెను.

నమోదు చేయు విధానము :

నిర్ణీత ఫారం నందు ధరఖాస్తును తన ఫోటో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ పని వివరాల ఫారంతో మీసేవా ద్వారా సమర్పించవలెను. (ఫారంXXVII)

నమోదు చేయించుకొనుటకు రుసుము రూ. 110/- (5 సంవత్సరాల వరకు)

ఈ చట్ట పరిధిలో నమోదు కాబడిన ప్రతి నిర్మాణ రంగ కార్మికుడు 60 సంవత్సరాల వయస్సు పూర్తి అయ్యే వరకు ప్రభుత్వం నిర్ణయించిన తన వంతు వాటాను మీసేవా ద్వారా చెల్లించాలి. వారు వాటాను చెల్లించకపోతే లబ్ధిదారులుగా ఆపై పరిగణింపబడరు.

తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డ్ ద్వారా నమోదైన కార్మికులకు అందిస్తున్న ప్రయోజనాలు

వివాహ కానుక రూ.30,000/- నమోదైన మహిళా కార్మికురాలుకు లేదా కార్మికుడు/కార్మికురాలు యొక్క ఇద్దరు (2) కుమార్తెలకు మాత్రమే వర్తిస్తుంది.(ఒక సంవత్సరం ముందు బోర్డు నందు కార్మికుడు/కార్మికురాలుగా నమోదై ఉండవలెను.)

ప్రసూతి సహాయం రూ.30,000/- నమోదైన కార్మికుని భార్యకు మహిళా కార్మికురాలుకు లేదా కార్మికుడు, కార్మికురాలు ఇద్దరు (2) కుమార్తెలకు ఒక్కొక్కరికి రెండు కాన్పుల వరకు వర్తిస్తుంది. (ఒక్క సంవత్సరం ముందు బోర్డు నందు కార్మికులు/ కార్మికురాలుగా నమోదై ఉండవలెను.)

సాధారణ మరణం పొందినవారి కుటుంబానికి రూ.1,00,000/- రూపాయలు ఆర్థిక సహాయం

ప్రమాదం వలన చనిపోతే వారి కుటుంబానికి 6,00,000/- రూ.లు (ఆరు లక్షల రూపాయలు) ఆర్థిక సహాయం

కార్మికునికి దహన సంస్కార ఖర్చుల కొరకు రూ. 30,000/-

ప్రమాదం వల్ల అంగవైకల్యం కలిగిన కార్మికులకు గరిష్టంగా రూ. 5,00,000/- వరకు ఆర్థిక సహాయం

తాత్కాలిక వైద్య ఖర్చుల క్రింద కార్మికులకు నెలకు రూ.4,500/- చొప్పున గరిష్టంగా రూ.13,500/- 3 నెలల వరకు మాత్రమే website: tbocwwb.telangana.gov.in

మేడే కార్మిక ఐక్యతకు చిహ్నం

సావనపెల్లి వెంకట స్వామి
మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి



నవ తెలంగాణ- పెద్దపల్లి

మేడే అంతర్జాతీయ కార్మిక ఐక్యతకు చిహ్నమని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియస్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి సావనపెల్లి వెంకట స్వామి అన్నారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా వేలాది గొంతుకలు ఒకటైన కాలానికి నిలువెత్తు సాక్ష్యం. 8 గంటల పని విధానమని.. కార్మికుల హక్కుల సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన మహోజ్వల ఘట్టమని అన్నారు. ఇంతటి మహత్తర పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కుల ను ఈరోజు ప్రభుత్వాలు కాల రాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మేడే స్ఫూర్తితో కార్మికుల్లో చైతన్యాన్ని రగిలించి హక్కులను రక్షించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందన్నారు.

నవతెలంగాణ
కరీంనగర్
బుధవారం | మే 01, 2024 | www.navatelangana.com

'పది' ఫలితాల్లో శ్రీచైతన్య మల్కాపూర్ బ్రాంచ్ ఘన విజయం

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ నగరంలోని మల్కాపూర్ శ్రీ చైతన్య బ్రాంచ్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఘన విజయం సాధించారు, 100శాతం ఉత్తీర్ణతతో ముందు స్థాయిలో నిలిచారు. ఉవిద్యార్థులు కష్టానికి, ఉపాధ్యాయుల తోడ్పాటుకు తగిన ఫలితం లభించిందని యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఉత్తమ గ్రేడ్లు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపింది. విద్యార్థులను పాఠశాల చైర్మెన్ మల్లెపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య ,ఏజీఎం ఎం. రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, ప్రిన్సిపాల్ కష్ణవేణి , అకడమిక్ డీన్ జయవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్ శ్రీవిద్య, డీన్ జయవర్ధన్

గుండు, అరగుండులను చిత్తు చేయాలి

సెమీఫైనల్స్‌లో కేసీఆర్‌ను ఓడించినట్టే.. ఈ ఫైనల్స్‌లో బీజేపీనీ ఓడించాలి

- కాంగ్రెస్ జనజాతర బహిరంగసభలో సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు
- బీఆర్ఎస్, బీజేపీలపై మాటలతూటాలతో' హస్తం' శ్రేణుల్లో జోష్
- విజయవంతమైన కాంగ్రెస్ జన గర్జన సభ
- లోక్‌సభ పరిధిలోని నలుమూలల నుంచి భారీగా హాజరైన కాంగ్రెస్ శ్రేణులు
- రాజేందర్‌రావుకు లక్షకు పైగా మెజార్టీ ఇస్తామని ఘంటాపథంగా ప్రకటన


తెలంగాణకు కేంద్రంలోని బీజేపీ సర్కారు గాడిదగుడ్డు ఇచ్చిందంటూ గుడ్డు బొమ్మతో సీఎం ప్రదర్శన, సభకు హాజరైన జనం

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / జమ్మికుంట

కరీంనగర్‌లో అరగుండు సంజయ్, నిజామాబాద్‌లో గుండు అరింద్‌ను ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలి. మొన్నటి సెమీ ఫైనల్స్‌లో కేసీఆర్‌ను ఓడించినట్టుగానే.. ఇప్పుడు జరగుతున్న ఫైనల్స్‌లో మోడీని గుజరాత్‌కు, బీజేపోళ్లను సూరత్‌కే పరిమితం చేస్తూ బీజేపీని ఓడించాలి.' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీ, బీఆర్ఎస్‌లపై మాటలతూటాలతో 'హస్తం' శ్రేణుల్లో జోష్ నింపారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర వేదికగా కరీంనగర్ అభ్యర్థి వెలిచాలను పార్లమెంట్‌కు పంపించాలని పిలుపునిచ్చారు. మంగళవారం కాంగ్రెస్ జనగర్జన సభతో జమ్మికుంట పట్టణంతో జనజాతరను తలపించింది.కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు విజయాన్ని కాంక్షిస్తూ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణంలో జనగర్జన సభను నిర్వహించింది. ఈ సభకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుండి వేలాది మంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వెలిచాల అభిమానులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలుమార్లు విద్యావంతుడైన రాజేంద్ర రావుకు లక్ష మెజార్టీ ఇస్తారా అంటూ రేవంత్ రెడ్డి అడిగినప్పుడల్లా జైకొడుతూ పార్టీ శ్రేణులు సభా ప్రాంగణం దద్దరిల్లేలా నినదించారు. అరగుండు బండి సంజయ్.. గుండు అరవింద్ లు తెలంగాణలో నియంత ఎంపీలు అని, రాష్ట్రంలో కారు పార్టీ గ్యారేజీకి పోపయిందని, పార్టులుగా వీడదీసి పాత ఇనుముకు వేయాల్సి వచ్చిందంటూ వ్యాఖ్యలు చేస్తూ సీఎం తన పార్టీ శ్రేణుల్లో ఫుల్ జోష్ నింపారు. ఐదేళ్లుగా ఎంపీగా ఉన్న బండి సంజయ్ చేసిన అభివద్ధి కార్యక్రమాలు శూన్యమై తేటతెల్లం కావడంతోపాటు, ఆయన చేసిన మోసంపైన ప్రజలు గుర్రుగా ఉన్నారని అన్నారు. 24 గంటలు రామ జపం చేస్తూ రాక్షస పాలన కొనసాగిస్తున్నారని బీజేపీ టార్గెట్‌గా మాట్లాడారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ, కొండగట్టు ఆలయాలకి ప్రసాద్ స్కీం ద్వారా నిధులు తేలేని బండి సంజయ్ దేవుడ్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లి, బండి వైఫల్యాలను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. దివంగత జగపతిరావు రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఒక దఫా ఎమ్మెల్సీగా కరీంనగర్ కు చేసిన సేవలు మరువ లేనివన్నారు. ఆయన తనయుడు రాజేందర్ రావును ఎంపీగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

జనజాతర సభలో ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, హుజురాబాద్ కాంగ్రెస్ ఇన్‌చార్జి వోడితల ప్రణవ్ , సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి, ఇతర ముఖ్యనేతలు, సహా పెద్దఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

పదేళ్ల పాలనలో బీజేపీ ప్రజల నడ్డి విరిచింది

కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు


సీఎంకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే సత్యం, కరీంనగర్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు

పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పాలనలో ప్రజలు గోసపడ్డారని, అన్ని వస్తువుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచిందని కాంగ్రెస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు విమర్శించారు. 2014లో 60 రూపాయలు ఉన్న పెట్రోల్ ధరలు నేడు 105 రూపాయలకు చేరాయని, 12 శాతం ఉన్న జీఎస్టీని 18 శాతానికి పెంచడంతో నిత్యవసర వస్తువుల ధరల పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ కనీసం 2లక్షల ఉద్యోగాలూ ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. రాముడు పేరు చెప్పుకుంటూ రాక్షసుడి పాలన కొనసాగిస్తున్న బీజేపీని మే 15 జరగబోయే ఎన్నికల్లో పాతాళానికి తొక్కేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జగపతిరావు తనయుడుగా తమ ముందుకు వస్తున్న తనను ఒక్కసారి ఆశీర్వదించి ఎంపీగా గెలిపించాలని కోరారు.

నోటీసులిస్తే గజగజ వణికే ప్రభుత్వంకాదిదీ...

- ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఘోరపరాభవం తప్పదు
- భార్య మంగళసూత్రాలు అమ్ముకున్న సంజయ్‌కి
- కోట్ల రూపాయలెక్కడివి?
- రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్‌ను గెలిపించాలే!
- వెలిచాల రాజేందర్‌రావును పార్లమెంట్‌కు పంపించాలి
- రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్


మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

నోటీసులిస్తే గజగజ వణుకుతూ ఢిల్లీ వెళ్తామని బీజేపీ అనుకున్నది. కానీ ఇక్కడ వణికే ప్రభుత్వం కాదు.. వణికించే సర్కారు అని తెలియదని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తొలి, రెండో దశ ఎన్నికల్లోనే బీజేపీ ఓటమి తేలిపోయిందని, అందుకే ప్రధాని స్థాయిలో ఉన్న మోడీ దిగజారి మాట్లాడుతున్నాడని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు, ఎస్టీ,ఎస్సీ, బీసీ, మైనార్టీలు సహా బలహీనర్గాల రిజర్వేషన్ల భద్రతకు కాంగ్రెస్‌ను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని, కరీంనగర్ నుంచి రాజేందర్‌రావును పార్లమెంట్‌కు పంపించాలని కోరారు. కాంగ్రెస్ జనజాతర సభలో పొన్నం ప్రసంగిస్తూ దేశంలో ప్రజాస్వామ్యం కాపాడాలంటే ,రాజ్యాంగం నాలుగు కాలాల పాటు ఉండాలంటే స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ వారసులంగా రాహుల్ గాంధీ నాయకత్వంలో మరింత కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. తాను ఐదేండ్లు కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు తెలంగాణ కోసం పోరాడుతూనే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానన్నారు. తన తరువాత వచ్చిన వినోద్ కుమార్‌గానీ, ఇప్పుడు సంజయ్‌గానీ చేసిన ఏ ఒక్క పనీ లేదన్నారు. ఒడి సంజయ్ మతపరమైన అంశాలు , వివాదాస్పదమైన అంశాలు తప్ప నియోజవర్గ ప్రజల కష్టాలు గానీ, అభివద్ధి కోసం ఎప్పుడు పట్టించుకోలేదని విమర్శించారు. ప్రచారంలో బీజేపీ వాళ్ళ 'రాముడి ఫోటో వచ్చిందా? అక్షింతలు వచ్చాయా.'? అని అడుగుతున్నారు తప్ప తాము చేసిన అభివృద్ధి ఏంటో చెప్పుకోలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నారన్నారు. రిజర్వేషన్ల కు వ్యతిరేకంగా మాట్లాడే బండి సంజయ్ ని ఇంటికి పంపించాలని కోరారు. నామినేషన్ కోసం భార్య మంగళ సూత్రాలు అమ్ముకున్నానిచెప్పుకున్న వ్యక్తి ఇప్పుడు కోట్ల రూపాయలు ఎక్కడి నుండి ఖర్చు పెడుతున్నవాని ప్రశ్నించారు. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాలా రాజేందర్ రావు గారు చదువుకున్న వ్యక్తని, ఆయనను పార్లమెంట్‌కు పంపించి అభివృద్ధి సాధించుకోవాలన్నారు.

రైతుల పట్ల కేవలం బీఆర్ఎస్‌కే ప్రేమ

- పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు అభివద్ధికి పట్టం కట్టాలి
- ఎంపీగా కరీంనగర్‌కు స్మార్ట్‌సిటీ హోదా, రూ.వెయ్యి కోట్ల నిధులు తెచ్చా
- ఐదేండ్ల పదవీకాలంలో సంజయ్ ఐదు కొత్తలు తేలేదు..
- రాష్ట్రాన్ని బాగుపర్చాలన్నా.. రక్షించాలన్నా.. బీఆర్ఎస్ గెలుపు అవశ్యం
- బీఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వినోద్‌కుమార్


మాట్లాడుతున్న బీఆర్ఎస్ కరీంనగర్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్

నవతెలంగాణ - కరీంనగర్ రూరల్

రైతుల పట్ల కేవలం బీఆర్ఎస్ మాత్రమే ప్రేమ ఉందని, రాష్ట్రంలో అధికారంలో వచ్చి నాలుగునెలల్లోనే అన్నదాతల పట్ల కాంగ్రెస్ వ్యవహరిస్తున్న కక్షపూరిత వ్యవహారం బయటపడిందనిబీఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌అన్నారు. తాను ఎంపీగా ఉన్న 2014-2019 మధ్యకాలంలోనే కరీంనగర్ స్మార్ట్‌సిటీ హోదా.. రూ.వెయ్యి కోట్ల నిధులు తెచ్చానని, రహదారులు, రైల్వేలైన్లు, ఇతర ఎన్నో అభివృద్ధి పనులు చేశానని తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అభివృద్ధికే పట్టం గట్టి, తెలంగాణ రక్షణ కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కరీంనగర్ రూరల్ మండలంలోని చామన్‌పల్లిలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో వినోద్‌కుమార్ ప్రసంగించారు. రూతులు అవస్థలు పడొద్దని రైతుబంధు పథకానికి రూపకల్పన చేసింది బీఆర్ఎస్ అని, ఇలా పెట్టుబడినిచ్చిన ప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేదని అన్నారు. రైతులకు నార్లు పోసేప్పుడు ఇవ్వాల్సిన రైతుబంధు వరి కోతల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరకొరగా ఇస్తోందని, రైతుబీమా అమలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో ఎండిపోయిన ప్రాజెక్టులు, చెరువులు కండ్ల ఎదుటే కనిపిస్తున్నాయని అన్నారు. ఆ ప్రభుత్వ అసమర్థతతోనే రాష్టంలో కరువు వచ్చిందన్నారు. నదుల అనుసంధానం పేరుతో కేంద్రంలోని బీజేపీ కుట్ర చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. బండి సంజయ్ ఎప్పుడైనా తెలంగాణ కోసం ఒక్క మాట మాట్లాడలేదని, కనీసం ఒక్క గుడి, బడి కూడా తేలేదని విమర్శించారు. పార్లమెంట్ లో ఏనాడు బండి మాట్లాడలేదన్నారు. నలుగురు బీజేపీ ఎంపీలు, ముగ్గురు కాంగ్రెస్ ఎంపీలు గెలిచి ఒక్క సారి కూడా నవోదయ పాఠశాల కోసం ఒక్క మాట మాట్లాడలేదని చెప్పారు. కానీ బీఆర్ఎస్ సర్కారు కరీంనగర్‌లో రూ.50కోట్లతో తిరుమల తిరుపతి దేవస్థానానికి పునాదులు వేసిందని, కొండగట్టు ఆలయానికి 334 ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరించిందన్నారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు, పదేండ్లు అధికారంలో ఉండి కేంద్రం నుంచి తెలంగాణకు రూపాయి ఇవ్వని బీజేపీ తగిన గుణపాఠం చెప్పి ఈ ఎన్నికల్లో తనను భారీమెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయనవెంట కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సహా బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

వాణినికేతన్ విజయకేతనం



నవతెలంగాణ - కరీంనగర్

పదవ తరగతి ఫలితాల్లో స్థానిక మంకమ్మతోటలోని వాణినికేతన్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జీపీఏ గ్రేడ్‌ను సాధించిడంతో పాటు వంద శాతం ఉత్తీర్ణతతో గగనతలంలో విజయపతకాన్ని ఎగరవేశారని పాఠశాల డైరెక్టర్ పి.రేణుక తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 52శాతం విద్యార్థులు 9 జీపీఏ అఖండ విజయం సాధించి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నిలిచారన్నారు. డి.శశాంక్, ఎం.భువనవిజయ్, కే.కశ్యపవర్థ, ఎస్.సాయిలాస్య 10జీపీలు సాధించారని తెలిపారు. విలువలతో కూడిని విద్యకే ధ్యేంగా ఉంటూ సమాజాభివృద్ధికి తోడ్పడే విధంగా అప్రతిమితంగా ముందుకు దూసుకెళ్తూ విద్యార్థులను తీర్చిదిద్దడం వాణినికేతన్ ప్రత్యేకత అన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

పదో తరగతి ఫలితాలలో సిద్ధార్థ ప్రభంజనం

32 మంది విద్యార్థులకు 10జీపీఏ

విద్యాసంస్థల చైర్మన్ శ్రీపాల్‌రెడ్డి



నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ మంకమ్మతోట, భగత్‌నగర్ సిద్ధార్థ విద్యా సంస్థల విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో విజయభేరి మోగించారు. 32 మంది విద్యార్థులు 10 జీపీఏ, 21 మంది విద్యార్థులు 9.8 జీపీఏ సాధించగా, 176 మంది విద్యార్థులు 9 జీపీఏ అంతకన్నా ఎక్కువ పాయింట్లు సాధించి పాఠశాల కీర్తిని నలుదిశల చాటారు. ఇందులో భగత్‌నగర్ నుండి 101 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 19 మంది విద్యార్థులు 10 జీపీఏ, ఆరుగురు విద్యార్థులు 9.8 జీపీఏలు సాధించగా 67 మంది విద్యార్థులు 9 జీపీఏ అంతకన్నా ఎక్కువ పాయింట్లు సాధించారు. అదే విధంగా మంకమ్మతోట క్యాంపస్ నుండి 206 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 13 మంది విద్యార్థులు 10 జీపీఏ, 15 మంది విద్యార్థులు 9.8 జీపీఏలు సాధించగా, 109 మంది విద్యార్థులు 9 జీపీఏ అంతకన్నా ఎక్కువ పాయింట్లు సాధించి విజయకేతనం ఎగురవేసారు. ఈ విద్యాసంవత్సరం మొత్తం 307 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, 99శాతం ఉత్తీర్ణతతో విజయ ప్రభంజనం సృష్టించారు. ఈ ఫలితాల పట్ల పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్రెడ్డి హర్షం వ్యక్తపరుస్తూ, ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికి పేరు, పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విజయదుందుబి



నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ జ్యోతినగర్‌లోని సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు మంగళవారం ప్రకటించిన 10వ తరగతి ఫలితాలలో 100శాతం ఉత్తీర్ణులైనట్లు పాఠశాల చైర్మెన్ సీహెచ్.శ్రీనివాసరావు తెలిపారు. గర్రెపల్లి సాత్విక రాణి 10 జీపీఏ, చింతపల్లి శ్రాగ్వి 9.8 జీపీఏ, పల్లెర్ల రోహిత్ 9.7 జీపీఏ, సజ్జన శ్రేయాస్ 9.7జీపీఏ, సీహెచ్.దీయ 9.5జీపీఏ, జి.అఖిల 9.5జీపీఏ, 9.0. జీపీఏపైన 21మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఉత్తర్ణత సాధించిన విదార్థులను పాఠశాల చైర్మన్ సిహెచ్.శ్రీనివాస్‌రావు, డైరెక్టర్ సిహెచ్.నీలిమ, ఉపాధ్యాయులు పుష్పగుచ్చాలతో అభినందించారు.

పదోతరగతి ఫలితాల్లో రత్నం ప్రభంజనం



నవతెలంగాణ - కరీంనగర్

పదవ తరగతి ఫలితాల్లో స్థానిక విద్యానగర్‌లోని రత్నం పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జీపీఏ గ్రేడ్‌లను సాధించి ప్రభంజనం సృష్టించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కే.రమేష్, ప్రిన్సిపాల్ కే.ప్రవీణ్ తెలిపారు. మంగళవారం పాఠవాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ 11 మంది విద్యార్థులు 10జీపీఏ, 17 మంది విద్యార్థులు 9.8జీపీఏ, 13 మంది విద్యార్థులు 9.7జీపీఏ ఆపైన ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. పాఠశాల వ్యవస్థాపకులు కే.రత్నయ్య, పాఠశాల కరస్పాండెంట్ కే.రమేష్, ప్రిన్సిపాల్ కే.ప్రవీణ్ ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ఈ అద్భుత ఫలితాల సాధనలో తోడ్పడిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం 10జీపీఏ సాధించడం తమ పాఠశాలలో ఒక ఆనవాయితీగా మారిందని పేర్కొన్నారు.

లారెల్ విద్యార్థుల విజయదుందుబి

నవతెలంగాణ - కరీంనగర్



పదోతరగతి ఫలితాల్లో సప్తగిరికాలనీలోని లారెల్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జీపీఏ సాధించి విజయకేతనం ఎగరవేశారని పాఠశాల కరస్పాండెంట్ బి.వెంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ బి.మంజులరావు తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 10 విద్యార్థులు 10జీపీఏ, 10 మంది విద్యార్థులు 9.8జీపీఏ సాధించినట్లు తెలిపారు. 41 మంది విద్యార్థులు 9 జీపీఏకు పైగా సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ఈ అద్భుత ఫలితాల సాధనలో తోడ్పడిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

కాకతీయ విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ - కరీంనగర్



నగరంలో కట్టరాంపూర్‌లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాల విద్యార్థులు ఎస్ఎస్సీ ఫలితాలలో వరుసగా 10జీపీఏ సాధించి విజయకేతనం ఎగురవేశారు. మంగళవారం విడుదలైన ఎస్ఎస్సీ - 2024 ఫలితాలలో ఇద్దరు విద్యార్థులు ఔషా శ్రీనివాసన్, కె.శశాంక్ 10జీపీఏతో, ముగ్గురు విద్యార్థులు హేమంత్, ఏ.శివాని, నందిని 9.8 జీపీఏతో మొత్తంగా 13 మంది విద్యార్థులు 9.0 జీపీఏ సాధించారని పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ తెలిపారు. పాఠశాల నుండి పబ్లిక్ పరీక్షలకు హాజరైన విద్యార్థులు అందరూ ఉత్తీర్ణతతో 100శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఉత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులను అభినందించారు. సహకరించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ దశరథం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌ని ఓడించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి


బహిరంగ సభలో ప్రసంగిస్తున్న మిల్కూరి వాసుదేవరెడ్డి


నవతెలంగాణ - జమ్మికుంట

కరీంనగర్ ఎంపీ స్థానం బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌ని ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో కాంగ్రెస్ నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఐదు సంవత్సరాల నుండి ఇక్కడ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. మతాల పేరుతో రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి సీపీఐ(ఎం) మద్దతు ఇస్తున్నదని. కరీంనగర్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్‌రావుకు ఓటు వేసి మంచి మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

రాష్ట్రస్థాయిలో 135 అత్యధిక 10జీపీఏలతో అల్ఫోర్స్ ప్రభంజనం

- అత్యుత్తమ బోధనతోనే అగ్రశేణి ఫలితాలు

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి



విద్యార్థులను అభినందిస్తున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్

అత్యుత్తమ భోధన ద్వారా అగ్రశేణిలో ఫలితాలను సాధించవచ్చని, ఉజ్వల భవిష్యత్తుకు పునాది అని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనిటాట్స్ ప్రాంగణంలో 10వ తరగతి ఫలితాలలో అల్ఫోర్స్ గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్‌కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ 10 జీపిఏలు సాధించడం పట్ల ఏర్పాటు చేసిన విజయోత్సవ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అల్ఫోర్స్ గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్‌కు చెందిన అత్యధిక 135 మంది విద్యార్థులు 10జిపిఏ సాధించడం చాలా గొప్ప విషయమని తెలుపుతూ జిల్లాలో అగ్రగామిగా కొనసాగటం చాలా స్ఫూర్తిదాయకమన్నారు. అత్యుత్తమ ఫలితాలకు అల్ఫోర్స్ నిర్వచనమని చెప్పారు. 139 మంది విద్యార్థులు 9.8 జిపిఏ సాధించారని, 113 మంది విద్యార్థులు 9.7 జిపిఏ సాధించారని తెలిపారు. 1140 మంది విద్యార్థులకు 747 మంది విద్యార్థులు 9జిపిఏ ఆపై మార్కులు సాధించడం విశేషం అన్నారు. ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఐఐటి-జెఈఈ (మెయిన్) ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రస్థాయి ఉత్తమ మార్కులను వివిధ విభాగాల్లో ప్రశంసనీయ ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారని చెప్పారు. అత్యధిక స్థాయిలో 10 జిపిఏలు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తు విజేతలందరికి పుష్పగుచ్చాలను అందజేసి, అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని అకాక్షించారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ ప్రోత్సాహాన్ని అందిస్తున్న తల్లిదండ్రులకు, విజయపరంపరను కొనసాగించడానికి ఆహార్నిశలు కృషిచేస్తున్న ఉపాధ్యాయులకు సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారమిత విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ



నవతెలంగాణ - కరీంనగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదోతరగతి వార్షిక ఫలితాల్లో పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. పారమిత స్టేట్ సిలబస్ కేవలం పారమిత ఉన్నత పాఠశాలలోనే ఉన్నది. ఈ ఫలితాలు కేవలం పారమితకు సంబంధించిన ఒకే పాఠశాలది. మొత్తం 210 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 24 మంది విద్యార్థులు 10 జీపిఏ, 20 మంది విద్యార్థులు 9.8 జీపిఏలు సాధించారు. 210 మంది విద్యార్థులల్లో 37 శాతం విద్యార్థులు 9.5 జిపిఏ, 61 శాతం విద్యార్థులు 9 ఆపై జీపిఏ, 85 శాతం విద్యార్థులు 8 జీ.పి.ఏలు సాధించారు. ఆంగ్ల భాషలో 9 ఆపైన జీపిఏలు 88 శాతం మంది విద్యార్థులు సాధించి ఆశ్చర్యకరమైన అత్యుత్తమ ఫలితాలను సాధించారు. పారమిత విద్యాసంస్థలలో నైపుణ్యాలకు పెద్దపీట వేసి ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని తట్టుకునే విధంగా విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతామని చైర్మన్ తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనుకర్‌రావు, రశ్మిత ప్రసాద్, రాకేష్, ప్రాచీ, వినోదరావ్, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, ఉపాధ్యాయలు అభినందించారు. పాఠశాలకు ఉత్తమ సహకారాన్నందించిన తల్లిదండ్రులకు చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జగిత్యాల
బుధవారం | మే 1, 2024 | www.navatelangana.com

పది ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్


విద్యార్థులను అభినందిస్తున్న కరెస్పాండెంట్, డైరెక్టర్, ప్రిన్సిపాల్

పదో తరగతి ఫలితాల్లో జిల్లాలోని ప్రముఖ విద్యా సంస్థ అయిన శ్రీ చైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పది ఫలితాల్లో ఐదుగురు విద్యార్థులు 10/10 జీపీఏ, 9.8 జీపీఏ పైన 11 మంది విద్యార్థులు, 9.0 జీపీఏపైన 44 మంది విద్యార్థులు సాధించారు ఈ సందర్భంగా కరెస్పాండెంట్ గంగారెడ్డి, డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపల్ గంగాధర్, వైస్ ప్రిన్సిపల్ శ్రీదేవి, గైడ్ నరసయ్యలు అభినందించారు.


పీసీఆర్ ఎస్ఐ రమేష్‌ను సన్మానిస్తున్న అదనపు ఎస్పీ

విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం

- అదనపు ఎస్పీ వినోద్ కుమార్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

విధి నిర్వహణలో అందరి మన్ననలు పొంది ఉద్యోగ విరమణ పొందిన పీసీఆర్ ఎస్ఐ రమేష్‌నుశాలువా, పులమాలలతో అదనపు ఎస్పీ వినోద్‌కుమార్ ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. మంగళవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాల యంలో జరిగిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొని అదనపు ఎస్పీ మాట్లాడారు. ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణ మన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. సుమారు 41 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఎస్.ఐ రమేష్ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ జానీమియ, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ రఫీక్ ఖన్, ఆర్ఎస్ఐలు కృష్ణ, వినోద్‌రెడ్డి, పీసీఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో చల్మెడ ప్రచారం


మాట్లాడుతున్న చల్మెడ లక్ష్మీనరసింహస్వామి

నవతెలంగాణ-మేడిపల్లి

మేడిపల్లి మండలంలోని కట్లకుంట, తొంబరావుపేట, గుండ్లపల్లి, పోరుమల్ల గ్రామాలలో మంగళవారం బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రచారం నిర్వహించారు. కట్లకుంట, తొంబరావుపేట గ్రామాల్లోని ఉపాధి హామీ కూలీలతో కాసేపు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరిట ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలంటే మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం పోరుమల్ల గ్రామంలోని రేణుకా మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు ప్రవీణ్, రత్నాకర్‌రావు, గంగారెడ్డి, తిరుపతి, ఎంపీటీసీ రాజేశ్వర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు భూమయ్య, నాయకులు అంగడి ఆనంద్, రావు శ్రీనివాసరావు, ఎంపీటీసీ పన్నాల లావణ్య రాజేశ్వర్ రెడ్డి, హైమద్, అంకం సాగర్, వైస్ ఎంపీపీ దొంతి శ్రీనివాస్ పాల్గొన్నారు.


ఎల్లమ్మ పట్నాలకు హాజరైన నాయకులు


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి, ఎమ్మెల్సీ రమణ

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాలరూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో ఎల్లమ్మ పట్నాలు కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్, మాజీ మంత్రి రాజేశం గౌడ్, మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి హాజరై ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సభా ప్రాంగణాన్ని పరిశీలించిన జీవన్ రెడ్డి


ఏర్పాట్లు పరిశీలిస్తున్న జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ- కోరుట్ల

నేడు కోరుట్ల పట్టణంలో సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ సందర్భంగా ఏర్పాట్లను కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. సమావేశాన్ని ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ఉన్నారు.

అందరికీ 'ఆదర్శ'ంగా విద్యార్థులు

నవతెలంగాణ మేడిపల్లి



మేడిపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ (ఆదర్శ పాఠశాల) విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో 10 జీపీఏను కే. వైష్ణవి మండల మొదటి ర్యాంకుగా నిలిచారు. ద్వితీయంగా 9.8 జీపీఏ సిహెచ్ సంజన నిలిచారు. విద్యార్థుల 100శాతం ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపల్ రాజేందర్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను పలువురు అభినందించారు.

భూ కబ్జా చేసిన వారే పార్టీని వీడారు

- ఐదు సార్లు ఓడిపోయిన నేనే ఎమ్మెల్యే అన్నట్లు జువ్వాడి తిరుగుతున్నాడు.
- ఎన్నికల ప్రచార మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం


మాట్లాడుతున్న విద్యాసాగర్ రావు

భూములు కబ్జాలు చేసి వాటిని కాపాడుకోవడానికి ఇల్లీగల్ పనులు చేసిన వారే ఇప్పుడు పార్టీలు మారుతున్నారని అవి ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మకపేట, డబ్బా, ఎర్రాపూర్, గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకరు కబ్జా చేసిన భూములు కాపాడుకోవడానికి మరొకరు, అవిశ్వాస తీర్మానం పెట్టి డబ్బులు తీసుకోవడానికి ప్రయత్నాలు చేసి పార్టీ మారారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఎన్నోసార్లు పోటీ చేసి ఓడిపోయి ఇప్పుడు నేనే ఎమ్మెల్యేను అనే రీతిలో జువ్వాడి వర్గీలు ఉన్నారని విమర్శించారు. ప్రభుత్వం మారినంత మాత్రాన ఏదో జరిగిపోతుంది అనే ఉద్దేశంతో పార్టీలు మారుతున్నారని అన్నారు. పార్టీలు మారిన వారంతా ఆకాశవాదులని ఇప్పుడున్న వారే పార్టీ జెండా మోసే నాయకులని అన్నారు. రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడు శిష్యుడని ఇప్పుడేమో సోనియా అమ్మ అంటూ పబ్బం గడుపుతున్నాడని విమర్శించారు. తాము అధికారంలో ఉన్నప్పుడే డబ్బా గ్రామానికి రెండు టేన్ హెచ్‌పి మోటర్లు ఇచ్చినట్టు తెలిపారు. పదేండ్లల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని పిలుపు నిచ్చారు. తనకు రాజకీయ భవిష్యత్తును ఇచ్చింది ఇబ్రహీంపట్నం మండలమేనని గుర్తు చేశారు. తన కొడుకుని కూడా ఆశీర్వదించి ఎమ్మెల్యేగా చేశారని, మీ వెంటే నేను ఉంటానని మీ అవసరాలను తీర్చడానికి ఎల్లవేళలా పని చేస్తానని విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చిన్నారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎలాల దశరథ్ రెడ్డి, నాయకులు నేమూరి సత్యనారాయణ, తోకల డేవిడ్, సుంకరి రాజేష్, కోటి అరుణ్, ఎలుక అశోక్ గౌడ్, కోటి రాజారెడ్డి, పాల్గొన్నారు.

నర్సరీలలో మొక్కలను అందుబాటులో ఉంచాలి

జగిత్యాల అదనపు కలెక్టర్ దివాకర

నవతెలంగాణ-జగిత్యాలటౌన్


పరిశీలించిన పరిశీలిస్తున్న అదనపుల కలెక్టర్

నర్సరీలలోని మొక్కలను వచ్చే హరితహారం కార్యక్రమం లోగా నాటేందుకు సిద్ధం ఉంచాలని, నిరంతర పారిశుధ్య కార్యక్రమం కొనసాగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం మెట్‌పల్లి మండలంలోని పలు గ్రామాలలో నర్సరీలు, అమ్మఆదర్శ పాఠశాలల పనులు, తదితర కార్యక్రమాలను ఆయన పరిశీ లించారు. పెద్దాపూర్ తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించారు. నిర్మాణంలో ఉన్న స్కూల్ భవనాల పనులను త్వరగా పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నాటికి విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా చింతల్‌పేట, చెవుల మద్ది, వెల్లుల గ్రామపంచాయతీలో నర్సరీలను, రోడ్లను, డ్రైనేజీలను పరిశీలించారు. ప్రతి నర్సరీలో 100 శాతం మొక్కలు బతికించే విధంగా ప్రతిరోజు మొక్కలకు నిరంతరం వాటరింగ్ చేయాలన్నారు. అదే విధంగా గత రెండు వారాలుగా జరుగుతున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలోని అన్ని రోడ్లను డ్రైనేజీలను నిరంతరం శుభ్రపరచాలన్నారు. చలివేంద్రాలలో పరిశుభ్రమైన నీటిని పోయించాలని, పశువుల తొట్లలో పరిశుభ్రమైన నీటిని ఉంచాలని తెలిపారు. హిట్ వేవ్స్ దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వారి వెంట డీపీవో దేవరాజ్, ఎంపీవో మహేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నారాయణ, రవి, ఫీల్డ్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

- నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సాధారణ పరిశీలకురాలు అలిస్ వాజ్ ఆర్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్


పరిశీలిస్తున్న సాధారణ పరిశీలకురాలు అలిస్ వాజ్ ఆర్

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పకడ్బందీగా చేప ట్టాలని నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సాధారణ పరిశీలకురాలు అలిస్ వాజ్ అర్ అన్నారు. మంగళవారం కోరుట్ల, జగిత్యాల శాసనసభ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలు, రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యుషన్ కేంద్రాలను ఆమె పరిశీలించి మాట్లాడారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. కోరుట్ల నియోజకవర్గం పరిధిలోని ఎస్ఎఫ్ఎస్. హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఈ.వి.ఎం. స్ట్రాంగ్ రూమ్‌లను రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యుషన్ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 5 పోలింగ్ కేంద్రాలను, పైడి మడుగు గ్రామీణ ప్రాంతంలోని పోలింగ్ కేంద్రాలను, కోరుట్ల పట్టణంలోని గౌతమ్ హై స్కూల్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోని పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో ఆనంద్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం జగిత్యాల గ్రామీణ మండలం చలిగల్ ప్రభుత్వ ప్రైమరీ స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్‌లలోని పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో పి. మధుసూధన్‌తో కలిసి పరిశీలించారు. జగిత్యాల పట్టణంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యుషన్ కేంద్రాన్ని, కమిషనింగ్ హాల్‌ను పరిశీలకురాలు పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో ఆమె వెంట సంబంధిత ఆర్డీవోలు ఆనంద్ కుమార్, మధుసూదన్, తహసీల్దార్లు కిషన్, రాం మోహన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గ్రూప్ 1 పకడ్బందీగా నిర్వహించాలి


వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అధికారులు

నవతెలంగాణ జగిత్యాలటౌన్

గ్రూప్1 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్ష కేంద్రాలలో సదుపాయాల కల్పన వివరాలు సమర్పించాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి నికోలస్ అన్నారు. మంగళవారం జిల్లాల నోడల్ అధికారులు, పోలీస్ నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ 9న జరగనున్న గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు పరీక్ష కేంద్రాలను ఇప్పటికే గుర్తించామని, ఆయా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, సీటింగ్, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, సీసీ కెమెరాలు తదితర ఏర్పాట్లపై చెక్ లిస్ట్ ప్రకారం ఆర్డీఓలు పరిశీలించి నివేదికలు పంపించాలని తెలిపారు. పరీక్ష సమయంలో అభ్యర్థులను విస్తృత తనిఖీ చేయడం, ఎలాంటి వస్తువులు అనుమతించడం జరగదని వివరంగా తెలియజేశారు. కమీషన్ ఆదేశాల మేరకు పరీక్షను సజావుగా నిర్వహించాలని తెలిపారు. బందోబస్తు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని తెలిపారు. వీడియో సమావేశం అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లాలో 31 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందులో జగిత్యాలలో 26, కోరుట్లలో 4, జేఎన్టీయూలో ఒకటి ఏర్పాటుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. ఆయా కేంద్రాలను ఆర్డీఓలు పరిశీలించి నివేదికలను రేపటిలోగా చెక్ లిస్ట్ ప్రకారం సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు పి.మధుసూదన్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వంబర్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో సేవలు మరువలేనివి

నవతెలంగాణ-సారంగాపూర్


ఎంపీడీవోను సన్మానిస్తున్న కార్యాలయ సిబ్బంది

మండల పరిషత్ అభివృద్ధి ధికారి వాసాల వెంకటేశం సేవలు మరువలేనివని పలువురు పేర్కొన్నారు. మంగళవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పదవి విరమణ పొందిన ఎంపీడీవో వెంకటేశం దంపతులను కార్యాలయ సిబ్బంది పూల మాలలు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. పదవి విరమణ పొందిన వెంకటేశం తన శేష జీవితం ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో హాయిగా సాగాలని ఆకాంక్షించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పది ఫలితాల్లో ఇబ్రహీంపట్నం విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

మంగళవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో ఇబ్రహీంపట్నం మండలం టాపర్‌గా గోధుర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని శృతి నిలిచింది. మోడల్ స్కూల్ విద్యార్థులు జీ. ప్రణయ్ 9.5, కే. శ్యాం కుమార్ 9.5, జీ. హరిణి 9.5, నివేద, 9.5, నచ్చికేత్9.3 ,ఆర్ భాను శ్రీ 9.3, బి హంసిని 9.2, డి ధరణి 9.2, అభిషేక్ 9.2, ఇంకా చాలామంది విద్యార్థులు ప్రత్యేక మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ దాసరి నవీన్ పేర్కొన్నారు.

ఎమ్మెల్యే సంజయ్ ప్రత్యేక పూజలు


అనంతరం కార్యకర్తలతో సంజయ్

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ శ్రీ వెంకటేశ్వరస్వామి లక్ష్మి కళ్యాణ మహోత్సవంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, దొంతుల తుకారం, దోమకొండ రాజన్న, మామిడి సురేష్ రెడ్డి, తోకల శేఖర్, గౌండ్ల అంజన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కంట్రోల్ రూం, 1950 ఫిర్యాదుల పరిశీలన


పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలన అధికారిణి

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, ఎన్నికల కంట్రోల్ రూం, 1950 ఫిర్యాదుల విభాగాలను జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాతో కలిసి నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సాధారణ పరిశీలకురాలు అలిస్ వాజ్ ఆర్‌లు పరిశీలించారు. వారి వెంట అదనపు కలెక్టర్ పి.రాంబాబు, ఆర్డీఓ జగిత్యాల పి.మధుసూదన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంతరావు, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్. భీమ్‌కుమార్, ఎన్ని కల విభాగం పర్యవేక్షకులు హకీమ్ పాల్గొన్నారు.

పది ఫలితాల్లో 'నలంద' ప్రభంజనం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

పదో తరగతి ఫలితాలలో నలంద హైస్కూల్ వాణి నగర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ముగ్గురికి 10 జీపీఏ, 9 జీపీఏకి పైగా 14 గురికి, 8జీపీఏకి పైగా 32 గురికి, 7 జీపీఏకి పైగా 52 గురికి రాగా, 52 మంది విద్యార్థులు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

వ్యవసాయ అధికారి దీపిక


వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులు అధికారులు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి దీపిక కోరారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని భవనంలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు శాస్త్రవేత్తలు పలు సూచనలు చేశారు. పచ్చి రొట్ట ఎరువులసాగు వేసవిలో కూరగాయల సాగు. నేల సాగు పరీక్ష పద్ధతులపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. మట్టి పరీక్ష నమూనాల సేకరణ పద్ధతి, సమస్యాత్మక నేలల పునరుద్ధరణ, నివారణ చర్యల పైన వేసవిలో కూరగాయల సాగు విధానంపై అవలంబించవలసిన పద్ధతులపై శాస్త్రవేత్తల ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ అనిత. డాక్టర్ సుకృత్‌కుమార్, వ్యవసాయ అధికారి దీపిక, వ్యవ సాయ విస్తీర్ణ అధికారులు శ్యామ్ కుమార్, నరేష్, రవళిక రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం


ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-కథలాపూర్

మండలంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారంటీలపై ప్రజలకు వివరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-కథలాపూర్



కథలాపూర్ మండలంలోని భూషణరావుపేట గ్రామంలో డీసీఎ వ్యాన్, బైక్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. హిమాయత్‌నగర్‌పల్లెకు చెందిన అరవింద్ బైక్‌పై జగిత్యాలకు వెళుతుండగా, జగ్గయ్య సాగర్ నుంచి చింతకుంట వెళ్తున్న డీసీఎం ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. ఈఘటనలో అరవి ంద్‌కు తీవ్ర గాయలయ్యాయి.

'పది'లో 100శాతం ఉత్తీర్ణతతో విజ్ఞాన్ ప్రభంజనం

నాలుగు 10 జీపీఏ సాధించిన విద్యార్థులు



CHINTHA RISHWANTH. HT.No.2414102515. 10GPA
KAMIDI SAHITHI. H.No. 2414102433. 10GPA
SHAIK ALIYA SHIREEN. H.N 2414102507.10GPA
KANAMENI RESHMITHA. H.No. 2414102573. 10GPA

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడయం పాఠశాల విద్యార్థులు ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 4గురు విద్యార్థులు 10 జీపీఏ సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ లతీఫ్ మాట్లాడుతూ 45 మంది విద్యార్థులు పాఠశాల నుండి పరీక్షలు రాయడం జరిగిందన్నారు. మండలంలోని 4గురు విద్యార్థులు చింత రిశ్వంత్, కామీడి సాహితి, కానమేని రేష్మిత, షేక్ ఆలీయా షహరీన్‌లు 10 జీపీఏ సాధించారన్నారు. 9.8 ఐదుగురు, 9.7 ఆరుగురు, 9.5 తొమ్మిది మంది, 9.2 ఇద్దరికి, 9.0 నలుగురికి రావడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం మా పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణతలు సాధిస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో, మంచి నాణ్యమైన విద్యను అభ్యసించడం జరుగుతుందన్నారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు కరస్పాండెంట్ లతీఫ్, ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్, డైరెక్టర్లు నాయిమా, ఆషఉలు అభినందించారు.

కామ్రేడ్ సామల మల్లేశం మృతి తీరనిలోటు

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ :
సీపీఐ సీనియర్ నాయకుడు సామల మల్లేశం మృతి కార్మికలోకానికి, పార్టీకి తీరని లోటని జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో సీపీఐ సీనియర్ నాయకుడు సామల మల్లేశం మృతిచెందాడు. ఆయన కుటుంబ సభ్యులను మంగళవారం చాడ వెంకట్‌రెడ్డి పరామర్శించారు. సామల మల్లేశం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయిని చెరువులో వేలాది మంది ప్రజలను సమీకరించి ఇండ్ల స్థలాల కోసం నిరంతరం పోరాటం కొనసాగించి స్థలాలు ఇప్పించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. మూడు దశాబ్దాలుగా కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసి జైలు జీవితం కూడా అనుభవించారన్నారు. అలాంటి గొప్ప నాయకుడు కోల్పోవడం కార్మిక వర్గానికి తీరని లోటని అన్నారు. ఆయనతో పాటు సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, జిల్లా కార్యవర్గ సభ్యులు పంతం రవి, కడారి రాములు, అజ్జ వేణు, మీసం లక్ష్మణ్, సోమ నాగరాజు, నల్ల చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

'పది'లో జిల్లాకు మూడో స్థానం

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్

పదో తరగతి పరీక్షల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాకు మూడోస్థానంలో నిలిచింది. జిల్లాలో బాలురు 3079, బాలికలు 3391 ఉండగా మొత్తం 6470 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ తెలిపారు. బాలురు 97.43శాతం, బాలికలు 99.03శాతం మొత్తం 98.27శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం రాష్ట్ర సగటున ఉత్తీర్ణత 91.31 శాతం ఉందని, రాజన్న సిరిసిల్ల జిల్లా 98.27శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో మూడవ స్థానం సాధించింది అన్నారు. గత సంవత్సరం 94.37శాతం ఉత్తీర్ణతతో ఆరవ స్థానం సాధించిన జిల్లా ఈ సంవత్సరం మూడవ స్థానం పొందడం సంతోషకరంగా ఉందని ఆయన తెలిపారు.

3న రాష్ట్ర ముఖ్యమంత్రి సిరిసిల్లకు రాక

నవతెలంగాణ - సిరిసిల్ల : ఈ నెల 3న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల బహిరంగ సభలో పాల్గొంటారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం పేర్కొన్నారు. అలాగే బుధవారం మే డే సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్లలో వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 3న పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి పర్యటనపై కాంగ్రెస్ నేతలతో సమీక్ష సమావేశం ఉంటుందని తెలిపారు. సమీక్ష సమావేశంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు పాల్గొంటారని పేర్కొన్నారు.

రెయిన్‌బో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన పదోతరగతి ఫలితాలలో రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. హాజరైన 16 మంది విద్యార్థులలో నలుగురు విద్యార్థులు 10 జీపీఏ, ఇద్దరు 9.8, ఇద్దరు విద్యార్థులు 9.7, మరో ఆరుగురు విద్యార్థులు 9.0 జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ నాగుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉన్నారు.

పదోతరగతిలో చొప్పదండి 94.34 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ - చొప్పదండి : మంగళవారం వెలువడిన పదోతరగతి పరీక్ష ఫలితాలలో చొప్పదండి మండలం 94.34శాతం ఉత్తీర్ణత సాధించినట్టు మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ తెలిపారు. 495 మందికి పరీక్ష రాయగా 467 మంది పాస్ అయ్యారు. 28మంది ఫెయిల్ అయ్యారు. మండలంలో 10జీపీఏ ఐదుగురు, 9.8 ఐదుగురు సాధించారు. ప్రభుత్వం పాఠశాలల్లో జెడ్‌పీహెచ్ఎస్ కాట్నపల్లి, జెడ్‌పీహెచ్ఎస్ గుమ్లాపూర్, టీఎస్ మోడల్ స్కూల్ 100శాతం ఉత్తీర్ణత సాధించగా, ప్రయివేటు పాఠశాలలు శ్రీ కృష్ణవేణి, వీణాదారి హై స్కూల్, లిటిల్ హైలాండ్ పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లుగా తెలిపారు.

'పది' ఫలితాల్లో సత్తాచాటిన సరస్వతి

నవతెలంగాణ - రామడుగు : పదో తరగతి ఫలితాల్లో వెలిచాల సరస్వతి హైస్కూల్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణతతో మండలంలో సత్తాచాటినట్లు హెచ్ఎం ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. తమ స్కూల్కు చెందిన దుబ్బాక రాంచరణ్ 10, వీర అక్షిత, దైవాల మణిదీప్ 9.8 జీపీఏ సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. 29 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 9 జీపీఏ పైన 15 మంది, 8 జీపీఏ పైన 11 మంది, మరో ముగ్గురు 7 జీపీఏ పైన సాధించినట్లు ఆయన వివరించారు.

వందశాతం ఉత్తీర్ణతతో ఎలగందల్ మోడల్ స్కూల్

నవతెలంగాణ - కొత్తపల్లి : పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఎలగందల్ మోడల్ స్కూల్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. 99 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందరు ఉత్తీర్ణులయ్యారు. ఆరుగురు విద్యార్థులు బాకారపు అఖిల, కొండపల్లి సారధి, నర్సింగోజు దేవిశ్రీసత్య, పెందోట సృజనశ్రీ, పురుషోత్తం ఐశ్వర్య, తాటికొండ అశ్విత 10 జీపీఏ, ఐదుగురు విద్యార్థులు 9.8 జీపీఏ, ఎనిమిది మంది విద్యార్థులు 9.7 జీపీఏ, 13మంది విద్యార్థులు 9.5 జీపీఏ, ఏడుగురు విద్యార్థులు 9.3 జీపీఏ, 56 మంది విద్యార్థులు 9కి పైగా జీపీఏ సాధించారని ప్రిన్సిపాల్ వి.సరిత తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ వి.సరిత, డీఈఓ జనార్ధన్‌రావు, ఎంఈఓ మధుసుధనాచారి, ఉపాధ్యాయులు అభినందించారు.

పదోతరగతి ఫలితాలలో సిఓఈ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - తిమ్మాపూర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదో తరగతి ఫలితాలలో కరీంనగర్ కార్పొరేషన్ పరిధి అలుగునూరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రం విద్యార్థులు 100శాతం ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జి. దేవేందర్ తెలిపారు. 142 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. అలాగే అత్యధికంగా 20 మంది విద్యార్థులు 10 జీపీఏ పొందినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ దేవేందర్ అభినందించారు.

రుద్రవరంలో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ - వేములవాడ : వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు హరికృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం పార్లమెంటు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు కష్టాలు పడుతున్నారని, 24 గంటలు కరెంటు రావట్లేదని, నీటి కరువు ఏర్పడిందని అన్నారు. ఢిల్లీలో తెలంగాణ గళం వినిపించాలంటే వినోద్ కుమార్‌తోనే సాధ్యమని గుర్తు చేశారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ - రుద్రంగి

రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ 3న రుద్రంగి లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు బహిరంగ సభకు వస్తున్నట్టు తెలిపారు. మహిళలు గ్రామ ప్రజలు రైతులు బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. జెడ్పీటీసీ గట్ల మీనయ్య, మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోనే మోడల్ స్కూల్ విద్యార్థులు ఫస్ట్



నవతెలంగాణ - ముస్తాబాద్

మండలంలోని నామాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థులు పదో తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించి జిల్లాలోని మొదటి ర్యాంకుగా నిలిచారు. మొత్తం 99 విద్యార్థులు పరీక్ష రాయగా, 99 మంది విద్యార్థులు ఉతీర్ణు య్యారు. ఉత్తీర్ణత శాతం 100 . ఉత్తీర్ణులైన వారిలో మోతే శివమణి (ముస్తాబాద్) కారెడ్ల వేరోనిక (చికోడ్)అదే లహరిక (గూడెం) విద్యార్థులు పదికి పది జీపీఏ సాధించగా ,9.8 జిపిఏ ఇద్దరు విద్యార్థులు ,9.7 నలుగురు విద్యార్థులు ,9.5 జిపిఏ ను 9 మంది విద్యార్థులు మొత్తంగా 9 మరియు అంతకంటే ఎక్కువ జీపీఎ సాధించినటువంటి విద్యార్థులు 38 మంది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు. అదేవిధంగా ఆవునూరు ప్రభుత్వ పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించి జిల్లాలోని అత్యుత్తమ ఫలితాలను సాధించింది.

మృతికి కారణమైన వ్యక్తికి ఐదేండ్ల జైలు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బొమ్మెర అంజయ్య మృతికి కారణమైన రంగు నాగరాజుకు సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత 5ఏండ్ల జైలు శిక్షతో పాటు రూ.2వేల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెల్లడించినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గొల్లపల్లి గ్రామానికి చెందిన బొమ్మెర అంజయ్య ఇంటి వద్ద అదే గ్రామానికి చెందిన రంగు నాగరాజు జులై 27, 2020 రోజున పెంపుడు కుక్క, అంజయ్య ఇంటి ముందట మూత్ర విసర్జన చేయడంతో బొమ్మెర అంజయ్య అభ్యంతరం వ్యక్తం చేయగా ఇరువురి మధ్య గొడవ జరిగింది. ఆగ్రహించిన నాగరాజు అంజయ్యపై దాడి చేయగా స్పృహ కోల్పోయాడు. అప్పటికే గుండె జబ్బుతో బాధపడుతున్న అంజయ్యని ఆసుపత్రికి తరలిస్తుండగా దారిలో మృతిచెందాడు. దీంతో అంజయ్య కుమారుడు భీంచంద్ ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ వెంకటకృష్ణ కేసు నమోదు చేసి, అప్పటి సిఐ బన్సీలాల్ కోర్టులో చార్జిషీట్ దాఖాలు చేశారు. ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సింగరావు వాదించగా అప్పటి, ప్రస్తుతం సిఎంఎస్‌లు శ్రీకాంత్, రవీంద్రనాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్స్ శ్రీనివాస్, సిఎంఎస్ కానిస్టేబుల్ నరేందర్‌లు కోర్టులో 13 మంది సాక్షులను ప్రవేశపెట్టారు. పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో రంగు నాగరాజుకు ఐదేండ్ల జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధించినట్టు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

పదోతరగతి ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్

తెలంగాణ పదవతరగతి పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదల కాగా సిరిసిల్ల పట్టణంలోని బర్డ్స్ అండ్ ఫ్లవర్స్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల చైర్మన్ రామయ్యశర్మ తెలిపారు. కరస్పాండెంట్ కళ్యాణి శర్మ మాట్లాడుతూ పి.అక్షయ, ఎ.విశ్వమ్ 10జీపీఏ, జి.కె.కృష్ణహసిజ 9.8, , వి.మేఘన 9.7, ఎన్.శ్రీలేఖ 9.7, ఫారియానాజ్ 9.5, యు.వెంకటేష్ 9.5, పి.అమూల్య 9.3, కె.దీక్షిత 9.3, బి.శ్రీవర్ధన్ 9.2, డి.వశిష్ట 9.2, డి.రాహుల్ 9.0, బి.సిద్ధుగణేష్ 8.8, పి.రేవంత్‌ఆర్య 8.7, కె.అభినవ్ పటేల్ 8.0జీపీఏ సాధించి, 100శాతంఉత్తీర్ణత సాధించారని తెలిపారు. పదోతరగతి పరీక్షల్లో అద్భుతంగా ఫలితాలు రావడంతో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు స్వీట్స్ పంచుకొని, పాఠశాల ముందు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేసి, విద్యార్థులను అభినందించారు.

శ్రీ చైతన్య హై స్కూల్..

పట్టణంలోని శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. జె.వరుణ్ తేజ్, సిహెచ్.హన్విత్ పటేల్, కె.సుజిత్ సాయి, ఎన్.దీప్తి, టి.లాస్య, ఏం.స్పందన, జి.వర్షిని, కే.కళ్యాణి, ఎస్.హిమానిందు 10 జీపీఏ సాధించారు. 9.8 జీపీఏ 16 మంది విద్యార్థులు, 9.7 జిపిఏ 8 మంది, 9.5 జిపిఏ 12 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

- జిల్లాలోని 13 కేజీబీవీలలో పదవ తరగతి పరీక్షలకు 464 మంది విద్యార్థులు హాజరుకాగా 462 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 99.56శాతం ఉత్తీర్ణత శాతంతో రాష్ట్రస్థాయి కేజీబీవీలలో మూడో స్థానంలో నిలిచారు. జిల్లాలోని 13 కేజీబీవీలలో 12 కేజీబీవీలు 100శాతం ఉత్తీర్ణత సాధించాయి.

కేజీబీవీ సిరిసిల్ల పాఠశాల విద్యార్థి వి.ఆవిష్క, వేములవాడ విద్యార్థిని బి.అక్షయ 10 జిపిఏ సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ అభినందించారు.

గ్రూప్ 1 పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు

వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి నికోలస్



నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్

టిఎస్పిఎస్సి గ్రూప్ 1 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్ష కేంద్రాలలో సదుపాయాల కల్పన వివరాలు సమర్పించాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి నికోలస్ అన్నారు. మంగళవారం అన్ని జిల్లాల నోడల్ అధికారులు, పోలీస్ నోడల్ అధికారులతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 9న జరుగనున్న గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు పరీక్ష కేంద్రాలను ఇప్పటికే గుర్తించామన్నారు. ఆయా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, సీటింగ్, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, సిసి కెమెరాలు తదితర ఏర్పాట్లపై చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలించి నివేదికలు పంపించాలని తెలిపారు. పరీక్ష సమయంలో అభ్యర్థులను తనిఖీ చేయాలన్నారు. ఎలాంటి వస్తువులు అనుమతి ఉండదన్నారు. కమిషన్ ఆదేశాల మేరకు పరీక్షను సజావుగా నిర్వహించాలని తెలిపారు. కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటుచేయాలని తెలిపారు. వీడియో సమావేశం అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి మాట్లాడుతూ.. జిల్లాలో 20పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తామని వివరించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, ఆర్సీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సెలవులు ముగిసేలోగా మరమ్మతులు పూర్తవ్వాలి

- సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
- వట్టెంల, ఫాజుల్ నగర్లో పాఠశాలల పరిశీలన



నవతెలంగాణ - వేములవాడ రూరల్

వేసవి సెలవులు ముగిసేలోగా ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు, మరమ్మతు పనులు పూర్తి చేయాలని సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద వేములవాడ రూరల్ మండలంలోని వట్టెంల, ఫాజుల్ నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చేయనున్న మరమ్మతు పనుల ప్రణాళికను కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయా స్కూల్‌లలో తరగతి గదులు, మరుగుదొడ్లు, నీటి వసతి, విద్యుత్ సౌకర్యాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమ్మ ఆదర్శ పాఠశాల కింద తరగతి గదులు, మరుగుదొడ్లలో మరమ్మతు పనులు చేయించాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తాగునీటి వసతి కల్పించాలని ఆదేశించారు. తరగతి గదులలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు అవసరం మేరకు ఏర్పాటు చేయాలని వివరించారు. ఆయా పనులు త్వరగా మొదలు పెట్టి నాణ్యతా ప్రమాణాల ప్రకారం పూర్తి చేయించాలని ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. ఆయన వెంట జడ్పీ సీఈవో ఉమారాణి, డీఈఓ రమేష్ కుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇద్దరు కూలీల మధ్య గొడవ

ఒకరు మృతి..



నవతెలంగాణ - వేములవాడ : వేములవాడ - చెక్కపల్లి రహదారిలోని వేములవాడ రూరల్ ఎంపీపీ బండ మల్లేశం వ్యవసాయ మామిడి తోటలో కొన్ని రోజులుగా పనిచేస్తున్న ఇద్దరు వ్యక్తుల మధ్య గొడవ జరగగా అందులో ఒక వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన మంగళవారం చోటుచేసుకుంది. డీఎస్పీ నాగేంద్రచారి, పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి ఆనందం, రాజయ్య తాగిన మైకంలో ఇద్దరి మధ్య మాటలు పెరిగి గొడవకు దారితీసింది. కోపంతో ఆనందం జూలపల్లి మండలం తేలుకుంట గ్రామానికి చెందిన మద్రిపల్లి రాజయ్య (64)ను పదునైన ఇనుప పారతో బలంగా తలపై బాదడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి కుమారుడు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుగా పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపారు. వారి వెంట ఎస్సై అంజయ్య, ఎల్లా గౌడ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

విద్యోదయ విద్యార్థుల అఖండ విజయం

నలుగురికి 10 జీపీఏ

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ విద్యార్థులు ఎస్ఎస్‌సి 2024 ఫలితాలలో అఖండ విజయం సాధించినట్లు ఆ పాఠశాల చైర్మన్ ఏబూసి రామస్వామి తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పాఠశాల నుండి మొలుగురి వర్షిత, మండల పవన్, కర్రె వరుణ్ సాయి, రామంచ సూర్య ప్రశాంత్ 10/10 జీపీఏ గ్రేడ్ సాధించినట్లు చెప్పారు. చేలికా శివబాలాజీ, మామిడి శివ కుమార్, పాండురాజుల రాహుల్ 9.8 గ్రేడ్ జిపిఏ సాధించారన్నారు. పరీక్షకు హాజరైన 83 మంది విద్యార్థులలో 36 మంది విద్యార్థులు జిపిఏ 9.0 ఆపైన సాధించారన్నారు. తక్కువ మంది విద్యార్థులతో ఎక్కువ జీపీఏలు సాధించిన ఏకైక విద్యాసంస్థ విద్యోదయ హైస్కూల్ అని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ ఏబూసి రామస్వామి పుష్పగుచ్ఛాలతో అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీ-షర్ట్స్ పంపిణీ



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఎస్‌పి మ్యాస్ట్రో స్థాపించిన ఇంటర్నేషనల్ ఓమోజయ యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ లక్ష్యాలలో భాగంగా యువత శారీరక, మానసిక ధృఢత్వంతో జీవించాలనే ఉద్దేశంతో ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల ఓమోజయ ఆధ్వర్యంలో మంగళవారం టీ షర్ట్లు, బ్యాట్‌లను జ్ఞాపికలు అందించారు. నిరంతరం యువతను క్రీడలలో ప్రోత్సహించడంలో ఐఏయూవైఎస్‌ఏ ఎల్లప్పుడు ముందు ఉంటుందని ఐఏయూవైఎస్‌ఏ అధ్యక్షులు తిరుమల రిషి అన్నారు. వెంకటాపూర్ గ్రామ యువత నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా మంగళవారం ఫైనల్ మ్యాచ్‌లో విజేతలకు, రెండవ స్థానంలో నిలిచిన రెండు జట్టు సభ్యులకు టీ షర్ట్స్ జ్ఞాపికలు, బ్యాట్‌లను ప్రోత్సాహకంగా ఇచ్చినట్టు తెలిపారు. ది సెలబ్రేటింగ్ పాత్ ఆఫ్ ఎన్లైటన్మెంట్ సంస్థ ప్రతినిధులు శ్రీపరమా బ్రహ్మప్రజ్ఞ, శ్రీపరమే త్రిగునాత్మక సిద్ధి కలిసి ఐఏయూవైఎస్‌ఏ అధ్యక్షులు తిరుమల రిషి, వర్కింగ్ ప్రెసిడెంట్ పురుషోత్తం చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఐఏయూవైఎస్‌ఏ కోర్ టీం సభ్యులు హుస్సేన్ బాషా, వంశీ, టోర్నమెంట్ నిర్వాహకులు రాజేందర్, క్రికెట్ క్రీడాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

పదిలో విద్యా కుసుమాలు

- గురుకుల విద్యార్థుల ప్రభంజనం..
- 11మంది విద్యార్థులకు 10 జీపీఏ

నవతెలంగాణ - తంగళ్ళపల్లి

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తంగళ్లపల్లి మండల విద్యార్థులు విద్య కుసుమాలుగా అవతరించారు. మంగళవారం ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో గురుకుల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మండలంలోని నేరెళ్ల తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ లోని పదో తరగతి విద్యార్థులు ఆరుగురు 10 జీపిఏ సాధించగా.. తెలంగాణ మైనార్టీ స్కూల్ విద్యార్థులు ముగ్గురు 10 జీపిఏ సాధించారు. అలాగే టి ఎస్ మోడల్ స్కూల్ మండేపల్లి విద్యార్థులు ఇద్దరు 10 జీపిఏ సాధించడంతో మండల వ్యాప్తంగా మొత్తం 11మంది విద్యార్థులు 10 జీపిఎ సాధించి ప్రభంజనం సష్టించారు. మండల వ్యాప్తంగా 8 పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత సాధించారు.ఇ. హర్షిణి,ఎం. హవిలా, పి.జాగృతి, కె.జీవన, ఎన్.నేహా,డి. ప్రవని, ఎం.సంతోష్, ఇ.హర్షిత్, కె.నమిత, జి.అక్షయ, జి.రాజేశ్వరిని విద్యార్థులు 10జీపీఏ సాధించారు. 10 జీపిఏ సాధించిన విద్యార్థిని విద్యార్థులను విద్యాశాఖ అధికారులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. అలాగే వీరితోపాటు సిరిసిల్ల పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ గ్రామానికి చెందిన విద్యార్థినీ మోర స్పందన 10 జిపిఏ సాధించారు. విద్యార్థినినీ పలువురు అభినందించారు.

పదవ తరగతి పరీక్షల్లో జిల్లా మూడో స్థానం

అమ్మాయిలదే హవా..

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ :

తెలంగాణ పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో జిల్లా మూడో స్థానంలో నిలిచింది. రాజన్న సిరిసిల్ల జిల్లా 98.27 ఉత్తీర్ణత శాతం నమోదయింది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. పదో తరగతి ఫలితాల్లో గతంలో జిల్లా రాష్ట్రంలో ఆరో స్థానంలో నిలిచింది. జిల్లాలో ప్రత్యేక తరగతులు నిర్వహణ చేపట్టడంతో పది ఫలితాల కోసం అభ్యసన స్టడీ మెటీరియల్స్ అందించడంతో ఫలితాల్లో కాస్త మెరుగుపడినట్లు ఉపాధ్యాయులు చర్చించుకుంటున్నారు.

ప్రథమ స్తానం మూడపల్లి,ద్వితీయ మాల్యాల

నవతెలంగాణ - చందుర్తి



మంగళవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల లో మూడపల్లి జిల్లా.పరిషత్ పాఠశాల కు చెందిన వట్టి మల్ల మని చరణ్ 9.8,మాల్యాల పాఠశాల కు చెందిన శ్రీదర్ల శ్రీజ 9.5 జి.పి.ఎ సాధించారు.అదేవిదంగా నర్సింగాపూర్, మర్రిగడ్డ, బండపల్లి,చందుర్తి, జిల్లా పరిషత్ పాఠశాల తో పాటు కస్తూర్బా గాంధీ మూడవ స్థానం లో జి. పి.ఎ సాధించాయి.దీంతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల ను పలువురు అభినందించారు.

స్టడీ సర్కిల్ ను సద్వినియోగం చేసుకోవాలి

అదనపు కలెక్టర్ పూజారి గౌతమి



స్టడీ సర్కిల్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ పూజారి గౌతమి

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ :

సిరిసిల్లలోని ఎస్సీ స్టడీ సర్కిల్ ను అదనపు కలెక్టర్ పూజారి గౌతమి మంగళవారం పరిశీలించారు. మూడు నెలల ఫౌండేషన్ కోర్సు మే 1 నుంచి ప్రారంభించనున్న నేపథ్యంలో సిరిసిల్లలోని ఎస్సీ స్టడీ సర్కిల్ లో భోజన, హాస్టల్, వసతి ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె ఐదు నెలల ఫౌండేషన్ కోర్సు లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో మాట్లాడారు. స్టడీ సర్కిల్ ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లి, లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్సీ స్టడీ సర్కిల్ ఇంచార్జీ డైరెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. మూడు నెలల ఫౌండేషన్ కోర్సు కోసం మొత్తం 50 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. 28 మంది యువతులు, 22 మంది యువకులు ఉన్నారని, వారందరికీ హాస్టల్, భోజన, వసతి వేరువేరుగా కల్పించామని పేర్కొన్నారు. ఇప్పటికే 5 నెలల ఫౌండేషన్ కోర్సు కొనసాగుతుందని వివరించారు. ఇక్కడ ఎస్సీ స్టడీ సర్కిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి ప్రచార కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్నిబాబు మంగళవారం కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరుతూ అందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఆ కరపత్రాలను కాంగ్రెస్ జెండాలను, పార్టీ కండువాలను మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లి ఆయా గ్రామాల్లో గ్రామశాఖ అధ్యక్షులకు అందించారు. మే 1వ తేది బుధవారం ఉదయం 9 గంటలకు ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్‌లో జరిగే కాంగ్రెస్ కార్నర్ మీటింగ్ ఈ నెల 3న ముఖ్యమంత్రి సిరిసిల్లకు వస్తుండంతో రద్దు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు ఏలూరి రాజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండాపురం శ్రీనివాస్‌రెడ్డి, నంది కిషన్, బండారి బాల్‌రెడ్డి, అంతేర్పుల గోపాల్, కొర్రి రమేష్, వంగ బాల్‌రెడ్డి, భూమిరెడ్డి, చరణ్ గౌడ్, గణపతి నాయక్, ముద్రకోల శ్రీనివాస్, భగవంతరెడ్డి, సోషల్ మీడియా ప్రతినిధి బీపేట రాజుకుమార్, నీరటి భూమ రాజం పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ నుండి నిందితుడు పరార్

ఆలస్యంగా వెలుగు లోకి

నవతెలంగాణ - చందుర్తి : గంజాయి కేసులో నిందితుడు పోలీస్ స్టేషన్ నుండి పరార్ అయినట్లుగా ఆలస్యంగా తెలిసింది. కరీంనగర్ జిల్లా గర్షకుర్తి గ్రామానికి చెందిన ఓ యువకుడు గంజాయి సరఫరా చేస్తున్నట్లుగా సిసిఎస్ పోలీసులకు సమాచారం ఉండగా మర్రిగడ్డ గ్రామ సమీపంలో పట్టుకున్నట్లుగా తెలిసింది. దీంతో సీసీఎస్ పోలీసులు చందుర్తి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయాన్ని గోప్యంగా ఉంచారు. నిందితున్ని విచారణ చేపడుతున్న క్రమంలో బహిర్భూమికి వెళ్తానని నిండిదితుడు గోడ దూకి పరార్ అయినట్లుగా సమాచారం. ఎస్సై శ్రీకాంత్‌ను వివరణ కోరగా కానిస్టేబుల్‌ను కాపలా ఉంచాం కాని, అతని కండ్లుకప్పి పరార్ అయినట్లుగా పేర్కొన్నారు.

ఎస్ఎస్సి ఫలితాలలో పారడైజ్ విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ - కొత్తపల్లి



కరీంనగర్‌లోని ప్యారడైజ్ విద్యార్థులు ఎస్-ఎస్‌సి ఫలితాలలో అద్భుత ఫలితాలు సాధించినట్లు పాఠశాల చైర్మన్ డాక్టర్ పి.ఫాతిమారెడ్డి తెలిపారు. ప్యారడైజ్ పాఠశాలకు చెందిన 8మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారని, 10 జీపీఏ సాధించిన విద్యార్థులలో జే.సాద్విక, వి. శివాని, పి.హాసిని, బి.శరణ్య, కే.సతీష్‌రెడ్డి, సామియా రహీం, సాదియాసామ్రిన్, రుహీ తబస్సుమ్ ఉన్నారు. 9.8 జీపీఏ 17 మంది, 9.7 జిపిఎ 15 మంది, 9 జిపిఎ కంటే ఎక్కువగా 53 మందికి వచ్చాయి తెలిపారు. మంగళవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో ముఖ్యఅతిథిగా ప్యారడైజ్, సెయింట్ జార్జ్- సిబీఎస్ఈ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పి.ఫాతిమారెడ్డి పాల్గొని విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చక్కటి ప్రణాళికతో నిరంతర కృషి వల్లనే ఈ అద్భుత ఫలితాలు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అకాడమిక్ సీఈఓ ఉమాకాంత్, ప్రిన్సిపాల్ టీ.వసంత, వైస్ ప్రిన్సిపాల్ ఏ.మధు, ఏఓ శ్రీనివాస్‌రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భగవతి అర్విన్ ట్రీ విద్యార్థుల విజయకేతనం



నవతెలంగాణ - కరీంనగర్

2023-24 విద్యా సంవత్సరం పదోతరగతి ఫలితాల్లో నగరంలోని భగవతి అర్విన్ ట్రీ పాఠశాలలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని పాఠశాలల చైర్మన్ బి.రమణరావు తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు జి.రేవంత్‌రెడ్డి, వి.ప్రణతి, టి.కీర్తన, డి.శ్రీవాణి, పి.సాత్విక, టి.సంతోష్ 10 జీపీఏ సాధించారు. మొత్తం 53 మంది విద్యార్థులలో ఆరుగురు విద్యార్థులు 10జీపీఏ, ఇద్దరు విద్యార్థులు 9.8, ఒకరు 9. 7, తొమ్మిదిమంది 9.5 సాధించడం గర్వంగా ఉందని తెలిపారు. 9.0 జీపీఏ నుండి 10జీపీఏతో 35 మంది విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. పాఠశాల స్థాయిలో విద్యను పూర్తిచేసుకుని వారి ప్రతిభతో ఉన్నత విద్యలో ఎన్నో విజయాలను సాధించాలని, భవిష్యత్తులో వారు అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షిస్తూ భగవతి పాఠశాల చైర్మన్ బి.రమణారావు వారిని అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ బి.విజయలక్ష్మి విద్యార్థులకు తన ప్రత్యేక అభినందనలు తెలియచేస్తూ వారి కృషికి తగిన ఫలితం లభించిందన్నారు. ఇందుకు సహకరించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అచీవర్స్ విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ - కరీంనగర్



నగరంలో కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు మంగళవారం విడుదల చేసిన ఎస్ఎస్‌సీ ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో అత్యధిక జీపీఏలు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఎల్.ఆనంత్ సాయి, ఎల్.షణ్ముఖ సాయి, ఎం.దీక్షిత, ఎం.నిశ్చల 10 జీపీఏ సాధించి ముందు వరుసలో నిలిచారు. అత్యధిక జీ.పీ.ఏ.లు సాధించి 100శాతం ఉత్తీర్ణతో జయకేతం ఎగురవేశారు. దీనిలో సబ్జెక్టులవారిగా తెలుగులో 15, హిందీలో 15, ఇంగ్లీషులో 21మంది, గణితంలో 15, సైన్స్‌లో 16, సోషల్‌లో 19మంది అత్యధికంగా సాధించి అగ్రగామిగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ సీహెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పల్లవి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో నారాయణ విద్యార్థుల హవా

నవతెలంగాణ - భగత్‌నగర్



తెలంగాణ పదోతరగతి ఫలితాల్లో నారాయణ విద్యార్థులు తమ ప్రతిభతో మెప్పించారు. స్థానిక బోయవాడలోని నారాయణ పాఠశాలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నారాయణ బ్రాంచ్ ఏజీఎం చైతన్యరావు 10 జీపీఏ సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్లాల భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ స్థాపించిన మూడు సంవత్సరాల నుండి 100శాతం ఉత్తీర్ణత సాధిస్తూ ఈ విద్యా సంవత్సరంలో ప్రతి ఆరుగురిలో ఒకరు 10 జీపీఏ నలుగురికి 9 జిపిఏ ఆపైన ఉత్తమ ఫలితాలను అందించినట్టు గర్వంగా తెలిపారు. ఏటేటా నారాయణ తమ ఫలితాలను తానే అధిగమిస్తుందన్నారు. ఉపాధ్యాయుల అకుంఠిత దీక్షకు ఈ ఫలితాలు నిదర్శనమన్నారు. ప్రతీ విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధతో నిరంతరం విజయాలను సాధిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అన్ని బ్రాంచీల ప్రిన్సిపాల్స్, హై స్కూల్ కోఆర్డినేటర్, అకాడమిక్ డీన్స్, వైస్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సప్తగిరి కాలనీ ప్రభుత్వ పాఠశాల జయకేతనం

నవతెలంగాణ - కరీంనగర్



పదోతరగతి ఫలితాల్లో నగరంలో సప్తగిరి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు జయకేతనాన్ని ఎగరవేశారు. దురిశేటి నందిని అనే విద్యార్థిని 10 జీపీఏ సాధించి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సత్తాను చాటింది. అంతేకాకుండా మొత్తం 62మంది విద్యార్థులకు 57మంది ఉత్తీర్ణులై 92.శాతంతో మంచి ఫలితాలను సాధించారు. తొమ్మిది మంది 9.5పైగా జీపీఏ, ముగ్గురు 8.5పైగా జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా 10 జీపీఏ వచ్చిన విద్యార్థిని దురిశేటి నందినిని జిల్లా విద్యాధికారి సిహెచ్‌వీఎస్.జనార్ధన్‌రావు అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నచ్చిన రంగంలో ఇష్టంతో కష్టపడి చదువుతూ పైకి రావాలని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని, ఇష్టంతో చదివితే ఎంత కష్టమైనా పని అయినా ఇబ్బంది ఉండదని అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని అన్నారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి కర్ర అశోక్‌రెడ్డి, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.రాజేందర్, ఉపాధ్యాయులు గాజుల రవీందర్, ప్రసాద్‌రావు, అమ్మాయి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టెన్త్ మండల టాపర్స్‌గా వివేకానంద విద్యార్థులు

- ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు
- ప్రతి పాఠశాలలోనూ వంద శాతం ఉత్తీర్ణత



10 జీసీఏ సాధించిన గర్శకుర్తి హైస్కూల్ విద్యార్థి విష్ణువర్ధన్



అభినందిస్తున్న వివేకానంద హైస్కూల్ కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు

నవతెలంగాణ - గంగాధర

పదోతరగతి పరీక్షా ఫలితాల్లో గంగాధర మండల కేంద్రంలోని వివేకానంద హైస్కూల్‌లో ఏడుగురు, న్యాలకొండపల్లి ఆదర్శ పాఠశాలలో ఆరుగురు విద్యార్థులు 10 జీపీఏ సాధించి ఆయా పాఠశాలలు మండల టాప్ స్కూల్స్ జాబితాలో నిలిచాయి. మండలంలోని కస్తూర్బాగాంధీ ఆశ్రమ పాఠశాల మినహా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లోనూ విద్యార్థిని, విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొత్తం 15 ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు ఉండగా, మొత్తం 584 మంది విద్యార్థిని, విద్యార్థులు టెన్త్ పరీక్షలు రాశారు. ఇందులో కస్తూర్బాగాంధీ ఆశ్రమ పాఠశాలలో ఒక్క విద్యార్థిని ఫెయిల్ కాగా, ప్రతి పాఠశాలలోనూ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. గంగాధర మండల కేంద్రంలోని వివేకానంద హైస్కూల్‌కు చెందిన ఎస్.సాత్విక, నిఖిత, సాత్విక, గీతాంజలి, అభిషేక్, లోకేశ్, రమేశ్ 10 జీపీఏ సాధించగా, 12 విద్యార్థులు 9.8 జీపీఏ సాధించారు. అదేవిధంగా న్యాలకొండపల్లి మోడల్ స్కూల్‌కు చెందిన హర్షిణి, అశ్విని, సౌజన్య, అనుక్య, అనురాధన్, అక్షర అనే 10 జీపీఏ సాధించగా, 14 మంది 9.8 జీపీఏ సాధించారు. మధురానగర్ చౌరస్తాలోని సురభి హైస్కూల్‌కు చెందిన దీప్తిప్రియ, జశ్వంత్ 10 జీపీఏ, నలుగురు 9.8 జీపీఏ సాధించారు. మైనార్టీ గురుకుల పాఠశాలలో వర్షిత, జ్యోతిభాపూలే బాలిక గురుకులంలో శిరీష, హర్షిత, కీర్తన, గంగాధర బీసీ బాలుర గురుకులంలో నిరంజన్‌రెడ్డి, హేమంత్, గర్శకుర్తి ఉన్నత పాఠశాలలో కోడూరి విష్ణువర్ధన్ 10 జీపీఏ సాధించారు. న్యాలకొండపల్లి మోడల్ స్కూళ్లో 10జీపీఏ సాధించిన విద్యార్థులను ఆ పాఠశాల ప్రిన్సిపాల్ బల్బీర్‌కౌర్ అభినందించగా, వివేకానంద, సురభి హైస్కూళ్లలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు పర్రెం లక్ష్మారెడ్డి, చిప్ప వీరేశం, హెచ్ఎంలు అనంతరెడ్డి, వీరనర్సయ్య అభినందించారు.

రాష్ట్రంలో జిల్లాకు ఏడవ స్థానం

పదోతరగతి ఫలితాల్లో 96.65శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ - కరీంనగర్

2024లో ఫలితాలు
పరీక్ష రాసిన విద్యార్థులు -12555
ఉత్తీర్ణులు - 12134మంది(96.65శాతం)
బాలురు 6677- ఉత్తీర్ణత 6400మంది
బాలికలు 5878 - ఉత్తీర్ణత 5734మంది

పదోతరగతి ఫలితాల్లో ఈ ఏడాది రాష్ట్రంలో కరీంనగర్ జిల్లా ఏడవ స్థానంలో నిలిచింది. మార్చి 18 నుంచి ఏప్రిల్3 వరకు పదో తరగతి వార్షిక పరీక్షలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా 77పరీక్ష కేంద్రాల్లో 12555 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. గత ఏడాది రాష్ట్రంలో జిల్లాలో కరీంనగర్ జిల్లా 4వ స్థానం పొందగా ఈ సంవత్సరం కూడా కరీంనగర్ రెండోస్థానం కైవసం చేసుకుంటుందని విద్యాశాఖధికారుల భావించినప్పటికి ఏడో స్థానంలో నిలిచింది. దీంతో జిల్లాలో జిల్లా విద్యాధికారితో పాటు ఎంఈవోలు అందరూ ఇంచార్జీల కావడంతో పదో తరగతి ఫలితాల్లోపై ప్రభావం పడిందని విద్యారంగా విశ్లేషకులు భావిస్తున్నారు. జిల్లాలో మొత్తం 12555 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 12134 మంది (96.65శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాల్లో బాలికల కంటే బాలుర పైచేయిగా నిలిచారు. బాలురు 95.85 శాతం, బాలికలు 96.65శాతం ఉత్తీర్ణత సాధించారు. పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా మే 17లోపు ప్రధానాపాధ్యాయులకు చాలానా చెల్లించాలన్నారు. రూ.50 అదనపు రుసుంతో విద్యార్థి హాజరయ్యే పరీక్షకు రెండు రోజుల ముందు చెల్లించే గడువు ఉన్నందున ప్రధానోపాధ్యాయులు గమనించాలన్నారు. రికౌంటింగ్, రీవేరిఫికేషన్ కు మే 15 గడవు ఉందన్నారు. రీకౌంటింగ్‌కు రూ.5వందలు, రివేరిఫికేషన్‌కు రూ.వెయ్యి రూపాయిలు ప్రతి సబ్జెక్ట్‌కు విడివిడిగా చలానా ద్వారా చెల్లించి దరఖాస్తు ఫారాలను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. మరిన్ని వివరాకలు www.bse.telangana .gov.in సంప్రదించాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించడంలో కృషి చేసిన ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , బోదనేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

పదోతరగతి ఫలితాల్లో మానేరు విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ - కరీంనగర్



పదోతరగతి ఫలితాల్లో మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ జీపీఏ గ్రేడ్‌లను సాధించి విజయకేతనం ఎగురవేసినట్లు మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు 10కి 10జీపీఏ సాధించారు. అయిజా రెహనాజ్, బింగి సన్విత, వహీదున్నీస్సా, బి.అక్షయ, జె.జాహ్నవి, ఎస్.అక్షయ, కె.దీపాన్విత 10 జీపీఏ సాధించినట్లు తెలిపారు. అదే విధంగా 11 మంది విద్యార్థులు 9.8 జీపీఏ గ్రేడ్‌ను సాధించినట్లు చెప్పారు. 9.7 జీపీఏ గ్రేడ్ 12 మంది, 9.5 జీపీఏ 15 మంది విద్యార్థులు సాధించగా మొత్తం 9పై జీపీఏ గ్రేడ్‌ను 66 మంది విద్యార్థులు సాధించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అత్యుత్తమ జీపీఏ గ్రేడ్‌లు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. మానేరు విద్యాసంస్థల విద్యార్థులందరు ఉత్తీర్ణులై 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు. కరీంనగర్‌లో 38సంవత్సరాలుగా అత్యున్నతమైన ప్రమాణాలతో విద్యనందిస్తున్న ఏకైక విద్యాసంస్థ మానేరు అని అన్నారు. విద్యాసంస్థలలో విద్యనభ్యసించిన విద్యార్థులు నేడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత స్థానాల్లో నిలిచారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇటీవల వెల్లడైన ఇంటర్ ఫలితాల్లో సైతం మానేరు పూర్వ విద్యార్థులు స్టేట్ ర్యాంక్‌లను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులను మానేరు విద్యాసంస్థల డైరెక్టర్‌లు కడారి సునీతారెడ్డి, కడారి కృష్ణారెడ్డి, కడారి శ్వేతారెడ్డితో పాటు ప్రిన్సిపాల్‌లు, వైస్ ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

పదోతరగతి ఫలితాల్లో బ్లూబెల్స్ విద్యార్థులు విజయదుందుబి

నవతెలంగాణ - కరీంనగర్



కరీంనగర్ హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాలలో వరుసగా తొమ్మిదో సంవత్సరం 100శాతం ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించింది. 45మందిలో 9 మంది విద్యార్థులకు 10 జీపీఏ సాధించి, ప్రతి ఐదుగురిలో ఒకరికి 10 జీపీఏ సాధించడం అభినందనీయమని తెలిపారు. జి.సాయిస్నిగ్ధ రెడ్డి, బి.చరిష్మా, వి.ఆశిష్, వి.ఐశ్వర్య, ఎల్.మనివర్ధన్, జి.రష్మిల, బి.విష్ణువర్ధన్, పి.నాగ వర్షిత్ 10 జీపీలు సాధించారు. పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ జంగ సునీత, మనోహర్ రెడ్డి విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎం.తేజస్విని రావు 9.8, ఎస్ విశిష్ట 9.8జీపీఏ, ఎంవర్షిని, ఆర్.అశ్విత, టి.వంశీకృష్ణ, కే.హర్షిత, బి.విజ్ఞతేజ, వీ.హన్సిక రామన్ 9.7జీపీఏ, 9.5 జీపీఏ ఐదుగురు, 9.3 జీపీఏ ముగ్గురు, 9.2 జీపీఏ ఐదుగురు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 45 మంది విద్యార్థులకు గాను 30 మంది విద్యార్థులు 9 జీపీఏ సాధించారు. 100శాతం ఉత్తీర్ణత సాధించడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

విశ్వశాంతి విద్యార్థుల విజయకేతనం



నవతెలంగాణ - కరీంనగర్

పదవ తరగతి ఫలితాల్లో రాంనగర్‌లోని విశ్వశాంతి పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ జీపీఏ గ్రేడ్‌లను సాధించి విజయకేతనం ఎగరవేసినట్లు పాఠశాల డైరెక్టర్లు రమష్, అంజనేయులు, గిరిధర్, రాజేష్ తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో వారు మాట్లాడుతూ 10జీపీఏ 11మంది, 9.8 జీపీఏలు పదిమంది, 9.7 జీపీఏ 13మంది, 9.5 జీపీఏ ఆరుగురు, 9జీపీఏ 66మంది విద్యార్థులు సాధించి పదోతరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థులను వారు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సత్తా చాటిన ఎస్‌పీఆర్ విద్యార్థులు

నవతెలంగాణ - భగత్‌నగర్

తెలంగాణ సెకండరీ బోర్డు మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో నగునూర్ గ్రామంలోని ఎస్‌పీఆర్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన నేరెళ్ల శ్రావణి, రిషిత, కే.సిరిచందన, ఆర్.మురారి, ఏ.దివాకర్, ఇతర విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ ఉపేందర్ అభినందించారు. ఏటేటా ఎస్‌పీఆర్ తమ ఫలితాలను తామే అధిగమిస్తుందన్నారు. ఉపాధ్యాయుల అకుంఠిత దీక్షకు ఈ ఫలితాలు నిదర్శనమన్నారు. ప్రతీ విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధతో నిరంతరం విజయాలను సాధిస్తున్నామన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పదో తరగతి ఫలితాల్లో రామడుగు మండలం 99శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ - రామడుగు



10 జీపీఎ సాధించిన మక్కపల్లి దీపిక

పదో తరగతి పరీక్షలు మండలంలోని ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాల విద్యార్థులు మొత్తం 508 మంది రాయగా అందులో 503 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి మొత్తంగా 99శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు 253 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 250 మంది విద్యార్థులు పాసయ్యారు. దీంతో 98.8 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ తెలియజేశారు. అదేవిధంగా ప్రగతి హైస్కూల్ గోపాలరావుపేటలో చదివిన మక్కపల్లి దీపిక 10 జీపీఏ సాదించింది. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం సిబ్బంది దీపికను ఘనంగా సన్మానించారు.

సత్తా చాటిన ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు

నవతెలంగాణ - కరీంనగర్



పదవ తరగతి ఫలితాల్లో రాంనగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జీపీఏ గ్రేడ్‌లను సాధించి సత్తాచాటినట్లు ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ కరస్పాండెంట్ ఉప్పు లింగయ్య తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ఏ.పూజ, జీ.స్వాతి 10జీపీఏలు సాధించారని, ఏ.సిందూజ, ఎస్.రాంచరణ్‌లు 9.8జీపీఏలు సాధించగా, బి.అశ్విత 9.7 సాధించారని తెలిపారు. 9.0 అపైన జీపీఏను 47శాతం విద్యార్థులు సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ఈ అద్భుత ఫలితాల సాధనలో తోడ్పడిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం 10జీపీఏ సాధించడం తమ పాఠశాలలో ఒక ఆనవాయితీగా మారిందని పేర్కొన్నారు.

సెయింట్‌పాల్స్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - కరీంనగర్ : వావిలాలపల్లిలోని సెయింట్ పాల్స్ హైస్కూల్ విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో ప్రతిభను కనబరచినట్లు పాఠశాల చైర్మన్ రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ లీనా ప్రియదర్శిని తెలిపారు. పదో తరగతి ఫలితాల్లో 18 సంవత్సరాలుగా 100శాతం ఉత్తీర్ణత సాధిస్తూ విజయపరంపర కొనసాగిస్తుందని తెలిపారు. కొడదల జ్యోష్న 9.8 జీపీఏ, సదినేని వాసవి.9.5 జీపీఏ, కొడిల కీర్తన 9.2జీపీఏ, సింగదాసరి అఖిల్ 9.2 , గంగిపల్లి తేజశ్విని 9జీపీఏ , బండ కృష్ణ కార్తిక్, శివరాత్రి సంజయ్ 9జీపీఏలను సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించారు.

మండల టాపర్లుగా నిఖిల, హైమద్

నవతెలంగాణ - శంకరపట్నం



రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో చదువుతున్న తాడికల్ గ్రామానికి చెందిన విద్యార్థిని తాళ్ల నిఖిల 10/10 జీపీఏని సాధించింది. మండల కేంద్రం కేశవపట్నంలోని సాయి విద్యా మందిర్ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న ఎండి ముజామిల్ హైమద్ పదికి పది జీపీఏని సాధించి మండలంలో టాపర్లుగా నిలిచారు. ఇదే పాఠశాలలో చదువుతున్న జి.మానస 9.8 సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. అదేవిధంగా ఇదే పాఠశాల నుండి గత నెల నవోదయ పాఠశాల ప్రవేశ పరీక్షలలో మ్యాడారం కౌశిక్ ఆరవ తరగతిలో సీటును సాధించాడని తెలిపారు. మోడల్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపాల్ చిట్టా జ్యోతి, ఉపాధ్యాయ బృందానికి, సాయి విద్యా మందిర్ కరస్పాండెంట్ జ్ఞానికరావు, ప్రిన్సిపాల్ మేదారం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పావురాల రమేష్, రుబీనా, సాగరిక, షాహినాకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. టాపర్లుగా నిలిచిన విద్యార్థులను మండలంలోని పలువురు అభినందనలతో ప్రశంసించారు.

ఫలించిన జిల్లా కలెక్టర్ కృషి..

పదో తరగతి ఫెయిలైన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

ఉత్తీర్ణత సాధించేలా ప్రోత్సాహం

95 మందికి 72 మంది ఉత్తీర్ణత

నవతెలంగాణ - కరీంనగర్

వారు పదో తరగతి పరీక్షలు రాశారు.. రెండు, మూడు సబ్జెక్టుల్లో ఫెయిల్ అయ్యారు.. తర్వాత మళ్లీ పరీక్ష రాయాలనే ఆలోచన వారికి రాలేదు.. పరీక్ష ఫీజు కట్టలేక పోయారు.. ఏదో ఒక పని చేసుకుందాంలే అని ఊరుకున్నారు.. ఫీజు కట్టి పిల్లలు పాస్ చేయించి మంచి చదువులు చదివించాలనే ఆలోచన వారి తల్లిదండ్రులకు రాలేదు.. అలా రెండు, మూడు ఏండ్లు గడిచిపోయాయ్.. వారి అడ్రస్‌లు కూడా విద్యాశాఖ అధికారులకు తెలియకుండా పోయాయి. వారిపై గత అసెంబ్లీ ఎన్నికల ముందు పదవీ బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దృష్టి పడింది. కనీసం పదో తరగతి పాసైనా ఏదో ఒక చిన్న ఉద్యోగం చేసుకొని ఉపాధి పొందుతారనే ఆలోచనతో విద్యార్థులను ఎలాగైనా కన్విన్స్ చేసి పరీక్షలు రాయించి పాస్ చేయించాలని సంకల్పించారు. ఈ మేరకు వారి తల్లిదండ్రులతో ప్రత్యేకంగా కలెక్టర్ సమావేశమయ్యారు. విద్యార్థులు పరీక్షలు రాసేలా వారిని ఒప్పించారు. వివరాలు తెలుసుకొని పరీక్ష ఫీజు చెల్లించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ అధికారులు జిల్లాలో ఫెయిల్ అయిన 124 మంది వివరాలు సేకరించారు. వారందరూ పరీక్షలు రాసేలా ఫీజులు చెల్లించారు. ఫెయిల్ అయిన సబ్జెక్టుల్లో ప్రత్యేకంగా ఉపాధ్యాయులతో పాఠాలు చెప్పించారు. వారు ఆయా సబ్జెక్టుల్లో పట్టు సాధించేలా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. వార్షిక పరీక్షలకు వారిని అన్ని విధాలా సిద్ధం చేశారు. 124 మందిలో 95 మంది విద్యార్థులు కరీంనగర్ ఓల్డ్ హైస్కూల్, హుజూరాబాద్ ప్రభుత్వ హైస్కూల్లో పరీక్షలు రాశారు. ఇందులో 72 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలురు 40, బాలికలు 32 మంది పాసయ్యారు. 75.78 శాతం మేరకు ఉత్తీర్ణత సాధించారు. దీంతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కృషి ఫలించింది. కలెక్టర్ ఇచ్చిన ప్రోత్సాహం, ప్రత్యేక శ్రద్ధతో పదో తరగతిలో పాస్ అయ్యామని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. కలెక్టర్ స్ఫూర్తితోనే మరింత ఉన్నత చదువులు చదువుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు.

శ్రమిస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు..

కలెక్టర్ పమేలా సత్పతి

ఫెయిలైన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించడం చాలా ఆనందంగా ఉంది. గ్రేట్ అచీవ్మెంట్.. ఈ విద్యార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ను డీఈవో జనార్దన్‌రావు, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ నరసింహస్వామి కలిశారు. ఈ మేరకు వారు ఫెయిల్ అయిన విద్యార్థుల ఉత్తీర్ణతను కలెక్టర్‌కు వివరించారు. మంగళవారం సాయంత్రం 10వ తరగతిలో ఫెయిల్ అయి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు లోకిని అంజలి, జే లావణ్య, కొక్కు మణికంఠ సాయికిరణ్, ఎస్డి తన్వీర్, బుష్రా ఫాతిమా, కవ్వంపల్లి శివను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా వారికి డిక్షనరీలను అందజేశారు. విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యార్థులు పాస్ కావడం చాలా హ్యాపీగా ఉంది.. గ్రేట్ అచీవ్మెంట్.. అని పేర్కొన్నారు. పరీక్షలు రాసిన 95 మందిలో 72 మంది పాస్ కావడం నిజంగా గ్రేట్ అని తెలిపారు. కఠోర శ్రమ, పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని విద్యార్థులు నిరూపించారని అన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు మళ్లీ సప్లిమెంటరీ పరీక్షల్లో అవకాశం కల్పించాలని ఆదేశించారు. పాసైన విద్యార్థులతో మళ్లీ పరీక్షలు రాయించి మరింత ఉత్తీర్ణత సాధించేలా చూడాలన్నారు. త్వరలో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలో ఏడవ స్థానం సాధించినందుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి స్వీట్లు, బుక్స్‌ను డీఈఓ అందజేశారు. 96. 65శాతం ఉత్తీర్ణత సాధించారని జిల్లా కలెక్టర్‌కు వివరించారు. వారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.

పదిలో కాకతీయ విద్యాసంస్థ ప్రభంజనం

24 మంది విద్యార్థులకు 10జీపీఏ

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట పట్టణంలోని కాకతీయ విద్యాసంస్థల పదవ తరగతి విద్యార్థులు మంగళవారం ఎస్ఎస్సి బోర్డు ప్రకటించిన ఫలితాలలో ప్రభంజనం సృష్టించారని ఆ విద్యాసంస్థల చైర్మన్ ఆవిర్నేని సుధాకర్‌రావు తెలిపారు. ఎస్ఎస్‌సి 2024 ఫలితాలలో తమ పాఠశాల నుండి 24 మంది విద్యార్థులు 10జిపిఏ సాధించారని తెలిపారు. 20 మంది విద్యార్థులకు 9.8 జిపిఏ, 132 మంది విద్యార్థులు 9.0 జిపిఏపైన సాధించారన్నారు. కాకతీయ స్కూల్‌ను స్థాపించిన నాటి నుండి రాష్ట్రస్థాయి ర్యాంకులతో పాటు, అనేకమార్లు జిల్లా ర్యాంకులు సాధించి, గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులను ఉన్నత శిఖరాల వైపు నడిపిస్తున్న ఘనత తమదే అని అన్నారు. ఈ ఫలితాలకు సహకరించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా కాకతీయ విద్యాసంస్థల్లో ఇదే స్ఫూర్తితో మరింత ఉన్నత ఫలితాలు సాధిస్తామని చెప్పారు.

సెయింట్ జోసెఫ్ విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ - జమ్మికుంట



జమ్మికుంట పట్టణంలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారని పాఠశాల కరస్పాండెంట్ వై.సునీల్ కుమార్ తెలిపారు. మంగళవారం ఎస్ఎస్సి బోర్డు ప్రకటించిన పది ఫలితాలలో పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణతో పాటు అజయ్ అనే విద్యార్థికి10/10 జిపిఏ గ్రేడ్ సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మా పాఠశాల విద్యార్థులకు సుశిక్షులైన, అనుభవం ఉన్న ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యా బోధన చేయడం వల్లనే పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించినట్టు చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరంలో కూడా ఇంతకంటే మెరుగైన, నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించి, ఇంకా మంచి ఫలితాలను సాధించుటకు కృషి చేస్తామన్నారు. 10జిపిఏ గ్రేడ్ సాధించిన అజయ్‌ని పుష్పగుచ్ఛంతో పాఠశాల కరస్పాండెంట్ వై.సునీల్ కుమార్ అభినందించారు.

జాన్సన్ అండ్ కోరా విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ - కరీంనగర్

ఎస్ఎస్‌సి 2023-24 ఫలితాల్లో జాన్సన్ అండ్ కోరా విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఎం.సంహిత 10జీపీఏ, ఎన్.వైష్ణవి 9.8, హరిణి, సహస్ర 9.8 జీపీఏ, వైష్ణవి, సాత్విక్, మైథిలి, సంజన 9.7జీపీఏ, మరెన్నో 9.5, 9.3జీపీఏలు సాదించారు. కోరా విద్యార్థులు వి.అక్షిత 9.7.జీపీఏ, శ్రావ్య 9.3 జీపీఏ సాధించడం చాలా గర్వకారణం అని డైరెక్టర్స్ మహిపాల్‌రెడ్డి, వరప్రసాద్, హరికృష్ణ, రామ్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు. పాఠశాల డైరెక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ జాన్సన్ అండ్ కోరా సంస్థల విద్యార్థుల భవిష్యత్తుకు పునాది అని ఎంతో గర్వంగా చాటిచెప్పారని అన్నారు. ఎస్‌వీజేసీ కళాశాల డైరెక్టర్స్ అందరూ విద్యార్థులను అభినందించి వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

బోయవాడ శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - కరీంనగర్

స్థానిక బోయవాడలోని శ్రీ చైతన్య విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటారని పాఠశాలల ఏజీఎం రాజు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పద్మజారెడ్డి మాట్లాడుతూ బి.అఖిల, ఏ.హరిణి, ఐ.అక్షర, ఆర్.సంజన, వి.వర్షిత్, జీ.రితికరెడ్డి 10 జిపిఏ తోపాటు, 100 శాతం ఉత్తీర్ణత శాతం సాధించారని తెలిపారు. డీన్ సునీల్‌కాంత్ మాట్లాడుతూ 10 జీపీఏలు ఆరు, 9.8 జిపిఏలు ఐదు, 9.7 జిపిఏలు 9 మంది సాధించారని తెలిపారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ ప్రవీణ్, సి బ్యాచ్ ఇంచార్జ్ మహేష్, ఏఓ మనోహర్‌రెడ్డి, 10 క్లాస్ ఇన్‌చార్జి ఎం.శ్రీనివాస్, పీఈటీ. శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణవేణి హైస్కూల్ ప్రభంజనం

నవతెలంగాణ - చొప్పదండి



చొప్పదండి మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి హైస్కూల్ పదోతరగతి విద్యార్థినీ విద్యార్థులు మంగళవారం వెలువడిన ఎస్ఎస్‌సీ పరీక్ష ఫలితాలలో ప్రభంజనం సృష్టించినట్లుగా పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి తెలిపారు. 10జీపీఏ సాధించిన విద్యార్థిని కె.అక్షిత విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు మేడిశం భయ్యాగౌడ్, ఉపాధ్యాయులు అభినందించారు.

దళితుల పట్ల వివక్ష చూపితే చర్యలు


మాట్లాడుతున్న మండల అధికారులు

నవతెలంగాణ-ముత్తారం:
గ్రామాల్లో దళితుల పట్ల ఎవరైనా వివక్ష చూపితే చట్టపరంగా చర్యలుంటాయని అధికారులు హెచ్చరించారు. ముత్తారం మండలం దరియాపూర్ గ్రామంలో మంగళవారం సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. దళిత సంఘాల నాయకులు, వివిధ శాఖల మండల అధికారులు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎవరైనా గ్రామాల్లో దళితుల పట్ల వివక్ష చూపిన, అంటరాని వారిగా చూసిన, దేవాలయాల్లోకి అనుమతించక పోయినా చట్టపరంగా చర్యలు ఉంటాయని, ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసుపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ భవానీ ప్రసాద్, ఎంపీవో బైరి వేణు మాధవ్, కానిస్టేబుల్ సంతోష్, కార్యదర్శి ప్రేమలత, గ్రామస్తులున్నారు.

పది ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

నవతెలంగాణ-ముత్తారం:
మంగళవారం విడుదలయిన పది ఫలితాల్లో ముత్తారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ సత్తా చాటారు. అత్యుత్తమ జీపీఏ సాధించారు. మండలంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలకు చెందిన మేడగొండ అక్షర 9.8 జీపీఏ గర్రెపల్లి వర్షిణి 9.5 జీపీఏ, గోనేల చైతన్య 9.5 జీపీఏ, గుర్రాల అక్షిత 9.3 జీపీఏ, గాజుల శ్రీజ 9.3 జీపీఏ సాధించారు. అదేవిధంగా అదేవిధంగా తెలంగాణ మోడల్ స్కూల్ దరియాపూర్ విద్యార్థులు కూడా అత్యుత్తమ జీపీఏ సాధించారు. మాదాసి శరణ్య 9.8, శ్రీపతి సంజన 9.7, మిన్నపురం రచన 9.7, పేరం రోషిణి 9.5, వేల్పుల సాద్విత్ 9.5, పందిళ్ల కావ్య 9.5, మాయ నిహారిక 9.5, కల్వల మణిదీప్ రెడ్డి 9.5 జీపీఏ సాధించారు. అంతేగాకుండా లక్కారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి కె.సకన్య 9.8 జీపీఏ, పోతారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి వై.రాజ్‌కుమార్ 9.7 జీపీఏ సాధించారు. కాగా మొత్తంలో మండలంలో 98.63 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో లక్ష్మి తెలిపారు. అత్యుత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.

పెద్దెల్లి ప్రకాష్ తల్లిని పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-గోదావరిఖని:
గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో టీపీసీసీ సెక్రటరీ పెద్దెల్లి ప్రకాష్ తల్లి అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ హాస్పిటల్‌కి వెళ్లి మంగళవారం పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకొని పరామర్శించి, ధైర్యంగా ఉండాలని చెప్పారు. వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం, అనుమతి లేని
డ్రోన్, డీజే సౌండ్స్‌పై నిషేధాజ్ఞల కొనసాగింపు

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్



నవతెలంగాణ-గోదావరిఖని:
సాధారణ పౌరులు, ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను, చిన్నపిల్లలు, వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డీజే సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలను పొడగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-05-2024 నుండి 01-06-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. ఐపీసీ 188, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

పెద్దపల్లి కాంగ్రెస్ పార్లమెంట్
ఎలక్షన్ ఇన్‌చార్జీగా పల్లికొండ శ్యాం


పల్లికొండ శ్యాం

నవతెలంగాణ-గోదావరిఖని:
పెద్దపల్లి కాంగ్రెస్ పార్లమెంట్ ఎలక్షన్ ఇన్‌చార్జీగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ఫిషర్ మెన్ చైర్మన్ పల్లికొండ శ్యాం నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్ నియామకం ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావుకు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు, తెలంగాణ ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్‌కి ఈ సందర్భంగా పల్లికొండ శ్యామ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఆదానీ అంబానీలకు కొమ్ముకాస్తున్న బీజేపీని గద్దె దించాలి

సీపీఐ ఓదెల మండల కార్యదర్శి



నవతెలంగాణ-ఓదెల
కేంద్రంలోఆదానీ, అంబానీలకు కొమ్ముకాస్తున్న బీజేపీని గద్దె దించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఓదెల మండల కార్యదర్శి కోడం స్వామి అన్నారు.ఓదెల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీపీఐ, కాంగ్రెస్ పొత్తులో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డంవంశీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే పేదలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. గత పది సంవత్సరాలు బీజేపీ అధికారంలో ఉండి పేదలకు చేసింది ఏమీ లేదన్నారు. బుధవారం మేడే సందర్భంగా వాడవాడ, గ్రామ గ్రామగ్రామాన కర్షకులు,కార్మికులు ఎర్ర జెండా ఎగురవేయాలన్నారు. ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి ఆళ్ల శ్రీనివాసరెడ్డి, సీపీఐ పెద్దపల్లి జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె గట్టయ్య హమాలీ కార్మికులు శంకరయ్య, వేల్పుల లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

పదిపరీక్షా ఫలితాల్లో
ప్రభుత్వ పాఠశాలలో 97 శాతం ఉత్తీర్ణత



నవతెలంగాణ-ఓదెల
ఓదెల మండలంలోని కొలనూరు,పొత్కపల్లి, కనగర్తి, ఓదెల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, ఓదెల ఆదర్శ, ఓదెల కేజీబీవీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు 97 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రాజయ్య మాట్లాడుతూ ఓదెల మండలంలోని ప్రభుత్వ, ఆదర్శ పాఠశాల, కేజీబీవీ పాఠశాలలకు సంబంధించి 237 మంది విద్యార్థులు హాజరు కాగా 231 మంది ఉత్తీర్ణత సాధించగా 19 మంది 9 జీపీఏ సాధించారన్నారు. కేజీబీవీ పాఠశాలకు చెందిన కావటి శ్రావ్య 9.7 జీపీఏ సాధించినట్లు ఓదెల మండల విద్యాధికారి రాజయ్య తెలిపారు.

సింగరేణి కార్మికుడి సొంతింటి కలను నెరవేరుస్తాం

- కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను ఆశీర్వదించండి
- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్


కార్మికులతో మాట్లాడుతున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

నవతెలంగాణ-గోదావరిఖని:
గత పదేళ్ల పాలనలో కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు కార్మిక వర్గాన్ని అరిగోస పెట్టాయని, బీఆర్ఎస్, బీజేపీలు రెండు తోడు దొంగలేనని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. సింగరేణి ఆర్జీ-1 పరిధిలోని జీడీకే 2వ గని, సీఎస్‌పీ 1లో బాయి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులను కలుసుకుంటూ ఈసారి జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి శ్రీధర్‌బాబు నాయకత్వంలో సింగరేణి కార్మిక నాయకులు జనక్ ప్రసాద్‌ను వేజ్ బోర్డు చైర్మన్‌గా చేసి, కార్మికుల కష్టాల పక్షాన ప్రక్షాళన గావించేం దుకు కృషి చేస్తున్నామని, సింగరేణి కార్మికుల భవిష్యత్తు బంగారం అయ్యే విధంగా మరిన్ని బొగ్గు బావుల ఏర్పాటుకు రూపకల్పన చేపట్టా మని అన్నారు. సింగరేణి కార్మికులకు ప్రమాద బీమా ఒక కోటి రూపాయలు అందించే చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. సింగరేణి సంస్థలో కారుణ్య ఉద్యోగాల నియామక పత్రాలను అంబేద్కర్ విగ్రహం సాక్షిగా అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. కార్మికుల చెమట చుక్క రూపంతో సంపాదించిన డబ్బులతో నెలకొల్పిన మెడికల్ కాలేజీకి సింగరేణి మెడికల్ కాలేజ్ అని నామకరణం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. సింగరేణి కార్మికునిగా మీలో ఒక్కడిగా నిరాడంబరంతో వ్యవహరించే డైనమిక్ ఆఫీసర్ బలరాం నాయక్‌ని సీఎండీగా నియమించిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. సింగరేణి కార్మికుల గౌరవార్థం సింగరేణి కార్మికుని ప్రతిరూపాన్ని 10 లక్షల రూపాయలతో కొనుగోలు చేసి బంగ్లా గ్యాలరీలో ఏర్పాటు చేశానని, సింగరేణి కార్మికుని సొంత ఇంటి కలను నెరవేరుస్తామని, సింగరేణి కార్మికుల ఇళ్లకు సంబంధించిన పట్టాలను త్వరలోనే అందజేస్తామని, సింగరేణి సంస్థలో వచ్చిన లాభాలను కార్మికులకు కూడా అందజేస్తామని, సింగరేణి కార్మికుని వేతనానికి సంబంధించిన టాక్స్‌ని ఎత్తివేస్తామని అన్నారు. సింగరేణి కార్మికుల కుటుంబాల యువకులకు, పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ పెంపొందించేందుకు ట్రెనింగ్ సెంటర్‌ని త్వరలోనే ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. కార్మికుల దగ్గర పైసలు వసూలు చేసి పనులు పెట్టి ఇస్తానని చెప్పిన కొప్పుల ఇవాళ ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడని బీఆర్ఎస్, బీజేపీకి ఓటు వేస్తే దళారులకు ఓటు వేసినట్లేనని అన్నారు. రాబోయే రోజుల్లో కార్మిక పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి కోసం కార్మిక క్షేత్రంలో కార్మికుల అభివృద్ధి, సంక్షేమం కోసం పెద్దపల్లి ఎంపీగా గెలిచిన వెంటనే గడ్డం వంశీకృష్ణ మరిన్ని పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉపాధి బాటలు వేస్తాడని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, ఐఎన్‌టీయూసీ నాయకులున్నారు.

మేడే స్ఫూర్తితో సమరశీల పోరాటాలు

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు



నవతెలంగాణ-పెద్దపల్లి
పెద్దపల్లి జిల్లా సమస్త కార్మిక లోకానికి మేడే శుభాకాంక్షలు.ప్రపంచ కార్మిక దినోత్సవం మే 1న జరుపుకోవడం అంటే మేడే స్ఫూర్తితో దీక్ష బూనడం 1886లో అమెరికా దేశం చికాగో నగరంలో మార్కెట్ వద్ద ఎనిమిది గంటల పని దినం కోసం వీరోచితమైనటువంటి పోరాటం జరిగింది. ప్రదర్శన నిర్వహిస్తున్న కార్మిక సమూహంపై అప్పటి పాలకులు కాల్పులు జరపగా అనేకమంది వందల సంఖ్యలో క్షతగాత్రులు అయ్యారు. రక్తంతో కార్మికుని చొక్కా అతను పైకి ఎగరవేయడంతో ఎర్రజెండా ఆవిర్భవించింది.కార్మిక హక్కులు సాధించుకోవడం కోసం అమరులైన రోజు, కార్మిక సాధన కోసం జరిగే పోరాటానికి చిహ్నంగా ఎర్రజెండా పుట్టినరోజు మేడే ఒక ప్రత్యేకత. ఈ మేడే కులాలకు ప్రాంతాలకు ,మతాలకు రాష్ట్రాలకు దేశాలకు పరిమితం కాకుండా ఈ భూగోళం మీద ఉన్న ప్రపంచంలోని సమస్త శ్రామిక వర్గానికి అండగా నిలిచేదే ఎర్రజెండా పండగ. ప్రపంచంలో కార్పొరేట్ విధానం దేశంలో కార్పొరేట్ మతోన్మాద విధానాలతో కార్మిక వర్గ హక్కులు సౌకర్యాలు చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయి. ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు అమ్ముతున్నారు.తద్వారా రిజర్వేషన్లు నిర్వీర్యం అవుతున్నాయి.దేశంలోని సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడంలో నేటి కేంద్ర బీజేపీ ప్రభుత్వం తహతహలాడుతున్నది. దేశ శ్రామికుల శ్రమను కారు చౌకగా పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడానికి కార్మిక చట్టాలన్నింటిని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చింది.వీటి మూలంగా సమ్మె హక్కు ఎనిమిది గంటల పని దినం 12 గంటలు,సంఘం పెట్టుకునే హక్కు కార్మికుల సంక్షేమానికి ఉన్న సౌకర్యాలు అన్ని రద్దవుతున్నాయి. కార్మికుడు అనే నిర్వచనాన్ని మార్చేసి శ్రమకు విలువ లేకుండా చేస్తున్నారు. గతంలో ఎప్పుడు లేని ప్రమాదం భారతదేశంలోని కార్మిక వర్గం ఎదుర్కొంటున్నది. శ్రామిక వర్గ జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి. అందుకే భారతదే శంలోని కార్మిక వర్గం తమ హక్కులను సౌకర్యాలను చట్టాలను రక్షించుకోవాలంటే ఈ దేశంలోని ఉత్పత్తి శక్తులైన రైతాంగం వ్యవసాయ కూలీలతో కలిసి దేశవ్యాప్త సమరశీల పోరాటాలు నిర్వహించి ఈ కార్పొరేట్ మతోన్మాద విధానాలనుసరిస్తున్న ప్రభుత్వాలను ఓడించడమే నేటి మేడే ప్రధాన కర్తవ్యం.

బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పులకు మాలల మద్దతు


మాట్లాడుతున్న మాల మహానాడు అధ్యక్ష, కార్యదర్శులు

నవతెలంగాణ-గోదావరిఖని:
పార్లమెంటు ఎన్నికల్లో స్థానికుడు, నిస్వార్థపరుడు, కార్మిక హక్కులకై ఎన్నో పోరాటాలు చేసి జైలు జీవితం గడిపిన బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మాలల సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని మాల మహానాడు అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం నారాయణ, కడమండ శ్రీహరి తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ 60 సంవత్సరాల తమ తాతల తండ్రుల రాజకీయ ప్రస్థానంలో పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని కేంద్ర బిందువుగా చేసుకొని వేల కోట్ల ఆస్తులు కూడా పెట్టుకున్న గడ్డం వివేక్ కుటుంబం ఒక్క దళితునికి కూడా మేలు చేసిన చరిత్ర ఆ కుటుంబానికి లేదని వారు మండిపడ్డారు. పెద్దపల్లి, మంచిర్యాల రెండు జిల్లాలను కలుపుకుని పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి అభ్యర్థిగా గడ్డం వంశీయులు తప్ప వేరే ఏ దళిత నాయకుడు కాంగ్రెస్ పార్టీకి కనబడలేదా అని వారు ప్రశ్నించారు. ఈ విషయమై కాంగ్రెస్ పార్టీలో ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాలలు ఆలోచన చేయాలని వారు కోరారు. గత 60 సంవత్సరాలుగా దళిత ముసుగు వేసుకొని దళిత సమాజాన్ని మోసం చేస్తూ ఇప్పుడు వారి కుమారుడు గడ్డం వంశీని రాజకీయాల్లోకి తీసుకు రావడానికి వేల కోట్ల రూపాయల డబ్బు ప్రవాహాన్ని కొనసాగిస్తున్న అపర కుబేరుడు గడ్డం వివేక్ కుమారుడు, పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను చిత్తుచిత్తుగా ఓడించాలని వారు కోరారు. కార్మిక ముద్దుబిడ్డ, సౌమ్యుడు ఒక్క ఫోన్ కాల్ తోటే సమస్యను పరిష్కరించే గొప్ప మనసున్న వ్యక్తి కార్మిక హక్కుల సాధనకై అనేక ప్రజా పోరాటాలు, ప్రజా ఉద్యమాలు చేసి అందులో భాగంగా ప్రజల కోసం, కార్మికుల కోసం పలుమార్లు జైలు జీవితం అనుభవించిన వ్యక్తి బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాలమహానాడు నాయకులు డాక్టర్ శ్రీహరి, గోదా ఆగయ్య, సాయిరోహిత్, కోడిరాము, రేళ్ళ లక్ష్మీనారాయణ, పాత ఓదెలు, బొమ్మక రాయలింగం, దాసరి కష్ణ, బద్దం బెంజిమెన్, గాదం మల్లేష్, కొప్పుల మల్లేష్ పాల్గొన్నారు.

దేహదానానికి దంపతుల అంగీకారం..!

పెళ్లి రోజు సందర్భంగా దంపతుల నిర్ణయం


ప్రశాంసా పత్రాన్ని అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యుడు

నవతెలంగాణ-కోల్‌సిటీ
మరణానంతరం మెడికల్ కాలేజీకి తమ దేహాలను అప్పగిస్తామని కట్కూరి రాజశేఖర్-శ్రీచందన దంపతులు అంగీకారాన్ని ప్రకటించారు. అందరికీ స్ఫూర్తిగా నిలిచిన ఈ దంపతులను పలువురు అభినందించారు. గోదావరిఖని రమేశ్ నగర్‌కు చెందిన కట్కూరి రాజశేఖర్ స్థానిక లక్ష్మీనగర్‌లో రెడీమేడ్ దుస్తుల వ్యాపారం చేస్తున్నాడు. సోమవారం తమ పెళ్లిరోజు సందర్భంగా రాజశేఖర్-శ్రీచందన దంపతులు రామగుండం ప్రభుత్వ మెడికల్ కాలేజీకి, మరణానంతరం దేహదానం చేయడానికి ముందుకు వచ్చారు. అంగీకార పత్రాలపై సంతకాలు చేసి, సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు అరెపెల్లి రాజమౌళికి అందజేశారు. మెడికల్ విద్యార్థుల వైద్య విద్యకు, పరిశోధనలకు దోహదపడేందుకు, దేహదానం చేస్తామని దంపతులు అంగీకారం ప్రకటించడం స్ఫూర్తి దాయకమని ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు రాజమౌళి అభినందించారు. అనంతరం దంపతులకు సదాశయ ఫౌండేషన్ ద్వారా అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ రాష్ట్ర ప్రతినిధి కే.ఎస్.వాసు తదితరులు పాల్గొన్నారు. దంపతులు తీసుకున్న స్ఫూర్తి దాయకమైన ఆదర్శ నిర్ణయాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రావణ్ కుమార్, కార్యదర్శి టి. లింగమూర్తి, రాష్ట్ర కార్యదర్శి భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణా రెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, పట్టణ అధ్యక్షురాలు అన్నపూర్ణ, కార్యదర్శి బొల్ల చంద్రశేఖర్, స్వచ్ఛంద సంఘాల ముఖ్య సలహాదారులు దాయానంద్ గాంధీ, లయన్స్ క్లబ్ ప్రతినిధులు తానిపర్తి విజయలక్ష్మి, డాక్టర్ లక్ష్మీవాణి, శశికళ అభినందించారు.

గూడెం గ్రామంలో సివిల్ రైట్స్ డే



నవతెలంగాణ-ఓదెల
ఓదెల మండలంలోని గూడెం గ్రామంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎస్సీ, ఎస్టీ వర్గాల జీవన విధానంలో మార్పు తీసుకువచ్చి, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఎస్సీ కాలనీలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓదెల తహసీల్దార్ యాకన్న మాట్లాడుతూ సివిల్ రైట్స్ డేని మండల, గ్రామ స్థాయిలో నిర్వహిస్తే ప్రజల సమస్యలపై యంత్రాంగానికి స్పష్టత వస్తుందని, పథకాల అమలులో జాప్యం లేకుండా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు.అంతేకాక గ్రామంలోని అన్ని వర్గాలు కుల,మత తారతమ్యాలు లేకుండా ఆర్థికాభివృద్ధి సాధించేలా ఉంటుందన్నారు.

పది ఫలితాలలో గోదావరిఖని కృష్ణవేణి ప్రభంజనం

నవతెలంగాణ-గోదావరిఖని:
గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో పదో తరగతి ఫలితాల్లో స్థానిక కృష్ణవేణి పాఠశాలలోని విద్యార్థులు ప్రభంజనం సృష్టించి, విజయకేతనం ఎగురవేశారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి కే.సాయినాథ్,ఎండి.నిహాల్, పి.శ్రేయస్. పి.సాత్విక్, ఎం.విగ్నేష్ 10జీపీఏ సాధించారు. అదేవిధంగా ఐదుగురు విద్యార్థులు కే.కీర్తన, ఎం.హశ్రిత, కే.సహస్ర, టి.మనస్విని, ఎండి.ఆశ్రత్ రెహమాన్ 9.8జీపీఏ సాధించారు. కాగా వీరిని పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కరస్పాండెంట్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు. ఉత్తమ విద్యతోపాటు మంచి క్రమశిక్షణ అలవర్చుకొని పిల్లలు ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

కార్మికుడికి సన్మానం



నవతెలంగాణ,-కోల్‌సిటీ
సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యుడు, సింగరేణి, ఓసీపీ-1, టైర్‌సెక్షన్‌లో విధులు నిర్వహించి మంగళవారం ఉద్యోగ విరమణ పొందిన గాండ్ల రాజేశంను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్‌తో పాటు ఇతర సభ్యులు సత్కరించారు. 34 సంవత్సరాలు సింగరేణిలో సేవలందిచారని కొనియాడారు. ఉద్యోగం చేస్తూనే సదాశయ ఫౌండేషన్ పురోభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. వర్క్ షాప్ ఇన్‌చార్జీ జి.వి.సత్యనారాయణ, టైర్ సెక్షన్ ఇన్‌చార్జీ డి.రఘుకుమార్, ఐ. శ్రీనివాసరావు, యండీ. అబ్దుల్ అజీజ్ రాజేశం సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ సాయికృష్ణ, యూనియన్ నాయకులు రమేష్, సదానందం సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు బి.రవీందర్,సి.హెచ్.దేవేందర్, యన్.కనకయ్య, బి.ప్రవీణ్,బి.రాజనర్సు, యం.దేవేందర్, ప్రసాద్ పాల్గొన్నారు.

అడవీ శ్రీరాంపూర్ వాసికి నేషనల్ ఐకాన్ అవార్డు



అవార్డు అందుకుంటున్న మండల రమేష్

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మండల రమేష్ నేషనల్ ఐకాన్ అవార్డు అందుకున్నారు. అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా స్నేహ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో సౌత్ గోవాలో నిర్వహించిన కార్యక్రమం సందర్భంగా అక్కడి డిప్యూటీ మేయర్ బాబు కురాడి చేతుల మీదుగా ఈ అవార్డును మండల రమేష్ అందుకున్నారు.

ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు వహించాలి

మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న మండల వైద్యధికారి

నవతెలంగాణ-ముత్తారం:
ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు వహించా లని మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు సూచించారు. ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామంలో ప్రజలకు జ్వరాలు వస్తున్నాయన్న సమాచారంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్‌రావు తన వైద్య సిబ్బందితో కలిసి గ్రామంలో మంగళవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. మొత్తం 61 మందికి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 20 మంది రక్త నమూనాలను సేకరించి, పెద్దపల్లి ల్యాబ్‌కు తరలించారు. అనంతరం జ్వరపీడితులకు మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలని, ఎవరూ ఎండలో తిరగకూడదని, ఉపాధి హామీ కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పనులు చేయాలని, వీలైనంత వరకు తెల్ల రంగు దుస్తువులను ధరించడం శ్రేయస్కరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ లలితాదేవి, ఆరోగ్య పర్యవేక్షకురాలు లక్ష్మి, శోభ రాణి, ఆశా కార్యకర్తలు కల్పన, శశికళ, రజిత గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

పౌరహక్కుల దినోత్సవం



నవతెలంగాణ-జూలపల్లి
జూలపల్లి మండలం వడకపూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్స వాన్ని నిర్వహించారు. కార్యక్ర మంలో తహసీల్దార్ బషీర్ మాట్లాడుతూ 1989 పౌర హక్కుల చట్టం ,అత్యాచార నివారణ చట్టం, అనుచిత వ్యాఖ్యలు, బెదిరింపులు, కుల వివక్షత వంటి సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని గ్రామ ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీవో కిరణ్, ఆర్ఐ స్రవంతి, పంచాయతీ కార్యదర్శి మౌనిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో 100 శాతం
ఉత్తీర్ణత సాధించిన జూలపల్లి ప్రభుత్వ పాఠశాల



నవతెలంగాణ-జూలపల్లి
జూలపల్లి మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను పది ఫలితాల్లో100 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ సరస్వతి తెలిపారు. విద్యార్థులలో చారు బాషిని, పిట్టల శ్వేత 10 జీపీఏ సాధించి, పాఠశాల టాపర్లుగా నిలిచారని తెలిపారు. మరో ఇద్దరు విద్యార్థులలో చారు హాసిని, గుమ్మడి విఖిత 9.7 జీపీఏ సాధించి,సెకండ్ టాపర్లుగా నిలిచారని తెలిపారు. గత ఐదు సంవత్సరాల నుండి 10 జీపీఎస్ సాధిస్తున్న ఏకైక పాఠశాల అని ప్రధానోపాధ్యాయులు సరస్వతి తెలిపారు. సందర్భంగా పాఠశాల యజమాన్యం విద్యార్థిని, విద్యార్థులను అభినందించి, 100 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు హర్షం వ్యక్తం చేశారు.

గడ్డిమందు తాగి వ్యక్తి మృతి


వెంకటేశ్వర్లు (ఫైల్)

నవతెలంగా-జూలపల్లి/ ఎలిగేడు
ఎలిగేడు మండలం లోకపేట గ్రామానికి చెందిన ముత్తుకుల వెంకటేశ్వర్లు(42) సంవ త్సరాలు గడ్డి మందు తాగి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వెంకటేశ్వర్లకు రెండు సంవత్సరాల నుండి అనారోగ్య కారణంతో ఇబ్బంది పడుతూ బీపీ షుగర్ లివర్ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నాడు. వ్యాధుల కారణంగా బాధపడుతూ 17తేదిన ఒంటిగంట సమయంలో గడ్డి మందు తాగగ, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాదులో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మంగళవారం రోజున మృతి చెందాడని జూలపల్లి ఎస్సై ఎస్.శ్రీధర్ తెలిపారు. మృతుని భార్య శైలజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని జూలపల్లి ఎస్సై ఎస్.శ్రీధర్ తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటా విఫలం

-బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

నవతెలంగాణ-కథలాపూర్

కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటా విఫలం చెందిందని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4 నెలల్లో ప్రజలను అయోమయానికి గురి చేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.2500 ఇవ్వలేదన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ లేడీస్ హాస్టల్ లో నీళ్లు రావడం లేదని ధర్నా చేస్తున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రవీణ్, వైస్ ఎంపీపీ గండ్ర కిరణ్ రావు, కతలాపూర్ మాజీ ఎంపీటీసీ రవీందర్, ప్రవీణ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

ఎండ దెబ్బతో రైతు మృతి

నవతెలంగాణ - చొప్పదండి



కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన రైతు ఐతరవేణి రాజేశం (49) మంగళవారం తీవ్ర ఎండదెబ్బతో మృతిచెందాడు. గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లను నేర్పడానికి వెళ్లిన రైతు తీవ్ర ఎండ తీవ్రతతో అక్కడికక్కడే మృతిచెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అక్కడికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు.. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే రైతు మృతచెందాడని, ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ హత్యనే అని రోపించారు. వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులను తేమ, లారీల కొరత పేరుతో తీసుకోవడం లేదని అన్నారు. తక్షణమే బాధితకుటుంబానికి ప్రభుత్వం రూ.25లక్షల పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

పోలీసు అధికారులకు ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ - కరీంనగర్ క్రైమ్

కరీంనగర్ పోలీసు కమిషనరేట్‌లో సుదీర్ఘ కాలం సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన సబ్ ఇన్‌స్పెక్టర్స్ మొహమ్మద్ ఆరిఫుద్దీన్, హెడ్ కానిస్టేబుల్ సారంగధరకు మంగళవారం కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వారిని డీసీపీ లక్ష్మీనారాయణ ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా చేసి పదవి విరమణ పొందడమే గొప్ప విజయం అన్నారు. పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. వారికి జ్ఞాపికలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఎ.లక్ష్మీనారాయణ, రిజర్వు ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి (వెల్ఫేర్), ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మిల్లర్ ట్రాక్టర్ బోల్తా.. ఇద్దరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ - తిమ్మాపూర్


బోల్తా పడిన మిల్లర్

మండలంలోని రేణికుంట గ్రామంలో మిల్లర్ ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం.. మంగళవారం పోలంపల్లి గ్రామనికి చెందిన మిల్లర్ కూలీలు బెజ్జంకి మండలం దేవక్కపల్లి గ్రామంలో స్లాబ్ వేసి వస్తుండగా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామ శివారులో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదంలో గాయపడిన వారిని స్థానికులు 108 సహాయంతో కరీంనగర్‌లోని ఓ ఆసప్రత్రికి తరలించారు.

అంకితభావంతో పనిచేసిన ఉద్యోగులకు గుర్తింపు

నవతెలంగాణ - తిమ్మాపూర్


సన్మానిస్తున్న గురుకులాల కార్యదర్శి సీతాలక్ష్మి

అంకితభావంతో పనిచేసిన ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మి అన్నారు. మండలంలోని అలుగునూర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. అనంతరం రీజనల్ కోఆర్డినేటర్ మేరీ ఏసుపాదం ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. విద్యార్థులు నెలరోజులుగా కష్టపడి ఐఐటి, నీట్‌లలో సీట్లు సాధించాలని కోరారు. సమయాన్ని వృథా చేయకుండా చదివి ప్రతిభను నిరూపించుకోవాలని కోరారు. అనంతరం మేరీ ఏసుపాదం దంపతులకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'దళితులకు క్షమాపణ చెప్పాలి'

నవతెలంగాణ - తిమ్మాపూర్

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దళితుల సమావేశానికి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తమ్ముడు కవ్వంపల్లి ప్రకాష్ హాజరై దళితులను ఉద్దేశించి అవమానకరంగా మాట్లాడారని, ఆ మాటలు వెనక్కి తీసుకొని వెంటనే క్షమాపణ చెప్పాలని జిల్లా ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు ఎలుక ఆంజనేయులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దళితులు అంటే ఓట్లు అమ్ముకునే జాతిగా అభివర్ణించడం ఓ దళితుడిగా మీరు మాట్లాడడం శోచనీయమని అన్నారు. మీలాంటి మాటల వల్ల సమాజంలో మన జాతి పరువు మంట కలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అవహేళనంగా మాట్లాడిన మాటలు వెంటనే వెనక్కి తీసుకొని దళిత జాతికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

బ్రిడ్జి హామీ నిలబెట్టుకోవాలి..

నవతెలంగాణ - గన్నేరువరం

కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో గన్నేరువరం నుండి కరీంనగర్ మానేరు నదిపై బ్రిడ్జి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చి ఐదేండ్లు గడిచిపోయినా నిర్మాణం చేపట్టకపోవడంతో బ్రిడ్జి జేఏసీ అధ్యక్షుడు సంపతి ఉదయ్ కుమార్, ఆధ్వర్యంలో బ్రిడ్జి జేఏసీ నాయకులు మంగళవారం కరీంనగర్‌లో బండి సంజయ్‌ని కలిశారు. ఇచ్చిన బ్రిడ్జి హామీ గుర్తు చేసి బ్రిడ్జి హామీపై చర్చించారు. గన్నేరువరం నుండి కరీంనగర్‌కు మానేరు నదిపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, బ్రిడ్జి లేని కారణంగా సమయానికి 80 గ్రామాల ప్రజలకు విద్య వైద్యం అందని పరిస్థితి ఉందన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే బెజ్జంకి, ఇల్లంతకుంట, గన్నేరువరం మండలాలకు చెందిన 80 గ్రామాల ప్రజలకు కరీంనగర్ దగ్గర అవుతుందని తెలిపారు. దీనిపై బండి సంజయ్ సానుకూలంగా స్పందించి బ్రిడ్జి వేసేందుకు గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అప్రూవల్ ఇవ్వలేదని అప్రూవల్ ఇస్తే బ్రిడ్జి నిర్మాణం చేపట్టే వాళ్లమని బండి సంజయ్ తెలిపారని అన్నారు. ఎలక్షన్ కోడ్ ముగియగానే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బ్రిడ్జి సాంక్షన్ చేపిస్తామని తెలిపారని అన్నారు. కార్యక్రమంలో బ్రిడ్జి జేఏసీ నాయకులు పుల్లెల జగన్, పుల్లెల రాము, భామండ్ల రవీందర్, గుండా వెంకటేష్, ఘర్షకుర్తి ప్రవీణ్, దొగ్గల వెంకటేష్, మాసం ఆంజనేయులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్ బాబు

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన కాంగ్రెస్ జన జాతర బహిరంగ సభకు వచ్చి వడదెబ్బతో వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంబాల ఐలమ్మ మృతిచెందడం బాధాకరని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్ బాబు అన్నారు. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు.

కరెంట్‌షాక్‌తో ఒకరు మృతి

నవతెలంగాణ - హుజురాబాద్

హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన ముంజాల సంపత్(48) కరెంట్‌షాక్‌తో మంగళవారం మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సంపత్ క్రేన్ సహాయంతో బావిలో పూడిక తీయడానికి వెళ్లగా కరెంట్ షాక్‌కు గురయ్యాడు. వెంటనే అక్కడ ఉన్న గ్రామస్తులు ఆయన్ని హుజరాబాద్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మతోన్మాద బీజేపీని ఓడిద్దాం.. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక

నవతెలంగాణ - కరీంనగర్

నగరంలోని ప్రతిమ మల్టీప్లెక్స్‌లోని సమావేశ మందిరంలో ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో వివిధ ప్రజాసంఘాల ముఖ్య నాయకుల సమావేశం కొరివి వేణుగోపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అడహక్ కమిటీని ఏర్పాటు చేశారు. కన్వీనర్‌గా కొరివి వేణుగోపాల్, కో కన్వీనర్లుగా గుడికందుల సత్యం, జి.బీమా సాహెబ్, మార్వాడి సుదర్శన్, వసీముద్దీన్ హైమద్, సలహాదారులుగా వర్ద వెంకటరెడ్డి, ఎంఏ మతిన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు.. బీజేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చి పది సంవత్సరాలు గడిచినా పేదలకు ఏమాత్రం పని చేయలేదని, కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటుం దన్నారు. ఢిల్లీ కేంద్రంలో 750 మంది రైతులను పొట్టన పెట్టుకుందని, కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మిక హక్కులను కాల రాసిందని అన్నారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మణిపూర్ ఘటనలో మహిళలను రోడ్లపై నగ్నంగా ఊరేగించినా నరేంద్ర మోడీ కండ్లు మూసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీకి దేశభక్తి లేదని, వారికి ఉన్నదల్లా హిందుత్వం ముసుగులో ప్రజలను దోచుకొని కార్పొరేట్ కంపెనీలకు దేశ సంపదను అమ్ముకోవడమేనని అన్నారు. దేశానికి బంగారు పతకాలు అందించిన మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపీ లైంగిక వేధింపులు చేసినా నరేంద్ర మోడీకి కండ్లు కనిపించడం లేదా అని అన్నారు. కరీంనగర్ ఎంపీగా గెలిచిన బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఏం అభివృద్ధి సాధించారని ప్రశ్నించారు. బిజెపి కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 5న రెవెన్యూ గార్డెన్‌లో భారీ సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సులో ప్రజలు వివిధ సంఘాల నాయకులు పార్లమెంటు పరిధిలోని ముఖ్య నాయకులు హాజరై జయప్రదం చేసి బండి సంజయిని చిత్తుచిత్తుగా ఓడించి ఇండియా కూటమి అభ్యర్థి గెలిపించాలని అన్నారు. సమావేశంలో అజీజ్ మహమ్మద్, వర్ద వెంకటరెడ్డి, ఎం.ఏ.మతిన్, గుడికందుల సత్యం, వర్ద వెంకటరెడ్డి, జి.బీమా సాహెబ్, శ్రీనివాస్, కొంపల్లి సాగర్, కనకరాజు, వసీముద్దీన్, ఎండి అన్వర్, మార్వాడి సుదర్శన్, అభినవ్, మదన్ కుమార్, రాజగోపాల్, రాంపల్లి శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.


పాల్గొన్న వివిధ ప్రజా సంఘాల నాయకులు

కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న మోడీ

కార్మిక చట్టాల పునరుద్ధరణకు బీజేపీని ఓడిద్దాం

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య

నవతెలంగాణ - భగత్‌నగర్

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య అన్నారు. 138వ మేడే వాల్‌పోస్టర్లను మంగళవారం కరీంనగర్ పద్మనగర్‌లోని సివిల్ సప్లై గోదాంలో హమాలీ కార్మికులతో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్న 44కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాల న్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, కార్మిక చట్టాల పునరుద్ధరణకై దేశంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించి దేశాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజలను రక్షించుకోవాలని అన్నారు. ఉపాధి హామీ కార్మికులకు 200 రోజుల పని దినాలు కల్పించి రోజుకు 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని కార్మికులు కర్షకులు అందరూ మేడే ఉత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు గొర్రె కనకయ్య, రాయమల్లు, తంగళ్ళపల్లి మల్లేశం, కొలిపాక సది, లక్ష్మయ్య, కార్మికులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

జిల్లా జైలును సందర్శించిన న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కె.వెంకటేష్



నవతెలంగాణ - కరీంనగర్ క్రైమ్

కరీంనగర్ జిల్లా జైలును జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కె.వెంకటేష్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జైలులో ఖైదీల యోగ క్షేమాలను, భోజన వసతులు, న్యాయ సేవా, ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తరువాత జైలులో క్యాంటీన్, జైలు ఆసుపత్ ములాఖత్‌లలో పనితీరు ఫోన్ సౌకర్యం, లైబ్రరి, వంటశాల, జైలు ఇండస్ట్రీ బాగా జరుగుతుందని అధికారులను అభినందించారు. ఖైదీలకు పలు చట్టాల పై అవగాహన కల్పించారు. అనంతరం మహిళా జైలును సందర్శించి ఖైదీలతో మాట్లాడుతూ వారి కేసు వివరాలను, బాగోగులను, జైలులో వారికి కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. జైలులో మహిళా ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రవేటు లాయరును పెట్టుకునే స్తోమత లేని ఖైదీలకు ప్రభుత్వ లాయర్‌ను నియమిస్తాము అని తెలిపారు. కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి కే.శ్రీనివాసు, జైలర్ పి.శ్రీనివాస్, బి.రమేష్, మరియు డిప్యూటీ జైలర్స్, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సంగీత, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లాయర్ తణుకు మహేష్, గార్డింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పది ఫలితాలల్లో సిద్ధార్థ విద్యాసంస్థల ప్రభంజనం



నవతెలంగాణ-జగిత్యాలటౌన్

పదో తరగతి ఫలితాలల్లో సిద్ధార్థ విద్యా సంస్థలు ప్రభంజనం సృష్టించారు. 25 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ నుండి 13 విద్యార్థులు 10 జీపీఏ, మానస ఎక్సలెన్స్ నుండి11 విద్యార్థులు 10 జీపీఏ, సూర్య గ్లోబల్ స్కూల్ నుంచి 1 విద్యార్థి 10 జీపీఏ సాధించారు. అంతే కాకుండా 44 మంది విద్యార్థులు 9.8 జీపీఏ సాధించారు. జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ నుంచి 14 విద్యార్థులు 9.8 జీపీఏ, మానస ఎక్సెలెన్స్ నుంచి 24 విద్యార్థులు, సూర్య గ్లోబల్ స్కూల్ నుంచి 06 విద్యార్థులు 9.8 జీపీఏ సాధించారు. అదే విధంగా 9.0 జీపీఏ పైన 223 విద్యార్థులు సాధించారు. జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ నుంచి 106, మానస ఎక్సలెన్స్ నుంచి 93, సూర్య గ్లోబల్ స్కూల్ నుండి 24 మంది విద్యార్థులు సాధించారు. సిద్ధార్థ విద్యా సంస్థల నుండి 100కి 100 శాతం ఉత్తీర్ణత సాధించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 10 జీపీఏ, 9.8 జీపీఏ సాధించిన విద్యార్థులను సిద్ధార్థ విద్యా సంస్థల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. అదే విధంగా పెద్ద సంఖ్యలో హాజరైన తల్లిదండ్రులు తమ పిల్లలు సాధించిన మార్కుల విషయంలో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, మానస, సూర్య స్కూల్స్ డైరెక్టర్లు బోయినపల్లి శ్రీధర్‌రావు, బియ్యాల హరి చరణ్‌రావు, రజితరావు, మౌనికరావు, అజిత ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తుంది.

-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

నవతెలంగాణ-మేడిపల్లి

బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని మాచాపూర్, వల్లంపల్లి, కల్వకోట, దమ్మన్నపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మాచపూర్ మాజీ సర్పంచ్ కుందూరి బాలరాజు బీఆర్ఎస్ పార్టీని వీడి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే రిజర్వేషన్ల రద్దు చేస్తుందని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో వెలిచాల రాజేందర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మేడిపల్లి మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని గంగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జెలెందేర్, అధికార ప్రతినిధి చేపూరి నాగరాజు, మార్గం నర్సారెడ్డి, ఎస్సీ సెల్ లాజర్,మార్గం గంగరాజాం,సీనియర్ నాయకులు మిట్టపల్లి రాజారెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

నవతెలంగాణ - జమ్మికుంట

బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పది సంవత్సరాలు నుండి ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ కరీంనగర్ లోక్‌సభ స్థానం అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలో ప్రచారంలో ఎమ్మెల్యే పార్టీ కౌశిక్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. బిజెపి అభ్యర్థి బండి సంజయ్ ఐదు సంవత్సరాలుగా ఎంపీగా ఉండి ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. కులం మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టడమే తప్ప ఈ ప్రాంతానికి ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయలేదని అన్నారు. ఈసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, కేడీసీసీ బ్యాంకు ఉపాధ్యక్షుడు పింగిలి రమేష్, తదితరులు ఉన్నారు.



ఎల్ఐసీ యూనియన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

నవతెలంగాణ - కరీంనగర్

కార్మికుల, ఇన్సూరెన్స్ ఉద్యమ నాయకుడు కామ్రేడ్ వేణుగోపాల్‌రావు తృతీయ వర్ధంతిని పురస్కరించుకొని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ కరీంనగర్ డివిజన్ ఆధ్వర్యంలో స్థానిక డివిజనల్ కార్యాలయం ముందు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎల్ఐసీ డివిజనల్ మేనేజర్ నారాయణ ప్రారంభిస్తూ జీవితమంతా ఉద్యమానికి అంకితమై కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడిన వేణుగోపాలరావు మన మధ్య లేకపోయినా వారి స్ఫూర్తిని కొనసాగిస్తూ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషం అని అన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి వామన్‌రావు మాట్లాడుతూ విశేషమైన విజ్ఞానం, సమూహతను సమ్మోహన పరిచే వాక్ చాతుర్యం, ఆశ్చర్యం కొలిపే అంకిత భావం అన్నింటికీ మించి అత్యంత అరుదైన మానవీయ కోణం కలిగిన నిత్య స్ఫూర్తి ప్రదాత వేణుగోపాల్‌రావు అని కొనియాడారు. దాదాపు 800 మందికి చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు రవీంద్రనాథ్, రామ్మోహన్‌రావు, సూర్యకళ, బసవేశ్వర్, శ్రీలత, డిఓ యూనిట్ నాయకుడు ఆనందం మహేష్, బ్రాంచ్ వన్ నాయకులు బత్తిని శ్రీనివాస్, డి.శ్రీనివాస్, బ్రాంచ్ టు నాయకుడు రాజేశ్వరరావుతో పాటు క్లాస్ 1 అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మహా కవి శ్రీశ్రీకి ఘన నివాళి


నివాళ్లర్పిస్తున్న తెలంగాణా సాహితి సభ్యులు

నవతెలంగాణ - కరీంనగర్ రూరల్

తెలంగాణ సాహితి కరీంనగర్ జిల్లా శాఖ నవతెలంగాణ బుక్ హౌస్ కరీంనగర్‌లో మహాకవి శ్రీశ్రీ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితి రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు, గౌరవ అధ్యక్షుడు ఆడెపు రాంనారాయణ, ప్రధాన కార్యదర్శి మానువాడ శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పురుషోత్తం సతీష్, అడ్వకేట్ బిరుదుల ప్రవీణ్, అడ్డిక రాజశేఖర్‌రెడ్డి, పురుషోత్తం విజ్ఞాన్ పాల్గొన్నారు.

సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్‌బాల్ టోర్నమెంట్‌కు వాణినికేతన్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ - కరీంనగర్


విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

శాతవాహన యూనివర్సిటీలో ఈ నెల 23న జరిగిన కళాశాలల స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో నగరంలోని వాణినికేతన్ డిగ్రీ, పీజీ కళాశాలలో బీఎస్సీ డాటా సైన్స్ మొదటి సంవత్సరం చదువుతోన్న సీహెచ్.వినయ్ ఉత్తమ ప్రదర్శన కనబరిచాడు. ఈ సందర్భంగా నిర్వాహకులు వినయ్‌ని శాతవాహన యూనివర్సిటీ జట్టుకు ఎంపిక చేశారు. కేరళలోని కొట్టాయంలో నిర్వహించే సౌత్‌జోన్ హ్యాండ్‌బాల్ పోటీల్లో వినయ్ పాల్గొననున్నాడు. ఎంపిక అయిన విద్యార్థినిని వాణినికేతన్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్, శాతవాహన యూనివర్సిటీ ఈసీ మెంబర్ ఐ.దీపిక, కళాశాల ప్రిన్సిపాల్ డి.వేణుగోపాల్‌రెడ్డి, ఏవో వి.శ్రీకాంత్, ఫిజికల్ డైరెక్టర్లు సీహెచ్.రవీందర్, బి.సతీష్, కళాశాల అధ్యాపకులు అభినందించారు.

సాహితీ సదస్సుపై దాడి అనాగరికం

మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శనగరపు తిరుపతయ్య

నవతెలంగాణ - జమ్మికుంట

హన్మకొండలో ఈ నెల 28న సెక్యులర్ రైటర్స్ ఫోరం (లౌకిక రచయితల వేదిక) ఆధ్వర్యంలో జరిగిన సాహితీ సదస్సుపై ఏబీవీపీ అనే విద్యార్థి సంఘం దాడిచేసి సభను అడ్డుకుంటూ బ్యానర్లను చింపివేయటం, మహిళా రచయితలనూ, ఇతరులనూ దుర్భాషలాడటం, వ్యక్తులపై భౌతిక దాడులకు పాల్పడటం అనాగరికమైన, అప్రజాస్వామికమైన ఉన్మాద చర్య అని ఈ దాడిని మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా కండిస్తున్నదని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శనిగరపు తిరుపతయ్య అన్నారు. ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి సాహితీ సమావేశం 'సాహిత్యంలో లౌకిక విలువలు' అనే అంశంపై నిర్వహించారన్నారు. మతోన్మాద ప్రేరేపిత విద్యార్థులు వారి రాజకీయ నాయకుల ఆదేశాలతో చేసిన ఈ మూకదాడి ఆధునిక సభ్య సమాజానికి సిగ్గుచేటని విమర్శించారు. భౌతిక దాడులకు దిగిన వ్యక్తులపైనా, వారిని పంపిన రాజకీయ నాయకులపైనా వెంటనే కేసులు నమోదు చేయించి, అరెస్టు చేయించాలని డిమాండ్ చేశారు.


కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి మేర్జ అనిల్‌కు డాక్టరేట్

నవతెలంగాణ - భగత్‌నగర్

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నమిలికొండ గ్రామానికి చెందిన మేర్జ అనిల్‌కు కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఆయన సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగంలో 'డెవలప్మెంట్ అండ్ అండర్ డెవలప్మెంట్ ఎమాంగ్ డిఫరెంట్ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ ఇన్ తెలంగాణా స్టేట్ - ఎ స్టడీ' అనే అంశంపై కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ పర్యవేక్షణలో పరిశోధన చేసారు. కాకతీయ యూనివర్సిటీ నుండి సోషల్‌వర్క్ విభాగంలో యూజీసీ నెట్ - జేఆర్ఎఫ్‌కు అర్హత సాధించిన ఏకైక విద్యార్థి అనిల్ కావడం గమనార్హం. ఆయన పలు సామాజిక అంశాలపై వివిధ వార్తా పత్రికల్లో 60కి పైగా ఎడిటోరియల్స్ రాశారు. ఈ సందర్భంగా అనిల్‌కు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డితో పాటు పలువురు పాలనాధికారులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

- బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వినోద్‌కుమార్‌కు పట్టం కట్టాలి
- డిప్యూటీ మేయర్ చల్లస్వరూపరాణీ హరిశంకర్
- 37 డివిజన్‌లో ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-,కరీంనగర్

ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కరీంనగర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ చల్లస్వరూపరాణీ హరిశంకర్ , బీఆర్ఎస్ నగర్ అధ్యక్షులు చల్లహరిశంకర్ పిలుపునిచ్చారు. 37వ డివిజన్‌ల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నగరానికి స్మార్ట్ తీసుకచ్చిన మాజీ ఎంపి బోయినిపల్లి వినోద్‌కుమార్‌కు పట్టం కట్టాలన్నారు. ఇంటింటా బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ప్రజలు కేసీఆర్ పాలనలో ఎంతో సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ పాలనలో సమస్యలతో సతమతమవుతున్నారని చెప్పుకొచ్చారు. మహిళలకు రూ. 2500, పింఛను రూ. 4 వేలు, గ్యాస్ రూ.500కే ఇస్తామని మాట మార్చారని, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ అభివృద్ధి కోసం రూ.వెయ్యి కోట్లు తీసుకచ్చిన వినోద్‌కుమార్ ను గెలిపిస్తేనే కరీంనగర్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు సరైన తీర్పునివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో 37 వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఆరె రవి, బీఆర్ఎస్ నాయకులు , మహిళలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
కరీంనగర్
బుధవారం | మే 01, 2024 | www.navatelangana.com

'పది' ఫలితాల్లో శ్రీచైతన్య మల్కాపూర్ బ్రాంచ్ ఘన విజయం

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ నగరంలోని మల్కాపూర్ శ్రీ చైతన్య బ్రాంచ్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఘన విజయం సాధించారు, 100శాతం ఉత్తీర్ణతతో ముందు స్థాయిలో నిలిచారు. ఉవిద్యార్థులు కష్టానికి, ఉపాధ్యాయుల తోడ్పాటుకు తగిన ఫలితం లభించిందని యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఉత్తమ గ్రేడ్లు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపింది. విద్యార్థులను పాఠశాల చైర్మెన్ మల్లెపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య ,ఏజీఎం ఎం. రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, ప్రిన్సిపాల్ కష్ణవేణి , అకడమిక్ డీన్ జయవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్ శ్రీవిద్య, డీన్ జయవర్ధన్

గుండు, అరగుండులను చిత్తు చేయాలి

సెమీఫైనల్స్‌లో కేసీఆర్‌ను ఓడించినట్టే.. ఈ ఫైనల్స్‌లో బీజేపీనీ ఓడించాలి

- కాంగ్రెస్ జనజాతర బహిరంగసభలో సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు
- బీఆర్ఎస్, బీజేపీలపై మాటలతూటాలతో 'హస్తం' శ్రేణుల్లో జోష్
- విజయవంతమైన కాంగ్రెస్ జన గర్జన సభ
- లోక్‌సభ పరిధిలోని నలుమూలల నుంచి భారీగా హాజరైన కాంగ్రెస్ శ్రేణులు
- రాజేందర్‌రావుకు లక్షకు పైగా మెజార్టీ ఇస్తామని ఘంటాపథంగా ప్రకటన


తెలంగాణకు కేంద్రంలోని బీజేపీ సర్కారు గాడిదగుడ్డు ఇచ్చిందంటూ గుడ్డు బొమ్మతో సీఎం ప్రదర్శన, సభకు హాజరైన జనం

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / జమ్మికుంట

కరీంనగర్‌లో అరగుండు సంజయ్, నిజామాబాద్‌లో గుండు అరింద్‌ను ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలి. మొన్నటి సెమీ ఫైనల్స్‌లో కేసీఆర్‌ను ఓడించినట్టుగానే.. ఇప్పుడు జరగుతున్న ఫైనల్స్‌లో మోడీని గుజరాత్‌కు, బీజేపోళ్లను సూరత్‌కే పరిమితం చేస్తూ బీజేపీని ఓడించాలి.' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీ, బీఆర్ఎస్‌లపై మాటలతూటాలతో 'హస్తం' శ్రేణుల్లో జోష్ నింపారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర వేదికగా కరీంనగర్ అభ్యర్థి వెలిచాలను పార్లమెంట్‌కు పంపించాలని పిలుపునిచ్చారు. మంగళవారం కాంగ్రెస్ జనగర్జన సభతో జమ్మికుంట పట్టణంతో జనజాతరను తలపించింది.కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు విజయాన్ని కాంక్షిస్తూ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణంలో జనగర్జన సభను నిర్వహించింది. ఈ సభకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుండి వేలాది మంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వెలిచాల అభిమానులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలుమార్లు విద్యావంతుడైన రాజేంద్ర రావుకు లక్ష మెజార్టీ ఇస్తారా అంటూ రేవంత్ రెడ్డి అడిగినప్పుడల్లా జైకొడుతూ పార్టీ శ్రేణులు సభా ప్రాంగణం దద్దరిల్లేలా నినదించారు. అరగుండు బండి సంజయ్.. గుండు అరవింద్ లు తెలంగాణలో నియంత ఎంపీలు అని, రాష్ట్రంలో కారు పార్టీ గ్యారేజీకి పోయిందని, పార్టులుగా విడదీసి పాత ఇనుముకు వేయాల్సి వచ్చిందంటూ వ్యాఖ్యలు చేస్తూ సీఎం తన పార్టీ శ్రేణుల్లో ఫుల్ జోష్ నింపారు. ఐదేళ్లుగా ఎంపీగా ఉన్న బండి సంజయ్ చేసిన అభివద్ధి కార్యక్రమాలు శూన్యమై తేటతెల్లం కావడంతోపాటు, ఆయన చేసిన మోసంపైన ప్రజలు గుర్రుగా ఉన్నారని అన్నారు. 24 గంటలు రామ జపం చేస్తూ రాక్షస పాలన కొనసాగిస్తున్నారని బీజేపీ టార్గెట్‌గా మాట్లాడారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ, కొండగట్టు ఆలయాలకి ప్రసాద్ స్కీం ద్వారా నిధులు తేలేని బండి సంజయ్ దేవుడ్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లి, బండి వైఫల్యాలను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. దివంగత జగపతిరావు రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఒక దఫా ఎమ్మెల్సీగా కరీంనగర్ కు చేసిన సేవలు మరువ లేనివన్నారు. ఆయన తనయుడు రాజేందర్ రావును ఎంపీగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

జనజాతర సభలో ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, హుజురాబాద్ కాంగ్రెస్ ఇన్‌చార్జి వోడితల ప్రణవ్ , సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి, ఇతర ముఖ్యనేతలు, సహ పెద్దఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

పదేళ్ల పాలనలో బీజేపీ ప్రజల నడ్డి విరిచింది

కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు


సీఎంకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే సత్యం, కరీంనగర్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు

పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పాలనలో ప్రజలు గోసపడ్డారని, అన్ని వస్తువుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచిందని కాంగ్రెస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు విమర్శించారు. 2014లో 60 రూపాయలు ఉన్న పెట్రోల్ ధరలు నేడు 105 రూపాయలకు చేరాయని, 12 శాతం ఉన్న జీఎస్టీని 18 శాతానికి పెంచడంతో నిత్యవసర వస్తువుల ధరల పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ కనీసం 2లక్షల ఉద్యోగాలూ ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. రాముడు పేరు చెప్పుకుంటూ రాక్షసుడి పాలన కొనసాగిస్తున్న బీజేపీని మే 15 జరగబోయే ఎన్నికల్లో పాతాళానికి తొక్కేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జగపతిరావు తనయుడుగా తమ ముందుకు వస్తున్న తనను ఒక్కసారి ఆశీర్వదించి ఎంపీగా గెలిపించాలని కోరారు.

నోటీసులిస్తే గజగజ వణికే ప్రభుత్వంకాదిదీ...

- ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఘోరపరాభవం తప్పదు
- భార్య మంగళసూత్రాలు అమ్ముకున్న సంజయ్‌కి
- కోట్ల రూపాయలెక్కడివి?
- రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్‌ను గెలిపించాలే!
- వెలిచాల రాజేందర్‌రావును పార్లమెంట్‌కు పంపించాలి
- రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్


మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

నోటీసులిస్తే గజగజ వణుకుతూ ఢిల్లీ వెళ్తామని బీజేపీ అనుకున్నది. కానీ ఇక్కడ వణికే ప్రభుత్వం కాదు.. వణికించే సర్కారు అని తెలియదని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తొలి, రెండో దశ ఎన్నికల్లోనే బీజేపీ ఓటమి తేలిపోయిందని, అందుకే ప్రధాని స్థాయిలో ఉన్న మోడీ దిగజారి మాట్లాడుతున్నాడని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు, ఎస్టీ,ఎస్సీ, బీసీ, మైనార్టీలు సహా బలహీనవర్గాల రిజర్వేషన్ల భద్రతకు కాంగ్రెస్‌ను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని, కరీంనగర్ నుంచి రాజేందర్‌రావును పార్లమెంట్‌కు పంపించాలని కోరారు. కాంగ్రెస్ జనజాతర సభలో పొన్నం ప్రసంగిస్తూ దేశంలో ప్రజాస్వామ్యం కాపాడాలంటే ,రాజ్యాంగం నాలుగు కాలాల పాటు ఉండాలంటే స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ వారసులంగా రాహుల్ గాంధీ నాయకత్వంలో మరింత కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. తాను ఐదేండ్లు కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు తెలంగాణ కోసం పోరాడుతూనే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశానన్నారు. తన తరువాత వచ్చిన వినోద్ కుమార్‌గానీ, ఇప్పుడు సంజయ్‌గానీ చేసిన ఏ ఒక్క పనీ లేదన్నారు. ండి సంజయ్ మతపరమైన అంశాలు , వివాదాస్పదమైన అంశాలు తప్ప నియోజవర్గ ప్రజల కష్టాలు గానీ, అభివద్ధి కోసం ఎప్పుడు పట్టించుకోలేదని విమర్శించారు. ప్రచారంలో బీజేపీ వాళ్లు 'రాముడి ఫోటో వచ్చిందా? అక్షింతలు వచ్చాయా.'? అని అడుగుతున్నారు తప్ప తాము చేసిన అభివృద్ధి ఏంటో చెప్పుకోలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నారన్నారు. రిజర్వేషన్ల కు వ్యతిరేకంగా మాట్లాడే బండి సంజయ్ ని ఇంటికి పంపించాలని కోరారు. నామినేషన్ కోసం భార్య మంగళ సూత్రాలు అమ్ముకున్నాననిచెప్పుకున్న వ్యక్తి ఇప్పుడు కోట్ల రూపాయలు ఎక్కడి నుండి ఖర్చు పెడుతున్నవాని ప్రశ్నించారు. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాలా రాజేందర్ రావు గారు చదువుకున్న వ్యక్తని, ఆయనను పార్లమెంట్‌కు పంపించి అభివృద్ధి సాధించుకోవాలన్నారు.

రైతుల పట్ల కేవలం బీఆర్ఎస్‌కే ప్రేమ

- పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు అభివద్ధికి పట్టం కట్టాలి
- ఎంపీగా కరీంనగర్‌కు స్మార్ట్‌సిటీ హోదా, రూ.వెయ్యి కోట్ల నిధులు తెచ్చా
- ఐదేండ్ల పదవీకాలలో సంజయ్ ఐదు కొత్తలు తేలేదు..
- రాష్ట్రాన్ని బాగుపర్చాలన్నా.. రక్షించాలన్నా.. బీఆర్ఎస్ గెలుపు అవశ్యం
- బీఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వినోద్‌కుమార్


మాట్లాడుతున్న బీఆర్ఎస్ కరీంనగర్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్

నవతెలంగాణ - కరీంనగర్ రూరల్

రైతుల పట్ల కేవలం బీఆర్ఎస్ మాత్రమే ప్రేమ ఉందని, రాష్ట్రంలో అధికారంలో వచ్చి నాలుగునెలల్లోనే అన్నదాతల పట్ల కాంగ్రెస్ వ్యవహరిస్తున్న కక్షపూరిత వ్యవహారం బయటపడిందనిబీఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌అన్నారు. తాను ఎంపీగా ఉన్న 2014-2019 మధ్యకాలంలోనే కరీంనగర్ స్మార్ట్‌సిటీ హోదా.. రూ.వెయ్యి కోట్ల నిధులు తెచ్చానని, రహదారులు, రైల్వేలైన్లు, ఇతర ఎన్నో అభివృద్ధి పనులు చేశానని తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అభివృద్ధికే పట్టం గట్టి, తెలంగాణ రక్షణ కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కరీంనగర్ రూరల్ మండలంలోని చామన్‌పల్లిలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో వినోద్‌కుమార్ ప్రసంగించారు. రూతులు అవస్థలు పడొద్దని రైతుబంధు పథకానికి రూపకల్పన చేసింది బీఆర్ఎస్ అని, ఇలా పెట్టుబడినిచ్చిన ప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేదని అన్నారు. రైతులకు నార్లు పోసేప్పుడు ఇవ్వాల్సిన రైతుబంధు వరి కోతల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరకొరగా ఇస్తోందని, రైతుబీమా అమలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో ఎండిపోయిన ప్రాజెక్టులు, చెరువులు కండ్ల ఎదుటే కనిపిస్తున్నాయని అన్నారు. ఆ ప్రభుత్వ అసమర్థతతోనే రాష్ట్రంలో కరువు వచ్చిందన్నారు. నదుల అనుసంధానం పేరుతో కేంద్రంలోని బీజేపీ కుట్ర చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. బండి సంజయ్ ఎప్పుడైనా తెలంగాణ కోసం ఒక్క మాట మాట్లాడలేదని, కనీసం ఒక్క గుడి, బడి కూడా తేలేదని విమర్శించారు. పార్లమెంట్ లో ఏనాడు బండి మాట్లాడలేదన్నారు. నలుగురు బీజేపీ ఎంపీలు, ముగ్గురు కాంగ్రెస్ ఎంపీలు గెలిచి ఒక్క సారి కూడా నవోదయ పాఠశాల కోసం ఒక్క మాట మాట్లాడలేదని చెప్పారు. కానీ బీఆర్ఎస్ సర్కారు కరీంనగర్‌లో రూ.50కోట్లతో తిరుమల తిరుపతి దేవస్థానానికి పునాదులు వేసిందని, కొండగట్టు ఆలయానికి 334 ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరించిందన్నారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు, పదేండ్లు అధికారంలో ఉండి కేంద్రం నుంచి తెలంగాణకు రూపాయి ఇవ్వని బీజేపీ తగిన గుణపాఠం చెప్పి ఈ ఎన్నికల్లో తనను భారీమెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయనవెంట కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సహా బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

వాణినికేతన్ విజయకేతనం



నవతెలంగాణ - కరీంనగర్

పదవ తరగతి ఫలితాల్లో స్థానిక మంకమ్మతోటలోని వాణినికేతన్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జీపీఏ గ్రేడ్‌ను సాధించిడంతో పాటు వంద శాతం ఉత్తీర్ణతతో గగనతలంలో విజయపతకాన్ని ఎగరవేశారని పాఠశాల డైరెక్టర్ పి.రేణుక తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 52శాతం విద్యార్థులు 9 జీపీఏ అఖండ విజయం సాధించి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నిలిచారన్నారు. డి.శశాంక్, ఎం.భువనవిజయ్, కే.కశ్యపవర్ధ, ఎస్.సాయిలాస్య 10జీపీలు సాధించారని తెలిపారు. విలువలతో కూడిని విద్యకే ధ్యేంగా ఉంటూ సమాజాభివృద్ధికి తోడ్పడే విధంగా అప్రతిహతంగా ముందుకు దూసుకెళ్తూ విద్యార్థులను తీర్చిదిద్దడం వాణినికేతన్ ప్రత్యేకత అన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

పదోతరగతి ఫలితాల్లో రత్నం ప్రభంజనం



నవతెలంగాణ - కరీంనగర్

పదవ తరగతి ఫలితాల్లో స్థానిక విద్యానగర్‌లోని రత్నం పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జీపీఏ గ్రేడ్‌లను సాధించి ప్రభంజనం సృష్టించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కే.రమేష్, ప్రిన్సిపాల్ కే.ప్రవీణ్ తెలిపారు. మంగళవారం పాఠవాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ 11 మంది విద్యార్థులు 10జీపీఏ, 17 మంది విద్యార్థులు 9.8జీపీఏ, 13 మంది విద్యార్థులు 9.7జీపీఏ ఆపైన ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. పాఠశాల వ్యవస్థాపకులు కే.రత్నయ్య, పాఠశాల కరస్పాండెంట్ కే.రమేష్, ప్రిన్సిపాల్ కే.ప్రవీణ్ ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ఈ అద్భుత ఫలితాల సాధనలో తోడ్పడిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం 10జీపీఏ సాధించడం తమ పాఠశాలలో ఒక ఆనవాయితీగా మారిందని పేర్కొన్నారు.

లారెల్ విద్యార్థుల విజయదుందుబి

నవతెలంగాణ - కరీంనగర్



పదోతరగతి ఫలితాల్లో సప్తగిరికాలనీలోని లారెల్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జీపీఏ సాధించి విజయకేతనం ఎగరవేశారని పాఠశాల కరస్పాండెంట్ బి.వెంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ బి.మంజులరావు తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 10 విద్యార్థులు 10జీపీఏ, 10 మంది విద్యార్థులు 9.8జీపీఏ సాధించినట్లు తెలిపారు. 41 మంది విద్యార్థులు 9 జీపీఏకు పైగా సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ఈ అద్భుత ఫలితాల సాధనలో తోడ్పడిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

కాకతీయ విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ - కరీంనగర్



నగరంలో కట్టరాంపూర్‌లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాల విద్యార్థులు ఎస్ఎస్సీ ఫలితాలలో వరుసగా 10జీపీఏ సాధించి విజయకేతనం ఎగురవేశారు. మంగళవారం విడుదలైన ఎస్ఎస్సీ - 2024 ఫలితాలలో ఇద్దరు విద్యార్థులు ఔషా శ్రీనివాసన్, కె.శశాంక్ 10జీపీఏతో, ముగ్గురు విద్యార్థులు హేమంత్, ఎ.శివాని, నందిని 9.8 జీపీఏతో మొత్తంగా 13 మంది విద్యార్థులు 9.0 జీపీఏ సాధించారని పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ తెలిపారు. పాఠశాల నుండి పబ్లిక్ పరీక్షలకు హాజరైన విద్యార్థులు అందరూ ఉత్తీర్ణతతో 100శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఉత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులను అభినందించారు. సహకరించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ దశరథం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌ని ఓడించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

నవతెలంగాణ - జమ్మికుంట


కరీంనగర్ ఎంపీ స్థానం బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌ని ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో కాంగ్రెస్ నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఐదు సంవత్సరాల నుండి ఇక్కడ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. మతాల పేరుతో రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి సీపీఐ(ఎం) మద్దతు ఇస్తున్నదని. కరీంనగర్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్‌రావుకు ఓటు వేసి మంచి మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.


బహిరంగ సభలో ప్రసంగిస్తున్న మిల్కూరి వాసుదేవరెడ్డి

రాష్ట్రస్థాయిలో 135 అత్యధిక 10జీపీఏలతో అల్ఫోర్స్ ప్రభంజనం

- అత్యుత్తమ బోధనతోనే అగ్రశేణి ఫలితాలు

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి



విద్యార్థులను అభినందిస్తున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్

అత్యుత్తమ బోధన ద్వారా అగ్రశేణిలో ఫలితాలను సాధించవచ్చని, ఉజ్వల భవిష్యత్తుకు పునాది అని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రెనిటాట్స్ ప్రాంగణంలో 10వ తరగతి ఫలితాలలో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ 10 జిపిఏలు సాధించడం పట్ల ఏర్పాటు చేసిన విజయోత్సవ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌కు చెందిన అత్యధిక 135 మంది విద్యార్థులు 10జిపిఏ సాధించడం చాలా గొప్ప విషయమని తెలుపుతూ జిల్లాలో అగ్రగామిగా కొనసాగటం చాలా స్ఫూర్తిదాయకమన్నారు. అత్యుత్తమ ఫలితాలకు అల్ఫోర్స్ నిర్వచనమని చెప్పారు. 139 మంది విద్యార్థులు 9.8 జిపిఏ సాధించారని, 113 మంది విద్యార్థులు 9.7 జిపిఏ సాధించారని తెలిపారు. 1140 మంది విద్యార్థులకు 747 మంది విద్యార్థులు 9జిపిఏ ఆపై మార్కులు సాధించడం విశేషం అన్నారు. ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఐఐటి-జెఈఈ (మెయిన్) ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రస్థాయి ఉత్తమ మార్కులను వివిధ విభాగాల్లో ప్రశంసనీయ ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారని చెప్పారు. అత్యధిక స్థాయిలో 10 జిపిఏలు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తు విజేతలందరికి పుష్పగుచ్ఛాలను అందజేసి, అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని అకాక్షించారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ ప్రోత్సాహాన్ని అందిస్తున్న తల్లిదండ్రులకు, విజయపరంపరను కొనసాగించడానికి అహర్నిశలు కృషిచేస్తున్న ఉపాధ్యాయులకు సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారమిత విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ



నవతెలంగాణ - కరీంనగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదోతరగతి వార్షిక ఫలితాల్లో పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. పారమిత స్టేట్ సిలబస్ కేవలం పారమిత ఉన్నత పాఠశాలలోనే ఉన్నది. ఈ ఫలితాలు కేవలం పారమితకు సంబంధించిన ఒకే పాఠశాలది. మొత్తం 210 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 24 మంది విద్యార్థులు 10 జీపీఏ, 20 మంది విద్యార్థులు 9.8 జీపీఏలు సాధించారు. 210 మంది విద్యార్థులల్లో 37 శాతం విద్యార్థులు 9.5 జీపీఏ, 61 శాతం విద్యార్థులు 9 ఆపై జీపీఏ, 85 శాతం విద్యార్థులు 8 జీ.పీ.ఏలు సాధించారు. ఆంగ్ల భాషలో 9 ఆపైన జీపీఏలు 88 శాతం మంది విద్యార్థులు సాధించి ఆశ్చర్యకరమైన అత్యుత్తమ ఫలితాలను సాధించారు. పారమిత విద్యాసంస్థలలో నైపుణ్యాలకు పెద్దపీట వేసి ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని తట్టుకునే విధంగా విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతామని చైర్మన్ తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనుకర్‌రావు, రశ్మిత ప్రసాద్, రాకేష్, ప్రాచీ, వినోదరావ్, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, ఉపాధ్యాయలు అభినందించారు. పాఠశాలకు ఉత్తమ సహకారాన్నందించిన తల్లిదండ్రులకు చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.

పదో తరగతి ఫలితాలలో సిద్ధార్థ ప్రభంజనం

32 మంది విద్యార్థులకు 10జీపీఏ

విద్యాసంస్థల చైర్మన్ శ్రీపాల్‌రెడ్డి



నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ మంకమ్మతోట, భగత్‌నగర్ సిద్ధార్థ విద్యా సంస్థల విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో విజయభేరి మోగించారు. 32 మంది విద్యార్థులు 10 జీపీఏ, 21 మంది విద్యార్థులు 9.8 జీపీఏ సాధించగా, 176 మంది విద్యార్థులు 9 జీపీఏ అంతకన్నా ఎక్కువ పాయింట్లు సాధించి పాఠశాల కీర్తిని నలుదిశల చాటారు. ఇందులో భగత్‌నగర్ నుండి 101 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 19 మంది విద్యార్థులు 10 జీపీఏ, ఆరుగురు విద్యార్థులు 9.8 జీపీఏలు సాధించగా 67 మంది విద్యార్థులు 9 జీపీఏ అంతకన్నా ఎక్కువ పాయింట్లు సాధించారు. అదే విధంగా మంకమ్మతోట క్యాంపస్ నుండి 206 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 13 మంది విద్యార్థులు 10 జీపీఏ, 15 మంది విద్యార్థులు 9.8 జీపీఏలు సాధించగా, 109 మంది విద్యార్థులు 9 జీపీఏ అంతకన్నా ఎక్కువ పాయింట్లు సాధించి విజయకేతనం ఎగురవేసారు. ఈ విద్యాసంవత్సరం మొత్తం 307 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, 99శాతం ఉత్తీర్ణతతో విజయ ప్రభంజనం సృష్టించారు. ఈ ఫలితాల పట్ల పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్‌రెడ్డి హర్షం వ్యక్తపరుస్తూ, ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికి పేరు, పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విజయదుందుబి



నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ జ్యోతినగర్‌లోని సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు మంగళవారం ప్రకటించిన 10వ తరగతి ఫలితాలలో 100శాతం ఉత్తీర్ణులైనట్లు పాఠశాల చైర్మెన్ సీహెచ్.శ్రీనివాసరావు తెలిపారు. గర్రెపల్లి సాత్విక రాణి 10 జీపీఏ, చింతపల్లి శ్రాగ్వి 9.8 జీపీఏ, పల్లెర్ల రోహిత్ 9.7 జీపీఏ, సజ్జన శ్రేయాస్ 9.7జీపీఏ, సీహెచ్.దీయ 9.5జీపీఏ, జి.అఖిల 9.5జీపీఏ, 9.0. జీపీఏపైన 21మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఉత్తర్ణత సాధించిన విదార్థులను పాఠశాల చైర్మన్ సిహెచ్.శ్రీనివాస్‌రావు, డైరెక్టర్ సిహెచ్.నీలిమ, ఉపాధ్యాయులు పుష్పగుచ్చాలతో అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
10
జగిత్యాల
బుధవారం | మే 1, 2024 | www.navatelangana.com

పది ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న కరెస్పాండెంట్, డైరెక్టర్, ప్రిన్సిపాల్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

పదో తరగతి ఫలితాల్లో జిల్లాలోని ప్రముఖ విద్యా సంస్థ అయిన శ్రీ చైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పది ఫలితాల్లో ఐదుగురు విద్యార్థులు 10/10 జీపీఏ, 9.8 జీపీఏ పైన 11 మంది విద్యార్థులు, 9.0 జీపీఏపైన 44 మంది విద్యార్థులు సాధించారు ఈ సందర్భంగా కరెస్పాండెంట్ గంగారెడ్డి, డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపల్ గంగాధర్, వైస్ ప్రిన్సిపల్ శ్రీదేవి, గైడ్ నరసయ్యలు అభినందించారు.



పీసీఆర్ ఎస్ఐ రమేష్‌ను సన్మానిస్తున్న అదనపు ఎస్పీ

విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం

- అదనపు ఎస్పీ వినోద్ కుమార్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

విధి నిర్వహణలో అందరి మన్ననలు పొంది ఉద్యోగ విరమణ పొందిన పీసీఆర్ ఎస్ఐ రమేష్‌నుశాలువా, పులమాలలతో అదనపు ఎస్పీ వినోద్‌కుమార్ ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. మంగళవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాల యంలో జరిగిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొని అదనపు ఎస్పీ మాట్లాడారు. ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణ మన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. సుమారు 41 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఎస్.ఐ రమేష్ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ జానీమియ, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ రఫీక్ ఖన్, ఆర్ఎస్ఐలు కృష్ణ, వినోద్‌రెడ్డి, పీసీఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో చల్మెడ ప్రచారం



మాట్లాడుతున్న చల్మెడ లక్ష్మీనరసింహస్వామి

నవతెలంగాణ-మేడిపల్లి

మేడిపల్లి మండలంలోని కట్లకుంట, తొంబరావుపేట, గుండ్లపల్లి, పోరుమల్ల గ్రామాలలో మంగళవారం బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రచారం నిర్వహించారు. కట్లకుంట, తొంబరావుపేట గ్రామాల్లోని ఉపాధి హామీ కూలీలతో కాసేపు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరిట ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలంటే మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం పోరుమల్ల గ్రామంలోని రేణుకా మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు ప్రవీణ్, రత్నాకర్‌రావు, గంగారెడ్డి, తిరుపతి, ఎంపీటీసీ రాజేశ్వర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు భూమయ్య, నాయకులు అంగడి ఆనంద్, రావు శ్రీనివాసరావు, ఎంపీటీసీ పన్నాల లావణ్య రాజేశ్వర్ రెడ్డి, హైమద్, అంకం సాగర్, వైస్ ఎంపీపీ దొంతి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎల్లమ్మ పట్నాలకు హాజరైన నాయకులు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి, ఎమ్మెల్సీ రమణ

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాలరూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో ఎల్లమ్మ పట్నాలు కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజీరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్, మాజీ మంత్రి రాజేశం గౌడ్, మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి హాజరై ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సభా ప్రాంగణాన్ని పరిశీలించిన జీవన్ రెడ్డి



ఏర్పాట్లు పరిశీలిస్తున్న జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ- కోరుట్ల

నేడు కోరుట్ల పట్టణంలో సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ సందర్భంగా ఏర్పాట్లును కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. సమావేశాన్ని ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ఉన్నారు.

అందరికీ 'ఆదర్శ'ంగా విద్యార్థులు

నవతెలంగాణ మేడిపల్లి



మేడిపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ (ఆదర్శ పాఠశాల) విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో 10 జీపీఏను కే. వైష్ణవి మండల మొదటి ర్యాంకుగా నిలిచారు. ద్వితీయంగా 9.8 జీపీఏ సిహెచ్ సంజన నిలిచారు. విద్యార్థుల 100శాతం ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపల్ రాజేందర్ హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థులను పలువురు అభినందించారు.

భూ కబ్జా చేసిన వారే పార్టీని వీడారు

- ఐదు సార్లు ఓడిపోయిన నేనే ఎమ్మెల్యే అన్నట్లు జువ్వాడి తిరుగుతున్నాడు.
- ఎన్నికల ప్రచార మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం



మాట్లాడుతున్న విద్యాసాగర్ రావు

భూములు కబ్జాలు చేసి వాటిని కాపాడుకోవడానికి ఇల్లీగల్ పనులు చేసిన వారే ఇప్పుడు పార్టీలు మారుతున్నారని అవి ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మకపేట, డబ్బా, ఎర్రపూర్, గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకరు కబ్జా చేసిన భూములు కాపాడుకోవడానికి మరొకరు, అవిశ్వాస తీర్మానం పెట్టి డబ్బులు తీసుకోవడానికి ప్రయత్నాలు చేసి పార్టీ మారారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఎన్నోసార్లు పోటీ చేసి ఓడిపోయి ఇప్పుడు నేనే ఎమ్మెల్యేను అనే రీతిలో జువ్వాడి వర్గీలు ఉన్నారని విమర్శించారు. ప్రభుత్వం మారినంత మాత్రాన ఏదో జరిగిపోతుంది అనే ఉద్దేశంతో పార్టీలు మారుతున్నారని అన్నారు. పార్టీలు మారిన వారంతా ఆకాశవాదులని ఇప్పుడున్న వారే పార్టీ జెండా మోసే నాయకులని అన్నారు. రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడు శిష్యుడని ఇప్పుడేమో సోనియా అమ్మ అంటూ పబ్బం గడుపుతున్నాడని విమర్శించారు. తాము అధికారంలో ఉన్నప్పుడే డబ్బా గ్రామానికి రెండు టేన్ హెచ్‌పి మోటర్లు ఇచ్చినట్టు తెలిపారు. పదేండ్లల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని పిలుపు నిచ్చారు. తనకు రాజకీయ భవిష్యత్తును ఇచ్చింది ఇబ్రహీంపట్నం మండలమేనని గుర్తు చేశారు. తన కొడుకుని కూడా ఆశీర్వదించి ఎమ్మెల్యేగా చేశారని, మీ వెంటే నేను ఉంటానని మీ అవసరాలను తీర్చడానికి ఎల్లవేళలా పని చేస్తానని విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చిన్నారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎలాల దశరథ్ రెడ్డి, నాయకులు నేమూరి సత్యనారాయణ, తోకల డేవిడ్, సుంకరి రాజేష్, కోటి అరుణ్, ఎలుక అశోక్ గౌడ్, కోటి రాజారెడ్డి, పాల్గొన్నారు.

నర్సరీలలో మొక్కలను అందుబాటులో ఉంచాలి

జగిత్యాల అదనపు కలెక్టర్ దివాకర

నవతెలంగాణ-జగిత్యాలటౌన్



పరిశీలించిన పరిశీలిస్తున్న అదనపుల కలెక్టర్

నర్సరీలలోని మొక్కలను వచ్చే హరితహారం కార్యక్రమం లోగా నాటేందుకు సిద్ధం ఉంచాలని, నిరంతర పారిశుధ్య కార్యక్రమం కొనసాగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం మెట్‌పల్లి మండలంలోని పలు గ్రామాలలో నర్సరీలు, అమ్మఆదర్శ పాఠశాలల పనులు, తదితర కార్యక్రమాలను ఆయన పరిశీ లించారు. పెద్దాపూర్ తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించారు. నిర్మాణంలో ఉన్న స్కూల్ భవనాల పనులను త్వరగా పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నాటికి విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా చింతల్‌పేట, చెవుల మద్ది, వెల్లుల గ్రామపంచాయతీలో నర్సరీలను, రోడ్లను, డ్రైనేజీలను పరిశీలించారు. ప్రతి నర్సరీలో 100 శాతం మొక్కలు బతికించే విధంగా ప్రతిరోజు మొక్కలకు నిరంతరం వాటరింగ్ చేయాలన్నారు. అదే విధంగా గత రెండు వారాలుగా జరుగుతున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలోని అన్ని రోడ్లను డ్రైనేజీలను నిరంతరం శుభ్రపరచాలన్నారు. చలివేంద్రాలలో పరిశుభ్రమైన నీటిని పోయించాలని, పశువుల తొట్లలో పరిశుభ్రమైన నీటిని ఉంచాలని తెలిపారు. హీట్ వేవ్స్ దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వారి వెంట డీపీవో దేవరాజ్, ఎంపీవో మహేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నారాయణ, రవి, ఫీల్డ్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

- నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సాధారణ పరిశీలకురాలు అలిస్ వాజ్ ఆర్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్



పరిశీలిస్తున్న సాధారణ పరిశీలకురాలు అలిస్ వాజ్ ఆర్

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పకడ్బందీగా చేప ట్టాలని నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సాధారణ పరిశీలకురాలు అలిస్ వాజ్ ఆర్ అన్నారు. మంగళవారం కోరుట్ల, జగిత్యాల శాసనసభ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలు, రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యుషన్ కేంద్రాలను ఆమె పరిశీలించి మాట్లాడారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. కోరుట్ల నియోజకవర్గం పరిధిలోని ఎస్ఎఫ్ఎస్. హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఈ.వి.ఎం. స్ట్రాంగ్ రూమ్‌లను రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యుషన్ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 5 పోలింగ్ కేంద్రాలను, పైడి మడుగు గ్రామీణ ప్రాంతంలోని పోలింగ్ కేంద్రాలను, కోరుట్ల పట్టణంలోని గౌతమ్ హై స్కూల్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోని పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో ఆనంద్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం జగిత్యాల గ్రామీణ మండలం చలిగల్ ప్రభుత్వ ప్రైమరీ స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్‌లలోని పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో పి. మధుసూధన్‌తో కలిసి పరిశీలించారు. జగిత్యాల పట్టణంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యుషన్ కేంద్రాన్ని, కమిషనింగ్ హాల్‌ను పరిశీలకురాలు పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో ఆమె వెంట సంబంధిత ఆర్డీవోలు ఆనంద్ కుమార్, మధుసూదన్, తహసీల్దార్లు కిషన్, రాం మోహన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గ్రూప్ 1 పకడ్బందీగా నిర్వహించాలి



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అధికారులు

నవతెలంగాణ జగిత్యాలటౌన్

గ్రూప్1 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్ష కేంద్రాలలో సదుపాయాల కల్పన వివరాలు సమర్పించాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి నికోలస్ అన్నారు. మంగళవారం జిల్లాల నోడల్ అధికారులు, పోలీస్ నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ 9న జరుగనున్న గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు పరీక్ష కేంద్రాలను ఇప్పటికే గుర్తించామని, ఆయా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, సీటింగ్, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, సీసీ కెమెరాలు తదితర ఏర్పాట్లపై చెక్ లిస్ట్ ప్రకారం ఆర్డీఓలు పరిశీలించి నివేదికలు పంపించాలని తెలిపారు. పరీక్ష సమయంలో అభ్యర్థులను విస్తత తనిఖీ చేయడం, ఎలాంటి వస్తువులు అనుమతించడం జరగదని వివరంగా తెలియజేశారు. కమీషన్ ఆదేశాల మేరకు పరీక్షను సజావుగా నిర్వహించాలని తెలిపారు. బందోబస్తు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని తెలిపారు. వీడియో సమావేశం అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లాలో 31 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందులో జగిత్యాలలో 26, కోరుట్లలో 4, జేఎన్టీయూలో ఒకటి ఏర్పాటుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. ఆయా కేంద్రాలను ఆర్డీఓలు పరిశీలించి నివేదికలను రేపటిలోగా చెక్ లిస్ట్ ప్రకారం సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు పి.మధుసూదన్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వంబర్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో సేవలు మరువలేనివి

నవతెలంగాణ-సారంగాపూర్



ఎంపీడీవోను సన్మానిస్తున్న కార్యాలయ సిబ్బంది

మండల పరిషత్ అభివృద్ధి ధికారి వాసాల వెంకటేశం సేవలు మరువలేనివని పలువురు పేర్కొన్నారు. మంగళవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పదవి విరమణ పొందిన ఎంపీడీవో వెంకటేశం దంపతులను కార్యాలయ సిబ్బంది పూల మాలలు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. పదవి విరమణ పొందిన వెంకటేశం తన శేష జీవితం ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో హాయిగా సాగాలని ఆకాంక్షించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పది ఫలితాల్లో ఇబ్రహీంపట్నం విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

మంగళవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో ఇబ్రహీంపట్నం మండలం టాపర్‌గా గోధుర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని శృతి నిలిచింది. మోడల్ స్కూల్ విద్యార్థులు జీ. ప్రణయ్ 9.5, కే. శ్యాం కుమార్ 9.5, జి. హరిణి 9.5, నివేద, 9.5, నచ్చికెత్9.3 ,ఆర్ భాను శ్రీ 9.3, బి హంసిని 9.2, డి ధరణి 9.2, అభిషేక్ 9.2, ఇంకా చాలామంది విద్యార్థులు ప్రత్యేక మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ దాసరి నవీన్ పేర్కొన్నారు.

ఎమ్మెల్యే సంజయ్ ప్రత్యేక పూజలు



అనంతరం కార్యకర్తలతో సంజయ్

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ శ్రీ వెంకటేశ్వరస్వామి లక్ష్మి కళ్యాణ మహోత్సవంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, దొంతుల తుకారం, దోమకొండ రాజన్న, మామిడి సురేష్ రెడ్డి, తోకల శేఖర్, గౌండ్ల అంజన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కంట్రోల్ రూం, 1950 ఫిర్యాదుల పరిశీలన



పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలన అధికారిణి

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, ఎన్నికల కంట్రోల్ రూం, 1950 ఫిర్యాదుల విభాగాలను జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాతో కలిసి నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సాధారణ పరిశీలకురాలు అలిస్ వాజ్ ఆర్‌లు పరిశీలించారు. వారి వెంట అదనపు కలెక్టర్ పి.రాంబాబు, ఆర్డీఓ జగిత్యాల పి.మధుసూదన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంతరావు, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్. భీమ్‌కుమార్, ఎన్ని కల విభాగం పర్యవేక్షకులు హకీమ్ పాల్గొన్నారు.

పది ఫలితాల్లో 'నలంద' ప్రభంజనం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

పదో తరగతి ఫలితాలలో నలంద హైస్కూల్ వాణి నగర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ముగ్గురికి 10 జీపీఏ, 9 జీపీఏకి పైగా 14 గురికి, 8జీపీఏకి పైగా 32 గురికి, 7 జీపీఏకి పైగా 52 గురికి రాగా, 52 మంది విద్యార్థులు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

వ్యవసాయ అధికారి దీపిక



వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులు అధికారులు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి దీపిక కోరారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని భవనంలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు శాస్త్రవేత్తలు పలు సూచనలు చేశారు. పచ్చి రొట్ట ఎరువులసాగు వేసవిలో కూరగాయల సాగు. నేల సాగు పరీక్ష పద్ధతులపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. మట్టి పరీక్ష నమూనాల సేకరణ పద్ధతి, సమస్యాత్మక నేలల పునరుద్ధరణ, నివారణ చర్యల పైన వేసవిలో కూరగాయల సాగు విధానంపై అవలంబించవలసిన పద్ధతులపై శాస్త్రవేత్తల ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ అనిత. డాక్టర్ సుకృత్‌కుమార్, వ్యవసాయ అధికారి దీపిక, వ్యవ సాయ విస్తీర్ణ అధికారులు శ్యామ్ కుమార్, నరేష్, రవళిక రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-కథలాపూర్

మండలంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారంటీలపై ప్రజలకు వివరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-కథలాపూర్



కథలాపూర్ మండలంలోని భూషణరావుపేట గ్రామంలో డీసీఎ వ్యాన్, బైక్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. హిమాయత్‌నగర్‌పల్లెకు చెందిన అరవింద్ బైక్‌పై జగిత్యాలకు వెళుతుండగా, జగ్గయ్య సాగర్ నుంచి చింతకుంట వెళ్తున్న డీసీఎం ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. ఈఘటనలో అరవి ంద్‌కు తీవ్ర గాయలయ్యాయి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రాజన్న సిరిసిల్ల
బుధవారం | మే 01, 2024 | www.navatelangana.com

'పది'లో 100శాతం ఉత్తీర్ణతతో విజ్ఞాన్ ప్రభంజనం

నాలుగు 10 జీపీఏ సాధించిన విద్యార్థులు



CHINTHA RISHWANTH. HT.No.2414102515. 10GPA



KAMIDI SAHITHI. H.No. 2414102433. 10GPA



SHAIK ALIYA SHIREEN. H.N 2414102507.10GPA



KANAMENI RESHMITHA. H.No. 2414102573. 10GPA

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 4గురు విద్యార్థులు 10 జీపీఏ సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ లతీఫ్ మాట్లాడుతూ 45 మంది విద్యార్థులు పాఠశాల నుండి పరీక్షలు రాయడం జరిగిందన్నారు. మండలంలోని 4గురు విద్యార్థులు చింత రిశ్వంత్, కామిడి సాహితి, కానమేని రేష్మిత, షేక్ అలియా షహరీన్‌లు 10 జీపీఏ సాధించారన్నారు. 9.8 ఐదుగురు, 9.7 ఆరుగురు, 9.5 తొమ్మిది మంది, 9.2 ఇద్దరికి, 9.0 నలుగురికి రావడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం మా పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణతలు సాధిస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో, మంచి నాణ్యమైన విద్యను అభ్యసించడం జరుగుతుందన్నారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు కరస్పాండెంట్ లతీఫ్, ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్, డైరెక్టర్లు నాయిమా, ఆషఉలు అభినందించారు.

కామ్రేడ్ సామల మల్లేశం మృతి తీరనిలోటు

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : సీపీఐ సీనియర్ నాయకుడు సామల మల్లేశం మృతి కార్మికలోకానికి, పార్టీకి తీరని లోటని జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో సీపీఐ సీనియర్ నాయకుడు సామల మల్లేశం మృతిచెందాడు. ఆయన కుటుంబ సభ్యులను మంగళవారం చాడ వెంకట్‌రెడ్డి పరామర్శించారు. సామల మల్లేశం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయిని చెరువులో వేలాది మంది ప్రజలను సమీకరించి ఇండ్ల స్థలాల కోసం నిరంతరం పోరాటం కొనసాగించి స్థలాలు ఇప్పించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. మూడు దశాబ్దాలుగా కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసి జైలు జీవితం కూడా అనుభవించారన్నారు. అలాంటి గొప్ప నాయకుడు కోల్పోవడం కార్మిక వర్గానికి తీరని లోటని అన్నారు. ఆయనతో పాటు సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, జిల్లా కార్యవర్గ సభ్యులు పంతం రవి, కడారి రాములు, అజ్జ వేణు, మీసం లక్ష్మణ్, సోమ నాగరాజు, నల్ల చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

'పది'లో జిల్లాకు మూడో స్థానం

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్

పదో తరగతి పరీక్షల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాకు మూడోస్థానంలో నిలిచింది. జిల్లాలో బాలురు 3079, బాలికలు 3391 ఉండగా మొత్తం 6470 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ తెలిపారు. బాలురు 97.43శాతం, బాలికలు 99.03శాతం మొత్తం 98.27శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం రాష్ట్ర సగటున ఉత్తీర్ణత 91.31 శాతం ఉందని, రాజన్న సిరిసిల్ల జిల్లా 98.27శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో మూడవ స్థానం సాధించింది అన్నారు. గత సంవత్సరం 94.37శాతం ఉత్తీర్ణతతో ఆరవ స్థానం సాధించిన జిల్లా ఈ సంవత్సరం మూడవ స్థానం పొందడం సంతోషకరంగా ఉందని ఆయన తెలిపారు.

3న రాష్ట్ర ముఖ్యమంత్రి సిరిసిల్లకు రాక

నవతెలంగాణ - సిరిసిల్ల : ఈ నెల 3న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల బహిరంగ సభలో పాల్గొంటారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం పేర్కొన్నారు. అలాగే బుధవారం మే డే సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్లలో వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 3న పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి పర్యటనపై కాంగ్రెస్ నేతలతో సమీక్ష సమావేశం ఉంటుందని తెలిపారు. సమీక్ష సమావేశంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు పాల్గొంటారని పేర్కొన్నారు.

రెయిన్‌బో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన పదోతరగతి ఫలితాలలో రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. హాజరైన 16 మంది విద్యార్థులలో నలుగురు విద్యార్థులు 10 జీపీఏ, ఇద్దరు 9.8, ఇద్దరు విద్యార్థులు 9.7, మరో ఆరుగురు విద్యార్థులు 9.0 జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ నాగుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉన్నారు.

పదోతరగతిలో చొప్పదండి 94.34 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ - చొప్పదండి : మంగళవారం వెలువడిన పదోతరగతి పరీక్ష ఫలితాలలో చొప్పదండి మండలం 94.34శాతం ఉత్తీర్ణత సాధించినట్టు మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ తెలిపారు. 495 మందికి పరీక్ష రాయగా 467 మంది పాస్ అయ్యారు. 28మంది ఫెయిల్ అయ్యారు. మండలంలో 10జీపీఏ ఐదుగురు, 9.8 ఐదుగురు సాధించారు. ప్రభుత్వం పాఠశాలల్లో జెడ్‌పీహెచ్‌ఎస్ కాట్నపల్లి, జెడ్‌పీహెచ్‌ఎస్ గుమ్లాపూర్, టీఎస్ మోడల్ స్కూల్ 100శాతం ఉత్తీర్ణత సాధించగా, ప్రయివేటు పాఠశాలలు శ్రీ కృష్ణవేణి, వీణాదారి హై స్కూల్, లిటిల్ హైలాండ్ పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లుగా తెలిపారు.

'పది' ఫలితాల్లో సత్తాచాటిన సరస్వతి

నవతెలంగాణ - రామడుగు : పదో తరగతి ఫలితాల్లో వెలిచాల సరస్వతి హైస్కూల్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణతతో మండలంలో సత్తాచాటినట్లు హెచ్‌ఎం ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. తమ స్కూల్కు చెందిన దుబ్బాక రాంచరణ్ 10, వీర అక్షిత, దైవాల మణిదీప్ 9.8 జీపీఏ సాధించినట్టు ఆయన పేర్కొన్నారు. 29 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 9 జీపీఏ పైన 15 మంది, 8 జీపీఏ పైన 11 మంది, మరో ముగ్గురు 7 జీపీఏ పైన సాధించినట్లు ఆయన వివరించారు.

వందశాతం ఉత్తీర్ణతతో ఎలగందల్ మోడల్ స్కూల్

నవతెలంగాణ - కొత్తపల్లి : పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఎలగందల్ మోడల్ స్కూల్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. 99 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందరు ఉత్తీర్ణులయ్యారు. ఆరుగురు విద్యార్థులు బాకారపు అఖిల, కొండపల్లి సారధి, నర్సింగోజు దేవిశ్రీసత్య, పెందోట సృజనశ్రీ, పురుషోత్తం ఐశ్వర్య, తాటికొండ అశ్విత 10 జీపీఏ, ఐదుగురు విద్యార్థులు 9.8 జీపీఏ, ఎనిమిది మంది విద్యార్థులు 9.7 జీపీఏ, 13మంది విద్యార్థులు 9.5 జీపీఏ, ఏడుగురు విద్యార్థులు 9.3 జీపీఏ, 56 మంది విద్యార్థులు 9కి పైగా జీపీఏ సాధించారని ప్రిన్సిపాల్ వి.సరిత తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ వి.సరిత, డీఈఓ జనార్దన్‌రావు, ఎంఈఓ మధుసుధనాచారి, ఉపాధ్యాయులు అభినందించారు.

పదోతరగతి ఫలితాలలో సిఓఈ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - తిమ్మాపూర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదో తరగతి ఫలితాలలో కరీంనగర్ కార్పొరేషన్ పరిధి అలుగునూరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రం విద్యార్థులు 100శాతం ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జి. దేవేందర్ తెలిపారు. 142 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. అలాగే అత్యధికంగా 20 మంది విద్యార్థులు 10 జీపీఏ పొందినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ దేవేందర్ అభినందించారు.

రుద్రవరంలో బీఆర్‌ఎస్ ప్రచారం

నవతెలంగాణ - వేములవాడ : వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు హరికృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం పార్లమెంటు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు కష్టాలు పడుతున్నారని, 24 గంటలు కరెంటు రావట్లేదని, నీటి కరువు ఏర్పడిందని అన్నారు. ఢిల్లీలో తెలంగాణ గళం వినిపించాలంటే వినోద్ కుమార్‌తోనే సాధ్యమని గుర్తు చేశారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ - రుద్రంగి

రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ 3న రుద్రంగి లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు బహిరంగ సభకు వస్తున్నట్టు తెలిపారు. మహిళలు గ్రామ ప్రజలు రైతులు బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. జెడ్పీటీసీ గట్ల మీనయ్య, మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోనే మోడల్ స్కూల్ విద్యార్థులు ఫస్ట్



నవతెలంగాణ - ముస్తాబాద్

మండలంలోని నామాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థులు పదో తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించి జిల్లాలోని మొదటి ర్యాంకుగా నిలిచారు. మొత్తం 99 విద్యార్థులు పరీక్ష రాయగా, 99 మంది విద్యార్థులు ఉతీర్ణు య్యారు. ఉత్తీర్ణత శాతం 100 . ఉత్తీర్ణులైన వారిలో మోతే శివమణి (ముస్తాబాద్) కారెడ్ల వేరోనిక (చికోడ్)ఆదే లహరిక (గూడెం) విద్యార్థులు పదికి పది జీపీఏ సాధించగా ,9.8 జిపిఏ ఇద్దరు విద్యార్థులు ,9.7 నలుగురు విద్యార్థులు ,9.5 జిపిఏ ను 9 మంది విద్యార్థులు మొత్తంగా 9 మరియు అంతకంటే ఎక్కువ జీపీఎ సాధించినటువంటి విద్యార్థులు 38 మంది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు. అదేవిధంగా ఆవునూరు ప్రభుత్వ పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించి జిల్లాలోని అత్యుత్తమ ఫలితాలను సాధించింది.

మృతికి కారణమైన వ్యక్తికి ఐదేండ్ల జైలు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బొమ్మెర అంజయ్య మృతికి కారణమైన రంగు నాగరాజురకు సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ ప్రేమలత 5ఏండ్ల జైలు శిక్షతో పాటు రూ.2వేల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెల్లడించినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గొల్లపల్లి గ్రామానికి చెందిన బొమ్మెర అంజయ్య ఇంటి వద్ద అదే గ్రామానికి చెందిన రంగు నాగరాజు జులై 27, 2020 రోజున పెంపుడు కుక్క, అంజయ్య ఇంటి ముందట మూత్ర విసర్జన చేయడంతో బొమ్మెర అంజయ్య అభ్యంతరం వ్యక్తం చేయగా ఇరువురి మధ్య గొడవ జరిగింది. ఆగ్రహించిన నాగరాజు అంజయ్యపై దాడి చేయగా స్పృహ కోల్పోయాడు. అప్పటికే గుండె జబ్బుతో బాధపడుతున్న అంజయ్యని ఆసుపత్రికి తరలిస్తుండగా దారిలో మృతిచెందాడు. దీంతో అంజయ్య కుమారుడు భీంచంద్ ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ వెంకటకృష్ణ కేసు నమోదు చేసి, అప్పటి సిఐ బన్సిలాల్ కోర్టులో చార్జిషీట్ దాఖాలు చేశారు. ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సింగరావు వాదించగా అప్పటి, ప్రస్తుతం సిఎంఎస్‌లు శ్రీకాంత్, రవీంద్రనాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్స్ శ్రీనివాస్, సిఎంఎస్ కానిస్టేబుల్ నరేందర్‌లు కోర్టులో 13 మంది సాక్షులను ప్రవేశపెట్టారు. పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో రంగు నాగరాజుకు ఐదేండ్ల జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధించినట్టు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

పదోతరగతి ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్

తెలంగాణ పదవతరగతి పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదల కాగా సిరిసిల్ల పట్టణంలోని బర్డ్స్ అండ్ ఫ్లవర్స్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల చైర్మన్ రామయ్యశర్మ తెలిపారు. కరస్పాండెంట్ కళ్యాణి శర్మ మాట్లాడుతూ పి.అక్షయ, ఎ.విశ్వమ్ 10జీపీఏ, జి.కె.కృష్ణహసిజ 9.8, , వి.మేఘన 9.7, ఎన్.శ్రీలేఖ 9.7, ఫారియానాజ్ 9.5, యు.వెంకటేష్ 9.5, పి.అమూల్య 9.3, కె.దీక్షిత 9.3, బి.శ్రీవర్దన్ 9.2, డి.వశిష్ట 9.2, డి.రాహుల్ 9.0, బి.సిద్దుగణేష్ 8.8, పి.రేవంత్‌ఆర్య 8.7, కె.అభినవ్ పటేల్ 8.0జీపీఏ సాధించి, 100శాతంఉత్తీర్ణత సాధించారని తెలిపారు. పదోతరగతి పరీక్షల్లో అద్భుతంగా ఫలితాలు రావడంతో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు స్వీట్స్ పంచుకొని, పాఠశాల ముందు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేసి, విద్యార్థులను అభినందించారు.

శ్రీ చైతన్య హై స్కూల్..

పట్టణంలోని శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. జె.వరుణ్ తేజ్, సిహెచ్.హన్విత్ పటేల్, కె.సుజిత్ సాయి, ఎన్.దీప్తి, టి.లాస్య, ఏం.స్పందన, జి.వర్షిని, కే.కళ్యాణి, ఎస్.హిమానిందు 10 జీపీఏ సాధించారు. 9.8 జీపీఏ 16 మంది విద్యార్థులు, 9.7 జిపిఏ 8 మంది, 9.5 జిపిఏ 12 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

- జిల్లాలోని 13 కేజీబీవీలలో పదవ తరగతి పరీక్షలకు 464 మంది విద్యార్థులు హాజరుకాగా 462 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 99.56శాతం ఉత్తీర్ణత శాతంతో రాష్ట్రస్థాయి కేజీబీవీలలో మూడో స్థానంలో నిలిచారు. జిల్లాలోని 13 కేజీబీవీలలో 12 కేజీబీవీలు 100శాతం ఉత్తీర్ణత సాధించాయి.

కేజీబీవీ సిరిసిల్ల పాఠశాల విద్యార్థి వి.ఆవిష్క, వేములవాడ విద్యార్థిని బి.అక్షయ 10 జిపిఏ సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ అభినందించారు.

గ్రూప్ 1 పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు

వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి నికోలస్



నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్

టిఎస్పిఎస్సి గ్రూప్ 1 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్ష కేంద్రాలలో సదుపాయాల కల్పన వివరాలు సమర్పించాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి నికోలస్ అన్నారు. మంగళవారం అన్ని జిల్లాల నోడల్ అధికారులు, పోలీస్ నోడల్ అధికారులతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 9న జరుగనున్న గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు పరీక్ష కేంద్రాలను ఇప్పటికే గుర్తించామన్నారు. ఆయా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, సీటింగ్, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, సిసి కెమెరాలు తదితర ఏర్పాట్లపై చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలించి నివేదికలు పంపించాలని తెలిపారు. పరీక్ష సమయంలో అభ్యర్థులను తనిఖీ చేయాలన్నారు. ఎలాంటి వస్తువులు అనుమతి ఉండదన్నారు. కమిషన్ ఆదేశాల మేరకు పరీక్షను సజావుగా నిర్వహించాలని తెలిపారు. కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటుచేయాలని తెలిపారు. వీడియో సమావేశం అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి మాట్లాడుతూ.. జిల్లాలో 20పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తామని వివరించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, ఆర్సీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సెలవులు ముగిసేలోగా మరమ్మతులు పూర్తవ్వాలి

- సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
- వట్టెంల, ఫాజుల్ నగర్లో పాఠశాలల పరిశీలన



నవతెలంగాణ - వేములవాడ రూరల్

వేసవి సెలవులు ముగిసేలోగా ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు, మరమ్మతు పనులు పూర్తి చేయాలని సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద వేములవాడ రూరల్ మండలంలోని వట్టెంల, ఫాజుల్ నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చేయనున్న మరమ్మతు పనుల ప్రణాళికను కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయా స్కూల్‌లలో తరగతి గదులు, మరుగుదొడ్లు, నీటి వసతి, విద్యుత్ సౌకర్యాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమ్మ ఆదర్శ పాఠశాల కింద తరగతి గదులు, మరుగుదొడ్లలో మరమ్మతు పనులు చేయించాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తాగునీటి వసతి కల్పించాలని ఆదేశించారు. తరగతి గదులలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు అవసరం మేరకు ఏర్పాటు చేయాలని వివరించారు. ఆయా పనులు త్వరగా మొదలు పెట్టి నాణ్యతా ప్రమాణాల ప్రకారం పూర్తి చేయించాలని ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. ఆయన వెంట జడ్పీ సీఈవో ఉమారాణి, డీఈఓ రమేష్ కుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇద్దరు కూలీల మధ్య గొడవ

ఒకరు మృతి..



నవతెలంగాణ - వేములవాడ : వేములవాడ - చెక్కపల్లి రహదారిలోని వేములవాడ రూరల్ ఎంపీపీ బండ మల్లేశం వ్యవసాయ మామిడి తోటలో కొన్ని రోజులుగా పనిచేస్తున్న ఇద్దరు వ్యక్తుల మధ్య గొడవ జరగగా అందులో ఒక వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన మంగళవారం చోటుచేసుకుంది. డీఎస్పీ నాగేంద్రచారి, పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి ఆనందం, రాజయ్య తాగిన మైకంలో ఇద్దరి మధ్య మాటలు పెరిగి గొడవకు దారితీసింది. కోపంతో ఆనందం జూలపల్లి మండలం తేలుకుంట గ్రామానికి చెందిన మర్రిపల్లి రాజయ్య (64)ను పదునైన ఇనుప పారతో బలంగా తలపై బాదడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి కుమారుడు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుగా పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపారు. వారి వెంట ఎస్సై అంజయ్య, ఎల్లా గౌడ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

విద్యోదయ విద్యార్థుల అఖండ విజయం

నలుగురికి 10 జీపీఏ

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ విద్యార్థులు ఎస్ఎస్‌సి 2024 ఫలితాలలో అఖండ విజయం సాధించినట్లు ఆ పాఠశాల చైర్మన్ ఏబూసి రామస్వామి తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పాఠశాల నుండి మొలుగురి వర్షిత, మండల పవన్, కర్రె వరుణ్ సాయి, రామంచ సూర్య ప్రశాంత్ 10/10 జిపిఏ గ్రేడ్ సాధించినట్లు చెప్పారు. చేలికా శివబాలాజీ, మామిడి శివ కుమార్, పాండురాజుల రాహుల్ 9.8 గ్రేడ్ జిపిఏ సాధించారన్నారు. పరీక్షకు హాజరైన 83 మంది విద్యార్థులలో 36 మంది విద్యార్థులు జిపిఏ 9.0 ఆపైన సాధించారన్నారు. తక్కువ మంది విద్యార్థులతో ఎక్కువ జీపీఏలు సాధించిన ఏకైక విద్యాసంస్థ విద్యోదయ హైస్కూల్ అని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ ఏబూసి రామస్వామి పుష్పగుచ్చాలతో అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీ-షర్ట్స్ పంపిణీ



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఎస్‌పి మ్యాస్ట్రో స్థాపించిన ఇంటర్నేషనల్ ఓమౌజయ యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ లక్ష్యాలలో భాగంగా యువత శారీరక, మానసిక దృఢత్వంతో జీవించాలనే ఉద్దేశంతో ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల ఓమోజయ ఆధ్వర్యంలో మంగళవారం టీ షర్ట్స్‌లు, బ్యాట్‌లను జ్ఞాపికలు అందించారు. నిరంతరం యువతను క్రీడలలో ప్రోత్సహించడంలో ఐఏయూవైఎస్‌ఏ ఎల్లప్పుడు ముందు ఉంటుందని ఐఏయూవైఎస్‌ఏ అధ్యక్షులు తిరుమల రిషి అన్నారు. వెంకటాపూర్ గ్రామ యువత నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా మంగళవారం ఫైనల్ మ్యాచ్‌లో విజేతలకు, రెండవ స్థానంలో నిలిచిన రెండు జట్టు సభ్యులకు టీ షర్ట్స్ జ్ఞాపికలు, బ్యాట్‌లను ప్రోత్సాహకంగా ఇచ్చినట్టు తెలిపారు. ది సెలబ్రేటింగ్ పాత్ ఆఫ్ ఎన్లైటన్మెంట్ సంస్థ ప్రతినిధులు శ్రీపరమా బ్రహ్మప్రజ్ఞ, శ్రీపరమే త్రిగునాత్మక సిద్ధి కలిసి ఐఏయూవైఎస్‌ఏ అధ్యక్షులు తిరుమల రిషి, వర్కింగ్ ప్రెసిడెంట్ పురుషోత్తం చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఐఏయూవైఎస్‌ఏ కోర్ టీం సభ్యులు హుస్సేన్ బాషా, వంశీ, టోర్నమెంట్ నిర్వాహకులు రాజేందర్, క్రికెట్ క్రీడాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

పదిలో విద్యా కుసుమాలు

- గురుకుల విద్యార్థుల ప్రభంజనం..
- 11మంది విద్యార్థులకు 10 జీపీఏ

నవతెలంగాణ - తంగళ్ళపల్లి

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తంగళ్లపల్లి మండల విద్యార్థులు విద్య కుసుమాలుగా అవతరించారు. మంగళవారం ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో గురుకుల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మండలంలోని నేరెళ్ల తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ లోని పదో తరగతి విద్యార్థులు ఆరుగురు 10 జిపిఎ సాధించగా.. తెలంగాణ మైనస్ స్కూల్ విద్యార్థులు ముగ్గురు 10 జిపిఏ సాధించారు. అలాగే టి ఎస్ మోడల్ స్కూల్ మండేపల్లి విద్యార్థులు ఇద్దరు 10 జిపిఏ సాధించడంతో మండల వ్యాప్తంగా మొత్తం 11మంది విద్యార్థులు 10 జిపిఎ సాధించి ప్రభంజనం సృష్టించారు. మండల వ్యాప్తంగా 8 పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత సాధించారు.ఇ. హర్షిణి,ఎం. హవిలా, పి.జాగృతి, కె.జీవన, ఎన్.నేహా,డి. ప్రవని, ఎం.సంతోష్, ఇ.హర్షిత్, కె.నమిత, జి.అక్షయ, జి.రాజేశ్వరిని విద్యార్థులు 10జీపీఏ సాధించారు. 10 జిపిఏ సాధించిన విద్యార్థిని విద్యార్థులను విద్యాశాఖ అధికారులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. అలాగే వీరితోపాటు సిరిసిల్ల పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ గ్రామానికి చెందిన విద్యార్థినీ మోర స్పందన 10 జిపిఏ సాధించారు. విద్యార్థినినీ పలువురు అభినందించారు.

పదవ తరగతి పరీక్షల్లో జిల్లా మూడో స్థానం

అమ్మాయిలదే హవా..

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ :

తెలంగాణ పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో జిల్లా మూడో స్థానంలో నిలిచింది. రాజన్న సిరిసిల్ల జిల్లా 98.27 ఉత్తీర్ణత శాతం నమోదయింది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. పదో తరగతి ఫలితాల్లో గతంలో జిల్లా రాష్ట్రంలో ఆరో స్థానంలో నిలిచింది. జిల్లాలో ప్రత్యేక తరగతులు నిర్వహణ చేపట్టడంతో పది ఫలితాల కోసం అభ్యసన స్టడీ మెటీరియల్స్ అందించడంతో ఫలితాల్లో కాస్త మెరుగుపడినట్లు ఉపాధ్యాయులు చర్చించుకుంటున్నారు.

ప్రథమ స్తానం మూడపల్లి,ద్వితీయ మాల్యాల

నవతెలంగాణ - చందుర్తి



మంగళవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల లో మూడపల్లి జిల్లా.పరిషత్ పాఠశాల కు చెందిన వట్టి మల్ల మని చరణ్ 9.8,మాల్యాల పాఠశాల కు చెందిన శ్రీదర్ల శ్రీజ 9.5 జి.పి.ఏ సాధించారు.అదేవిదంగా నర్సింగాపూర్, మర్రిగడ్డ, బండపల్లి,చందుర్తి, జిల్లా పరిషత్ పాఠశాల తో పాటు కస్తూర్బా గాంధీ మూడవ స్థానం లో జి. పి.ఏ సాధించాయి.దీంతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల ను పలువురు అభినందించారు.

స్టడీ సర్కిల్ ను సద్వినియోగం చేసుకోవాలి

అదనపు కలెక్టర్ పూజారి గౌతమి



స్టడీ సర్కిల్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ పూజారి గౌతమి

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ :

సిరిసిల్లలోని ఎస్సీ స్టడీ సర్కిల్ ను అదనపు కలెక్టర్ పూజారి గౌతమి మంగళవారం పరిశీలించారు. మూడు నెలల ఫౌండేషన్ కోర్సు మే 1 నుంచి ప్రారంభించనున్న నేపథ్యంలో సిరిసిల్లలోని ఎస్సీ స్టడీ సర్కిల్ లో భోజన, హాస్టల్, వసతి ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె ఐదు నెలల ఫౌండేషన్ కోర్సు లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో మాట్లాడారు. స్టడీ సర్కిల్ ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లి, లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్సీ స్టడీ సర్కిల్ ఇంచార్జీ డైరెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. మూడు నెలల ఫౌండేషన్ కోర్సు కోసం మొత్తం 50 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. 28 మంది యువతులు, 22 మంది యువకులు ఉన్నారని, వారందరికీ హాస్టల్, భోజన, వసతి వేరువేరుగా కల్పించామని పేర్కొన్నారు. ఇప్పటికే 5 నెలల ఫౌండేషన్ కోర్సు కొనసాగుతుందని వివరించారు. ఇక్కడ ఎస్సీ స్టడీ సర్కిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి ప్రచార కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్నిబాబు మంగళవారం కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరుతూ అందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఆ కరపత్రాలను కాంగ్రెస్ జెండాలను, పార్టీ కండువాలను మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లి ఆయా గ్రామాల్లో గ్రామశాఖ అధ్యక్షులకు అందించారు. మే 1వ తేది బుధవారం ఉదయం 9 గంటలకు ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్‌లో జరిగే కాంగ్రెస్ కార్నర్ మీటింగ్ ఈ నెల 3న ముఖ్యమంత్రి సిరిసిల్లకు వస్తుండంతో రద్దు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు ఏలూరి రాజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండాపురం శ్రీనివాస్‌రెడ్డి, నంది కిషన్, బండారి బాల్‌రెడ్డి, అంతేర్పుల గోపాల్, కొర్రి రమేష్, వంగ బాల్‌రెడ్డి, భూమిరెడ్డి, చరణ్ గౌడ్, గణపతి నాయక్, ముద్రకోల శ్రీనివాస్, భగవంతరెడ్డి, సోషల్ మీడియా ప్రతినిధి బీపేట రాజుకుమార్, నీరటి భూమ రాజం పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ నుండి నిందితుడు పరార్

ఆలస్యంగా వెలుగు లోకి

నవతెలంగాణ - చందుర్తి : గంజాయి కేసులో నిందితుడు పోలీస్ స్టేషన్ నుండి పరార్ అయినట్లుగా ఆలస్యంగా తెలిసింది. కరీంనగర్ జిల్లా గర్షకుర్తి గ్రామానికి చెందిన ఓ యువకుడు గంజాయి సరఫరా చేస్తున్నట్లుగా సిసిఎస్ పోలీసులకు సమాచారం ఉండగా మర్రిగడ్డ గ్రామ సమీపంలో పట్టుకున్నట్లుగా తెలిసింది. దీంతో సీసీఎస్ పోలీసులు చందుర్తి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయాన్ని గోప్యంగా ఉంచారు. నిందితున్ని విచారణ చేపడుతున్న క్రమంలో బహిర్భూమికి వెళ్తానని నిండిదితుడు గోడ దూకి పరార్ అయినట్లుగా సమాచారం. ఎస్సై శ్రీకాంత్‌ను వివరణ కోరగా కానిస్టేబుల్‌ను కాపలా ఉంచాం కాని, అతని కండ్లుకప్పి పరార్ అయినట్లుగా పేర్కొన్నారు.

ఎస్ఎస్సి ఫలితాలలో పారడైజ్ విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ - కొత్తపల్లి



కరీంనగర్‌లోని ప్యారడైజ్ విద్యార్థులు ఎస్ఎస్‌సి ఫలితాలలో అద్భుత ఫలితాలు సాధించినట్లు పాఠశాల చైర్మన్ డాక్టర్ పి.ఫాతిమారెడ్డి తెలిపారు. ప్యారడైజ్ పాఠశాలకు చెందిన 8మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారని, 10 జీపీఏ సాధించిన విద్యార్థులలో జే.సాద్విక, వి. శివాని, పి.హాసిని, బి.శరణ్య, కే.సతీష్‌రెడ్డి, సామియా రహీం, సాదియాసామ్రిన్, రుహీ తబస్సుమ్ ఉన్నారు. 9.8 జీపీఏ 17 మంది, 9.7 జీపీఏ 15 మంది, 9 జీపీఏ కంటే ఎక్కువగా 53 మందికి వచ్చాయి తెలిపారు. మంగళవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో ముఖ్యఅతిథిగా ప్యారడైజ్, సెయింట్ జార్జ్- సిబీఎస్ఈ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పి.ఫాతిమారెడ్డి పాల్గొని విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చక్కటి ప్రణాళికతో నిరంతర కృషి వల్లనే ఈ అద్భుత ఫలితాలు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అకాడమిక్ సీఈఓ ఉమాకాంత్, ప్రిన్సిపాల్ టీ.వసంత, వైస్ ప్రిన్సిపాల్ ఏ.మధు, ఏఓ శ్రీనివాస్‌రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భగవతి అర్విన్ ట్రీ విద్యార్థుల విజయకేతనం



నవతెలంగాణ - కరీంనగర్

2023-24 విద్యా సంవత్సరం పదోతరగతి ఫలితాల్లో నగరంలోని భగవతి అర్విన్ ట్రీ పాఠశాలలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని పాఠశాలల చైర్మన్ బి.రమణరావు తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు జి.రేవంత్‌రెడ్డి, వి.ప్రణతి, టి.కీర్తన, డి.శ్రీవాణి, పి.సాత్విక, టి.సంతోష్ 10 జీపీఏ సాధించారు. మొత్తం 53 మంది విద్యార్థులలో ఆరుగురు విద్యార్థులు 10జీపీఏ, ఇద్దరు విద్యార్థులు 9.8, ఒకరు 9. 7, తొమ్మిదిమంది 9.5 సాధించడం గర్వంగా ఉందని తెలిపారు. 9.0 జీపీఏ నుండి 10జీపీఏతో 35 మంది విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. పాఠశాల స్థాయిలో విద్యను పూర్తిచేసుకుని వారి ప్రతిభతో ఉన్నత విద్యలో ఎన్నో విజయాలను సాధించాలని, భవిష్యత్తులో వారు అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షిస్తూ భగవతి పాఠశాల చైర్మన్ బి.రమణారావు వారిని అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ బి.విజయలక్ష్మి విద్యార్థులకు తన ప్రత్యేక అభినందనలు తెలియచేస్తూ వారి కృషికి తగిన ఫలితం లభించిందన్నారు. ఇందుకు సహకరించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అచీవర్స్ విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ - కరీంనగర్



నగరంలో కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు మంగళవారం విడుదల చేసిన ఎస్ఎస్‌సీ ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో అత్యధిక జీపీఏలు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఎల్.ఆనంత్ సాయి, ఎల్.షణ్ముఖ సాయి, ఎం.దీక్షిత, ఎం.నిశ్చల 10 జీపీఏ సాధించి ముందు వరుసలో నిలిచారు. అత్యధిక జీ.పీ.ఏ.లు సాధించి 100శాతం ఉత్తీర్ణతో జయకేతం ఎగురవేశారు. దీనిలో సబ్జెక్టులవారిగా తెలుగులో 15, హిందీలో 15, ఇంగ్లీషులో 21మంది, గణితంలో 15, సైన్స్‌లో 16, సోషల్‌లో 19మంది అత్యధికంగా సాధించి అగ్రగామిగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ సీహెచ్.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పల్లవి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో నారాయణ విద్యార్థుల హవా

నవతెలంగాణ - భగత్‌నగర్



తెలంగాణ పదోతరగతి ఫలితాల్లో నారాయణ విద్యార్థులు తమ ప్రతిభతో మెప్పించారు. స్థానిక బోయవాడలోని నారాయణ పాఠశాలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నారాయణ బ్రాంచ్ ఎజీఎం చైతన్యరావు 10 జీపీఏ సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్లాల భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ స్థాపించిన మూడు సంవత్సరాల నుండి 100శాతం ఉత్తీర్ణత సాధిస్తూ ఈ విద్యా సంవత్సరంలో ప్రతి ఆరుగురిలో ఒకరు 10 జీపీఏ నలుగురికి 9 జీపిఏ ఆపైన ఉత్తమ ఫలితాలను అందించినట్టు గర్వంగా తెలిపారు. ఏటేటా నారాయణ తమ ఫలితాలను తానే అధిగమిస్తుందన్నారు. ఉపాధ్యాయుల అకుంఠిత దీక్షకు ఈ ఫలితాలు నిదర్శనమన్నారు. ప్రతీ విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధతో నిరంతరం విజయాలను సాధిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అన్ని బ్రాంచీల ప్రిన్సిపాల్స్, హై స్కూల్ కోఆర్డినేటర్, అకాడమిక్ డీన్స్, వైస్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సప్తగిరి కాలనీ ప్రభుత్వ పాఠశాల జయకేతనం

నవతెలంగాణ - కరీంనగర్



పదోతరగతి ఫలితాల్లో నగరంలో సప్తగిరి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు జయకేతనాన్ని ఎగరవేశారు. దురిశేటి నందిని అనే విద్యార్థిని 10 జీపీఏ సాధించి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సత్తాను చాటింది. అంతేకాకుండా మొత్తం 62మంది విద్యార్థులకు 57మంది ఉత్తీర్ణులై 92.శాతంతో మంచి ఫలితాలను సాధించారు. తొమ్మిది మంది 9.5పైగా జీపీఏ, ముగ్గురు 8.5పైగా జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా 10 జీపీఏ వచ్చిన విద్యార్థిని దురిశేటి నందినిని జిల్లా విద్యాధికారి సిహెచ్‌విఎస్.జనార్ధన్‌రావు అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నచ్చిన రంగంలో ఇష్టంతో కష్టపడి చదువుతూ పైకి రావాలని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని, ఇష్టంతో చదివితే ఎంత కష్టమైనా పని అయినా ఇబ్బంది ఉండదని అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చుని అన్నారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి కర్ర అశోక్‌రెడ్డి, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.రాజేందర్, ఉపాధ్యాయులు గాజుల రవీందర్, ప్రసాద్‌రావు, అమ్మాయి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టెన్త్ మండల టాపర్స్‌గా వివేకానంద విద్యార్థులు

- ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు
- ప్రతి పాఠశాలలోనూ వంద శాతం ఉత్తీర్ణత



అభినందిస్తున్న వివేకానంద హైస్కూల్ కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి. ఉపాధ్యాయులు



10 జీపీఏ సాధించిన గర్శకుర్తి హైస్కూల్ విద్యార్థి విష్ణువర్ధన్

నవతెలంగాణ - గంగాధర

పదోతరగతి పరీక్షా ఫలితాల్లో గంగాధర మండల కేంద్రంలోని వివేకానంద హైస్కూల్‌లో ఏడుగురు, న్యాలకొండపల్లి ఆదర్శ పాఠశాలలో ఆరుగురు విద్యార్థులు 10 జీపీఏ సాధించి ఆయా పాఠశాలలు మండల టాప్ స్కూల్స్ జాబితాలో నిలిచాయి. మండలంలోని కస్తూర్బాగాంధీ ఆశ్రమ పాఠశాల మినహా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లోనూ విద్యార్థిని, విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొత్తం 15 ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు ఉండగా, మొత్తం 584 మంది విద్యార్థిని, విద్యార్థులు టెన్త్ పరీక్షలు రాశారు. ఇందులో కస్తూర్బాగాంధీ ఆశ్రమ పాఠశాలలో ఒక్క విద్యార్థిని ఫెయిల్ కాగా, ప్రతి పాఠశాలలోనూ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. గంగాధర మండల కేంద్రంలోని వివేకానంద హైస్కూల్‌కు చెందిన ఎస్.సాత్విక, నిఖిత, సాత్విక, గీతాంజలి, అభిషేక్, లోకేశ్, రమేశ్ 10 జీపీఏ సాధించగా, 12 విద్యార్థులు 9.8 జీపీఏ సాధించారు. అదేవిధంగా న్యాలకొండన్నపల్లి మోడల్ స్కూల్‌కు చెందిన హర్షిణి, అశ్విని, సౌజన్య, అనుక్య, అనురాధన్, అక్షర అనే 10 జీపీఏ సాధించగా, 14 మంది 9.8 జీపీఏ సాధించారు. మధురానగర్ చౌరస్తాలోని సురభి హైస్కూల్‌కు చెందిన దీప్తిప్రియ, జశ్వంత్ 10 జీపీఏ, నలుగురు 9.8 జీపీఏ సాధించారు. మైనార్టీ గురుకుల పాఠశాలలో వర్షిత, జ్యోతిభాపూలే బాలిక గురుకులంలో శిరీష, హర్షిత, కీర్తన, గంగాధర బీసీ బాలుర గురుకులంలో నిరంజన్‌రెడ్డి, హేమంత్, గర్శకుర్తి ఉన్నత పాఠశాలలో కోడూరి విష్ణువర్ధన్ 10 జీపీఏ సాధించారు. న్యాలకొండన్నపల్లి మోడల్ స్కూళ్లో 10జీపీఏ సాధించిన విద్యార్థులను ఆ పాఠశాల ప్రిన్సిపాల్ బల్బీర్‌కౌర్ అభినందించగా, వివేకానంద, సురభి హైస్కూళ్లలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు పర్రెం లక్ష్మారెడ్డి, చిప్ప వీరేశం, హెచ్ఎంలు అనంతరెడ్డి, వీరనర్సయ్య అభినందించారు.

రాష్ట్రంలో జిల్లాకు ఏడవ స్థానం

పదోతరగతి ఫలితాల్లో 96.65శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ - కరీంనగర్

2024లో ఫలితాలు
పరీక్ష రాసిన విద్యార్థులు -12555
ఉత్తీర్ణులు - 12134మంది(96.65శాతం)
బాలురు 6677- ఉత్తీర్ణత 6400మంది
బాలికలు 5878 - ఉత్తీర్ణత 5734మంది

పదోతరగతి ఫలితాల్లో ఈ ఏడాది రాష్ట్రంలో కరీంనగర్ జిల్లా ఏడవ స్థానంలో నిలిచింది. మార్చి 18 నుంచి ఏప్రిల్3 వరకు పదో తరగతి వార్షిక పరీక్షలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా 77పరీక్ష కేంద్రాల్లో 12555 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. గత ఏడాది రాష్ట్రంలో జిల్లాలో కరీంనగర్ జిల్లా 4వ స్థానం పొందగా ఈ సంవత్సరం కూడా కరీంనగర్ రెండోస్థానం కైవసం చేసుకుంటుందని విద్యాశాఖధికారుల భావించినప్పటికి ఏడో స్థానంలో నిలిచింది. దీంతో జిల్లాలో జిల్లా విద్యాధికారితో పాటు ఎంఈవోలు అందరూ ఇంచార్జీల కావడంతో పదో తరగతి ఫలితాలోపై ప్రభావం పడిందని విద్యారంగా విశ్లేషకులు భావిస్తున్నారు. జిల్లాలో మొత్తం 12555 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 12134 మంది (96.65శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాల్లో బాలికల కంటే బాలుర పైచేయిగా నిలిచారు. బాలురు 95.85 శాతం, బాలికలు 96.65శాతం ఉత్తీర్ణత సాధించారు. పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా మే 17లోపు ప్రధానాపాధ్యాయులకు చాలానా చెల్లించాలన్నారు. రూ.50 అదనపు రసుంతో విద్యార్థి హాజరయ్యే పరీక్షకు రెండు రోజుల ముందు చెల్లించే గడువు ఉన్నందున ప్రధానోపాధ్యాయులు గమనించాలన్నారు. రికౌంటింగ్, రీవేరిఫికేషన్ కు మే 15 గడవు ఉందన్నారు. రీకౌంటింగ్‌కు రూ.5వందలు, రివేరిఫికేషన్‌కు రూ.వెయ్యి రూపాయిలు ప్రతి సబ్జెక్ట్‌కు విడివిడిగా చలానా ద్వారా చెల్లించి దరఖాస్తు ఫారాలను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. మరిన్ని వివరాకలు www.bse.telangana .gov.in సంప్రదించాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించడంలో కృషి చేసిన ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , బోదనేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

పదోతరగతి ఫలితాల్లో మానేరు విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ - కరీంనగర్



పదోతరగతి ఫలితాల్లో మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ జీపీఏ గ్రేడ్‌లను సాధించి విజయకేతనం ఎగురవేసినట్లు మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు 10కి 10జీపీఏ సాధించారు. అయిజా రెహనాజ్, బింగి సన్విత, వహీదున్నీస్సా, బి.అక్షయ, జె.జాహ్నవి, ఎస్.అక్షయ, కె.దీపాన్విత 10 జీపీఏ సాధించినట్లు తెలిపారు. అదే విధంగా 11 మంది విద్యార్థులు 9.8 జీపీఏ గ్రేడ్‌ను సాధించినట్లు చెప్పారు. 9.7 జీపీఏ గ్రేడ్ 12 మంది, 9.5 జీపీఏ 15 మంది విద్యార్థులు సాధించగా మొత్తం 9పై జీపీఏ గ్రేడ్‌ను 66 మంది విద్యార్థులు సాధించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అత్యుత్తమ జీపీఏ గ్రేడ్‌లు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. మానేరు విద్యాసంస్థల విద్యార్థులందరు ఉత్తీర్ణులై 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు. కరీంనగర్‌లో 38సంవత్సరాలుగా అత్యున్నతమైన ప్రమాణాలతో విద్యనందిస్తున్న ఏకైక విద్యాసంస్థ మానేరు అని అన్నారు. విద్యాసంస్థలలో విద్యనభ్యసించిన విద్యార్థులు నేడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత స్థానాల్లో నిలిచారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇటీవల వెల్లడైన ఇంటర్ ఫలితాల్లో సైతం మానేరు పూర్వ విద్యార్థులు స్టేట్ ర్యాంక్‌లను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులను మానేరు విద్యాసంస్థల డైరెక్టర్‌లు కడారి సునీతారెడ్డి, కడారి కృష్ణారెడ్డి, కడారి శ్వేతారెడ్డితో పాటు ప్రిన్సిపాల్‌లు, వైస్ ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

పదోతరగతి ఫలితాల్లో బ్లూబెల్స్ విద్యార్థులు విజయదుందుబి

నవతెలంగాణ - కరీంనగర్



కరీంనగర్ హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాలలో వరుసగా తొమ్మిదో సంవత్సరం 100శాతం ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించింది. 45మందిలో 9 మంది విద్యార్థులకు 10 జీపీఏ సాధించి, ప్రతి ఐదుగురిలో ఒకరికి 10 జీపీఏ సాధించడం అభినందనీయమని తెలిపారు. జి.సాయిస్నిగ్ధ రెడ్డి, బి.చరిష్మా, వి.ఆశిష్, వి.ఐశ్వర్య, ఎల్.మనివర్ధన్, జి.రష్మిల, బి.విష్ణువర్ధన్, పి.నాగ వర్షిత్ 10 జీపీలు సాధించారు. పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ జంగ సునీత, మనోహర్ రెడ్డి విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎం.తేజస్విని రావు 9.8, ఎస్ విశిష్ట 9.8జీపీఏ, ఎంవర్షిని, ఆర్.అశ్విత, టి.వంశీకృష్ణ, కే.హర్షిత, బి.విజ్ఞతేజ, వీ.హన్సిక రామన్ 9.7జీపీఏ, 9.5 జీపీఏ ఐదుగురు, 9.3 జీపీఏ ముగ్గురు, 9.2 జీపీఏ ఐదుగురు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 45 మంది విద్యార్థులకు గాను 30 మంది విద్యార్థులు 9 జీపీఏ సాధించారు. 100శాతం ఉత్తీర్ణత సాధించడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

విశ్వశాంతి విద్యార్థుల విజయకేతనం



నవతెలంగాణ - కరీంనగర్

పదవ తరగతి ఫలితాల్లో రాంనగర్‌లోని విశ్వశాంతి పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ జీపీఏ గ్రేడ్‌లను సాధించి విజయకేతనం ఎగరవేసినట్లు పాఠశాల డైరెక్టర్లు రమష్, అంజనేయులు, గిరిధర్, రాజేష్ తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో వారు మాట్లాడుతూ 10జీపీఏ 11మంది, 9.8 జీపీఏలు పదిమంది, 9.7 జీపీఏ 13మంది, 9.5 జీపీఏ ఆరుగురు, 9జీపీఏ 66మంది విద్యార్థులు సాధించి పదోతరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థులను వారు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సత్తా చాటిన ఎస్‌పీఆర్ విద్యార్థులు

నవతెలంగాణ - భగత్‌నగర్

తెలంగాణ సెకండరీ బోర్డు మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో నగునూర్ గ్రామంలోని ఎస్‌పీఆర్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన నేరెళ్ల శ్రావణి, రిషిత, కే.సిరిచందన, ఆర్.మురారి, ఏ.దివాకర్, ఇతర విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ ఉపేందర్ అభినందించారు. ఏటేటా ఎస్‌పీఆర్ తమ ఫలితాలను తామే అధిగమిస్తుందన్నారు. ఉపాధ్యాయుల అకుంఠిత దీక్షకు ఈ ఫలితాలు నిదర్శనమన్నారు. ప్రతీ విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధతో నిరంతరం విజయాలను సాధిస్తున్నామన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పదో తరగతి ఫలితాల్లో రామడుగు మండలం 99శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ - రామడుగు



10 జీపీఎ సాధించిన మక్కపల్లి దీపిక

పదో తరగతి పరీక్షలు మండలంలోని ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాల విద్యార్థులు మొత్తం 508 మంది రాయగా అందులో 503 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి మొత్తంగా 99శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు 253 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 250 మంది విద్యార్థులు పాసయ్యారు. దీంతో 98.8 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ తెలియజేశారు. అదేవిధంగా ప్రగతి హైస్కూల్ గోపాలరావుపేటలో చదివిన మక్కపల్లి దీపిక 10 జీపీఏ సాధించింది. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం సిబ్బంది దీపికను ఘనంగా సన్మానించారు.

సత్తా చాటిన ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు

నవతెలంగాణ - కరీంనగర్



పదవ తరగతి ఫలితాల్లో రాంనగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జీపీఏ గ్రేడ్‌లను సాధించి సత్తాచాటినట్లు ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ కరస్పాండెంట్ ఉప్పు లింగయ్య తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ఏ.పూజ, జీ.స్వాతి 10జీపీఏలు సాధించారని, ఏ.సిందూజ, ఎస్.రాంచరణ్‌లు 9.8జీపీఏలు సాధించగా, బి.అశ్విత 9.7 సాధించారని తెలిపారు. 9.0 అపైన జీపీఏను 47శాతం విద్యార్థులు సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ఈ అద్భుత ఫలితాల సాధనలో తోడ్పడిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం 10జీపీఏ సాధించడం తమ పాఠశాలలో ఒక ఆనవాయితీగా మారిందని పేర్కొన్నారు.

సెయింట్‌పాల్స్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - కరీంనగర్ : వావిలాలపల్లిలోని సెయింట్ పాల్స్ హైస్కూల్ విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో ప్రతిభను కనబరచినట్లు పాఠశాల చైర్మన్ రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ లీనా ప్రియదర్శిని తెలిపారు. పదో తరగతి ఫలితాల్లో 18 సంవత్సరాలుగా 100శాతం ఉత్తీర్ణత సాధిస్తూ విజయపరంపర కొనసాగిస్తుందని తెలిపారు. కొడదల జ్యోష్న 9.8 జీపీఏ, సదినేని వాసవి.9.5 జీపీఏ, కొడిల కీర్తన 9.2జీపీఏ, సింగదాసరి అఖిల్ 9.2 , గంగిపల్లి తేజశ్విని 9జీపీఏ , బండ కృష్ణ కార్తిక్, శివరాత్రి సంజయ్ 9జీపీఏలను సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించారు.

మండల టాపర్లుగా నిఖిల, హైమద్

నవతెలంగాణ - శంకరపట్నం



రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో చదువుతున్న తాడికల్ గ్రామానికి చెందిన విద్యార్థిని తాళ్ల నిఖిల 10/10 జీపీఏని సాధించింది. మండల కేంద్రం కేశవపట్నంలోని సాయి విద్యా మందిర్ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న ఎండి ముజామిల్ హైమద్ పదికి పది జీపీఏని సాధించి మండలంలో టాపర్లుగా నిలిచారు. ఇదే పాఠశాలలో చదువుతున్న జి.మానస 9.8 సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. అదేవిధంగా ఇదే పాఠశాల నుండి గత నెల నవోదయ పాఠశాల ప్రవేశ పరీక్షలలో మ్యాడారం కౌశిక్ ఆరవ తరగతిలో సీటును సాధించాడని తెలిపారు. మోడల్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపాల్ చిట్టా జ్యోతి, ఉపాధ్యాయ బృందానికి, సాయి విద్యా మందిర్ కరస్పాండెంట్ జ్ఞానికరావు, ప్రిన్సిపాల్ మేడారం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పావురాల రమేష్, రుబీనా, సాగరిక, షాహినాకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. టాపర్లుగా నిలిచిన విద్యార్థులను మండలంలోని పలువురు అభినందనలతో ప్రశంసించారు.

ఫలించిన జిల్లా కలెక్టర్ కృషి..

పదో తరగతి ఫెయిలైన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

ఉత్తీర్ణత సాధించేలా ప్రోత్సాహం

95 మందికి 72 మంది ఉత్తీర్ణత

నవతెలంగాణ - కరీంనగర్

వారు పదో తరగతి పరీక్షలు రాశారు.. రెండు, మూడు సబ్జెక్టుల్లో ఫెయిల్ అయ్యారు.. తర్వాత మళ్లీ పరీక్ష రాయాలనే ఆలోచన వారికి రాలేదు.. పరీక్ష ఫీజు కట్టలేక పోయారు.. ఏదో ఒక పని చేసుకుందాంలే అని ఊరుకున్నారు.. ఫీజు కట్టి పిల్లలు పాస్ చేయించి మంచి చదువులు చదివించాలనే ఆలోచన వారి తల్లిదండ్రులకు రాలేదు.. అలా రెండు, మూడు ఏండ్లు గడిచిపోయాయ్.. వారి అడ్రస్‌లు కూడా విద్యాశాఖ అధికారులకు తెలియకుండా పోయాయి. వారిపై గత అసెంబ్లీ ఎన్నికల ముందు పదవీ బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దృష్టి పడింది. కనీసం పదో తరగతి పాసైనా ఏదో ఒక చిన్న ఉద్యోగం చేసుకొని ఉపాధి పొందుతారనే ఆలోచనతో విద్యార్థులను ఎలాగైనా కన్విన్స్ చేసి పరీక్షలు రాయించి పాస్ చేయించాలని సంకల్పించారు. ఈ మేరకు వారి తల్లిదండ్రులతో ప్రత్యేకంగా కలెక్టర్ సమావేశమయ్యారు. విద్యార్థులు పరీక్షలు రాసేలా వారిని ఒప్పించారు. వివరాలు తెలుసుకొని పరీక్ష ఫీజు చెల్లించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ అధికారులు జిల్లాలో ఫెయిల్ అయిన 124 మంది వివరాలు సేకరించారు. వారందరూ పరీక్షలు రాసేలా ఫీజులు చెల్లించారు. ఫెయిల్ అయిన సబ్జెక్టుల్లో ప్రత్యేకంగా ఉపాధ్యాయులతో పాఠాలు చెప్పించారు. వారు ఆయా సబ్జెక్టుల్లో పట్టు సాధించేలా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. వార్షిక పరీక్షలకు వారిని అన్ని విధాలా సిద్ధం చేశారు. 124 మందిలో 95 మంది విద్యార్థులు కరీంనగర్ ఓల్డ్ హైస్కూల్, హుజూరాబాద్ ప్రభుత్వ హైస్కూల్లో పరీక్షలు రాశారు. ఇందులో 72 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలురు 40, బాలికలు 32 మంది పాసయ్యారు. 75.78 శాతం మేరకు ఉత్తీర్ణత సాధించారు. దీంతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కృషి ఫలించింది. కలెక్టర్ ఇచ్చిన ప్రోత్సాహం, ప్రత్యేక శ్రద్ధతో పదో తరగతిలో పాస్ అయ్యామని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. కలెక్టర్ స్ఫూర్తితోనే మరింత ఉన్నత చదువులు చదువుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు.

శ్రమిస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు..

కలెక్టర్ పమేలా సత్పతి

ఫెయిలైన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించడం చాలా ఆనందంగా ఉంది. గ్రేట్ అచీవ్మెంట్.. ఈ విద్యార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ను డీఈవో జనార్ధన్‌రావు, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ నరసింహస్వామి కలిశారు. ఈ మేరకు వారు ఫెయిల్ అయిన విద్యార్థుల ఉత్తీర్ణతను కలెక్టర్‌కు వివరించారు. మంగళవారం సాయంత్రం 10వ తరగతిలో ఫెయిల్ అయి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు లోకిని అంజలి, జే లావణ్య, కొక్కు మణికంఠ సాయికిరణ్, ఎస్డి తన్వీర్, బుష్రా ఫాతిమా, కవ్వంపల్లి శివను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా వారికి డిక్షనరీలను అందజేశారు. విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యార్థులు పాస్ కావడం చాలా హ్యాపీగా ఉంది.. గ్రేట్ అచీవ్మెంట్.. అని పేర్కొన్నారు. పరీక్షలు రాసిన 95 మందిలో 72 మంది పాస్ కావడం నిజంగా గ్రేట్ అని తెలిపారు. కఠోర శ్రమ, పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని విద్యార్థులు నిరూపించారని అన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు మళ్లీ సప్లిమెంటరీ పరీక్షల్లో అవకాశం కల్పించాలని ఆదేశించారు. పాసైన విద్యార్థులతో మళ్లీ పరీక్షలు రాయించి మరింత ఉత్తీర్ణత సాధించేలా చూడాలన్నారు. త్వరలో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలో ఏడవ స్థానం సాధించినందుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి స్వీట్లు, బుక్స్‌ను డీఈఓ అందజేశారు. 96. 65శాతం ఉత్తీర్ణత సాధించారని జిల్లా కలెక్టర్‌కు వివరించారు. వారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.

పదిలో కాకతీయ విద్యాసంస్థ ప్రభంజనం

24 మంది విద్యార్థులకు 10జీపీఏ

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట పట్టణంలోని కాకతీయ విద్యాసంస్థల పదవ తరగతి విద్యార్థులు మంగళవారం ఎస్ఎస్సి బోర్డు ప్రకటించిన ఫలితాలలో ప్రభంజనం సృష్టించారని ఆ విద్యాసంస్థల చైర్మన్ ఆవిర్నేని సుధాకర్‌రావు తెలిపారు. ఎస్ఎస్‌సి 2024 ఫలితాలలో తమ పాఠశాల నుండి 24 మంది విద్యార్థులు 10జీపిఏ సాధించారని తెలిపారు. 20 మంది విద్యార్థులకు 9.8 జీపిఏ, 132 మంది విద్యార్థులు 9.0 జీపిఏపైన సాధించారన్నారు. కాకతీయ స్కూల్‌ను స్థాపించిన నాటి నుండి రాష్ట్రస్థాయి ర్యాంకులతో పాటు, అనేకమార్లు జిల్లా ర్యాంకులు సాధించి, గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులను ఉన్నత శిఖరాల వైపు నడిపిస్తున్న ఘనత తమదే అని అన్నారు. ఈ ఫలితాలకు సహకరించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా కాకతీయ విద్యాసంస్థల్లో ఇదే స్ఫూర్తితో మరింత ఉన్నత ఫలితాలు సాధిస్తామని చెప్పారు.

సెయింట్ జోసెఫ్ విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ - జమ్మికుంట



జమ్మికుంట పట్టణంలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారని పాఠశాల కరస్పాండెంట్ వై.సునీల్ కుమార్ తెలిపారు. మంగళవారం ఎస్ఎస్సి బోర్డు ప్రకటించిన పది ఫలితాలలో పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణతో పాటు అజయ్ అనే విద్యార్థికి10/10 జీపిఏ గ్రేడ్ సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మా పాఠశాల విద్యార్థులకు సుశిక్షులైన, అనుభవం ఉన్న ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యా బోధన చేయడం వల్లనే పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించినట్టు చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరంలో కూడా ఇంతకంటే మెరుగైన, నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించి, ఇంకా మంచి ఫలితాలను సాధించుటకు కృషి చేస్తామన్నారు. 10జిపిఏ గ్రేడ్ సాధించిన అజయ్‌ని పుష్పగుచ్ఛంతో పాఠశాల కరస్పాండెంట్ వై.సునీల్ కుమార్ అభినందించారు.

జాన్సన్ అండ్ కోరా విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ - కరీంనగర్

ఎస్ఎస్‌సి 2023-24 ఫలితాల్లో జాన్సన్ అండ్ కోరా విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఎం.సంహిత 10జీపీఏ, ఎస్.వైష్ణవి 9.8, హరిణి, సహస్ర 9.8 జీపీఏ, వైష్ణవి, సాత్విక్, మైథిలి, సంజన 9.7జీపీఏ, మరెన్నో 9.5, 9.3జీపీఏలు సాదించారు. కోరా విద్యార్థులు వి.అక్షిత 9.7.జీపీఏ, శ్రావ్య 9.3 జీపీఏ సాధించడం చాలా గర్వకారణం అని డైరెక్టర్స్ మహిపాల్‌రెడ్డి, వరప్రసాద్, హరికృష్ణ, రామ్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు. పాఠశాల డైరెక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ జాన్సన్ అండ్ కోరా సంస్థల విద్యార్థుల భవిష్యత్తుకు పునాది అని ఎంతో గర్వంగా చాటిచెప్పారని అన్నారు. ఎస్‌వీజేసీ కళాశాల డైరెక్టర్స్ అందరూ విద్యార్థులను అభినందించి వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

బోయవాడ శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - కరీంనగర్

స్థానిక బోయవాడలోని శ్రీ చైతన్య విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటారని పాఠశాలల ఏజీఎం రాజు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పద్మజారెడ్డి మాట్లాడుతూ బి.అఖిల, ఏ.హరిణి, ఐ.అక్షర, ఆర్.సంజన, వి.వర్షిత్, జీ.రితికరెడ్డి 10 జీపిఏ తోపాటు, 100 శాతం ఉత్తీర్ణత శాతం సాధించారని తెలిపారు. డీన్ సునీల్‌కాంత్ మాట్లాడుతూ 10 జీపీఏలు ఆరు, 9.8 జీపిఏలు ఐదు, 9.7 జీపిఏలు 9 మంది సాధించారని తెలిపారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ ప్రవీణ్, సి బ్యాచ్ ఇంచార్జ్ మహేష్, ఏఓ మనోహర్‌రెడ్డి, 10 క్లాస్ ఇన్‌చార్జి ఎం.శ్రీనివాస్, పీఈటీ. శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీకష్ణవేణి హైస్కూల్ ప్రభంజనం

నవతెలంగాణ - చొప్పదండి



చొప్పదండి మండల కేంద్రంలోని శ్రీ కష్ణవేణి హైస్కూల్ పదోతరగతి విద్యార్థినీ విద్యార్థులు మంగళవారం వెలువడిన ఎస్ఎస్‌సీ పరీక్ష ఫలితాలలో ప్రభంజనం సృష్టించినట్లుగా పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి తెలిపారు. 10జీపిఏ సాధించిన విద్యార్థిని కె.అక్షిత విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు మేడిశం భయ్యాగౌడ్, ఉపాధ్యాయులు అభినందించారు.

దళితుల పట్ల వివక్ష చూపితే చర్యలు

నవతెలంగాణ-ముత్తారం:
గ్రామాల్లో దళితుల పట్ల ఎవరైనా వివక్ష చూపితే చట్టపరంగా చర్యలుంటాయని అధికారులు హెచ్చరించారు. ముత్తారం మండలం దరియాపూర్ గ్రామంలో మంగళవారం సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. దళిత సంఘాల నాయకులు, వివిధ శాఖల మండల అధికారులు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎవరైనా గ్రామాల్లో దళితుల పట్ల వివక్ష చూపిన, అంటరాని వారిగా చూసిన, దేవాలయాల్లోకి అనుమతించక పోయినా చట్టపరంగా చర్యలు ఉంటాయని, ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసుపై ప్రజలకు


మాట్లాడుతున్న మండల అధికారులు

వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ భవానీ ప్రసాద్, ఎంపీవో బైరి వేణు మాధవ్, కానిస్టేబుల్ సంతోష్, కార్యదర్శి ప్రేమలత, గ్రామస్తులున్నారు.

పది ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

నవతెలంగాణ-ముత్తారం:
మంగళవారం విడుదలయిన పది ఫలితాల్లో ముత్తారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ సత్తా చాటారు. అత్యుత్తమ జీపీఏ సాధించారు. మండలంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలకు చెందిన మేడగొండ అక్షర 9.8 జీపీఏ గర్రెపల్లి వర్షిణి 9.5 జీపీఏ, గోనేల చైతన్య 9.5 జీపీఏ, గుర్రాల అక్షిత 9.3 జీపీఏ, గాజుల శ్రీజ 9.3 జీపీఏ సాధించారు. అదేవిధంగా అదేవిధంగా తెలంగాణ మోడల్ స్కూల్ దరియాపూర్ విద్యార్థులు కూడా అత్యుత్తమ జీపీఏ సాధించారు. మాదాసి శరణ్య 9.8, శ్రీపతి సంజన 9.7, మిన్నపురం రచన 9.7, పేరం రోషిణి 9.5, వేల్పుల సాద్విత్ 9.5, పందిళ్ల కావ్య 9.5, మాయ నిహారిక 9.5, కల్వల మణిదీప్ రెడ్డి 9.5 జీపీఏ సాధించారు. అంతేగాకుండా లక్కారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి కె.సకన్య 9.8 జీపీఏ, పోతారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి వై.రాజ్‌కుమార్ 9.7 జీపీఏ సాధించారు. కాగా మొత్తంలో మండలంలో 98.63 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో లక్ష్మి తెలిపారు. అత్యుత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.

పెద్దెల్లి ప్రకాష్ తల్లిని పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-గోదావరిఖని:
గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో టీపీసీసీ సెక్రటరీ పెద్దెల్లి ప్రకాష్ తల్లి అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ హాస్పిటల్‌కి వెళ్లి మంగళవారం పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకొని పరామర్శించి, ధైర్యంగా ఉండాలని చెప్పారు. వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం, అనుమతి లేని
డ్రోన్, డీజే సౌండ్స్‌పై నిషేధాజ్ఞల కొనసాగింపు

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

నవతెలంగాణ-గోదావరిఖని:



సాధారణ పౌరులు, ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను, చిన్నపిల్లలు, వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డీజే సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలను పొడగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-05-2024 నుండి 01-06-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. ఐపీసీ 188, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

పెద్దపల్లి కాంగ్రెస్ పార్లమెంట్
ఎలక్షన్ ఇన్‌చార్జీగా పల్లికొండ శ్యాం

నవతెలంగాణ-గోదావరిఖని:
పెద్దపల్లి కాంగ్రెస్ పార్లమెంట్ ఎలక్షన్ ఇన్‌చార్జీగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ఫిషర్ మెన్ చైర్మన్ పల్లికొండ శ్యాం నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్ నియామకం ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావుకు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు, తెలంగాణ ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్‌కి ఈ సందర్భంగా పల్లికొండ శ్యామ్ కృతజ్ఞతలు తెలిపారు.


పల్లికొండ శ్యాం

ఆదానీ అంబానీలకు కొమ్ముకాస్తున్న బీజేపీని గద్దె దించాలి

సీపీఐ ఓదెల మండల కార్యదర్శి

నవతెలంగాణ-ఓదెల
కేంద్రంలోఆదానీ, అంబానీలకు కొమ్ముకాస్తున్న బీజేపీని గద్దె దించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఓదెల మండల కార్యదర్శి కోడం స్వామి అన్నారు.ఓదెల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీపీఐ, కాంగ్రెస్ పొత్తులో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డంవంశీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే పేదలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. గత పది సంవత్సరాలు బీజేపీ అధికారంలో ఉండి పేదలకు చేసింది ఏమీ లేదన్నారు. బుధవారం మేడే సందర్భంగా వాడవాడ, గ్రామ గ్రామగ్రామాన కర్షకులు,కార్మికులు ఎర్ర జెండా ఎగురవేయాలన్నారు. ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి ఆళ్ల శ్రీనివాసరెడ్డి, సీపీఐ పెద్దపల్లి జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె గట్టయ్య హమాలీ కార్మికులు శంకరయ్య, వేల్పుల లింగన్న, తదితరులు పాల్గొన్నారు.



పదిపరీక్షా ఫలితాల్లో
ప్రభుత్వ పాఠశాలలో 97 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-ఓదెల
ఓదెల మండలంలోని కొలనూరు,పొత్కపల్లి, కనగర్తి, ఓదెల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, ఓదెల ఆదర్శ, ఓదెల కేజీబీవీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు 97 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రాజయ్య మాట్లాడుతూ ఓదెల మండలంలోని ప్రభుత్వ, ఆదర్శ పాఠశాల, కేజీబీవీ పాఠశాలలకు సంబంధించి 237 మంది విద్యార్థులు హాజరు కాగా 231 మంది ఉత్తీర్ణత సాధించగా 19 మంది 9 జీపీఏ సాధించారన్నారు. కేజీబీవీ పాఠశాలకు చెందిన కావటి శ్రావ్య 9.7 జీపీఏ సాధించినట్లు ఓదెల మండల విద్యాధికారి రాజయ్య తెలిపారు.



సింగరేణి కార్మికుడి సొంతింటి కలను నెరవేరుస్తాం

- కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను ఆశీర్వదించండి
- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్


కార్మికులతో మాట్లాడుతున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

నవతెలంగాణ-గోదావరిఖని:
గత పదేళ్ల పాలనలో కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు కార్మిక వర్గాన్ని అరిగోస పెట్టాయని, బీఆర్ఎస్, బీజేపీలు రెండు తోడు దొంగలేనని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. సింగరేణి ఆర్జీ-1 పరిధిలోని జీడీకే 2వ గని, సీఎస్‌పీ 1లో బాయి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులను కలుసుకుంటూ ఈసారి జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి శ్రీధర్‌బాబు నాయకత్వంలో సింగరేణి కార్మిక నాయకులు జనక్ ప్రసాద్‌ను వేజ్ బోర్డు చైర్మన్‌గా చేసి, కార్మికుల కష్టాల పక్షాన ప్రక్షాళన గావించేం దుకు కృషి చేస్తున్నామని, సింగరేణి కార్మికుల భవిష్యత్తు బంగారం అయ్యే విధంగా మరిన్ని బొగ్గు బావుల ఏర్పాటుకు రూపకల్పన చేపట్టా మని అన్నారు. సింగరేణి కార్మికులకు ప్రమాద బీమా ఒక కోటి రూపాయలు అందించే చరిత్ర కాంగ్రెస్ పార్టీదే నని అన్నారు. సింగరేణి సంస్థలో కారుణ్య ఉద్యోగాల నియామక పత్రాలను అంబేద్కర్ విగ్రహం సాక్షిగా అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. కార్మికుల చెమట చుక్క రూపంతో సంపాదించిన డబ్బులతో నెలకొల్పిన మెడికల్ కాలేజీకి సింగరేణి మెడికల్ కాలేజ్ అని నామకరణం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. సింగరేణి కార్మికునిగా మీలో ఒక్కడిగా నిరాడంబరంతో వ్యవహరించే డైనమిక్ ఆఫీసర్ బలరాం నాయక్‌ని సీఎండీగా నియమించిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. సింగరేణి కార్మికుల గౌరవార్థం సింగరేణి కార్మికుని ప్రతిరూపాన్ని 10 లక్షల రూపాయలతో కొనుగోలు చేసి బంగ్లా గ్యాలరీలో ఏర్పాటు చేశానని, సింగరేణి కార్మికుని సొంత ఇంటి కలను నెరవేరుస్తామని, సింగరేణి కార్మికుల ఇళ్లకు సంబంధించిన పట్టాలను త్వరలోనే అందజేస్తామని, సింగరేణి సంస్థలో వచ్చిన లాభాలను కార్మికులకు కూడా అందజేస్తామని, సింగరేణి కార్మికుని వేతనానికి సంబంధించిన టాక్స్‌ని ఎత్తివేస్తామని అన్నారు. సింగరేణి కార్మికుల కుటుంబాల యువకులకు, పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ పెంపొందిం చేందుకు ట్రైనింగ్ సెంటర్‌ని త్వరలోనే ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. కార్మికుల దగ్గర పైసలు వసూలు చేసి పనులు పెట్టి ఇస్తానని చెప్పిన కొప్పుల ఇవాళ ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడని బీఆర్ఎస్, బీజేపీకి ఓటు వేస్తే దళారులకు ఓటు వేసినట్లేనని అన్నారు. రాబోయే రోజుల్లో కార్మిక పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి కోసం కార్మిక క్షేత్రంలో కార్మికుల అభివృద్ధి, సంక్షేమం కోసం పెద్దపల్లి ఎంపీగా గెలిచిన వెంటనే గడ్డం వంశీకృష్ణ మరిన్ని పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉపాధి బాటలు వేస్తాడని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, ఐఎన్‌టీయూసీ నాయకులున్నారు.

మేడే స్ఫూర్తితో సమరశీల పోరాటాలు

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు

నవతెలంగాణ-పెద్దపల్లి
పెద్దపల్లి జిల్లా సమస్త కార్మిక లోకానికి మేడే శుభాకాంక్షలు.ప్రపంచ కార్మిక దినోత్సవం మే 1న జరుపుకోవడం అంటే మేడే స్ఫూర్తితో దీక్ష బూనడం 1886లో అమెరికా దేశం చికాగో నగరంలో మార్కెట్ వద్ద ఎనిమిది గంటల పని దినం కోసం వీరోచితమైనటువంటి పోరాటం జరిగింది. ప్రదర్శన నిర్వహిస్తున్న కార్మిక సమూహంపై అప్పటి పాలకులు కాల్పులు జరపగా అనేకమంది వందల సంఖ్యలో క్షతగాత్రులు అయ్యారు. రక్తంతో కార్మికుని చొక్కా అతను పైకి ఎగరవేయడంతో ఎర్రజెండా ఆవిర్భవించింది.కార్మిక హక్కులు సాధించుకోవడం కోసం అమరులైన రోజు, కార్మిక సాధన కోసం జరిగే పోరాటానికి చిహ్నంగా ఎర్రజెండా పుట్టినరోజు మేడే ఒక ప్రత్యేకత. ఈ మేడే కులాలకు ప్రాంతాలకు ,మతాలకు రాష్ట్రాలకు దేశాలకు పరిమితం కాకుండా ఈ భూగోళం మీద ఉన్న ప్రపంచంలోని సమస్త శ్రామిక వర్గానికి అండగా నిలిచేదే ఎర్రజెండా పండగ. ప్రపంచంలో కార్పొరేట్ విధానం దేశంలో కార్పొరేట్ మతోన్మాద విధానాలతో కార్మిక వర్గ హక్కులు సౌకర్యాలు చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయి. ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు అమ్ముతున్నారు.తద్వారా రిజర్వేషన్లు నిర్వీర్యం అవుతున్నాయి.దేశంలోని సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడంలో నేటి కేంద్ర బీజేపీ ప్రభుత్వం తహతహలాడుతున్నది. దేశ శ్రామికుల శ్రమను కారు చౌకగా పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడానికి కార్మిక చట్టాలన్నింటిని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చింది.వీటి మూలంగా సమ్మె హక్కు ఎనిమిది గంటల పని దినం 12 గంటలు,సంఘం పెట్టుకునే హక్కు కార్మికుల సంక్షేమానికి ఉన్న సౌకర్యాలు అన్ని రద్దవుతున్నాయి. కార్మికుడు అనే నిర్వచనాన్ని మార్చేసి శ్రమకు విలువ లేకుండా చేస్తున్నారు. గతంలో ఎప్పుడు లేని ప్రమాదం భారతదేశంలోని కార్మిక వర్గం ఎదుర్కొంటున్నది. శ్రామిక వర్గ జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి. అందుకే భారతదే శంలోని కార్మిక వర్గం తమ హక్కులను సౌకర్యాలను చట్టాలను రక్షించుకోవాలంటే ఈ దేశంలోని ఉత్పత్తి శక్తులైన రైతాంగం వ్యవసాయ కూలీలతో కలిసి దేశవ్యాప్త సమరశీల పోరాటాలు నిర్వహించి ఈ కార్పొరేట్ మతోన్మాద విధానాలనుసరిస్తున్న ప్రభుత్వాలను ఓడించడమే నేటి మేడే ప్రధాన కర్తవ్యం.



బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పులకు మాలల మద్దతు

నవతెలంగాణ-గోదావరిఖని:
పార్లమెంటు ఎన్నికల్లో స్థానికుడు, నిస్వార్థపరుడు, కార్మిక హక్కులకై ఎన్నో పోరాటాలు చేసి జైలు జీవితం గడిపిన బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మాలల సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని మాల మహానాడు అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం నారాయణ, కడమండ శ్రీహరి తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ 60 సంవత్సరాల తమ తాతల తండ్రుల రాజకీయ ప్రస్థానంలో పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని కేంద్ర బిందువుగా చేసుకొని వేల కోట్ల ఆస్తులు కూడా పెట్టుకున్న గడ్డం వివేక్ కుటుంబం ఒక్క దళితునికి కూడా మేలు చేసిన చరిత్ర ఆ కుటుంబానికి లేదని వారు మండిపడ్డారు. పెద్దపల్లి, మంచిర్యాల రెండు జిల్లాలను కలుపుకుని పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి అభ్యర్థిగా గడ్డం వంశీయులు తప్ప వేరే ఏ దళిత నాయకుడు కాంగ్రెస్ పార్టీకి కనబడలేదా అని వారు ప్రశ్నించారు. ఈ విషయమై కాంగ్రెస్ పార్టీలో ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాలలు ఆలోచన చేయాలని వారు కోరారు. గత 60 సంవత్సరాలుగా దళిత ముసుగు వేసుకొని దళిత సమాజాన్ని మోసం చేస్తూ ఇప్పుడు వారి కుమారుడు గడ్డం వంశీని రాజకీయాల్లోకి తీసుకు రావడానికి వేల కోట్ల రూపాయల డబ్బు ప్రవాహాన్ని కొనసాగిస్తున్న అపర కుబేరుడు గడ్డం వివేక్ కుమారుడు, పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను చిత్తుచిత్తుగా ఓడించాలని వారు కోరారు. కార్మిక ముద్దుబిడ్డ, సౌమ్యుడు ఒక్క ఫోన్ కాల్ తోటే సమస్యను పరిష్కరించే గొప్ప మనసున్న వ్యక్తి కార్మిక హక్కుల సాధనకై అనేక ప్రజా పోరాటాలు, ప్రజా ఉద్యమాలు చేసి అందులో భాగంగా ప్రజల కోసం, కార్మికుల కోసం పలుమార్లు జైలు జీవితం అనుభవించిన వ్యక్తి బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాలమహానాడు నాయకులు డాక్టర్ శ్రీహరి, గోదా ఆగయ్య, సాయిరోహిత్, కోడిరాము, రేళ్ళ లక్ష్మీనారాయణ, పాత ఓదెలు, బొమ్మక రాయలింగం, దాసరి కష్ణ, బద్దం బెంజిమెన్, గాదం మల్లేష్, కొప్పుల మల్లేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాల మహానాడు అధ్యక్ష, కార్యదర్శులు

దేహదానానికి దంపతుల అంగీకారం..!

పెళ్లి రోజు సందర్భంగా దంపతుల నిర్ణయం

నవతెలంగాణ-కోల్‌సిటీ
మరణానంతరం మెడికల్ కాలేజీకి తమ దేహాలను అప్పగిస్తామని కట్కూరి రాజశేఖర్-శ్రీచందన దంపతులు అంగీకారాన్ని ప్రకటించారు. అందరికీ స్ఫూర్తిగా నిలిచిన ఈ దంపతులను పలువురు అభినందించారు. గోదావరిఖని రమేశ్ నగర్‌కు చెందిన కట్కూరి రాజశేఖర్ స్థానిక లక్ష్మీనగర్‌లో రెడీమేడ్ దుస్తుల వ్యాపారం చేస్తున్నాడు. సోమవారం తమ పెళ్లిరోజు సందర్భంగా రాజశేఖర్-శ్రీచందన దంపతులు రామగుండం ప్రభుత్వ మెడికల్ కాలేజీకి, మరణానంతరం దేహదానం చేయడానికి ముందుకు వచ్చారు. అంగీకార పత్రాలపై సంతకాలు చేసి, సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు అరెపెల్లి రాజమౌళికి అందజేశారు. మెడికల్ విద్యార్థుల వైద్య విద్యకు, పరిశోధనలకు దోహదపడేందుకు, దేహదానం చేస్తామని దంపతులు అంగీకారం ప్రకటించడం స్ఫూర్తి దాయకమని ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు రాజమౌళి అభినందించారు. అనంతరం దంపతులకు సదాశయ ఫౌండేషన్ ద్వారా అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ రాష్ట్ర ప్రతినిధి కే.ఎస్.వాసు తదితరులు పాల్గొన్నారు. దంపతులు తీసుకున్న స్ఫూర్తి దాయకమైన ఆదర్శ నిర్ణయాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రావణ్ కుమార్, కార్యదర్శి టి. లింగమూర్తి, రాష్ట్ర కార్యదర్శి భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణా రెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, పట్టణ అధ్యక్షురాలు అన్నపూర్ణ, కార్యదర్శి బొల్ల చంద్రశేఖర్, స్వచ్ఛంద సంఘాల ముఖ్య సలహాదారులు దాయానంద్ గాంధీ, లయన్స్ క్లబ్ ప్రతినిధులు తానిపర్తి విజయలక్ష్మి, డాక్టర్ లక్ష్మీవాణి, శశికళ అభినందించారు.


ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యుడు

గూడెం గ్రామంలో సివిల్ రైట్స్ డే

నవతెలంగాణ-ఓదెల
ఓదెల మండలంలోని గూడెం గ్రామంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎస్సీ, ఎస్టీ వర్గాల జీవన విధానంలో మార్పు తీసుకువచ్చి, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఎస్సీ కాలనీలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓదెల తహసీల్దార్ యాకన్న మాట్లాడుతూ సివిల్ రైట్స్ డేని మండల, గ్రామ స్థాయిలో నిర్వహిస్తే ప్రజల సమస్యలపై యంత్రాంగానికి స్పష్టత వస్తుందని, పథకాల అమలులో జాప్యం లేకుండా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు.అంతేకాక గ్రామంలోని అన్ని వర్గాలు కుల,మత తారతమ్యాలు లేకుండా ఆర్థికాభివృద్ధి సాధించేలా ఉంటుందన్నారు.



పది ఫలితాలలో గోదావరిఖని కృష్ణవేణి ప్రభంజనం

నవతెలంగాణ-గోదావరిఖని:
గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో పదో తరగతి ఫలితాల్లో స్థానిక కృష్ణవేణి పాఠశాలలోని విద్యార్థులు ప్రభంజనం సృష్టించి, విజయకేతనం ఎగురవేశారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి కే.సాయినాథ్,ఎండి.నిహాల్, పి.శ్రేయస్. పి.సాత్విక్, ఎం.విగ్నేష్ 10జీపీఏ సాధించారు. అదేవిధంగా ఐదుగురు విద్యార్థులు కే.కీర్తన, ఎం.హశ్రిత, కే.సహస్ర, టి.మనస్విని, ఎండి.ఆశ్రత్ రెహమాన్ 9.8జీపీఏ సాధించారు. కాగా వీరిని పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కరస్పాండెంట్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు. ఉత్తమ విద్యతోపాటు మంచి క్రమశిక్షణ అలవర్చుకొని పిల్లలు ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

కార్మికుడికి సన్మానం

నవతెలంగాణ,-కోల్‌సిటీ



సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యుడు, సింగరేణి, ఓసీపీ-1, టైర్‌సెక్షన్‌లో విధులు నిర్వహించి మంగళవారం ఉద్యోగ విరమణ పొందిన గాండ్ల రాజేశంను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్‌తో పాటు ఇతర సభ్యులు సత్కరించారు. 34 సంవత్సరాలు సింగరేణిలో సేవలందిచారని కొనియాడారు. ఉద్యోగం చేస్తూనే సదాశయ ఫౌండేషన్ పురోభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. వర్క్ షాప్ ఇన్‌చార్జీ జి.వి.సత్యనారాయణ, టైర్ సెక్షన్ ఇన్‌చార్జీ డి.రఘుకుమార్, ఐ. శ్రీనివాసరావు, యండీ. అబ్దుల్ అజీజ్ రాజేశం సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ సాయికృష్ణ, యూనియన్ నాయకులు రమేష్, సదానందం సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు బి.రవీందర్,సి. హెచ్.దేవేందర్, యన్.కనకయ్య, బి.ప్రవీణ్,బి.రాజనర్సు, యం.దేవేందర్, ప్రసాద్ పాల్గొన్నారు.

అడవీ శ్రీరాంపూర్ వాసికి నేషనల్ ఐకాన్ అవార్డు

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మండల రమేష్ నేషనల్ ఐకాన్ అవార్డు అందుకున్నారు. అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా స్నేహ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో సౌత్ గోవాలో నిర్వహించిన కార్యక్రమం సందర్భంగా అక్కడి డిప్యూటీ మేయర్ బాబు కురాడి చేతుల మీదుగా ఈ అవార్డును మండల రమేష్ అందుకున్నారు.



అవార్డు అందుకుంటున్న మండల రమేష్

ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు వహించాలి

మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న మండల వైద్యాధికారి

నవతెలంగాణ-ముత్తారం:
ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు వహించా లని మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు సూచించారు. ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామంలో ప్రజలకు జ్వరాలు వస్తున్నాయన్న సమాచారంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్‌రావు తన వైద్య సిబ్బందితో కలిసి గ్రామంలో మంగళవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. మొత్తం 61 మందికి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 20 మంది రక్త నమూనాలను సేకరించి, పెద్దపల్లి ల్యాబ్‌కు తరలించారు. అనంతరం జ్వరపీడితులకు మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలని, ఎవరూ ఎండలో తిరగకూడదని, ఉపాధి హామీ కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పనులు చేయాలని, వీలైనంత వరకు తెల్ల రంగు దుస్తువులను ధరించడం శ్రేయస్కరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ లలితాదేవి, ఆరోగ్య పర్యవేక్షకురాలు లక్ష్మి, శోభ రాణి, ఆశా కార్యకర్తలు కల్పన, శశికళ, రజిత గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

పౌరహక్కుల దినోత్సవం



నవతెలంగాణ-జూలపల్లి
జూలపల్లి మండలం వడకపూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్స వాన్ని నిర్వహించారు. కార్యక్ర మంలో తహసీల్దార్ బషీర్ మాట్లాడుతూ 1989 పౌర హక్కుల చట్టం ,అత్యాచార నివారణ చట్టం, అనుచిత వ్యాఖ్యలు, బెదిరింపులు, కుల వివక్షత వంటి సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని గ్రామ ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీవో కిరణ్, ఆర్ఐ స్రవంతి, పంచాయతీ కార్యదర్శి మౌనిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


పది ఫలితాల్లో 100 శాతం
ఉత్తీర్ణత సాధించిన జూలపల్లి ప్రభుత్వ పాఠశాల

నవతెలంగాణ-జూలపల్లి
జూలపల్లి మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను పది ఫలితాల్లో100 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ సరస్వతి తెలిపారు. విద్యార్థులలో చారు బాషిని, పిట్టల శ్వేత 10 జీపీఏ సాధించి, పాఠశాల టాపర్లుగా నిలిచారని తెలిపారు. మరో ఇద్దరు విద్యార్థులలో చారు హాసిని, గుమ్మడి విఖిత 9.7 జీపీఏ సాధించి,సెకండ్ టాపర్లుగా నిలిచారని తెలిపారు. గత ఐదు సంవత్సరాల నుండి 10 జీపీఎస్ సాధిస్తున్న ఏకైక పాఠశాల అని ప్రధానోపాధ్యాయులు సరస్వతి తెలిపారు. సందర్భంగా పాఠశాల యజమాన్యం విద్యార్థిని, విద్యార్థులను అభినందించి, 100 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు హర్షం వ్యక్తం చేశారు.



గడ్డిమందు తాగి వ్యక్తి మృతి

నవతెలంగా-జూలపల్లి/ ఎలిగేడు
ఎలిగేడు మండలం లోకపేట గ్రామానికి చెందిన ముత్తుకుల వెంకటేశ్వర్లు(42) సంవ త్సరాలు గడ్డి మందు తాగి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వెంకటేశ్వర్లకు రెండు సంవత్సరాల నుండి అనారోగ్య కారణంతో ఇబ్బంది పడుతూ బీపీ షుగర్ లివర్ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నాడు. వ్యాధుల కారణంగా బాధపడుతూ 17తేదిన ఒంటిగంట సమయంలో గడ్డి మందు తాగగ, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాదులో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మంగళవారం రోజున మృతి చెందాడని జూలపల్లి ఎస్సై ఎస్.శ్రీధర్ తెలిపారు. మృతుని భార్య శైలజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని జూలపల్లి ఎస్సై ఎస్.శ్రీధర్ తెలిపారు.


వెంకటేశ్వర్లు (ఫైల్)

కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటా విఫలం

-బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మినరసింహారావు

నవతెలంగాణ-కథలాపూర్

కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటా విఫలం చెందిందని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మినరసింహారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4 నెలల్లో ప్రజలను అయోమయానికి గురి చేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.2500 ఇవ్వలేదన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ లేడీస్ హాస్టల్ లో నీళ్లు రావడం లేదని ధర్నా చేస్తున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రవీణ్, వైస్ ఎంపీపీ గంధ్ర కిరణ్ రావు, కతలాపూర్ మాజీ ఎంపీటీసీ రవీందర్, ప్రవీణ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చల్మెడ లక్ష్మినరసింహారావు

ఎండ దెబ్బతో రైతు మృతి

నవతెలంగాణ - చొప్పదండి



కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన రైతు ఐతరవేణి రాజేశం (49) మంగళవారం తీవ్ర ఎండదెబ్బతో మృతిచెందాడు. గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లను నేర్పడానికి వెళ్లిన రైతు తీవ్ర ఎండ తీవ్రతతో అక్కడికక్కడే మృతిచెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అక్కడికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు.. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే రైతు మృతచెందాడని, ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ హత్యనే అని రోపించారు. వరి ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులను తేమ, లారీల కొరత పేరుతో తీసుకోవడం లేదని అన్నారు. తక్షణమే బాధితకుటుంబానికి ప్రభుత్వం రూ.25లక్షల పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

పోలీసు అధికారులకు ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ - కరీంనగర్ క్రైమ్

కరీంనగర్ పోలీసు కమిషనరేట్‌లో సుదీర్ఘ కాలం సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన సబ్ ఇన్‌స్పెక్టర్స్ మొహమ్మద్ ఆరిఫుద్దీన్, హెడ్ కానిస్టేబుల్ సారంగధరకు మంగళవారం కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వారిని డీసీపీ లక్ష్మీనారాయణ ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా చేసి పదవి విరమణ పొందడమే గొప్ప విజయం అన్నారు. పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. వారికి జ్ఞాపికలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఎ.లక్ష్మీనారాయణ, రిజర్వు ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి (వెల్ఫేర్), ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మిల్లర్ ట్రాక్టర్ బోల్తా.. ఇద్దరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ - తిమ్మాపూర్



బోల్తా పడిన మిల్లర్

మండలంలోని రేణికుంట గ్రామంలో మిల్లర్ ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం.. మంగళవారం పోలంపల్లి గ్రామనికి చెందిన మిల్లర్ కూలీలు బెజ్జంకి మండలం దేవక్కపల్లి గ్రామంలో స్లాబ్ వేసి వస్తుండగా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామ శివారులో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదంలో గాయపడిన వారిని స్థానికులు 108 సహాయంతో కరీంనగర్‌లోని ఓ ఆసుపత్రికి తరలించారు.

అంకితభావంతో పనిచేసిన ఉద్యోగులకు గుర్తింపు

నవతెలంగాణ - తిమ్మాపూర్



సన్మానిస్తున్న గురుకులాల కార్యదర్శి సీతాలక్ష్మి

అంకితభావంతో పనిచేసిన ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మి అన్నారు. మండలంలోని అలుగునూర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. అనంతరం రీజనల్ కోఆర్డినేటర్ మేరీ ఏసుపాదం ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. విద్యార్థులు నెలరోజులుగా కష్టపడి ఐఐటి, నీట్‌లలో సీట్లు సాధించాలని కోరారు. సమయాన్ని వృథా చేయకుండా చదివి ప్రతిభను నిరూపించుకోవాలని కోరారు. అనంతరం మేరీ ఏసుపాదం దంపతులకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'దళితులకు క్షమాపణ చెప్పాలి'

నవతెలంగాణ - తిమ్మాపూర్

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దళితుల సమావేశానికి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తమ్ముడు కవ్వంపల్లి ప్రకాష్ హాజరై దళితులను ఉద్దేశించి అవమానకరంగా మాట్లాడారని, ఆ మాటలు వెనక్కి తీసుకొని వెంటనే క్షమాపణ చెప్పాలని జిల్లా ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు ఎలుక ఆంజనేయులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దళితులు అంటే ఓట్లు అమ్ముకునే జాతిగా అభివర్ణించడం ఓ దళితుడిగా మీరు మాట్లాడడం శోచనీయమని అన్నారు. మీలాంటి మాటల వల్ల సమాజంలో మన జాతి పరువు మంట కలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అవహేళనంగా మాట్లాడిన మాటలు వెంటనే వెనక్కి తీసుకొని దళిత జాతికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

బ్రిడ్జి హామీ నిలబెట్టుకోవాలి..

నవతెలంగాణ - గన్నేరువరం

కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో గన్నేరువరం నుండి కరీంనగర్ మానేరు నదిపై బ్రిడ్జి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చి ఐదేండ్లు గడిచిపోయినా నిర్మాణం చేపట్టకపోవడంతో బ్రిడ్జి జేఏసీ అధ్యక్షుడు సంపతి ఉదయ్ కుమార్, ఆధ్వర్యంలో బ్రిడ్జి జేఏసీ నాయకులు మంగళవారం కరీంనగర్‌లో బండి సంజయ్‌ని కలిశారు. ఇచ్చిన బ్రిడ్జి హామీ గుర్తు చేసి బ్రిడ్జి హామీపై చర్చించారు. గన్నేరువరం నుండి కరీంనగర్‌కు మానేరు నదిపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, బ్రిడ్జి లేని కారణంగా సమయానికి 80 గ్రామాల ప్రజలకు విద్య వైద్యం అందని పరిస్థితి ఉందన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే బెజ్జంకి, ఇల్లంతకుంట, గన్నేరువరం మండలాలకు చెందిన 80 గ్రామాల ప్రజలకు కరీంనగర్ దగ్గర అవుతుందని తెలిపారు. దీనిపై బండి సంజయ్ సానుకూలంగా స్పందించి బ్రిడ్జి వేసేందుకు గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అప్రూవల్ ఇవ్వలేదని అప్రూవల్ ఇస్తే బ్రిడ్జి నిర్మాణం చేపట్టే వాళ్లమని బండి సంజయ్ తెలిపారని అన్నారు. ఎలక్షన్ కోడ్ ముగియగానే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బ్రిడ్జి సాంక్షన్ చేపిస్తామని తెలిపారని అన్నారు. కార్యక్రమంలో బ్రిడ్జి జేఏసీ నాయకులు పుల్లెల జగన్, పుల్లెల రాము, భామండ్ల రవీందర్, గుండా వెంకటేష్, ఘర్షకుర్తి ప్రవీణ్, దొగ్గల వెంకటేష్, మాసం ఆంజనేయులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్ బాబు

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన కాంగ్రెస్ జన జాతర బహిరంగ సభకు వచ్చి వడదెబ్బతో వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంబాల ఐలమ్మ మృతిచెందడం బాధాకరని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్ బాబు అన్నారు. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు.

కరెంట్‌షాక్‌తో ఒకరు మృతి

నవతెలంగాణ - హుజురాబాద్

హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన ముంజాల సంపత్(48) కరెంట్‌షాక్‌తో మంగళవారం మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సంపత్ క్రేన్ సహాయంతో బావిలో పూడిక తీయడానికి వెళ్లగా కరెంట్ షాక్‌కు గురయ్యాడు. వెంటనే అక్కడ ఉన్న గ్రామస్తులు ఆయన్ని హుజురాబాద్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మతోన్మాద బీజేపీని ఓడిద్దాం.. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక

నవతెలంగాణ - కరీంనగర్



పాల్గొన్న వివిధ ప్రజా సంఘాల నాయకులు

నగరంలోని ప్రతిమ మల్టీప్లెక్స్‌లోని సమావేశ మందిరంలో ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో వివిధ ప్రజాసంఘాల ముఖ్య నాయకుల సమావేశం కొరివి వేణుగోపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అడహక్ కమిటీని ఏర్పాటు చేశారు. కన్వీనర్‌గా కొరివి వేణుగోపాల్, కో కన్వీనర్లుగా గుడికందుల సత్యం, జి.బీమా సాహెబ్, మార్వాడి సుదర్శన్, వసీముద్దీన్ హైమద్, సలహాదారులుగా వర్ణ వెంకటరెడ్డి, ఎంఏ మతిన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు.. బీజేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చి పది సంవత్సరాలు గడిచినా పేదలకు ఏమాత్రం పని చేయలేదని, కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటుందన్నారు. ఢిల్లీ కేంద్రంలో 750 మంది రైతులను పొట్టన పెట్టుకుందని, కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మిక హక్కులను కాల రాసిందని అన్నారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మణిపూర్ ఘటనలో మహిళలను రోడ్లపై నగ్నంగా ఊరేగించినా నరేంద్ర మోడీ కండ్లు మూసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీకి దేశభక్తి లేదని, వారికి ఉన్నదల్లా హిందుత్వం ముసుగులో ప్రజలను దోచుకొని కార్పొరేట్ కంపెనీలకు దేశ సంపదను అమ్ముకోవడమేనని అన్నారు. దేశానికి బంగారు పతకాలు అందించిన మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపీ లైంగిక వేధింపులు చేసినా నరేంద్ర మోడీకి కండ్లు కనిపించడం లేదా అని అన్నారు. కరీంనగర్ ఎంపీగా గెలిచిన బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఏం అభివృద్ధి సాధించారని ప్రశ్నించారు. బిజెపి కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 5న రెవెన్యూ గార్డెన్‌లో భారీ సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సులో ప్రజలు వివిధ సంఘాల నాయకులు పార్లమెంటు పరిధిలోని ముఖ్య నాయకులు హాజరై జయప్రదం చేసి బండి సంజయిని చిత్తుచిత్తుగా ఓడించి ఇండియా కూటమి అభ్యర్థి గెలిపించాలని అన్నారు. సమావేశంలో అజీజ్ మహమ్మద్, వర్ణ వెంకటరెడ్డి, ఎం.ఏ.మతిన్, గుడికందుల సత్యం, వర్ణ వెంకటరెడ్డి, జి.బీమా సాహెబ్, శ్రీనివాస్, కొంపల్లి సాగర్, కనకరాజు, వసీముద్దీన్, ఎండి అన్వర్, మార్వాడి సుదర్శన్, అభినవ్, మదన్ కుమార్, రాజగోపాల్, రాంపల్లి శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న మోడీ

కార్మిక చట్టాల పునరుద్ధరణకు బీజేపీని ఓడిద్దాం

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య

నవతెలంగాణ - భగత్‌నగర్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య అన్నారు. 138వ మేడే వాల్‌పోస్టర్లను మంగళవారం కరీంనగర్ పద్మనగర్‌లోని సివిల్ సప్లై గోదాంలో హమాలీ కార్మికులతో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్న 44కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, కార్మిక చట్టాల పునరుద్ధరణకై దేశంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించి దేశాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజలను రక్షించుకోవాలని అన్నారు. ఉపాధి హామీ కార్మికులకు 200 రోజుల పని దినాలు కల్పించి రోజుకు 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని కార్మికులు కర్షకులు అందరూ మేడే ఉత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు గొర్రె కనకయ్య, రాయమల్లు, తంగళ్ళపల్లి మల్లేశం, కొలిపాక సది, లక్ష్మయ్య, కార్మికులు పాల్గొన్నారు.

జిల్లా జైలును సందర్శించిన న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కె.వెంకటేష్



నవతెలంగాణ - కరీంనగర్ క్రైమ్


కరీంనగర్ జిల్లా జైలును జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కె.వెంకటేష్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జైలులో ఖైదీల యోగ క్షేమాలను, భోజన వసతులు, న్యాయ సేవా, ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తరువాత జైలులో క్యాంటీన్, జైలు ఆసుపత్ ములాఖత్‌లలో పనితీరు ఫోన్ సౌకర్యం, లైబ్రరి, వంటశాల, జైలు ఇండస్ట్రీ బాగా జరుగుతుందని అధికారులను అభినందించారు. ఖైదీలకు పలు చట్టాల పై అవగాహన కల్పించారు. అనంతరం మహిళా జైలును సందర్శించి ఖైదీలతో మాట్లాడుతూ వారి కేసు వివరాలను, బాగోగులను, జైలులో వారికి కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. జైలులో మహిళా ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రవేటు లాయరును పెట్టుకునే స్తోమత లేని ఖైదీలకు ప్రభుత్వ లాయర్‌ను నియమిస్తాము అని తెలిపారు. కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి కే.శ్రీనివాసు, జైలర్ పి.శ్రీనివాస్, బి.రమేష్, మరియు డిప్యూటీ జైలర్స్, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సంగీత, లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ లాయర్ తణుకు మహేష్, గార్డింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పది ఫలితాలల్లో సిద్ధార్థ విద్యాసంస్థల ప్రభంజనం



నవతెలంగాణ-జగిత్యాలటౌన్

పదో తరగతి ఫలితాలల్లో సిద్ధార్థ విద్యా సంస్థలు ప్రభంజనం సృష్టించారు. 25 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ నుండి 13 విద్యార్థులు 10 జీపీఏ, మానస ఎక్సలెన్స్ నుండి11 విద్యార్థులు 10 జీపీఏ, సూర్య గ్లోబల్ స్కూల్ నుంచి 1 విద్యార్థి 10 జీపీఏ సాధించారు. అంతే కాకుండా 44 మంది విద్యార్థులు 9.8 జీపీఏ సాధించారు. జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ నుంచి 14 విద్యార్థులు 9.8 జీపీఏ, మానస ఎక్సెలెన్స్ నుంచి 24 విద్యార్థులు, సూర్య గ్లోబల్ స్కూల్ నుంచి 06 విద్యార్థులు 9.8 జీపీఏ సాధించారు. అదే విధంగా 9.0 జీపీఏ పైన 223 విద్యార్థులు సాధించారు. జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ నుంచి 106, మానస ఎక్సలెన్స్ నుంచి 93, సూర్య గ్లోబల్ స్కూల్ నుండి 24 మంది విద్యార్థులు సాధించారు. సిద్ధార్థ విద్యా సంస్థల నుండి 100కి 100 శాతం ఉత్తీర్ణత సాధించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 10 జీపీఏ, 9.8 జీపీఏ సాధించిన విద్యార్థులను సిద్ధార్థ విద్యా సంస్థల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. అదే విధంగా పెద్ద సంఖ్యలో హాజరైన తల్లిదండ్రులు తమ పిల్లలు సాధించిన మార్కుల విషయంలో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, మానస, సూర్య స్కూల్స్ డైరెక్టర్లు బోయినపల్లి శ్రీధర్‌రావు, బియ్యాల హరి చరణ్‌రావు, రజితరావు, మౌనికరావు, అజిత ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తుంది.

-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

నవతెలంగాణ-మేడిపల్లి

బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని మాచాపూర్, వల్లంపల్లి, కల్వకోట, దమ్మన్నపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మాచపూర్ మాజీ సర్పంచ్ కుందూరి బాలరాజు బీఆర్ఎస్ పార్టీని వీడి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే రిజర్వేషన్ల రద్దు చేస్తుందని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో వెలిచాల రాజేందర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మేడిపల్లి మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని గంగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జెలెందేర్, అధికార ప్రతినిధి చేపూరి నాగరాజు, మార్గం సర్సారెడ్డి, ఎస్సీ సెల్ లాజర్,మార్గం గంగరాజాం,సీనియర్ నాయకులు మిట్టపల్లి రాజారెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

నవతెలంగాణ - జమ్మికుంట

బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పది సంవత్సరాలు నుండి ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ కరీంనగర్ లోక్‌సభ స్థానం అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలో ప్రచారంలో ఎమ్మెల్యే పాడీ కౌశిక్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. బిజెపి అభ్యర్థి బండి సంజయ్ ఐదు సంవత్సరాలుగా ఎంపీగా ఉండి ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. కులం మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టడమే తప్ప ఈ ప్రాంతానికి ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయలేదని అన్నారు. ఈసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, కేడీసీసీ బ్యాంకు ఉపాధ్యక్షుడు పింగిలి రమేష్, తదితరులు ఉన్నారు.



ఎల్ఐసీ యూనియన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

నవతెలంగాణ - కరీంనగర్

కార్మికుల, ఇన్సూరెన్స్ ఉద్యమ నాయకుడు కామ్రేడ్ వేణుగోపాల్‌రావు తృతీయ వర్ధంతిని పురస్కరించుకొని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ కరీంనగర్ డివిజన్ ఆధ్వర్యంలో స్థానిక డివిజనల్ కార్యాలయం ముందు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎల్ఐసీ డివిజనల్ మేనేజర్ నారాయణ ప్రారంభిస్తూ జీవితమంతా ఉద్యమానికి అంకితమై కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడిన వేణుగోపాలరావు మన మధ్య లేకపోయినా వారి స్ఫూర్తిని కొనసాగిస్తూ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషం అని అన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి వామన్‌రావు మాట్లాడుతూ విశేషమైన విజ్ఞానం, సమూహతను సమ్మోహన పరిచే వాక్ చాతుర్యం, ఆశ్చర్యం కొలిపే అంకిత భావం అన్నింటికీ మించి అత్యంత అరుదైన మానవీయ కోణం కలిగిన నిత్య స్ఫూర్తి ప్రదాత వేణుగోపాల్‌రావు అని కొనియాడారు. దాదాపు 800 మందికి చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు రవీంద్రనాథ్, రామ్మోహన్‌రావు, సూర్యకళ, బసవేశ్వర్, శ్రీలత, డిఓ యూనిట్ నాయకుడు ఆనందం మహేష్, బ్రాంచ్ వన్ నాయకులు బత్తిని శ్రీనివాస్, డి.శ్రీనివాస్, బ్రాంచ్ టు నాయకుడు రాజేశ్వరరావుతో పాటు క్లాస్ 1 అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మహా కవి శ్రీశ్రీకి ఘన నివాళి



నివాళ్లర్పిస్తున్న తెలంగాణా సాహితి సభ్యులు

నవతెలంగాణ - కరీంనగర్ రూరల్

తెలంగాణ సాహితి కరీంనగర్ జిల్లా శాఖ నవతెలంగాణ బుక్ హౌస్ కరీంనగర్‌లో మహాకవి శ్రీశ్రీ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితి రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు, గౌరవ అధ్యక్షుడు ఆడెపు రాంనారాయణ, ప్రధాన కార్యదర్శి మానువాడ శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పురుషోత్తం సతీష్, అడ్వకేట్ బిరుదుల ప్రవీణ్, అడ్డిక రాజశేఖర్‌రెడ్డి, పురుషోత్తం విజ్ఞాన్ పాల్గొన్నారు.

సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్‌బాల్ టోర్నమెంట్‌కు వాణినికేతన్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ - కరీంనగర్



విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

శాతవాహన యూనివర్సిటీలో ఈ నెల 23న జరిగిన కళాశాలల స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో నగరంలోని వాణినికేతన్ డిగ్రీ, పీజీ కళాశాలలో బీఎస్సీ డాటా సైన్స్ మొదటి సంవత్సరం చదువుతోన్న సీహెచ్.వినయ్ ఉత్తమ ప్రదర్శన కనబరిచాడు. ఈ సందర్భంగా నిర్వాహకులు వినయ్‌ని శాతవాహన యూనివర్సిటీ జట్టుకు ఎంపిక చేశారు. కేరళలోని కొట్టాయంలో నిర్వహించే సౌత్‌జోన్ హ్యాండ్‌బాల్ పోటీల్లో వినయ్ పాల్గొననున్నాడు. ఎంపిక అయిన విద్యార్థినిని వాణినికేతన్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్, శాతవాహన యూనివర్సిటీ ఈసీ మెంబర్ ఐ.దీపిక, కళాశాల ప్రిన్సిపాల్ డి.వేణుగోపాల్‌రెడ్డి, ఏవో వి.శ్రీకాంత్, ఫిజికల్ డైరెక్టర్లు సీహెచ్.రవీందర్, బి.సతీష్, కళాశాల అధ్యాపకులు అభినందించారు.

సాహితీ సదస్సుపై దాడి అనాగరికం

మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శనగరపు తిరుపతయ్య

నవతెలంగాణ - జమ్మికుంట

హన్మకొండలో ఈ నెల 28న సెక్యులర్ రైటర్స్ ఫోరం (లౌకిక రచయితల వేదిక) ఆధ్వర్యంలో జరిగిన సాహితీ సదస్సుపై ఏబీవీపీ అనే విద్యార్థి సంఘం దాడిచేసి సభను అడ్డుకుంటూ బ్యానర్లను చింపివేయటం, మహిళా రచయితలనూ, ఇతరులనూ దుర్భాషలాడటం, వ్యక్తులపై భౌతిక దాడులకు పాల్పడటం అనాగరికమైన, అప్రజాస్వామికమైన ఉన్మాద చర్య అని ఈ దాడిని మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా కండిస్తున్నదని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శనిగరపు తిరుపతయ్య అన్నారు. ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి సాహితీ సమావేశం 'సాహిత్యంలో లౌకిక విలువలు' అనే అంశంపై నిర్వహించారన్నారు. మతోన్మాద ప్రేరేపిత విద్యార్థులు వారి రాజకీయ నాయకుల ఆదేశాలతో చేసిన ఈ మూకదాడి ఆధునిక సభ్య సమాజానికి సిగ్గుచేటని విమర్శించారు. భౌతిక దాడులకు దిగిన వ్యక్తులపైనా, వారిని పంపిన రాజకీయ నాయకులపైనా వెంటనే కేసులు నమోదు చేయించి, అరెస్టు చేయించాలని డిమాండ్ చేశారు.

కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి మేర్జ అనిల్‌కు డాక్టరేట్

నవతెలంగాణ - భగత్‌నగర్

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నమిలికొండ గ్రామానికి చెందిన మేర్జ అనిల్‌కు కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఆయన సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగంలో 'డెవలప్మెంట్ అండ్ అండర్ డెవలప్మెంట్ ఎమాంగ్ డిఫరెంట్ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ ఇన్ తెలంగాణా స్టేట్ – ఎ స్టడీ' అనే అంశంపై కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ పర్యవేక్షణలో పరిశోధన చేసారు. కాకతీయ యూనివర్సిటీ నుండి సోషల్‌వర్క్ విభాగంలో యూజీసీ నెట్ - జేఆర్ఎఫ్‌కు అర్హత సాధించిన ఏకైక విద్యార్థి అనిల్ కావడం గమనార్హం. ఆయన పలు సామాజిక అంశాలపై వివిధ వార్తా పత్రికల్లో 60కి పైగా ఎడిటోరియల్స్ రాశారు. ఈ సందర్భంగా అనిల్‌కు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డితో పాటు పలువురు పాలనాధికారులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

- బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వినోద్‌కుమార్‌కు పట్టం కట్టాలి
- డిప్యూటీ మేయర్ చల్లస్వరూపరాణీ హరిశంకర్
- 37 డివిజన్‌లో ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-,కరీంనగర్

ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కరీంనగర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ చల్లస్వరూపరాణీ హరిశంకర్ , బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్లహరిశంకర్ పిలుపునిచ్చారు. 37వ డివిజన్‌లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నగరానికి స్మార్ట్ తీసుకచ్చిన మాజీ ఎంపి బోయినిపల్లి వినోద్‌కుమార్‌కు పట్టం కట్టాలన్నారు. ఇంటింటా బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ప్రజలు కేసీఆర్ పాలనలో ఎంతో సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ పాలనలో సమస్యలతో సతమతమవుతున్నారని చెప్పుకొచ్చారు. మహిళలకు రూ. 2500, పింఛను రూ. 4 వేలు, గ్యాస్ రూ.500కే ఇస్తామని మాట మార్చారని, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ అభివృద్ధి కోసం రూ.వెయ్యి కోట్లు తీసుకచ్చిన వినోద్‌కుమార్ ను గెలిపిస్తేనే కరీంనగర్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు సరైన తీర్పునివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో 37 వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఆరె రవి, బీఆర్ఎస్ నాయకులు , మహిళలు పాల్గొన్నారు.